
చిన్న పట్టణాల్లోని డీలర్లకు
1800 లాభాన్నిచ్చే వస్తువులు



మహావీర్ ఎంటర్‌ప్రైజెస్

కాంచన్‌జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠి రోడ్, హైదరాబాద్-1 ఫోన్స్: 231198,235856

ప్రియమైన డీలరులారా,

మీకు వ్యాపార మొత్తాన్ని ఎక్కువ చేసుకొని అధికంగా లాభాలను గడించటంలో ఆసక్తి ఉన్నచో ఈ వస్తువులు మీ షోరూంలో ఉండవలసింది

36 అగ్రశ్రేణి బ్రాండుల విస్తృత శ్రేణిలోగల 1800 లకు పైగా విశిష్టమైన వస్తువులకు ఆంధ్రప్రదేశ్‌లో మాది అతి పెద్దదైన పంపిణీ సంస్థ అవి ఇంటి సామానులు, వంట పరికరములు, టేబిల్ సామాగ్రి, నావల్టీలు, బొమ్మలు, మిక్సీలు, ప్రెషర్ కుక్కర్లు, ఎలక్ట్రానిక్ గ్యాస్ లైటర్లు మొదలగునవి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పట్టణాలలో 1440 మా అధీకృత స్టాకిస్టులున్నారు వారు మా విక్రయ విధానంలో భాగంగా ఉన్నందుకు సంతోషిస్తున్నారు

ఇప్పుడు మేము మా వ్యాపార పరిధిని చిన్న చిన్న పట్టణాలకు విస్తృతము చేయటానికి పథకాన్ని రూపొందిస్తున్నాము ఈ వస్తువులతో మీకు మీ వ్యాపారాన్ని మరియు లాభాన్ని రెండింతలు చేయటంలో ఆసక్తివుంటే, స్టాకిస్టులుగా ఉండటానికి పూర్తి వివరములకు దయచేసి మాకు వ్రాయండి

మీనుండి జవాబు రాగానే మా కంపెనీవారు వస్తువుల నమూనాలతో మిమ్మల్ని కలుసుకొని స్టాకిస్టుగా నియమింపబడుటకు నిబంధనల గూర్చి మాట్లాడుతారు

ధన్యవాదాలతో,

మహావీర్ ఎంటర్‌ప్రైజెస్

నమ్మకానికి చిహ్నం

• JOHNSON

• Rama • Majestic • Vape • Nuware • Anjali • Milton • Lady Love • Bindal
• Meera • Equity • Nirlep • Swan • Prakash • Crestal • Asian • M Brand
• Femina • Neelam • Focus • Ajanta • Amar • Hawkins • Kaal Kitan • Sam...

స్థాపకుడు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్-
లీలావతి రాఘవయ్య

సంపుటి 23 | మే-86 | సంచిక 4

కథలు

సీరియల్స్

ఫీచర్స్

ఈ నెల నవలానుబంధంలో

ఈ నెల ముఖచిత్రం: "మల్లెమొగ్గలు"లో సాగరిక

స్వాతి పి. బి. నెం. 1824, హైదరాబాదు-20. ఫోన్-61180

Murali Krishna News Agency,
D. Murali Krishna.

ఉత్తరాలు...

జ్యోతి నవలానుబంధం సైజ్ మార్చి చాల తప్పు చేశారండి. పాత సైజ్ నవలానుబంధం నవం చాల బాగుండేవి, చూడ్డానికే కాదు కరెక్టు చేసుకోవడానికి కూడ, అంచేత మీరు మన ఈ నవలానుబంధం సైజ్ మార్చేయండి ఈ నవలాను బంధం ఓ నవల లాగా అన్పించడం లేదు ఏదోపత్రికలా వుంది. ఇక సీరియల్స్ అన్ని చాల బావుంటున్నాయి. ముందు ముందుకూడ సీరియల్స్ పైన ఇలాంటి శ్రద్ధ వహించ గలరు.

కే. దామోదర్ రెడ్డి
ఆదిలాబాద్

యండమూరి వీరేంద్రనాథ్ నిజంగా రాక్షసుడే పరిపాలనా విధానం, ప్రజలు వారి అవసరాలు వాటిని పరిష్కరించేందుకు యండమూరి ఇస్తున్న సలహాలు పరమాద్భుతంగా వున్నాయి. ఈ నవల చదివాకైనా మన రాజకీయనాయకులు మేల్కొంచే బాగుంటుంది.

వి. ఆనంద
గుంటూరు

రాక్షసుడు సీరియల్ ఊహించని మలుపులతో ఉత్కంఠతో సాగుతోంది. మన శాసనకర్తలు కుంభకర్ణ నిద్ర నుంచి మేల్కొని యండమూరి సూచించిన సంస్కరణలు ప్రవేశపెడితే దేశానికి దరిద్రం వదలిపోతుంది.

కె. శ్యామరావ్
ఒంగోలు

ఈనెల జ్యోతి నళిని ముఖచిత్రముతో జ్యోతిలాగా వెలిగిపోతూవుంది. మరియు నవలానుబంధంగా వెలువడిన **మహిళా మతాష్ లోషన్** మరియు **మా యిల్లు అద్దెకిస్తాం** నాటికలు, చాలా బాగావున్నాయి. ఆదివిష్ణుగార్కి, రావి కొండలరావు గార్కి కృతజ్ఞతలు. ఇలాగే ప్రతినెల ఒక నాటిక ప్రచురించిన ఎడల జ్యోతి నిత్యము జ్యోతి లాగానే వెలుగుతూ వుంటుంది.


మురళి
మదనపల్లి

ఆణిముత్యాల్లా వున్నాయి సీరియల్స్ అన్నీ. రాబందుల రెక్కల చప్పుడు చదువుతోంటే-అనాటి వారెంతో నిస్వార్థంగా ప్రాణాలొడ్డి మనకందజేసిన-స్వరాజ్యాన్ని ఈనాటి వారు తమ తమ ప్రయోజనాల కోసం నాశనం చేస్తూండడం కనిపిస్తోంది. వారి కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరయి పోయిందేనని- మనసంతా భారంగా తయారవుతోంది.

ఇక కథలలో "రియాక్షన్", ఓఅభిమానం దూరం...దూరం చాలా బావున్నాయి. రచయిత గురించి ఎంతో ఊహించుకొంటూ-అలా ఆ కాల్పనికజగత్తులో వుండటమే మంచిదని తులసీ బాలకృష్ణగారన్నారు-కానీ అందరికీ అలాంటి పరిస్థితులే వుండవుకదా. కానీ ఏమైనా మంచికథ ఇది.

ఇక హ్యూమరాలజీ-39లో "పెగ్ నెంబర్ త్రీ" చదివితే-నవ్వినవ్వి కడుపు నొప్పొచ్చింది-తన సున్నితమైన హాస్యంతో త్రాగుడువల్ల కల్గే అనర్థాలని కళ్ళ ముందుంచారు శాయిగారు.

నిజంగా నిర్మాణ్‌నగర్ కాలనీ వంటి



పీపుల్స్ హైస్కూల్, అశోక్‌నగర్, హైదరాబాదు వారి వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ శ్రీ టి. వెంకారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి రాజామణి. సెక్రటరీ శ్రీ మీనన్, శ్రీమతి విమలాబాయి మెల్కోటే ఛైర్మన్ శ్రీ సి. జగన్నాథరావు.

ఓ కాలనీ వుంటే-అందులో ఓ యింట్లో మనముంటే-ఎంత బావుండేది అనిపిస్తుంది ప్రతీసారి చదివినప్పుడల్లా. "రాక్షసుడు" సీరియల్ మరీ అంత తక్కువగా వేస్తారేమండీ? ఆదివిష్ణుగారు రావికొండలరావుగార్ల నాటికలు (హాస్యంగా) చాలా బావున్నాయి. ఈనెల నవలానుబంధంలో చక్కటి వెరైటీ అవి.

వాలి హిరణ్మయీదేవి
హైదరాబాద్.

మానసిక ఆరోగ్యము పై ప్రత్యేకమైన వ్యాసావళిని ప్రముఖ సైకియాట్రిస్టు చేత వ్రాయించండి ఈ వ్యాసాలు పిల్లలు అందరికి ఎంతో ఉపయోగముగా వుంటుంది. మానసికముగా ఎంతో మంది బాధ పడుతున్న ఈ రోజులలో ఈ శీర్షికలు ఎంతో ఉపయోగము కల్గిస్తాయి డాక్టర్ సలహాలు శీర్షిక తప్పకుండా ప్రవేశ పెట్టండి.

వి. సత్యనారాయణ
తెనాలి

"జ్యోతి" లో వస్తున్న ప్రతి కథ ఓ విలువైన ఆణిముత్యం. సీరియల్స్ ఎంతో రమ్యంగా రమణీయంగా, హుందాగా సాగి పోతున్నాయి. కార్టూన్లు బలే 'గమ్మత్తు' గా ఉంటున్నాయి.

విశ్వనాథ రాజేశ్వర్.
[illegible]

హ్యూమరాలజి-40

నేనూ ఆఫీసుకి బయల్దేరబోతూండగా వచ్చాడు శాయిరామ్.

"గురూ! నీతో పని పడింది?" అన్నాడు తాపీగా.

"ఈ వారం రోజులు నేను కాలనీ మీటింగులకు రాను-అన్నాను నిష్కర్షగా.

అబ్బే అదికాదు గురూ! నీ ఫ్రెండెవరో మన కాలనీ బయట బాంక్‌లో ఉన్నాడన్నావ్ కదా! ఆ బాంక్‌లో ఓ చిన్న పని పడింది."

"ఏమిటది?"

"నేను మా అంకుల్ ఒకాయనకి ఎప్పుడో సంవత్సరం క్రితం రెండు వందల రూపాయాలకు డ్రాఫ్ట్ పంపించాను-ఈ మధ్య ఆయన చనిపోయారుగానీ డ్రాఫ్ట్ మాత్రం ఇంకా చేరలేదు-"

"ఎందుకని? పోస్టల్ వాళ్ళతో నీగ్గానీ మీ అంకుల్‌కి గానీ ఏమయినా విరోధం ఉందా?"

"అదేం లేదు-పోస్ట్‌మన్‌కి ఎక్కడ కనిపించినా కాఫీ ఆఫర్ చేస్తూంటానుకదా"

"ఇంతకూ ఇప్పుడు గొడవేమిటి?"

"ఆ డ్రాఫ్ట్ పోయింది కాబట్టి కాన్సిల్ చేయించి నా డబ్బు నేను తీసుకోవాలి."

"ఓస్ ఇంతేనా దీనికి పెద్ద రాద్ధాంతం ఏముంది? పద-" అన్నాను.

ఇద్దరం బాంక్ కెళ్ళాం

మా ఫ్రెండ్ కూర్చునే స్థలంలో ఓ లావుపాటి వ్యక్తి కూర్చుని ఉన్నాడు.

"ఇక్కడ రవి అని మా ఫ్రెండ్ ఉండాలి-ఏరండీ?" అడిగానతనిని.

"ట్రాన్స్‌ఫర్యి వెళ్ళిపోయారు-" అనేసి అక్కడినుంచి లేచి లోపలికెళ్ళిపోయాడు.

"ఏం చేద్దామంటావ్ గురూ?" అడిగాడు శాయిరామ్.

"పద మేనేజర్‌తో మాట్లాడదాం-తెలిసిన వాళ్ళు లేక పోతేనేం?" అన్నాను-ఇద్దరం మేనేజర్ గదిలో కెళ్ళాం.

అప్పటికే ఓ వ్యక్తి కూర్చుని ఉన్నాడక్కడ.

మేనేజర్ ముందు ఓ కాగితంలో ముత్యాలు ఉన్నాయ్.

"ఇవి బాగున్నాయ్-కన్సెషన్‌లో ఇస్తావా?" అడిగాడు మేనేజర్ ఆతనిని.

"మీకంటె ఎక్కువేముందిసార్-ఎన్ని కావాలంటే అన్ని తీసుకోండి-"

యర్రంశెట్టి శాయి



డ్రాఫ్టోపాఖ్యానం

"థాంక్యూ థాంక్యూ" అని మావేపు చిరాగ్గా చూశాడు.

"యస్? ఏం కావాలి?"

"మావాడికో సమస్య వచ్చింది-మీరే మయినా సహాయం చేయగలరేమోనని," అన్నాను-

"ష్యూర్, ష్యూర్-ఏమిటది?"

మా వాడు సంవత్సరం క్రితం ఇక్కడే ఒక డ్రాఫ్ట్ తీసుకున్నాడు-అది మిస్ అయినట్లూ ఈమధ్యనే తెలిసింది-కనుక మామొత్తం మాకిప్పిస్తే-"

"హలో అన్నాడతను ఫోన్‌తీసుకుని."

"చూడండి-సెల్వరాజ్ అనీ పెరల్స్ మర్చెంట్. చాలా మేలిరకం ముత్యాలు. డైమండ్స్‌వున్నాయ్ అతని దగ్గర. మనకి కన్సషన్‌లో ఇవ్వటానికి వప్పుకున్నాడు. అతనిదేదో మెయిల్‌ట్రాన్స్‌ఫర్ ఉందంట-కొంచెం చూడండి."

అనేసి ఫోన్ పెట్టేశాడు.

"థాంక్యూసార్-మీరడిగినవన్నీ సాయంత్రానికి తెప్పిస్తాను-"అంటూ వెళ్ళిపోయాడా వ్యక్తి.

మేనేజర్ మళ్ళీ మావేపు చిరాగ్గా చూశాడు.

"యస్?" అన్నాడు ప్రశ్నార్థకంగా

"అదేనండీ-ఇందాక చెప్పాంకదా?"

"ఏం చెప్పారు?"

"మావాడి డ్రాఫ్టు సంగతి-"

"ఏమయింది డ్రాఫ్టుకి-"

"ఇక్కడ డ్రాఫ్టు తీసుకుని-రెండొం

డలకి-మా అంకుల్‌కి పంపించాం-అది ఆయనకు చేరలేదు-"

"దానికి మేమేం చేస్తాం-పోస్టల్ డిపార్ట్‌మెంట్..."

"ఆ వ్యవహారమంతా అయిపోయిందండి-ఇప్పుడు మాక్కావలసిందేమిటంటే మా డ్రాఫ్టు కాన్సిల్‌చేసి మా డబ్బు మాకివ్వటం-

మళ్ళీ ఫోన్ మోగింది.

"హలో-ఓ-మీరా-ప్రపోజల్ ఇంకా రాలేదు-రీజనల్ ఆఫీస్‌నుంచి! అక్కడకెళ్ళికొంచెం-ఏదయినా చేస్తే త్వరగా వచ్చేస్తుంది....అన్నట్లు మళ్ళీ స్టాకొచ్చిందా? సరే వస్తే రెండు నాకోసం తీసిపెట్టండి-ఫోన్ పెట్టేశాడు.

"యస్!" అని మా వంక ప్రశ్నార్థకంగా చూశాడు.

"మావాడి డ్రాఫ్ట్..."

"ఓహో డ్రాఫ్ట్ పోయిందన్నారు కదూ?"

"అవునండీ-"

"అయితే అప్లికేషన్ రాసివ్వండి! డూప్లికేట్ డ్రాఫ్ట్ ఇస్తాను-"

"మాకు డూప్లికేట్ అవసరం లేదండీ-"

"మరి?"

"మా డబ్బు మాకిప్పించేయాలి"

"అలాగా అయితే సరే-ఆసంగతే అప్లికేషన్ రాసివ్వండి—"

మేము బయటికొచ్చి డెస్క్‌మీద ఓ అప్లికేషన్ తయారుచేసి మళ్ళీ లోపలికెళ్ళాం-

"యస్?" అన్నాడాయ ప్రశ్నార్థకంగా.

అప్లికేషన్ అతని చేతిలో ఉంచాం. అదిచూసి అదిరిపడ్డాడు.

"వాట్? సంవత్సరంన్నర క్రితం డ్రాఫ్ట్?"

"అవునండి!"

"మరాసంగతి చెప్పరేం?"

"రెండుసార్లు చెప్పామండీ!"

"ఎవరికి?"

"మీకేనండీ!"

సంవత్సరంన్నర క్రితం డ్రాఫ్ట్ పోతే మీరు ఇంతకాలం ఎందుకూరుకున్నారు?"

"అదినేను పంపిన వ్యక్తికి ఎప్పటికయినా చేరుతుందనుకున్నానండీ-"

"మరింకా వెయిట్ చేయకుండా ఇప్పుడెందు కొచ్చారు?"

"మా అంకుల్ చనిపోయారండీ-"

"చనిపోయాడా?"

"అవునండీ! స్కూటర్ యాక్సిడెంట్-"

"అరెపాపం! అందుకే స్కూటర్, మోటర్‌సైకిళ్ళూ ఎక్కకూడదు-"

"అవునండీ-"

బస్‌లో వెళ్ళాలి - లేదానడిచి తిరగాలి-"

"మా ఇంకో అంకుల్ నడిచి వెళ్తుంటే లారీవచ్చి కొట్టేసిందండీ-"


"అలాగా"

"అవునండీ-"

"అందుకే మనం నడవకూడదు-"

"అవునండీ!"

"అయితే సరే-ఓపనిచేయండి! ఇక్కడకి కిలోమీటర్ దూరంలో మాక్లియరెన్స్ ఆఫీస్ ఉంది. అక్కడకి వెళ్ళి ఈనెంబరు గల డ్రాఫ్ అవుట్ స్టాండింగ్‌లో ఉందా,



లేవా అనేవిషయం కనుక్కోరండి-"

నేనూ శాయీరామ్ క్లియరెన్స్ ఆఫీస్ వెతుక్కుంటూ బయల్దేరాం. గంటసేపు వెదికినా ఓ పేద్ద బిల్డింగ్‌లో గోడౌను లాంటి చోట దొరికింది.

అక్కడి మేనేజర్ దగ్గరికెళ్ళి సంగతంతా చెప్పాడు.

"అలాగా-పాపం దానికోసం వచ్చారా?" అన్నాడుజాలిగా.

"అవునండీ!"

"సంవత్సరంన్నర క్రితందయితే ఇప్పుడు వెదకటం చాలా కష్టమండీ-"

"అయితే ఏంచేద్దామంటారు?"

ఓవారం రోజులాగిరండి! మావాళ్ళు వెతికి ఉంచుతారు-"

మేము కాగితంమీద డ్రాఫ్ట్ వివరాలు రాసిచ్చి తిరిగి కాలనీలోకి చేరుకున్నాం. వారంరోజుల తర్వాత మళ్ళీ వెళ్ళాం.

"అక్లర్క్ సెలవులో ఉన్నాడండీ రేపురండి!" అన్నాడతను.

మర్నాడు మళ్ళీ వెళ్ళాం.

ఓ రెండు గంటలు బయట కూర్చో పెట్టాక చెప్పాడతను

"అవుట్ స్టాండింగ్‌లోనే ఉందని చెప్పండి"

మళ్ళీ బాంక్‌కి చేరుకున్నాం. మేనేజర్ మళ్ళీ "యస్" అంటూ మావేపు చూశాడు.

"మీరు చెప్పినట్లు క్లియరెన్స్ ఆఫీస్ కెళ్ళి తెలుసుకున్నామండీ. అది అవుట్ స్టాండింగ్‌లోనే ఉందని చెప్పారువాళ్ళు-"

"ఏ విషయం మాట్లాడు తున్నారు మీరు?"

మళ్ళీ కథంతా చెప్పాను.

"సరే-అయితే ఈసంగతంతా డూప్లికేట్‌లో ఓఅప్లికేషన్ రాసివ్వండి-"

ఇద్దరం బయట కూర్చుని అప్లికేషన్ రెండు కాపీలు ఆయనకిచ్చాము.

"మీరు వారం రోజులుఅయాకరండి అన్నాడతను.

ఎందుకయినా మంచిదని పదిరోజుల తరువాత వెళ్ళాం.

"యస్?" అన్నాడతను అలవాటు ప్రకారం. అలవాటు ప్రకారం శాయీరామ్

కథంతా చెప్పాను.

ఓ! ఆదా అది ఆఫీసర్‌ని కాంటాక్ట్ చేయాలి! నన్ను కాదు-అన్నాడు చిరాగ్గా

ఇద్దరం ఆఫీసర్ దగ్గర వెళ్ళాం.

"ఏంకావాలి?"

అతనికి మళ్ళీకథంతా చెప్పాము.

"ఓహో-అదా-"

"అవునండీ! అదే-"

"దానికి లెటర్ పంపిచామండీ-ఇంకా జవాబురాలేదు-"

"ఎవరికి పంపించారండీ?"

మాక్లియరెన్స్ ఆఫీస్‌కి?

"లోకల్‌లెటర్‌కి వారం రోజులు టైమ్ పడుతుందా?"

"పట్టపుగానీ-ఒకోసారి పడుతుంది-అంచేత ఓ వారం ఆగిరండి-"

మళ్ళీ వారం తర్వాత వెళ్ళాము.

ఇంకా రిప్లయ్‌రాలేదే-"అన్నాడతను మళ్ళీ కథంతా విన్నాక.

ఒకవేళ లెటర్ పోస్ట్‌లో మిస్సయిందేమో-"

"మేము అందుకే లోకల్ లెటర్స్ అన్నీ మెసెంజర్ ద్వారా పంపిస్తాము. పోస్ట్‌లో పంపం-"

"ఇప్పుడేం చేయమంటారు?"

ఇంకో నాలుగు రోజులు-"

నాలుగురోజుల తరువాత మళ్ళీ వెళ్ళాము.

మళ్ళీకథంతా చెప్పాడు సాయిరామ్

"ఓపనిచేస్తారా? "జాలిగా అడిగాడతను

"లక్షపనులుచేస్తామండీ!ఒక టేమిటి?"


మీరే స్వయంగా మాక్లియరెన్స్ ఆఫీస్‌కివెళ్ళి మాలెటర్‌కి రిప్లయ్ ఇవ్వలేదు అడగండి-"


"సరే-"

కాళ్ళీడ్చుకుంటూ క్లియరెన్స్ ఆఫీసుకి చేరుకున్నాం.

"అబ్బే-వాళ్ళ దగ్గర్నుంచీ మాకు లెటరేమీరాలేదు మాష్టారూ-వస్తే మేము రిప్లయ్‌ఇవ్వకుండా ఎందుకుంటాం?"

"అదేమిటండీ! మీమనిషే స్వయంగా టపా తెస్తాడు కదా-ఎలామిస్సవుతుంది? ఆశ్చర్యంగా అడిగాడు.





"ఇదిగో-ఇప్పుడీ లెటరు మిస్సయినట్టే-" అన్నాడతను.

అంటే ఆరోజు వాళ్ళు పంపించిన టపా అంతా ఎక్కడో పోయి ఉంటుంది. అంతేనా?"

"ఎగ్జాక్ట్లీ."

"అంటే ఇప్పుడిక మేము కట్టిన డబ్బు మాకు రాదంటారు."

"అయ్యో అయ్యో-ఎందుకివ్వమండి ఇస్తాం కానీ-"

"ఓ పట్టాన ఇవ్వరు-అంతేగా?"

మీరో పని చేయండి-మా బ్యాంక్ కెళ్ళి వాళ్ళు మీ డ్రాఫ్టు-గురించి మాకు పంపిన లెటర్ కాపీ తీసుకురండి-"

మళ్ళీ బ్యాంక్ కి చేరుకున్నాం "యస్" అంటూ ప్రశ్నించాడు ఆఫీసరు.

కథంతా చెప్పాడు సాయిరామ్.

"మీరు పంపించిన లెటర్ వాళ్ళకి చేరలేదట. అందుకని ఆ లెటర్ కాపీ తెమ్మన్నాడు"

"ఆశ్చర్యంగా వుందే-లెటర్ చేరక పోవటం ఏమిటి?"

"ఇందులో మాకేం ఆశ్చర్యం కనిపించటం లేదు. చాల నేచురల్‌గా వుంది."

అతను రెండుగంటల సేపు తర్వాత ఆ లెటర్ కోసం వెతికి కాపీచేసి ఇచ్చాడు.

అది తీసుకుని మళ్ళీ క్లియరెన్స్ ఆఫీస్ కెళ్ళాము.

ఆ లెటర్ చూసుకున్నాక "ఓకే మేము రిప్లయ్ పంపిస్తాం లెండి-" అన్నాడతను.

"ఎప్పుడండీ?"

"రేపే"

"పోనీ ఆ రిప్లయ్ ఏదో మాకే రాసిస్తే-"

"అలా వీలుపడదండీ- మా రూల్స్ ఒప్పుకోవు"


రెండురోజుల తర్వాత మళ్ళీ బ్యాంక్ కెళ్ళాము.

"ఇంకా రాలేదే మీ డ్రాఫ్టు తాలూకు లెటర్-" అన్నాడు ఆఫీసర్.

"మొన్నే పంపుతానన్నాడండీ అతను"

"కానీ పంపలేదు కదా మరి"

ఇంక మాట్లాడి లాభం లేదని మళ్ళీ క్లియరెన్స్ ఆఫీస్ కెళ్ళాము.



Kanchi Saree House
కంచి శారీ హౌస్
Kanchi ENTRANCE
నాణ్యమైన పట్టుచీరలకి ప్రసిద్ధి!
కంచి శారీ హౌస్
(ఉస్మానియా మెడికల్ కాలేజీ ఎదుట) కోఠీ, హైదరాబాద్ ఫోన్ 553119

"ఏమిటి మళ్ళీ వచ్చారు?" అడిగాడ తను ఆశ్చర్యంగా.

"అదే మీరు పంపిన లెటర్ రాలేదని అన్నారు బాంక్ లో"

"అప్పుడే ఆ రోజే పంపించేశాం-"

"మరిప్పుడెలా-అదీ మిస్ అయి పోయివుంటుంది"

"అవును"

"పోనీ-మీరిప్లయ్ కాపీ ఒకటి ఇస్తే"

"సరే-రేపు రండి"

మర్నాడు వెళ్ళి కాపీ తీసుకుని బాంక్ కి చేరుకున్నాం.

"మంచి పనిచేశారు. లేపోతే ఓ పట్టాన తేలిచావదిది" అన్నాడతను లెటర్ తీసుకుంటూ

"అవునండీ!"

"మరి స్టాంప్ పేపరు తెచ్చారా?" అడిగాడతను.

నేను ఉలిక్కి పడ్డాను.

"అదేమిటి? స్టాంప్ పేపరెందుకు?"

"అయిదు రూపాయల స్టాంప్ పేపర్ మీద మేటర్ రాసి సంతకం ఇవ్వాలి కదా!"

"ఇప్పుడు మేమే బాండ్ రాయాలా?"

"రూల్స్ బాబూ-రూల్స్"

"మరి విషయం ముందే చెప్తే నిన్నే రడీ చేసుకువచ్చేవాళ్ళం కదా"

"మీరు ముందే అడిగివుంటే ముందే చెప్పేవాళ్ళం-"

"మరి ఇంత చెత్త రూల్స్ వుంటాయని మేమనుకోలేదు."

"బాంక్ అన్నాక లేకుండా ఎలా వుంటాయండీ?"

"సరే స్టాంప్ పేపర్ తెస్తాం-అందులో మేటర్ ఏం రాయాలో రూల్స్ చూసి చెప్పండి."

అతను ఓ కాగితం కట్టను గంట సేపు వెతికి ఓ కాగితం తీసి ఇచ్చాడు.

అయిదు రూపాయల స్టాంప్ పేపర్ కోసం హైదరాబాద్ అంతా తిరిగి చివరకు బాగా పొద్దుపోయాక దొరకదని తెలుసుకుని మర్నాడు కోర్టు ఆవరణలోవున్న స్టాంపు వ్యక్తి దగ్గర స్టాంప్ పేపరు తీసుకుని మేటర్





తల్లి పాలు బిడ్డకు అన్నిటికీ మించిన పోషకాహారమేకాక ఎంతో మానసిక సంతృప్తిని కూడా కలుగచేస్తాయి



తల్లి పాలు తాగటం వలన మాతా శిశువుల ఆత్మానుబంధం ఎంతో దృఢతరమవుతుంది. తల్లి ప్రేమను బిడ్డకు పంచి పెట్టేందుకు యిదే ప్రకృతి సిద్ధమైన పద్ధతి. శిశువు సంతోషంగా సంతృప్తిగా పెరిగేందుకు దోహద పడుతుంది.

కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డకు కావలసిన పోషకాహారాన్ని, సమపాళ్ళలో అందించ గలుగుతాయి.

మీ బిడ్డను, మీ చనుపాలతోనే పెంచండి. అదే ప్రకృతి నిర్దేశించినది, మీ శిశువుకు కావలసినది.

కాని ఏదైనా అనుకోని ఇబ్బంది వచ్చినపుడు, అంటే ఏదైనా జబ్బు చేసినప్పుడో, పాలు సరిపడనప్పుడో విజయ స్ప్రేను వాడండి – చక్కగా పరీక్షించబడిన నమ్మకమైన శిశు ఆహారం. మీ బిడ్డ ఆరోగ్యం కాపాడడానికి డబ్బా మీద వ్రాసిన సూచనలను క్షుణ్ణంగా చదివి, అమలు పెట్టండి.

శిశు సంరక్షణ కొరకై విజయ స్ప్రే తయారీ దారులైన ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్యా వారిచే విడుదల చేయబడినది.

AKSHARA 199 86 APDDCFL (Tel)

టైప్ చేయించి బాంక్‌కి చేరుకున్నాం.

అతను కాగితం అంతా ఓసారి చదువుకున్నాడు.

"సరే-ఇవాళ ఎలాగూ టైమయిపోయింది-రేపు రండి-" అన్నాడు.

మర్నాడు సంతోషంగా బాంక్‌కెళ్ళాం. ఆ రోజుతో మమ్మల్ని ఆవహించిన శని వదిలిపోయింది కదాని.

గంటసేపు కూర్చున్నాక ఓ క్లర్కు మమ్మల్ని పిలిచాడు.

"ఇక్కడ సంతకం చేయండి"

అక్కడ సంతకం చేశాడు శాయీరామ్.

అతను ఓ డ్రాఫ్టు శాయీరామ్ చేతికిచ్చాడు-

"ఇదేమిటి?" ఆశ్చర్యంగా అడిగాము.

"డూప్లికేట్ డ్రాఫ్టు-ఒరిజినల్ పోయిందన్నారుగా-"

"కానీ మేమడిగింది డూప్లికేట్ డ్రాఫ్టు కాదు-కాన్సిల్ చేసి డబ్బు ఇమ్మన్నాం".

"అలాగా-మరి మా ఆఫీసర్‌గారు అలా చెప్పారేం?"

"ఎలా చెప్పారు?"

"ఇలా-"

మళ్ళీ ఆఫీసర్ దగ్గర కెళ్ళాం.

"యస్?" అన్నాడతను ప్రశ్నార్థకంగా.

శాయీరామ్ వంక చూశాడు. నేను శాయీరామ్‌వంక చూశాను. మా ఇద్దరికీ అర్థమయిపోయింది. కథ మళ్ళీ మొదలయిందని. ఆ డ్రాఫ్టు మళ్ళీ కాన్సిల్ చేసి డబ్బుతీసుకోవాలంటే- మళ్ళీ ఈ కథంతా జరగాలి.

శాయీరామ్ చిరునవ్వు నవ్వాడు.

"మరేం లేదుసార్-థాంక్స్ చెప్దామని"

"ఏం ఫర్లేదు-మీ సేవకోసమే మా బ్యాంక్‌లున్నవి. వెల్‌కమ్-వెల్‌కమ్"

శాయీరామ్ డ్రాఫ్టు ముక్కలు ముక్కలుగా చింపి బయట పారేశాడు.

మర్నాడు పొద్దున్నే శాయీరామ్ వచ్చి తలుపుకొట్టాడు.

"మళ్ళీ ఏమిటి?" అన్నాను కోపంగా

"ఈ ఫార్స్ చూశావా?" అన్నాడు పేపర్లో ఒక బాక్స్ అయిటమ్ చూపిస్తూ.

"ఏమిటిది?"

"మనం ఇన్ని రోజులూ తిరిగిన బ్యాంక్ ఉంది చూడు-అక్కడి మేనేజర్నీ స్టాఫ్‌నీ మోసంచేసి మెయిల్ ట్రాన్స్‌ఫర్ అరవై లక్షలు కొట్టేశాడు ఒక ముత్యాలు వజ్రాలు అమ్మే బిజినెస్‌మెన్-"

"అందులో కొత్తేముంది?" బాంక్‌ని ముంచనివాడెవడు ఈ రోజుల్లో?"

"అది నిజమేగాని ఈ ముత్యాల వర్తకుడెవరో గుర్తుకొచ్చిందా?"

"లేదే-ఎవరు?"

"అదే మనం మొదటిరోజు డ్రాఫ్టు కోసం బాంక్ కెళ్ళినపుడు మేనేజర్‌కి ముత్యాలు కన్సెషన్‌లో యిస్తానని చెపుతున్నాడు చూడు-"

"అవునవును! గుర్తుకొచ్చింది-మనెదురుగ్గానే మేనేజర్ ఫోన్‌చేశాడు స్టాఫ్‌కి-అతని వ్యవహారం వెంటనే ఓకే చేయమని"

"వాడే వాళ్ళను ముంచేశాడు-కేవలం కొన్ని ముత్యాలు దానాగా చల్లి-మనలాంటి పక్షివెళ్తే మన డబ్బు మనకివ్వటానికి సవాలక్షరూల్స్ అడ్డంవస్తాయ్- ముత్యాలు చల్లేవాళ్ళకు సలాంకొట్టి తప్పుకుంటాయ్-

నేనేం మాట్లాడలేదు.


*


ఉషా కిరణ్



మల్లె

మూవీస్








మొగ్గలు




పట్టు వస్త్రాలలో కమనీయ కవిత -
మరపురాని అసంపూర్ణ కావ్యచరిత
లేపాక్షి
అనాదిగా కళాసృష్టికర్త పుట్టుకతో పుటికి పుచ్చుకున్న కోరికలు. కళాపిపాస. భావ ప్రకటన. ఆత్మ విశ్వాసము. నిండుదనము. లక్ష్యాలు. సౌందర్యావిష్కరణకు దోహదం చేస్తున్నై.
మనోల్లా సకరమైన రంగులు. రూపాలు. శబ్ద స్పందనాలు సమ్మిళితం చేసి మానవ జీవిత పరిమళాలను, ఉత్తేజితం చేసే కళా సృష్టి కనిపిస్తుంది.
స్వచ్ఛము. సున్నితమూ. సుందరము అయిన సహజ పట్టుదారాల కలయికతో సజీవ సౌందర్యాతిశయంతో కల నిజం చేస్తుంది పోచంపల్లిచీర
ఆప్కో
చేనేతలు



కె.యస్.రామారావు
సమర్పించు
ఈ చిత్రం స్త్రీలకు ప్రత్యేకం
ప్రమోద ఆర్ట్ ఫిలింస్
స్క్రీన్‌ప్లే దర్శకత్వం రవిరాజా పినిశెట్టి
LAKSHMI PUBS


బినో ఒక అద్భుతమైన
సెల్లిని. పరిశుభ్రమైన పద్ధతిలో
నాతన ఇటాలియన్
త్రములతో తయారు
బడినది. మిక్కిలి ప్రోటీన్లు
యుండి కొవ్వు పదార్థము
ండుటయే బాంబినో విశిష్టత
నప్పుడు కాని, తరువాత కాని,
గా కాక పోవుటయే బాంబినో
కత. నిమిషములలో బాంబినోతో
రకములైన నోరూరించే
కాలు, ఫలహారాలు తయారు
వచ్చును. ఇంకా బాంబినోతో
పొదుపు కూడా. నేడే వాడి
ండి. మీకే తెలుస్తుంది.
బాంబినో పకోడా
మూడు కప్పుల నీళ్ళలో ఒక కప్పు బాంబినో ఉడికించండి. ఉల్లిపాయలు 2, ఒక ఆలు దుంప, చిన్న అల్లం ముక్క తరిగి ఉంచండి. ఒలిచిన వెల్లుల్లి నుండి 5 పాయలు ముద్ద చేయండి. దానిని బాంబినోలో కలపండి. ఒక కప్పు శనగ పిండి వేసి చిక్కటి ముద్ద అయ్యేవరకు నీళ్ళు పోసి కలపండి. మూకుడులో నూనె మరగించి ఒక్కొక్క స్పూన్‌తో ముద్ద తీసి అందులో వేయండి బంగారు గోదుమ రంగు వచ్చే వరకు వేగిన తరువాత దించి పచ్చడితో కాని టామోటా సాస్‌తో వడ్డించండి.
రుచిలో కమ్మదనం
ఖర్చులో పొదుపుతనం
అదే బాంబినో గొప్పతనం
బాంబినో వంటల విధానం తెలిపే పుస్తకం కొరకు వ్రాయండి.
జన జీవన్ ఫుడ్స్
ప్రైవేట్ లిమిటెడ్
1వ ఫ్లోర్, బషీర్‌బాగ్ ప్యాలెస్,
హైద్రాబాద్.
IS:1485
ISI
బాంబినో
వెర్మిసెల్లిని
తీపైనా ఖారా అయిన బాంబినోతో రుచే రుచి!
VERMICELLINI


ఎన్నిసార్లు తిన్నా యింకా, యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
SPECIAL
MILLIONS OF PEOPLE
TASTES COOL AND NICE
BETEL NUT POWDER
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.



కంప్యూటర్ జోకింగ్!

బహుమతి పొందిన ప్రశ్న

గెడ్డం రమేష్ బాబు
ప్రత్తిపాడు

ప్ర. రేపటి మనుష్యులు కామెంట్ ప్లీజ్!

* జ. నిన్నటి జంతువులు.

బహుమతి పొందిన ప్రశ్న

ఆర్. భూమేశ్వర్
బెల్లంపల్లి.

ప్ర. పాపులను క్షమిస్తానంటాడు క్రీస్తు, శిక్షిస్తానంటాడు కృష్ణపరమాత్మ. చంపమంటాడు మహమ్మద్ ప్రవక్త. మరి అన్ని మతాల సారం ఒకటే ఎలా అవుతుంది?

* జ. పాపులు అన్ని మతాల్లో నూ ఉన్నారన్న విషయంలో.

కె. కిరణ్ కుమార్
హైదరాబాదు.

ప్ర. విద్య లేని వాడు వింత పశువు?

* జ. పశువులు రాజకీయాల్లో చేరతవి గమనించండి.

వాలి హిరణ్మయీదేవి
హైదరాబాద్.

ప్ర. సినీనటులు రంగులు పులుముకొని నటిస్తారు. మరి రాజకీయ నాయకులు?

* జ. నటనకు రంగులు పూస్తారు.

జయలక్ష్మి
ఖర్గపూరు

ప్ర. ఈనాటి కుర్రాళ్ళు ఎక్కువగా జుట్టు మీసాలు పెంచుతున్నారెందుకు?

* జ. ఎరువులేకుండా పెరిగేవి అవే గనుక.

టి. సుబ్రహ్మణ్యం కుమార్
హైదరాబాద్.

ప్ర. మనరైళ్ళు ఆలస్యంగా ఎందుకు నడుస్తాయి?

* జ. టైముకి ముందు వచ్చేటంత సామర్థ్యం కాదు గనుక.

జి.వి.వి. సత్యనారాయణ

దువ్వా.

ప్ర ముష్టివాడికి పట్టెడన్నం పెట్టకుండా వందలమైళ్ళు ప్రయాణంచేసి కొండ లెక్కి హుండీల్లో వెలరూపాయలు వేసే వారినేమనాలి?

జ. మానవజాతి.

ఆరట్లం భాస్కర్

నెల్లూరు.

ప్ర మానవునికి అందని వస్తువేది?

జ 'మానవుడు

ఎ. నాయుడు

ఆత్మకూర్

ప్ర రగిలే గుండెలకు, వెలిగే దీపాలకు తేడా ఏమిటి?

జ. ఓల్టేజ్

వేదాల వేణుగోపాల్

గద్వాల్

ప్ర నీకే గనుక రాష్ట్రప్రభుత్వం ప్రెస్ బిల్ + పోలీస్ బిల్ ఫీడ్ చేస్తే ఏం చేస్తావు?

జ. ఫీడ్ బాక్ చేస్తాను.

ఎన్. హెచ్. బాబు

తిరుపతి.

ప్ర రాజీవ్ గాంధీపై నీ అభిప్రాయం?

జ నాపై రాజీవ్ కున్న అభిప్రాయమే.

సి.వి. నరసింహదాసు

విజయనగరం

ప్ర దేశమంటె మట్టి కాదోయ్! దేశమంటే?

గూండాలోయ్.

ఎమ్. కామేశ్వరి

అమలాపురం.

ప్ర 2026వ సంవత్సరం నాటికి మన దేశం?

జ. 1986.

ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డువెనుక రాయటం మర్చిపోకండి

ఎడిటర్—

1 డబ్బు-డబ్బు— యండమూరి వీరేంద్రనాథ్
2 యుగాంతం— ,, ,,
3 హ్యూమరాలజీ— యర్రంశెట్టి శాయి
4 నవ్వూ నవ్వించు— ,, ,,
(3 భాగాల్లో ఏదైనా)
5 రైల్వేజంక్షన్— ,, ,,



అది పెరిగే ప్రాయం గదా? నా కష్టమవుతుందిగా, వయసులోని ఆడపిల్లకు ఎంత యిబ్బందో—తల్లిని గదా మరి.

"మా అమ్మాయి కోసం కేర్‌ఫ్రీ ఎందుకు ఎంచుకున్నానంటే"

నిజానికి ప్రతి తల్లికీ తెలుసు అసలు, వయసొచ్చిన కొత్తల్లో, ఆ తరుణంలో, ఆడపిల్లకు ఎలా వుంటుందీ అన్న సంగతి— బాల్యం నుంచి యవ్వనంలోకి అడుగెట్టే ఆ తరుణంలో పడే తొట్రుపాటు, ఏదోలా అనిపించే ఆ యిబ్బందీను.

తల్లిని గదా, నేనూ ఒకప్పుడు ఆ వయసులో వున్నదాన్నే గ[illegible] [illegible] నాక[illegible] దుకే మ[illegible] కే తెలు[illegible] నాకు నె[illegible] లోని ఆ అయిదు

నేనైతే ఎప్పుడూ ఆ అయిదు రోజులకోసం యింట్లో తయారు చేసుకున్నదే వాడేదాన్ని. ఎంత ఎబ్బెట్టో చెప్పలేనిక—అదంతా ఉతకడం, ఆరెయ్యడమూనూ.

అద[illegible] [illegible] యిన్నేళ్ళ[illegible] [illegible] తయారుచేసిన దాన్నే వాడేదాని[illegible] [illegible]తో

అరుణని బస్సెక్కించి వచ్చాను.

నా ఊహాలన్నీ ఆమె చుట్టూ తిరుగుతున్నాయి.

పిచ్చి అరుణ!

నాతో జీవితం నవ నవోన్మేషంగా- వెన్నెలంత హాయిగా ఉంటుందని ఆశ పడింది.

ఇంట్లోంచి బైటకి వెళ్ళేముందు నన్ను దగ్గర తీసుకుని తన పెదాలు నా పెదాలతో కలిపి "నేను త్వరలోనే వచ్చేస్తాను. ఊరికే మనసు పాడు చేసుకోకు- నువ్వు నా కోసం బతకాలి. ఎందుకంటే నేను నీ కోసం బతుకుతున్నాను కాబట్టి." అంది. ఆమె కళ్ళలో నీళ్ళు......

ఆదృశ్యం అప్పట్నుంచి నా కళ్ళ ముందు కదులుతూనే ఉంది. కదలినప్పుడల్లా నా గుండె కింద తడి.

మల్లె పందిరిలా ఉన్న నా జీవితపు నీడలో కాస్త చోటిమ్మని తనే అడిగి వచ్చి కూర్చుంది. నాజీవితపు మల్లె తీగ ఎండి పోయింది. పూలురాలి పోయాయి. గెడ కర్రలతో కట్టిన పందిరి మాత్రం మిగిలి పోయింది. అయినా ఆమె నన్ను వదలి పారి పోలేదు. మరో నీడ కోసం వెంపర్లాడ లేదు. మరో నవ్వనం కోసం ఆరాట పడ లేదు.

అరుణ......

ఆమె కోసం చైతన్య ఎంత వెంపర్లాడాడు? ఎలాగైనా ఆమెను దక్కించుకోవాలని ఎంత ప్రయత్నించాడు? ఎన్ని పన్నాగాలు? ఎన్ని ఉచ్చులు? ఎన్ని కుట్రలు? ఎన్ని అబద్ధాలు?

అప్పటికి పరిస్థితి ఇంత కన్నా ఎంతో బావుంది కొత్తగా వ్యాపారం మొదలెట్టి కుచ్చు టోపీ పెట్టుకున్న పూల రంగడిలా ఉన్నాను......

చైతన్యని కాదని నన్నే చేసుకోడానికి అదే కారణం కాదు. ఎందుకంటే అప్పటికే వాడి పరిస్థితి ఎంతో గొప్పగా ఉంది...ఎన్నోరెట్లు బావుంది. నేను కొత్త స్కూటర్ మీద ఎంగిడి గూడెం రాజాగారి తమ్ముడిలా తిరుగుతుంటేవాడు నాలుగు రకాల కొత్త కార్లలో మైసూరు మహారాజాగారి పెద్దకొడుకులా తిరుగుతుండే వాడు. ఆస్థిలో, డబ్బులో, అంతస్థులో నేను వాడికి పోలికేకాదు-

అయినా అరుణ నన్నే ప్రేమించింది. నన్నే చేసుకుంది.

అందుకే చైతన్యకి నా మీద కోపం- వాడికి కంపకింపు.

బస్సెక్కిన అరుణ ఇంకా నా కళ్ళ ముందు కదుల్తూనే ఉంది. చైతన్య ఇంట్లోకి వచ్చాడు-

నాకు అరచేతుల్లో గుండు సూదులు గుచ్చుకుంటున్నట్టుగా ఉంది ఇప్పుడే కాదు- వాడెప్పుడొచ్చినా అంతే


ప్రతి మాటలో, కదలికలో అయిశ్వర్య పంతుడి నన్న అహంకారం గర్వం.

ముఖ్యంగా వ్యాపారంలో నేను దెబ్బతిని-శూన్యంగా కనిపిస్తున్న భవిష్యత్తుని తల్చుకుని భయపడి, బాధ పడే రోజులొచ్చినప్పట్నుంచే వాడి పొడ అసలు కిట్టడం లేదు. అదేం చిత్రమో-నా పరిస్థితి అధ్వాన్నం అయినప్పట్నుంచే వాడి రాకపోకలు ఎక్కువయ్యాయి

ఈ ఇల్లు వాడి స్వంత మైనట్టుగా వస్తాడు. అరుణ వాడి మనిషైనంత చనువుగా ప్రవర్తిస్తాడు అలాగని నాకు

ఛాన్స్... ఛాన్స్

— వీరభద్రరావ్ పమ్మి



అరుణ మీద అపనమ్మక లేదు. నిప్పుకేనా చెదలపడు తుందేమోకాని...

ఆమె అరుణ...నా అరుణ...

చైతన్య వచ్చిన పుడల్లా-తను ఏ కాంట్రాక్టు సంపాదించినదీ, అందులో ఎన్ని లక్షలు మిగుల్తుందో- ఏకారు అమ్మి ఏ కారు కొన్నాడో...ఏవి ఏవిటో చెప్తాడు. ఇవన్నీ అరుణ వినేటట్టుగా చెప్తాడు.

ఆమెముందు తన గొప్పచాటు కోడానికో-నన్ను ఆమెముందు హీన పరచడానికో నా కే అర్థం కాదు.

వాడు వెళ్ళిపోయాక "ఈ బోరుగాడు మనింటికి రాకుండా చెయ్యలేవా?" అంటుంది అరుణ

చెయ్యలేను ..

ఎందుకంటే వాడికి నేను డబ్బు ఇవ్వాలి. ఒకటి, రెండుకాదు...పదివేలు ఇవ్వాలి...

"రావద్దు" అని ఖచ్చితంగా చెప్పడానికి వాడెప్పుడూ అరుణతో అసభ్యంగా ప్రవర్తించలేదు. కాని వాడి చూపులు తన కసహ్యం అంటుంది- అరుణ.

అసలు నాకు అంత డబ్బు అప్పు ఇవ్వడంలో-అందులోనూ నేను వ్యాపారంలో ఓ పక్క మునిగి పోతున్నానని తెలిసీ-ఏదైనా ఆంతర్యం ఉందేమో నని నా కను మానం.

వాడి రాక నాకు యిష్టంగా లదు. కాని వాడికి ఆవిషయం చెప్పలేను

లోపలికి వచ్చి వెనకాల జేబులోంచి

విస్కీ బాటిల్ తీశాడు. "నీతో కలసి తాగి చాలా కాలమైంది. అందుకే వచ్చాను." అన్నాడు.

'నాకు తాగాలనిలేదు. నువ్వు ఒకడివెయ్యి పూడవయా!' అన్నాను.

"అరె కొత్తగా—నకోసం అంత దూరం నుంచి వస్తే కాదంటావా?" అని లోపలికి వెళ్ళి తానే రెండు గ్లాసులు తెచ్చాడు. "సోడా ఉందా?" అనడిగాడు.

లేదన్నట్టుగా తలాడించాను.

"ఆ-అవును. అన్నట్టు ఫ్రిజ్ అమ్మేసావు కదూ!"

వాడెందుకు ఆ మాటన్నాడో నాకు అర్థమైంది.

లోపలికెళ్ళి తనే జగ్‌లో నుంచి నీళ్ళు తెచ్చాడు.

రెండు గ్లాసుల్లో విస్కీ పోసి మంచి నీళ్ళు కలిపాడు.

నేను వద్దంటుంటే వినకుండా బల వంతంగా నాచేతిలో గ్లాసు పెట్టాడు.

వాడు ఎలాగూ వదలడని నాకు తెలుసు...సిప్ చేసాను.

మళ్ళీ అరుణ నా మనసులో మెదిలింది. ఓవారం రోజులు తల్లిగారింట్లో వస్తానని చెప్పి వెళ్ళింది. వ్యాపారంలో నా పరిస్థితి తారుమారయ్యాక ఆమె తల్లి గారింటికి వెళ్ళడం ఇదే మొదటి సారి...

ఆమె ఇక్కడ కన్నా ఆనందంగా, సుఖంగా ఉంటుందని నాకు అనిపిస్తోంది.

గ్లాసు నోటి దగ్గర పెట్టుకుని మళ్ళీ తాగాను. విస్కీ బాగా స్ట్రాంగ్‌గా ఉంది. గొంతు మండింది. నోటికి వాసన కూడా అదోలా ఉంది.

మరో రెండు పెక్కుల్లో గ్లాసు ఖాళీ చేసాను.

వెంటనే మళ్ళీ గ్లాసులో విస్కీ పోస్తున్నాడు. నాకు తాగాలనిలేదు. పైగా ఏదో వాసన, అదోరకమైన ఫీలింగ్...ఆ సమయంలో అరుణ ఇంట్లో లేదని తెలిసి వాడు వచ్చి నా చేత బలవంతంగా విస్కీ తాగిస్తున్నాడు.

నాకేదో అనుమానంగా ఉంది.

అంతకు మించి భయంగా ఉంది.

విస్కీలో నీళ్ళు కలిపి నా చేతికి అందించాడు.

సిప్ చేసి సిగరెట్ ముట్టించాను.

"నాకు పది లక్షల రూపాయల కాంట్రాక్టు వచ్చింది."

"మంచిదే కదా!"

"ఇంత పెద్ద కాంట్రాక్టు ఇంతక ముందు రాలేదు. కనీసం ఆరు మిగ ల్తుంది.

నేనేమీ మాట్లాడ లేదు.

నా కసలు మాట్లాడాలని పించలేదు.

"నువ్వు వ్యాపారానికి పనికిరావు. ఆ విషయం నువ్వ్ ముందుగా తెల్సుకుం బావుండేది."

వాడు నన్ను మానసికంగా హింసిం చాలని చూస్తున్నాడు.

అరుణ నా భార్య అని వాడి ఏడుపు

"నువ్వు అన్ని విధాలా పతనమై యావు. ఊర్నిండా అప్పులు. ఆ వి యం ఊరంతా తెలుసు. అరుణ తెలుసు"

వాడు గోడ మీదున్న ఫోటో కేసి చ స్తున్నాడు చీకటంత నల్లటిజుట్టు-వెన్నె లంత తెల్లటి నవ్వు, ముట్టుకుంటే కాల యేమో అన్నట్టుగా ఉన్న గులాబీ రం

పెదాలు. .

వాడు తదేకంగా ఫోటో కేసి చూస్తు న్నాడు

"ఆఖరికి అరుణకూడా నన్ను వదిలేసి వెళ్ళిపోయింది

వాడు ఎటు ఆలోచిస్తున్నాడో, ఎటు మాట్లాడుతున్నాడో నాకు అర్థం కావడం లేదు

నిజమే—అరుణ నేను పోట్లాడుకున్న రోజులున్నాయి మా మధ్య కలతలు, కన్నీళ్ళు వచ్చిన రోజులు ఉన్నాయి. అంత మాత్రం చేత.

అరుణ నన్ను వదిలేసి శాశ్వతంగా పుట్టింటికి వెళ్ళిపోయిందని చైతన్య అను కుంటున్నాడు

అది నిజం కాదు—ఆమె మళ్ళీ వస్తుంది.

ఆ విషయం వాడికి చెప్పాలి చెప్పా లని మెదడులో ఆలోచన ఉంది మెదడు ఇచ్చే ఆజ్ఞల్ని నోరు సరిగా రిసీవ్ చేసు కోవడం లేదు. చేసుకున్నా అమలు పర్చ డం లేదు.

ఇదేమిటి! ఈ విస్కీ నా మీద ఇంత మోసంగా పని-చేస్తోంది

కొంప తీసి ..

"ఒకపక్క అప్పులు - మరో పక్క చెదరిపోయిన సంసారం ఈ పరిస్థితుల్లో నీకు ఒక్కటే మార్గం .. "

నేను మౌనంగా వాడి కేసి చూస్తు న్నాను

"ఆత్మహత్య చేసుకోడ మొక్కటే సరైన మార్గం"

"ఏం మాట్లాడు తున్నావ్‌రా - నీకే మన్నా పిచ్చెక్కిందా ?"

బలవంతంగా మాటలు పెకలించి గట్టి గానే అన్నాను.

రేపో-జరగాల్సింది జరుగుతుంది నీ తాప్పు కొంచెం సేపు కదలవు - నువ్వు లేచి లేవు మరో పది నిమిషాల్లో నువ్వు స్పృహ తప్పుతావు"

గ్లాసు టేబుల్ మీంచి చేతులోకి తీసుకో బోయాను చైతన్య మెరుపులా గ్లాసుతీసే సుకున్నాడే

నాకు అర్థం అయ్యింది వాడికి పిచ్చె క్కింది అరుణని స్వంతం చేసికోవా లనే పిచ్చి-అరుణని పొందాలనే పిచ్చి

"విస్కీలో విషం కలిపావనుకుంటు న్నావా? నేను అంత పిచి వెధవను కాను.

నేను కలిపిన మందు నిన్ను కదలకుండా చేస్తుంది. అంతే కాదు - మరో రెండు గంటల తర్వాత నువ్వు మందు లోపలికి తీసుకున్నావన్న సాక్ష్యం కూడా శరీరంలో మిగల్చదు."

నాకు అంతా గజిబిజిగా ఉంది.

"కొంత కాలం క్రితం మనిద్దరం కలిసి ఓ సినిమా చూశాం. గుర్తుందా- అందులో చంపదల్చుకున్న వ్యక్తిని కదలకుండా చేసేందుకు విస్కీలో మందు కలుపుతాడు. వాడు మత్తులోనికి జారిపోయాక ఇంటికున్న తలుపులన్నీ మూసేసి. గ్యాస్ సిలిండర్ ఓపెన్ చేసి వెళ్ళిపోతాడు. ఆ సినిమా అప్పట్నుంచి నా మనస్సులో కదలుతూనే ఉంది. ఇన్నాళ్టికి నాకు సరైన సమయం దొరికింది."

నేను శూన్యంలోనికి చూస్తున్నాను!

నేను కాపురం ఉంటున్న ఫ్లాటు చిన్నది అది ఆరు అంతస్తుల మూలగా ఉంది. కొద్ది సేపట్లో నేను స్పృహ కోల్పోతాను. ఊక్కిందా అప్పులు. అరుణ దక్కదు నేను.

తలుపులన్నీ వేసేసి గ్యాస్ సిలిండర్ ఓపెన్ చేసేసివాడు వెళ్ళి పోతాడు. స్పృహలోలేని నేను గ్యాస్ పీలుస్తాను... ముక్కుల్లో గ్యాస్. ఊపిరితిత్తుల నిండా గ్యాస్...ఊపిరాడదు - ఆక్సిజన్ దొరకదు.

'మర్నాడు పేపర్లో ఫలానా వ్యక్తి నిర్లక్షంగా గ్యాస్ వదిలేసి విస్కీ మత్తులో ఊపిరిరాడక చని పోయాడు' అని వస్తుంది

వాడి పన్నాగం నాకు పూర్తిగా అర్థమైంది

ఇది హత్యాకాదు ఆత్మహత్యా కాదు కేవలం నిర్లక్ష్యంవల్ల జరిగిన మరణం-ఆ విషయం అందరు నమ్ముతారు."

చైతన్య ఆనందంగా ఉన్నాడు హుషారుగా న్నాడు.

మరో విజయం సాధించిన మనిషిలా పెదాలు తడుపుకున్నాడు-అరుణ ఫొటో కేసి చూస్తున్నాడు.

"కొంప తీసి ఈ కేసులో అరుణని ఇరికించవుగా!" అతి కష్టం మీద బలవంతంగా అన్నాను.

"నేనంత పిచ్చి వెధవని కాదు - అరుణ జైల్లో ఉంటే నాకేం ఉపయోగం? నా చేతుల మధ్య ఉండాలిగాని..." వాడు నవ్వుతున్నాడు.

"అరుణ అలాంటిది కాదు."

"పిచ్చివాడా! పరిస్థితులు మనిషిని మారుస్తాయి... రేపటికి నువ్వుండవు. అరుణ మొదట్లో బాధ పడుతుంది. నాని రానురాను... నా ఆదరణకి, అభిమానానికి లొంగి పోతుంది. అప్పుడు నాన్న ఆమెను పీడుతాడు. కాల్లకున్నట్లా వెంట పడతారు. ఏ దిక్కుతోచక నావెంటేవచ్చి పోతుంది.

ఆ సమయంలో నేను ఆమెను ఆదు కుంటాను, ఆమెకోసం...కేవలం ఆమె కోసం నీ అప్పులన్నీ తీరుస్తాను. ఆమె నా స్వంతమైపోతుంది."

చైతన్య పకపక నవ్వుతున్నాడు.

నాకులేచి వాణ్ణికాలితో బలంగా తన్నాలని ఉంది కాని లేవలేను ఒక్క కండరమూ కదలడం లేదు

గట్టిగా అరవాలని ఉంది

గొంతు పెగలడం లేదు విస్కీలో వాడు కలిపిన మందు నామీద ఘోరంగా పనిచేస్తోంది

"చూశావా! నువ్వు అప్పుల పాలైపో

వడం నా కెంత లాభమో?"

చైతన్య మళ్ళీ నవ్వాడు.

నేను వాడికి దొరికిపోయాను. దారుణంగా దొరికిపోయాను. ఆరో అంతస్తులో ఓ మూలఫ్లాట్‌లో ఇంత అర్థరాత్రి నన్నెవరూ రక్షించలేరు. నేను హెల్ప్‌లెస్‌గా చచ్చిపోతున్నాను...

నేను చూస్తుండగానే ఇంటి కిటికీలన్నీ మూసేశాడే. వెంటిలేటర్‌కి షట్టర్ బిగించాడు. వంటింట్లోకి వెళ్ళి గ్యాస్ ఆన్ చేసివచ్చాడు

చివరగా నాకేసి ఓ విషపుచూపు చూసి మెయిన్ తలుపు గట్టిగా మూసేసి బైట బోల్టు పెయ్యకుండా వెళ్ళి పోయాడు.

నాకు ఒళ్ళంతా చెమటలు పట్టేసాయి.

తెల్లారేసరికి నేనుండను. నీ చావు నీకు ముందే తెలియడానికి మించిన ఘోరం మరొకటి లేదు.

నేను అరుణ ఫొటోకేసి చూశాను.

వెర్రిపిల్ల...


మూడేళ్ళ సంసార జీవితంలో ఆమె కష్టాలే ఎక్కువగా అనుభవించింది. నా చావుతో ఆమె సుఖపడుతుందా?

చైతన్య నా అప్పులన్నీ తీర్చి-ఆమెకు సాయం చేసి ఆమెను లొంగ దీసుకుంటాడు. పరిస్థితులు- మనిషిని తల ఒగ్గేట్ట చేస్తాయి. అరుణకూడా పరిస్థితులకు తల ఒగ్గుతుంది.

కాని....కాని

చైతన్యం శాడిస్టు - పైగా అరుణ పూర్వం తనని కాదని నన్ను చేసుకుందన్న కోపం కూడా ఉంది.

వాడు ఆమెను సుఖపెట్టడు. సుఖపడనివ్వడు.



ఆమెను హింసిస్తాడు.

పాపం అరుణ...

నన్ను ప్రేమించి నందుకు-నన్ను కట్టుకున్నందుకు కష్టాలు పడింది కష్టాలు పడబోతోంది.

ఫోటోలో అరుణ నాకు రెండు అరుణల్లా నాలుగు అరుణల్లా, ఎనిమిది అరుణల్లా కనిపిస్తోంది


నాకు మత్తు వచ్చేస్తోంది. నాకు స్పృహ తప్పుతోంది

గుడ్‌బై అరుణా! గుడ్‌బై!

నాకు ఏమీ తెలియడంలేదు.......

ఆ కంగారులో, ఆ భయంలో, ఆ సమయంలో నాకు గుర్తురాలేదు, చైతన్యకి తెలియని ఒక విషయం ఉంది. అప్పులు పాలైపోయిన నేను గ్యాస్ అయిపోయి పదిహేను రోజులైనా డబ్బు లేక సిలిండర్ బుక్ చేయలేదు.

పదిహేను రోజులుగా అరుణ కిరసనాయిల్ మీదే వంట చేస్తోంది.



రైల్వే స్టేషన్ కోలాహలంగా వుంది. పరిగెడుతూ వచ్చి కదలడానికి సిద్ధంగా వున్న రైలు ఎక్కాను. నా నెంబరు వెతుక్కుని సీటుని సమీపించేసు. డామిట్! నేనసహ్యించుకునే సింగిల్ సీట్. లేకపోతే ఫ్లయిట్‌లో వెళ్ళాల్సిన నేను తప్పని సరి పరిస్థితుల్లో యిలా ట్రైన్ ఎక్కాలసి రావటం అదీ కనీసం ఫస్ట్ క్లాసైనా కాకపోవటం ఓహ్! హెల్!

ఈ రైలు యింకా కదలదేం? సంగీతాపిక్చర్స్ వాళ్ళ యూనిట్ అంతా ఈ పాటికి వాల్తేరు చేరుకుని వుంటారు. నాకోసం ఎదురు చూస్తుంటారేమో. అసలే ఆ ప్రొడ్యూసర్‌కి ముక్కు మీద కోపం. ఏం ఎగుకుతున్నాడో! కానీ మనిషి మంచివాడు. నా నవల సినిమాగా తీసినప్పుడు నేను పెట్టిన కండిషన్లన్నిటికీ వొప్పుకున్నాడు. ముఖ్యంగా పాత్రలు, నవలలో ఏ మార్పూ చెయ్యకూడదన్నది. ఆ సినిమా సూపర్ హిట్ కావటంతో తన నెక్స్ట్ పిక్చర్‌కి కూడా నా నవలే తీసుకున్నాడు. సంభాషణలు కూడా నన్నే రాయమన్నాడు. ఇప్పుడా పని మీదే అర్జంట్‌గా బయల్దేర వలసి వచ్చింది. రేపటివేళకి ఇక్కడికి తిరిగి చేరుకోగలనో లేదో! సాహితీ సమాఖ్య వారి సభకి అధ్యక్షత వహిస్తానని మాటిచ్చేను.

రైలు మెల్లిగా కదలి స్పీడందుకుంది. సీట్లో సర్దుకుని కూచుంటూ అప్పుడు గమనించేను ఎదుటి సీట్లోని అమ్మాయిని. పరిశీలనగా చూశాను. చాలా మామూలు అమ్మాయి. నీలి రంగు కాటన్ చీరలో

సంపూర్ణంగా వుంది. ఏదో పుస్తకంలో పూర్తిగా మునిగి పోయి పరిసరాలను కూడా మర్చిపోయి నట్టుంది. దృష్టి మరల్చి కంపార్ట్ మెంటంతా పరికించాను చాలా మటుకు పంజాబీలు కన్పించారు బహుశా ఏదో సౌత్ యిండియా టూర్ వేసుకున్నట్టున్నారు. తిరిగి నా చూపులు ఎదుటి అమ్మాయిపై పడ్డాయి. ఇంకా అలాగే పుస్తకం చదువుతోంది. అంత దీక్షగా చదువుతున్న పుస్తక మేమిటా అని చూశాను. ఫెమీనా! పక్కనే బ్యాగు లోంచి తొంగి చూస్తున్న ఇంకో పుస్తకం కన్పించింది. పరీక్షగా చూశాను. అది నా నవలే, అయితే తెలుగమ్మాయే నన్న మాట. సాధారణంగా ఆ వయసు అమ్మాయి అందరికీ నేనే అభిమాన రచయితను. అభిమాన రచయిత ఏమిటి ఆరాధ్య రచయితని కూడా! నా అభిమానుల్లో ఎక్కువ శాతం కాలేజీ అమ్మాయిలూ, అబ్బాయిలే, యువతరం రచయిత నన్న బిరుదు కూడా నాకుంది. ఈ అమ్మాయి తలెత్తి ఒక సారి చూస్తే బాగుండును. (నా ఫోటో అన్ని మాగజైన్స్‌లో తరుచూ ప్రచురింప బడుతూనే వుంటుంది. కాబట్టి గుర్తించదేమోనన్న సందేహం లేదు.) ఎదురుగా వున్నది ప్రఖ్యాత రచయిత మధు అని తెలుసుకున్నప్పుడు ఈమె భావాలెలా వుంటాయి? ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరి అవుతుందేమో!

కానీ ఎంతసేపైనా ఆమె తన పుస్తక పఠనం ముగించేటట్టు కన్పించ లేదు. ఆమె దృష్టిని మళ్ళించేందుకు చిన్నగా పొడి దగ్గు దగ్గాను. తలెత్తి చూసిందామె చిన్నగా నవ్వి అన్నాను. "హలో, నా పేరు మధు వాల్తేరు దాకా వెళ్తున్నా. మీ రెందాకా?" "నేనూ అక్కడి కే." క్లుప్తంగా జవాబిచ్చి తిరిగి పుస్తకంలో తల దూర్చిందామె.

నన్ను గుర్తించినట్టు ఎక్కడా కన్పించ లేదు. కనీసం మాట్లాడ్డానికి కూడా ఇంట్రెస్టు చూపటం లేదు. ఐనా ఈ అమ్మాయి గుర్తు పట్టాలని తనకెందుకింత తాపత్రయం? తనకి అభిమానులకి కొదవా? లేదే! ఎంతో మంది అందమైన అమ్మాయిలు, తను ఒక్క మాట మాట్లాడితే చాలని పొంగి పోయే వాళ్ళు, తన కోసం ప్రాణాలైనా యిచ్చే వాళ్ళు వున్నారు. ఆఫ్టరాల్, ఈ అమ్మాయి, ఈ మామూలు అమ్మాయి తనని గుర్తించక పోతే తన ప్రతిష్ఠకేమిటి లోటు? కానీ... ఈమె కళ్ళల్లో నా పట్ల ఆరాధన, మెచ్చికోలు చూడక పోతే తనలోని రచయిత 'యిగో' తృప్తి పడేట్టు లేదు. ఆ పట్టుదల తోనే సంభాషణ కొనసాగించేను,

మీ పేరు తెలుసుకోవచ్చా? ఈ సారి ఆమె కొంచెం విసుగ్గానే తలెత్తింది. నా పేరు శైలజ. యూనివర్శిటీలో ఎమ్. ఎస్సీ లో జాయిన్ కావటానికి వెళ్తున్నాను. సబ్జెక్టు జెనటిక్స్. గబగబా చెప్పటం ముగించి, చాలా? ఇంకేమైనా చెప్పాలా? అన్నట్టుగా చూసింది. నా గురించేమీ అడగదేం? నా అంతట నేనే రచయితనని చెప్పుకోవటం ఎలా? ఒక ఐడియా వచ్చింది. బాగ్ తెరచి. ఇంకా మార్కెట్లోకి రాని నా కొత్త నవల ఒకటి తీశాను. ఇది సీరియల్‌గా సంచలనం సృష్టిస్తోంది. పబ్లిషర్ ముందుగా నాకొక కాపీ పంపాడు ఈ పుస్తకం చూస్తే ఆమె తప్పక అడుగుతుందని. సీరియస్‌గా చదు

వుకున్నట్టుగా నటించటం మొదలెట్టాను. కాని డామ్‌డేవ్స్ట్. శైలజ నా పుస్తకం వైపన్నా చూడలేదు ఎంత సేపటికీ. ఇక లాభం లేదు. డైరక్టుగా చెప్పెయ్యాలని నిశ్చయించుకున్నాను. "మీరు పుస్తకాలు ఎక్కువగా చదువుతారనుకుంటాను?" అడిగాను సంభాషణ మళ్ళీ మొదలు పెడుతూ. ఈసారామె ముఖంలో కొంచెం ఉత్సాహం కన్పించింది. "అవునండి. పుస్తకాలు చదవడం నా ముఖ్యమైన హాబీ, కన్పడిన ఏ పుస్తకమూ వదలను." "మీ అభిమాన రచయిత ఎవరు?" ఉత్కంఠతో అడిగాను. ఆమె "మధు" అంటుందనీ, "ఆ మధు మీ ఎదురుగానే వున్నాడు" అని చెప్పగానే ఆమె ముఖంలో మారే భావాలని చూద్దామని ఆశ పడ్డ నాకు నిరాశ మిగిలింది. "యిర్వింగ్ వాలెస్! కళ్ళు మెరుస్తుండగా అందామె." ఎంత గొప్పగా రాస్తాడండీ ఆయన. ఆయన ప్రతీ నవలా అద్భుతం చదువుతుంటె ఆ సంఘటనలన్నీ నిజంగా జరిగినవేనేమో అన్పిస్తాయి తప్ప ఫిక్షన్ అన్పించవు. ఆయనకి సాటి వచ్చే రచయితలే లేరు నాదృష్టిలో. ఆయన లేటెస్ట్ నావల్ మీరు చదివారా? అంటూ... ఆమె యింకా ఏదో చెప్పబోతుంది. నాకు ఒళ్ళు మండి పోతోంది. డామిట్! యిప్పటి అమ్మాయిలకి యింగ్లీషు నవల్ల గురించీ, రచయితల గురించి మాట్లాడ్డం ఫాషనై పోతోంది. తేనెలూరే తెలుగుండగా ఈ యింగ్లీషు పిచ్చేమిటి? పళ్ళు బిగువున ఓర్పుగా ఆమె ఉపన్యాసం కాస్సేపు విని అడిగేను. "తెలుగులో మీ అభిమాన రచయిత ఎవరు?" అని ఆ అమ్మాయి ముఖ కవళికలు ఒకసారి మారి పోయాయి. సారి అండీ, నాకు...నాకు తెలుగు చదవటం రాయటం రాదు. కేవలం మాట్లాడగలనంతే. మా నాన్నగారి ఉద్యోగ రీత్యా చిన్నప్పట్నించీ కలకత్తాలోనే పెరిగాను. అమ్మ బెంగాలీ, డిగ్రీ కలకత్తాలోనే కంప్లీట్ చేసి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కి వాల్తేరులో సీటొస్తే వెళుతున్నాను. నేను ఒక్కసారి నీరుగారిపోయాను. అయ్యో! ఇంత సేపట్నించీ పడ్డ శ్రమంతా వృధా అయిందే. సడెన్ గా నా చూపులు ఆమె బాగ్‌లో వున్న నా నవల పైన పడ్డాయి. మీకు తెలుగు చదవటం రాదన్నారు. మరి ఈపుస్తకం?" సందేహంగా అడిగాను. ఆమె తేలిగ్గా నవ్వేసి "ఓ అదా! నా ఫ్రెండ్‌కి ఈ పుస్తకం వాల్తేరులో దొరకలేదుట, కొని తెమ్మని లెటరు వ్రాస్తే తీసుకెళుతున్నాను. అయినా ఈ పుస్తకాల్లో ఏముంటాయి? యిర్వింగ్ వాలెస్ నవలలు ఒక్కసారి చదివి చూడమనీ ఎన్నో సార్లు చెప్పానుదానికి. వినదే మొండి ఘటం." ఈ మాటలు విన్నాక ఆ పుస్తకం నేనే రాశానని చెప్పాలన్పించలేదు. "మీరు కూడా నావెల్స్ చదువుతారా?" కుతూహలంగా అడిగిందామె. చదవడం కన్నా ఎక్కువగా రాస్తాను, నీరసంగా చెప్పాను. ఓ! మీరు రైటరన్నమాట? మీపేరు? "మధు" నిర్లిప్తంగా చెప్పాను. "మధు...నేనెప్పుడూ విన్న జ్ఞాపకం లేదు. వాల్తేరులో మా ఫ్రెండ్స్‌కి తెలుస్తుందనుకుంటాను. మీరెన్ని పుస్తకాలు రాశారు?" 'ఒక్కటే' కసిగా అన్నాను. పరిచయమైన ప్రతి వారి పొగడ్తలనూ, అభిమానాన్నీ అందుకున్న నాకు ఉక్రోషం వస్తోంది. 'ఒక్కటేనా! యిర్వింగ్ వాలెస్ చాలా రాశాడు.

గుర్తుందా
కాలేజీలో మొదట రోజు?

వర్ణింపనలవి గాని ఆనాటి ఆనందం గుర్తుందా? రెక్కలు విప్పిన పక్షిలా స్వేచ్ఛను అనుభవించిన రోజు? క్రొత్త స్నేహితులతో పాటు క్యాంటీన్‌లో త్రాగిన మొదటి లిమ్కా ఆనందం నిమ్మకాయ నీరులా మజానిచ్చే ఆ లిమ్కా రుచి మాధుర్యం ప్రతి మారూ లిమ్కా త్రాగినపుడు వస్తుంది కదూ జ్ఞాపకం?



లిమ్కా. నిమ్మ రుచి సదా ఆనందపు అనుభూతి!

Limca

ARTIFICIALLY FLAVOURED CONTAINS NO FRUIT JUICE OR FRUIT PULP

అసలు అతను ఏదైనా పుస్తకం మొదలు పెట్టేముందు ఆ సబ్జెక్టు గురించి ఎన్నో ఏళ్ళు పరిశోధన చేసి గానీ రాయడట... మళ్ళీ ఉపన్యాసం మొదలు. ఈవిడకి ఇర్వింగ్ వాలెస్ పేరెత్తితే లోకం తెలియదు కాబోలు. ఏదో చెప్పి చెప్పి అలసి ఆమె, సగం విని, వినకా నేను. మాకు తెలియకుండానే నిద్రలోకి జారుకున్నాం.

తిరిగి మెలకువ వచ్చేసరికి రైలు వాల్తేరు స్టేషన్లో ఆగి వుంది. ఆదరా బాదరా లేచి సామాన్లు సర్దడం మొదలు పెట్టాను. ఎదుటి సీటమ్మాయి అప్పుడే దిగి పోయి నట్టుంది. పరచిన బెడ్ షీట్ మడత బెట్టబోతూ ఆగాను. బెడ్‌షీట్ క్రింద కొంత డబ్బూ, ఒక కాగితమూ కన్పించాయి. ఆత్రంగా చదవడం ప్రారంభించాను:

మాష్టారూ.

నా అక్షరాలు మీరు చదవబోతారనుకుంటేనే ఏదో థ్రిల్, చేతులు వణుకుతున్నాయి. నేను మీ అభిమానిని. పిచ్చిగా ఆరాధించే అభిమానిని. కానీ మీ కెప్పుడో ఉత్తరం వ్రాయటానికి ప్రయత్నించలేదు. అర్హత నాకు లేదనుకునే దాన్ని.

మీరు యిప్పుడింత పాపులర్ కాక ముందు అంటే నాటకాలూ, చిన్న కథలూ రాసేటప్పుడే మీలో గొప్పతనాన్ని గుర్తించాను. మీరు ఎప్పటికైనా గొప్ప పేరు తెచ్చుకుంటారని వూహిస్తుండేదాన్ని. ఎక్కడ మీ కథ కన్పించినా కట్ చేసి దాచేదాన్ని. నేనూహించినట్లే మీరు గొప్పవారయ్యారు. పేరు తెచ్చుకున్నారు. నాలాటి అభిమానులు మీకిప్పుడు లక్షలమంది. కానీ ఎందుకో–నేను వాళ్ళందరి కన్నా మీకు దగ్గర దాన్ననిపిస్తుంది. (బహుశా అందరూ నాలాగే అనుకోవచ్చు) మీరు ఒక్కొక్క మెట్టూ పైకి వెడుతూంటే ఆ విజయాలన్నీ నావే అన్పిస్తాయి. మిమ్మల్ని ఒక్కసారి చూడాలనుకునేదాన్ని. ఒక్కసారి మా ఊళ్ళో మీకు జరిగిన సన్మాన సభలో మీ ఆటోగ్రాఫ్ ఎలాగైనా సంపాదించాలని విశ్వ ప్రయత్నం చేశాను. కానీ ఆ జనంలో మిమ్మల్ని సమీపించ డానికే వీలుగాలేదు. కనీసం మిమ్మల్ని దూరం నుంచైనా కళ్ళారా చూడలేక పోయాను.

నిన్న రాత్రి ప్లాట్ ఫామ్ మీద పచారు చేస్తూ వస్తున్న మిమ్మల్ని కిటికీ నుంచి చూశాను. కలో నిజమో అర్థం కాలేదు. మీరు నేనున్న కంపార్ట్ మెంట్ నెక్కేసరికి ఆశ్చర్యంలో తల మునకలయ్యాను. ఇక మీరు సరాసరి ఎదుటి సీట్లో కూర్చోగానే ఆనందంతో నా గుండె ఆగినంత పనయ్యింది. ఏం చెయ్యాలి? నా ఎదుట వున్నది ఎప్పుడూ నా వూహల్లో వుండే వ్యక్తి. ఏం మాట్లాడాలి? పుస్తకం చదువుతున్నట్టు నటిస్తూ ఆలోచించాను. మాష్టారూ! నేను చాలా మామూలు అమ్మాయినండీ. అద్భుతమైన అందమూ, అఖండమైన తెలివి తేటలు, యివేవి లేవు మీ నుంచి గుర్తింపు పొందడానికి. మిమ్మల్ని చూడగానే, "నమస్కారం సార్! నేను మీ అభిమానిని. మీ రచనలంటే ప్రాణం. మీ నవలలన్నీ చదివాను." ఈ రకంగా అన్నాననే అనుకోండి. ఆ మాటలు యింతకు ముందు ఎంతో మంది నోట విన్న మీకు చాలా మామూలుగా అన్పించవచ్చు. అందుకే నా ప్రత్యేకత తెలియ బర్చడానికే చిన్న

అబద్ధం ఆడేను. నేను కలకత్తాలో చదివిన మాట నిజమే కానీ తెలుగు చదవడం రానటం మాత్రం అబద్ధం అమ్మ బెంగాలీయే కానీ తెలుగులో కవితలు రాస్తుంటుంది. మా యింట్లో అందరం సాహిత్య పిపాసకులం. తెలుగులో యిప్పటి దాకా ప్రచురింప బడిన పుస్తకాలన్నీ మా యింటి లైబ్రరీలో వున్నాయి.

నేనాడిన అబద్ధానికి నన్ను దయచేసి క్షమించండి. అన్నట్టు నా పేరు కూడా శైలజ కాదు. మీ కథలో శైలజ పేరు తరుచూ కన్పిస్తుంటుంది. అందుకని అలా చెప్పాను. దీనికీ క్షమించండి. యిక పోతే మీ దగ్గరున్న మీ కొత్త నవల తీసుకుంటున్నాను. ఎన్నాళ్ళనించో ఆ నవల కోసం ఎదురు చూస్తున్నాను. అదీ గాక ఆ పుస్తకం మీద మీ స్వహస్తాలతో మీ పేరు రాసుకున్నారు కదూ? మీ ఆటోగ్రాఫ్ యింత తేలిగ్గా దొరుకుతుంటే ఎలా వొదులు కోవటం? దీనికి క్షమించరి యక్కర్లేదేం! పుస్తకం ధర వుంచి వెళుతున్నాను.

ఇంకో మాట! ఇర్వింగ్ వాలెస్ కన్నా నా దృష్టిలో మీరే గొప్పవారు. ఎందుకంటే మీకు కావాలనుకుంటే యింగ్లీష్‌లో అతనంత గొప్పగానూ రాయగలరు గానీ మీలా అతను తెలుగులో రాయలేడు కదా?

ఇంక వుంటాను. ఇప్పటికి ఈ అభిమాని మీకు గుర్తుంటుంది కదూ?

ఇట్లు
ప్రీతి

సిల్లీ గర్ల్! ఉత్తరం మడుస్తూ నవ్వుకున్నాను. తనకి తెలుగు చదవడం రాదన్నది అబద్ధమని ముందే గ్రహించాను కాకపోతే ఏ ఉద్దేశంతో అబద్ధమాడుతోందో మాత్రం తెలియ లేదు. ఇప్పుడర్థమైంది.

యండమూరి వీరేంద్రనాథ్

ఆరోజు ఆదివారం. ఆరాత్రి పన్నెండింటికి పారాచ్యూట్స్, నిశ్శబ్దపు చీకట్లో క్రిందికి దిగాయి. పసిగట్టిన వేటకుక్కలు భయంకరంగా మొరగ సాగాయి. గార్డులు ఏం జరిగిందీ గ్రహించే లోపులో ఫ్లాష్‌లైట్స్ వెలిగాయి.

కాంతి భరించలేక కుక్కలు అరవటం మానేసాయి. గార్డులు పిచ్చెక్కినట్టు మిషన్ గన్స్ పేల్చసాగారు. నిద్రలో వున్న బానిసలు బయట వినపడుతున్న చప్పుళ్ళకి తలుపులు బ్రద్దలు కొట్టుకుని బయటకు రావటానికి ప్రయత్నించ సాగారు.


దాదాపు అయిదు నిముషాల పోరాటం జరిగింది. బులెట్స్ చప్పుళ్ళకి ఆడివి అదిరిపోయింది. అడవిలో మృగాలు వింటి నుంచి వెలువడిన బాణాల్లా పరుగెత్త సాగాయి. అంతా చెల్లాచెదరు అయిపోయాయి.

ఈ లోపులో మరిన్ని పారాచ్యూట్స్ దిగాయి. కొంతమంది గార్డులు అడవిలోకి పరుగెత్తారు. మరికొద్దిమంది గుళ్ళకి బలి అయ్యారు. చాలామంది లొంగిపోయరు. నీళ్ళలోదూకిన గార్డుల్ని మొసళ్ళు చంపేసాయి.

సైనికులకున్నంత ప్లానింగ్, శిక్షణ గార్డులకిలేదు. వాళ్ళ జీవితమంతా నిరాయుధులైన బానిసల్ని అదమాయించి పనులు చేయించుకోవటానికే సరిపోయింది. అందుకే నాలుగువైపుల్నుంచీ భారత సైన్యం చుట్టుముట్టే సరికి ఎక్కువ ప్రతిఘటన లేకుండానే లొంగిపోయారు. కుక్కలు చాలా వరకూ తుపాకి గుళ్ళకి బలి అయ్యాయి.

ఎన్నో సంవత్సరాలు ఆ అరణ్యపు గాఢాంధకారంలో బ్రతికిన బానిసలకి ప్రత్యూషపు వెలుగుతో పాటూ జీవితంలో స్వాతంత్రం కూడా లభించింది.

ఆ మరుసటి రోజు బయట పడిన సత్యాలుమాత్రం మొత్తం దేశాన్నే ముక్కు మీద వెయ్యి వేసుకునేలా చేసాయి.



బయట ప్రపంచానికి తెలియని ఆ అడవిలో...కాకులు దూరని చెట్ల మధ్య—ఎత్తైన కొండల నడుమ...దుర్గమమైన ప్రవాహాల ఆవతల...

దాదాపు 500 ఎకరాల్లో పెంచబడుతున్న "పాప్పీ" మొక్కలు (పపావర్ సామ్నీ ఫెరమ్) నుంచి ఏటేటా ఉత్పత్తి అయ్యే హెరాయిన్-దాదాపు పదిటన్నులుంటుందని అంచనా. హీనాతి హీనం-కిలో హెరాయిన్ ఖరీదు లక్షరూపాయలు అనుకున్నా, ఆ అడవిలో ఉత్పత్తి అయ్యే మొక్కల ఖరీదు 100,00,00,000 (వంద కోట్లు). పూర్వ కాలం ఒక సామంతరాజు తన సామ్రాజ్యం నుంచి పొందే రాబడి కన్నా ఇది వందరెట్లు ఎక్కువ.

ఎంతో కాలం నుంచీ దేశపు దక్షిణబొడ్డులో అరణ్యం మధ్య ఈ 'పొలాన్ని' సాగుచేస్తున్నా ఎవరికీ తెలియ లేదంటే అది దేశపు నేతల లంచగొండి తనానికీ, అసమర్థతకీ నిదర్శనం అని పేపర్లు వ్రాసాయి.

ఆరోజే, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, జానకీ రాముడు-భారతదేశంలో (అధికారపూర్వకంగానైనా సరే) పాప్పీ ప్లాంట్స్ పెంపకాన్ని నిషేధిస్తూ ఉత్తర్వు జారీ చేసాడు. ఆ ఆర్డినెన్సు వెంటనే అమలులో కొచ్చింది.

[ప్రపంచంలో పాప్పీ ప్లాంటేషన్ ఎక్కువగా వున్న దేశాలు రెండు. ఒకటి మనది. రెండు టర్కీ! మన దేశంలో-దాదాపు 1000 టన్నుల ఓపియమ్; కమీషనర్ ఆఫ్ నార్కోటిక్స్ పర్యవేక్షణలో పండించబడుతుంది కొన్ని మందుల తయారీలో ఉపయోగపడే ఈ (నల్ల)మందు ఉపకారంకన్నా దేశపు యువతకి ఎక్కువ అపకారం చేస్తుందన్న భావంతో అమెరికా, ఇండియానీ, టర్కీనీ వారివారి దేశాల్లో ఈ పంటని నిషేధించ వలసిందిగా కోరింది. అందుకోసం టర్కీకి 32వేల డాలర్లు ఋణంగా యిచ్చింపికూడా. కానీ మనదేశం దానికి ఒప్పుకోలేదు.

ఆ ప్రకారంగా 1972లో టర్కీ ఈ పంటని తమదేశంలో నిషేధించగానే భారతదేశం-ప్రపంచపు పంటలో ప్రథమస్థానం వహించింది! మనదేశంలో పెరిగే ప్రతీ పాప్పీ మొక్క కేవలం ఔషధాలతయారీకే ఉపయోగపడుతుందన్న-ఆత్మ-వంచనతో ప్రభుత్వం ఈ పెంపకాలకి ఇప్పటివరకూ అనుమతి ఇస్తూనేవుంది. దాదాపు నాలుగుకోట్ల విలువచేసే హీరాయిన్ పట్టుబడ్డప్పుడు-1811-1984 న **నిజంగా దేశంలో ఇంత పంట అనధికారంగా పండించబడుతుందా** అని ఆశ్చర్యం వెలిబుచ్చిన మొదటివ్యక్తి-కమీషనర్ ఆఫ్ నార్కోటిక్స్!']

అంతకుముందు ఏ ప్రెసిడెంట్ గానీ—ప్రధానమంత్రిగానీ చేయలేని పనిని జానకీరాముడు చేసాడు

—పాప్పీ ప్లాంటేషన్‌ని దేశంలో రద్దు చేయించడం!

దీనివలన కొంతమంది ఎయిర్ ఇండియా అధికారులు-చాలామంది కస్టమ్స్ అధికారులు నష్టపోయారు. అంతర్లీనంగా నష్టపోయింది మాత్రం దేశపు గుత్త వ్యాపారస్తులు! జానకీరాముడికి మరికొంతమంది శత్రువులు అధికంగా ఎక్కువయ్యారు.

వంకచెక్క రామ్మూర్తి మాత్రం అరెస్టు కాలేదు.

ఆ దీవిని అతడే నిర్వహిస్తున్నాడని ఇంకా సాక్ష్యాధారాలు దొరకలేదు. అరెస్టయిన గార్డులు పెదవి విప్పలేదు. దేశంలోకెల్లా అత్యున్నతమైన ఇంటలిజెన్సు సంస్థ ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించింది. రేపోమాపో అతడు అరెస్టు కాబడటం మాత్రం ఖాయం అని అందరూ అనుకోసాగారు.

ఆ తరువాత వాణితో కలిసినప్పుడు అతనన్నాడు—

“చూసావా వాణీ! ఇరవై సంవత్సరాలు ఆదీవిలో నేనో జంతువులాగ గడిపాను. సింహం మరో సాక్షమున్నాడు. మా అందరికీ తెలుసు-ఆ ప్రదేశం వంకచెక్క రామ్మూర్తిది అని. అయినా అతడు అరెస్టు కాబడలేదు మన చట్టాలు ఎంత లూజు యినవో!”

“అక్కర్లేదు” అంది వాణి. “...ఈరోజు కాకపోయినా రేపయినా రామ్మూర్తి అరెస్టు అవుతాడు.కానీ అక్కడ ఎంతోమంది బానిసలు బయటకొచ్చారు. అదీ ముఖ్యం-కాదంటావా?”

“కేవలం నా మాటమీద-ఎంతో రహస్యంగా వెతికి ఆ ప్రదేశాన్ని పట్టుకున్నారు. మనం మన ప్రెసిడెంట్‌కి కృతజ్ఞతలు చెప్పుకోవాలి.” అన్నాడు అతడు.

“దేశం నడిబొడ్డులో ఇన్ని ఎకరాల స్థలంలో ఇలా దొంగతనంగా పంట పండిస్తూంటే మూడోకంటికి తెలియకపోవటం విచిత్రంగాలేదూ? నమ్మబుద్ధి కావటం లేదు.”

“నమ్మకమూ విచిత్రం-ఏమీలేదు. ఇది యదార్థగాథే.”*

“ఎవరైనా దీన్ని ప్రజల దృష్టికి ఎందుకు తీసుకురారు?”

“ప్రజలకిలాంటివి తెలుసుకోవటం ఇష్టంవుండదు వాణీ! మార్పు ఎప్పుడూ బాధ కలిగించేమాట నిజమే. ఈ ఎన్నికలన్నీ బోగస్ అని అందరికీ తెలుసు.

---

*

THE CHAITRAL HILLS IN THE NORTH-WEST FRONTIER PROVINCE IS OTHER-WISE CALLED GOLDEN TRIANGLE. THEY ARE ALL SITUATED IN DEEP JUNGLE IN HIGHLY INACCESSIBLE HILLY REGIONS WITH NO TRANSPORT AND COMMUNICATIONS. THE CHAITRAL AREA IS PRIMARILY TRIBAL. NO LEGAL LAWS ARE APPLICABLE HERE. THEY ARE TRADITIONALLY REBELLIOUS AND GOVERNED BY THEIR OWN NORMS. EVEN DRUG ENFORCEMENT OFFICIALS CONFESS THAT IT IS VERY DIFFICULT TO CONTROL THE CULTIVATION OF THIS POPPY PLANTS IN THIS AREA. THE ESTIMATED VALUE OF THESE CROPS ARE AROUND 100 CRORES PER CROP -

ILLUSTRATED WEEKLY

చెవరికి జానకీరాముడి ఎన్నికతో ఇవి ఎంత మూర్ఖమైనవో ప్రాక్టికల్‌గా కూడా చూపించాం! అయినా ప్రజలు తెలుసుకోరు. అలాటి వారికి ఇక హెరాయిన్ గురించి, ఓపియమ్ గురించీ వ్రాస్తే చదివే ఉత్సాహం ఏముంటుంది? వారికి ఏ విధంగా చెపుతాం? ఇక పాఠ్యపుస్తకాల్లో పాఠంగా, "మీ చుట్టూ ప్రపంచం" అనివ్యాసాలు వ్రాయాలి పరీక్షల్లో వ్రాయాలి కాబట్టి కనీసం చిన్నపిల్లలయినా చదువుతారు—"

"ఈ మాత్రమైనా స్పృహలేకుండా ఎలా బ్రతుకుతున్నారు. ఈ ప్రజలు? పాఠ్య పుస్తకాలే అక్షిప్లేప. కనీస అవగాహన వుండాలి కదా."

"జరిగినంతకాలం ప్రజలు మన్నుతిన్న పాములే వాణీ! ఒక విస్ఫోటనం జరుగుతేతప్ప ప్రజలు మేల్కొనరు. అలాటి విస్ఫోటనం తొందర్లోనే జరగబోతుంది".

"ఎవరు చేస్తారు?"

"మన ప్రెసిడెంట్-జానకీరాముడు-" అంతకన్నా వివరణ ఇవ్వటం ఇష్టం లేనట్టు అతడు అక్కడనుంచి కదిలి పోయాడు...

...అయితే ప్రజల్లో అంతటి విస్ఫోటనం కలిగించే లాటి మరో ఆర్డినెన్సు ఆ మరుసటి రోజువచ్చింది.


వెనుకబడిన కులాల రిజర్వేషన్లపై ఆంక్షలు విధిస్తూ, వచ్చిన ఆ ఆర్డినెన్సు బాంబులా పేలింది

అప్పటి వరకూ వెనుక తరగతి కులంలో పుడితే చాలు ఉద్యోగాల్లో రిజర్వేషన్ వుండేది. అయితే ఈ కొత్త ఆర్డినెన్సు ప్రకారం-కేవలం వెనుకబడిన కులం ఒక్కటే సరిపోదు. వెనుకబడిన "కుటుంబం"లో కూడా పుట్టివుండాలి! స్థిరాస్తులైన ఇల్లుగానీ, స్థలంగానీ, పొలంగానీ తమతండ్రి-తల్లిపేరుమీద లేనివారు మాత్రమే ఈ రిజర్వేషన్లకి అర్హులు.

—ఈ ఆర్డినెన్సుకూడా ప్రజల్లో సంచలనం రేపింది. ప్రతిపక్షాలు మామూలుగానే బంద్‌లు-సమ్మెలకు పిలుపునిచ్చాయి. అయితే ప్రెసిడెంట్ వైపు పాలనలో ప్రతిపక్షాలు అంతబలంగా వుండవుకాబట్టి బస్సులు ఎక్కువ తగలబడలేదు. దానికన్నా ముఖ్యంగా "పేపర్లు కంట్రోలు చేయబడ్డాయి!" అమలాపురంలో మెయిలు ఆపు చేయబడింది న్న వార్త పేపర్లో చదివి, గుంటూర్లో కోవార్కుని ఆపుచేయకపోతే తమ పరువుకి అది భంగం అని ఆవేశపడే యువకుల అజ్ఞానంమీద ఆడుకుని రెచ్చగొట్టే పేపరుస్యూస్‌లు ఎప్పుడయితే సెన్సార్ చేయబడ్డాయో-అనవసరమైన విషయలకి ప్రాముఖ్యత తగ్గిపోయింది సెన్సేషలిజం పోయింది.

ఆ రాత్రి టి.వి లో జానకీరాముడు ప్రజల నుద్దేశించి మాట్లాడాడు.

"వెనుకబడిన కులంలో పుట్టిన ఒక వ్యక్తి ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ అవుతాడు ఇల్లు కడతాడు. పొలాలుకొంటాడు. కారుంటుంది. అతడి కొడుక్కూడా కేవలం ఆకులంలో పుట్టినందుకు ఎందుకు ఒకనిజమైన బీదవాడి నోరుకొట్టి ఉద్యోగం ఇవ్వాలి! మీరే ఆలోచించండి. వెనకబడిన కులం వారికి తప్పకుండా నా ప్రభుత్వం రిజర్వే



షను కల్పిస్తుంది. కానీ ఫియట్ కారులో కొడుకుని ఉద్యోగపు ఇంటర్వ్యూకి తీసుకు వచ్చిన వాడిని వెనకబడిన వాడిగా గుర్తించదు. బెడ్‌రూమ్‌లో ఎయిర్‌కూలర్ వున్న వాడు ఎంత వెనకబడిన కులంలో పుట్టినా మెడిసన్ సీటు ఇవ్వటానికి ఆ కులాన్ని ఒక అర్హతగా గుర్తించదు...అందుకే తమ సంతానానికి 'వెనుకబడిన కులంవారు' అన్న అర్హత కావాలనుకునే తల్లిదండ్రులు తమ పేరు మీద స్థిరాస్థులు లేకుండా త్యాగం చేయాలి..."

టి.వి. చూస్తున్న వాణి చప్పట్లు కొట్టింది. సింహం అతడి వైపు చూసి నవ్వేడు. పల్లెలో ఆడవాళ్ళ చుట్టూ తిరిగి డబ్బులు అడుక్కునే వాడినేనా మనం చూస్తున్నాం?'' అన్నట్టుంది. ఆనవ్వు అతడు తన ఆలోచనల్లో తనున్నట్టు టి.వి. వైపే చూస్తున్నాడు.

సింహం అన్నాడు—"ఇది ఫుల్‌ప్రూఫ్ మెథడ్ కాదు. కానీ ఒకచిన్న ప్రారంభం! అది చాలు...''

అతను ఆశ్చర్యంగా సింహం వైపు చూసాడు. సాధారణంగా సింహం ఎప్పుడూ రాజకీయాల గురించీ, సంఘంగురించీ, మాట్లాడడు. అటువంటి వాడిలో కూడా ఈ మార్పేమిటి? కానీ ఈమార్పూ, ఈ ఎవల్యూషన్-ఇవి సరిపోవు. రివల్యూషన్ కావాలి చైనా రష్యాలో వచ్చిన రివల్యూషన్ సరిపోదు. ఇండియాబాగుపడాలంటే అంతకు పదిరెట్లు ఎక్కువ విస్ఫోటనం కావాలి!

జానకీరాముడూ...ఇంకా ఎందుకు ఆలస్యం? నాకిచ్చిన వాగ్దానం ఏంచేసావు? ఎప్పుడు పేల్చేస్తున్నావు ఈ దేశపు అంధకారాన్ని?

ప్రెసిడెంట్ ఉపన్యాసం పూర్తయింది.

టి.వి. కట్టేస్తూ వాణి సింహంతో అంటూంది—"భలే సంస్కరణలు తెస్తున్నాడు. త్వరలోనే ఎస్టేట్‌డ్యూటీని మళ్ళీ ప్రవేశపెట్టబోతున్నాడట. రూమర్లు వ్యాపిస్తున్నాయి. డిక్లేర్ యువర్ ఓన్ వెల్త్ తో పాటు ఎస్టేట్ డ్యూటీని బాగా పెంచుతే,

ఇక కొత్తగా టాక్సులు పెంచే అవసరం వుండదు.

అతడు వాళ్ళిద్దరివైపు విస్మయంతో చూస్తూనే వున్నాడు. వాళ్ళచర్చ అతడికి గమ్మత్తుగా తోచింది. ఒక్క విషయం మాత్రం అర్థమైంది.

కోటి కడుపులున్న దేశాన్ని పాలించటానికి కార్ల్‌మార్క్స్ తెలియనవసరం లేదు. చాగలి కార్యమేదో కాస్త నిజాయితీగా ఆలోచిస్తే చాలు! వ్యవస్థ మారితే-

—చార్మినార్ ప్రాంతపు ఓట్లకోసం టోపీ పెట్టుకు వెళ్ళనవసరం లేదు.

—ముస్లిం ఓట్లకోసం ప్రధానమంత్రి పార్లమెంటులో విడాకుల చట్టం మార్చనవసరం లేదు.

* * *

"హలో"

అతడు తలెత్తి చూసాడు. ఎదురుగా విజయ్‌వున్నాడు.

"ఏమిటి విజయ్''

"రేపు మధ్యాహ్నం నీప్రోగ్రాం ఏమిటి?''

"ఎందుకు?''

"రేపొద్దున ప్రెసిడెంట్ ఈ వూరొస్తున్నాడు. తెలుసుగా-గుర్రప్పందేల్లో ప్రెసిడెంట్ గోల్డ్‌కప్ పోటీ కూడావుంది. గెలిచిన గుర్రానికి బహుమతి ఇవ్వటానికి-"

"దానికి నా రేపటి ప్రోగ్రాంకి ఏమిటి సంబంధం?"

విజయ్ ఇబ్బందిగా చూసాడు "రేపు జానకి రాముకు రక్షణ ఏర్పాట్లు చూస్తున్నది నేనే. ఈనగరములో లోకల్ రౌడీలందర్నీ ఒక కంట కనిపెట్టివుంచ వలసిందిగా ఆర్డర్లు వచ్చాయి."

"చివరకు నన్ను ఒక లోకల్ రౌడీస్థాయికి తీసుకొచ్చారన్నమాట."


ఇన్‌స్పెక్టర్ నొచ్చుకుంటూ "నావుద్దేశ్యం అదికాదు. ఇంటెలిజెన్స్ అంచనాల ప్రకారం దేశంలో వ్యతిరేకత ఎక్కువైన దృష్ట్యా రేపు జరిగే ఫంక్షన్‌లాంటి ప్రదేశం లోనే ప్రెసిడెంట్ హత్య జరుగుతుంది." అన్నాడు

"దేశంలో ప్రెసిడెంట్ పట్ల వ్యతిరేకత ఎక్కువైతే ప్రజలకి-కాదు విజయ్ కేపిటలిస్టులకి! ఈపరిస్థితులు ఇలాగే కొనసాగితే రేపు బడ్జెట్ తరువాత 'మాకు ఈ ప్రెసిడెంటే కావాలి' అని ప్రజలు ముక్త కంఠంతో అరుస్తారు. పోతే, రేపు ప్రెసిడెంట్ మీద హత్యా ప్రయత్నం అంటూ జరిగితే అది నాలాంటి లోకల్ గూండాల వల్ల అవదు. కోట్లు వేసుకున్న వాళ్ళే చేస్తారు. వాళ్ళు అలాంటి రేసుకోర్సుల్లోనే ఎక్కువమంది వుంటారు. వీలైతే వాళ్ళందర్నీ అరెస్ట్ చేయి—"

విజయ్ మాట్లాడలేదు. అతడే అన్నాడు

"పరిస్థితి అంతప్రమాదకరంగా వున్నప్పుడు ఈ ప్రయాణం కాన్సిల్ చేసుకొమ్మని ప్రెసిడెంట్‌కి సలహా ఇవ్వొచ్చుగా-"


క్యాడ్‌బరిస్
బోర్న్‌విటా
ఉరకలు వేసేలా చేసే పానీయం!
"ఒక కప్పు పాలలో రెండు చెంచాల బోర్న్‌విటా, అదే నేను నా పిల్లలకి రోజుకు రెండుసార్లు, ప్రతి రోజూ ఇచ్చే పుష్టిగల, రుచికరమైన ఆహార పానీయం.
బోర్న్‌విటా, నా పిల్లలకు కోకో, మాల్ట్, పాలు, పంచదార, వీటన్నిటిలో గల పుష్టిని యిస్తుంది. పెరిగే ప్రాయం అంతట్లోనూ వారికి అవసరమయ్యే, ఉరకలు వేసేలా చేసే, అధికమైన ఆ పుష్టినీ, ఆ శక్తినీ యిచ్చేదిది. దాంతో పిల్లలు పెరుగుతారు సరిగ్గా."
MILK
Bournvita
Bournvita
బోర్న్‌విటాతో పెరిగే ప్రాయం యిది యిక.
వాళ్ళు మిమ్మల్ని మెచ్చుకునే రోజొకటి వస్తుందిక.
ఇప్పుడు 500 గ్రా రీఫిల్ ప్యాక్ పైన రూ 2 పొదుపు చెయ్యండి



"ఇచ్చాను. కానీ వినటం లేదు. ఒక ముఖ్యమైన సందేశమేదో ఇవ్వాలి వస్తావని పట్టుపట్టాడు."

"హత్యాప్రయత్నం జరగబోతూవుందని మీకు వార్త ఎలావచ్చింది? ఎవరు చేస్తారని?"

"నా వ్యక్తిగత అనుమానమైతే దీనివెనుక రామ్మూర్తివున్నాడని..."

"ఇంకా అతడిని పేరు పెట్టేపిలుస్తున్నావా?"

విజయ్ జవాబు చెప్పలేదు.

"ఇంతకి నేనేంచేయాలి? రేపంతా లాకప్‌లో వుండాలా నన్ను?"

"జానకీరాముడు ప్రెసిడెంట్ అవటానికి వెనుకవున్న కారణం నువ్వని నాకు తెలుసు మీకిద్దరూ ఎంత మంచి స్నేహితులోకూడా నాకు తెలుసు కానీ మాఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన లిస్ట్‌లో నీపేరు కూడా వుంది."

"దీనిబట్టే తెలుస్తూంది మీడిపార్ట్‌మెంట్‌లు ఎలాపని చేస్తున్నాయో."

దానికి ఏమీ అనకుండా విజయ్ లేచి. "సరే రేపు నేను నిన్ను అరెస్ట్ చేయను. కాని దయచేసి రేస్‌కోర్స్‌కిరాకు. అక్కడ నువ్వు కనపడితే నాకు పేరస్తుంది."

"నిజంగా ప్రెసిడెంట్ హత్యకి ప్లానంటూ జరుగుతే దాన్ని మీరు ఆపు చేయగలరా?"

"ఏం అలా అడిగావు?"

"మీ పోలీస్‌డ్రెస్ వేసుకున్నవాళ్ళే పాయింట్ బ్లాంక్ రేంజిలో కాలుస్తారేమోనని...ఇందిరాగాంధీ హత్యలా"

"నేనే పక్కనుంటాను-"

"ఏమో నీమీద ఏమిటి నమ్మకం? నువ్వూ రామూర్తి కొడుకువేగా"

విజయ్ మొహం ఎర్రబడింది.

"ఇంతకీ అన్నాన్నే ఏదిఏమైనా, అరెస్ట్ చేయకుండా వదిలివేసినందుకు నీకు నా కృతజ్ఞతలు"

విజయ్ వెళ్ళిపోయాడు.

అతను ఇంటివైపు బయల్దేరాడు. జి.కే. ఏమయ్యాడో తెలీదు. రామ్మూర్తితో కలవటం వరకూ తెలుసు ఇప్పుడు రామ్మూర్తిస్థితికూడా ఏమీబాగాలేదు ఇటువంటి పరిస్థితుల్లో తన ఎదుట పడకుండా ఎందుకు జాప్యం చేస్తున్నాడు? బహుశ వాణి మాటలు నిజమేనేమో...అతడికి తనతల్లి గురించి నిజంగా తెలీదేమో.

అసలా ఆలోచనే భరించలేనట్టు తల విదిలించాడు. కారు పోర్టికోలో ఆపుచేసి అతను ఇంటిలోకి ప్రవేశించి, లైటువేసాడు


అప్పటి వరకూ చీకట్లో కిటికీదగ్గర నిల్చొని బయటకు చూస్తున్న సుమతి వెనక్కి తిరిగింది అతడామెని చూసి ఆశ్చర్యపోయాడు.


"ఏమిటి సుమతీ ఇలా వచ్చావు"

ఆమె నెమ్మదిగా తలెత్తింది దీపపుషేడ్ నీడ ఆమె మొహంమీద చీకటిని అద్దుతోంది. నెమ్మదైన స్వరంతో ఆమె అంది- "నాకు వాణి అంతా చెప్పింది- ఇప్పుడే...అరగంట క్రితం..."

"వాణికి బుద్ధిలేదు. ఏవిషయం ఎప్పుడు చెప్పాలో-ఏవిషయం శాశ్వతంగా చెప్పకూడదో తెలీదు"

అతడింత తొందరగా విషయాన్ని అర్థం చేసుకోవటం, ఏమాత్రం బాధపడకుండా అలా తేల్చెయటంతో ఆమె చకితురాలైంది. కాస్త హర్ట్ అయింది కూడా! పురుషుడు బాధపడితే ఓదార్చటంలో వచ్చేసంతృప్తి స్త్రీకి మరెందులోనూరాదు. ప్రపంచాన్ని ఏలినవాడు చేతులమధ్య సొమ్మసిల్లిన క్షణం తనకీ ప్రపంచాన్ని గెలిచినంత సంతృప్తి వాడు ప్రియుడే కానవసరంలేదు. స్నేహితుడు కావొచ్చు-అన్న





కావొచ్చు తనకన్నా బలవంతుడు తన దగ్గర ఓదార్పు కోరాడన్న ఈగో సాటిస్‌ఫాక్షన్ అయితే తన ఎదురుగా వున్నవాడు అంత తొందరగా బయటపడని ఆమెకు తెలుసు. ఆమె అర్థం చేసుకోగలదు. కానీ ఆమె ఇప్పుడు పరాధీన-! ఆమె అతడినే చూస్తుంది. అర్థం చేసుకో గలిగితే ఆచూపే మనస్సు మారు మూలపుటల దీక్షనదే అవుతుంది.

నువ్వంటే నాకెంతో గౌరవం! ఒక్క గౌరవమేకాదు-భక్తి ఇష్టం భయం. అన్నీ... ఈఅన్నింటినీ కలుపుతే ప్రేమంటారా? ఉహూ కాదు. ప్రేమలో చనువు కూడా వుండాలి నీదగ్గర చనువులేదు. నాకు ఒకప్పుడు ఉండేది. నువ్వు విక్రమ్‌సింగ్‌గా పరిచయం అయినప్పుడు! చూస్తుండగానే నువ్వు ఎదిగిపోయావు నీగురించి తెలిసే కొద్దీ నీమీద గౌరవం పెరగసాగింది. ఒక "కారణం" గురించి తపిస్తూ...దాన్ని సాధించటం కోసం నువ్వు పడే తపనలో విస్తరించుకుంటున్న నీ వ్యక్తిత్వంముందు నేనొక ప్రేక్షకురాలిని అయ్యాను. అయితే అందులో లీన మవ్వకుండా కేవలం దూరంగా ప్రేక్షకురాలిలా మిగిలిపోవటానికి కారణం బహుశా విజయ్ కావొచ్చు! గొప్పవ్యక్తులపట్ల ఆరాధనే ప్రేమ అయిన పక్షంలో ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఒకరికన్నా ఎక్కువ మందిని ప్రేమిస్తూవుండి వుండాలి. అరా అని నా సమక్షంలో నీ కళ్లలో ఆరాధని నేను గుర్తించలేదా? ఏ స్త్రీ అయినా తన దగ్గిరగా తిరిగే పురుషుడి కళ్ళల్లో అలాంటి ప్రేమంటూవుంటే దాన్ని గుర్తించలేదంటే అది ఆత్మవంచన! కానీ నేనిదంతానీకెలా చెప్పను? ఇప్పుడు... ఈ రోజు వాటి ఈ మంచు తెరను బద్దలు కొట్టేసాక-ఇప్పుడు కూడా మౌనంగా ఎలా వుండను? ఎందుకు ఈ నిశ్శబ్దాన్ని నువ్వు ఛేదించవు? ఎందుకు నన్ను క్షమాపణ చెప్పుకోనివ్వకుండా ఈ మౌనంతో గోడకడతావు? ఏమో—నాలో మళ్ళీ ఇంకో ఆలోచన వస్తోంది...ఒకవేళ నువ్వే ముందు బయట పడివుంటే- అయ్యో విజయ్‌తో నా వివాహం జరగవలసివుంది కదా!- అని వుండేదాన్నేమో! ఏ క్షణం

తెలిసింది నాకు నీలో ఆ భావంవుందని. అస్పష్టమైన నీ ఆలోచనలకెలా స్పష్టమైన రూపు నా కెప్పుడు అర్థమైంది? అసలు పూర్తిగా అవలేదేమో...ఈ స్పష్టాస్పష్టాల మధ్యకొట్టు మిట్టులాడటమేనా జీవితమంటే? ఒకటి మాత్రం నిజం. మేమంతాచిన్న వాళ్ళం...నేనూ-విజయ్-నాలాటి కోట్లమంది-ఒక చిన్నవలయంలో-చిన్న చిన్న కోరికల్తో-ఏదో పుటాం కాబట్టి జీవిస్తూవుంటాం. కానీ నువ్వూ-మానాన్న-మీరంతా జాన్‌గార్డులాటివాళ్ళు...మంచో చెడో, ఒకటనుకుంటే దాన్ని సాధించేవరకూ వదిలి పెట్టరు. ఆ గౌరవాన్ని ప్రేమగా మార్చుకునే ధైర్యం మాకు లేదు. అయినాఇప్పుడు ఆ ఆలోచనలన్నీ ఎందుకు? నేను ఆతనికి సంబంధించిన దాన్ని! ఒక చిన్న ఆశయం కోసం తండ్రిని వదిలిపెట్టి వచ్చిన ఆ పోలీసు అధికారి నా హీరో. మా ప్రేమ వృక్షం ఫలించే సమయంలో చుట్టపుచూపుగావచ్చిన మలయమారుతానివి నువ్వు జ్ఞాపకాల పరిమళాలను వదిలి వెళ్ళిపోతావు.

"ఏమిటి సుమతీ అలా మౌనంగా వుండిపోయావు?"

ఆమె తలెత్తి అతడి వైపు చూసి తలదించుకుని

"మా పెళ్ళికి నువ్వు తప్పకుండా రావాలి" అంది.

"అరె-రాకుండా ఎలా వుంటాను? ఇంతగాచెప్పాలా ఏమిటి? ఏమిటి-నువ్వేదో చాలా సెంటిమెంటల్‌గా చాలా ఫీలవుతున్నట్టున్నావ్? నా కిలాటివి గిట్టవు. అందరూ నన్ను చాలా మేటీరియలిస్టు అంటారు. అలా వుండటమే నా కిష్టం."

ఆమె చప్పున తలెత్తి చూసింది

"అవును ఆరోజు మాకు తెలీసు-నువ్వు విజయ్‌కి ఎంగేజి అయివున్నావని! ఏదో సరదాగా వాళ్ళతో కలిసి చిన్న పిల్లాళ్ళలా వుత్తరం వ్రాసేం ఇప్పుడుతల్చుకుంటే నవ్వొస్తుంది"

ఆమె అతడివైపు అనుమానంగా చూసింది ఎందుకో తెలీదు గాని ఆమె పెదవుమీద పేలవమయిన చిరునవ్వు క్షణంపాటు కదలాడి అదృశ్యమైంది "వెళ్ళొస్తాను" అంది

"బాగా చీకటి పడింది నేను వచ్చి దింపనా?"

"వద్దు నేను వెళ్ళగలను—"

ఆమె వెళ్ళిపోయింది అతడు ఒక్కడే మిగిలేడు

అరచేతివైపు చూసుకున్నాడు అరచేతిక్రింద-మోచేతి వరకూ నల్లగాకమిలిపోయిన చేర్మం

"ఏ పేరు చెక్కమంటావ్?"

"ఏయేం పేర్లు చెక్కించుకుంటారు?"

". . నీ పేరు చెక్కించుకో-"

"నాకు పేరు లేదు"

"?"

"అవును. ఎవరూ పెట్టలేదు"


"పోనీ నీ దగ్గిరోళ్ళ పేరు చెక్కించుకో-"


"అట్టాటోళ్ళు ఎవరూలేరు"

"అయితే నీ ఖర్మ-"

ఖాళీగా వున్న చెర్మం-క్షిప్తమైన ఆక్రందనలా శిలావీణపై మ్రోగే అంతర్మళి షెహనాయీ రాగం-మనసుపాడితే మల్హార్-కళ్ళు పాడితే కావేరి

(సశేషం)




లైఫ్‌బాయ్ ఎక్కడో
ఆరోగ్యం అక్కడ
LIFEBUOY
for health
లైఫ్‌బాయ్ అందించే ఆరోగ్యం. రోజంతా పనితో పోరాడి
అలసినప్పుడు, మీరు ఉధృతంగా ఆట ఆడినప్పుడు లైఫ్‌బాయ్‌తో
స్నానాన్ని మించినది లేదు. మీ అలసటను పోగొట్టి మీకు
మళ్లీ తాజాగా ఆరోగ్యంగా ఉన్న అనుభూతిని యిస్తుంది.
లైఫ్‌బాయ్
మురికిలోని క్రిములను వదలగొడుతుంది
NTAS-L95 1710 TL
హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

చెప్పలేని కథ

ఆటో లోంచి దిగి, ఆ బంగళా వైపు నడిచాను. ఆదో పోష్‌లోకాలిటీ, నేమ్ ప్లేట్ మీద సదానందరావు.. మినిస్టర్ ఫర్... అనిఉంది. గేటుముందున్న వాచ్‌మాన్‌కి నా విజిటింగ్ కార్డు తీసి ఇచ్చాను. నన్ను అక్కడే, ఉండమని చెప్పి లోపలకి వెళ్ళాడతను.

సిగరెట్ కాలుస్తూ నిలబడ్డాను. సదానందరావు నా బాల్య మిత్రుడు. ఇద్దరం డిగ్రీ వరకు ఒకే కాలేజీలో చదివాం. తర్వాత అతను రాజకీయాల్లోకి వెళ్ళాడు నేను జర్నలిజంలోకి వెళ్ళాను. సొంతంగా ఇల్లు కట్టుకొని రాజధానిలో స్థిరపడ్డాడతను. నేను సొంతఇల్లనేది లేకుండా చాలా పట్టణాలు తిరిగాను. జీవిత గమనంలో లోయలూ, పర్వతాలూ చూశాను. ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌గా నాకు పేరుంది.

వాచ్‌మాన్ వచ్చి అయ్యగారు రమ్మంటున్నారని చెప్పి గేటు తీశాడు. లోపల సిమెంటు చేసిన రోడ్డుకి రెండువైపులా రకరకాల పూల మొక్కలున్నాయి. పోర్టికోలో విదేశీ కారుంది. కాలింగ్ బెల్ నొక్కిన రెండు నిముషాలకు ఒక యువకుడు డోరు తీశాడు. హాల్లోకి వెళ్ళాను.

వాల్‌టు వాల్ కార్పెట్, ఖరీదైన సోఫాలు, ఆయిల్ పెయింటింగ్స్‌తో చాలా నీట్‌గా ఉందాహాలు. సోఫాలో కూర్చొని, టీపాయ్ మీదున్న మేగజైన్ తిరగేస్తున్నాను. సదానందరావు లోపల్నించి వస్తూనే విష్ చేశాడు. నేనుకూడా విష్ చేశాను. అతని మొహంలో నన్ను గుర్తుపట్టిన ఫీలింగ్ ఏమీలేదు.

"నేను మీకు గుర్తున్నానా?" అడిగాను.

"పత్రికల వాళ్ళని మర్చిపోవడమేమింటి" అన్నాడతను నవ్వుతూ.

"అలాకాకుండా పర్సనల్‌గా..."

రెండు నిముషాలు ఆలోచించాడు సదానందరావు. తర్వాత అన్నాడు.

"నిన్ను చాలా సార్లు చూశాను. కాని అంతకు ముందెప్పుడో, నీతో పరిచయం ఉన్నట్టు జ్ఞాపకం ఉంది. సరిగ్గా గుర్తు రావడం లేదు."

నేను చిన్నగా నవ్వాను. గుర్తులేదని అనడం రాజకీయనాయకుడికి నిషిద్ధం.

"నేను సారథిని. ఇద్దరం డిగ్రీచదువు ఒకే కాలేజీలో పూర్తిచేశాం"

పులిపాక శ్రీరామచంద్రమూర్తి

సదానందరావు మొహం వికసించింది. లేచివచ్చి నా చేతులు రెండు పట్టుకొని అన్నాడు.

"పత్రికావిలేకరిగా నువ్వు బాగా తెలుసు అలాకాకుండా ఎక్కడో బాగా పరిచయం ఉన్నట్టు గుర్తుందన్నానా; కాని ఎక్కడో గుర్తులేదు. యూఆల్‌రైట్... ఎనీహౌ...అఫ్టర్ ఎ లాంగ్‌టైమ్...ఎలా ఉన్నావు? పిల్లలు ఎంతమంది?..."

చిన్ననాటి మిత్రుణ్ణనే గౌరవంకంటే, నావిజిటింగ్ కార్డే ఎక్కువ గౌరవం తెచ్చిపెట్టిందని తెలుసునాకు. సదానంద రావు అప్పటికీ ఇప్పటికీ బొజ్జలో తప్ప ఎందులోనూ ఏమీ మారలేదు. అవే ఎర్రటి కళ్ళు, వెడల్పాటి మీసాలు, లావాటి పెదాలు, బిరుసైన జుట్టు...లాల్చీ ధోవతి మాత్రం కొత్తగా వచ్చాయి.

"గుడ్ మార్నింగ్ పత్రికలో రిపోర్టర్‌గా పని చేస్తున్నానని నీకు తెలుసను కుంటాను ఇద్దరు పిల్లలు."

"జర్నలిస్ట్‌కి, పొలిటీషియన్లకి, సరిపడదే; ఇంటర్వ్యూ చేద్దామని వచ్చావా?"

"నో...నో...జస్ట్ టు హేవ్‌ఎ ఫ్రెండ్లీ టాక్...నా మిత్రుడు మంత్రి అయ్యాడంటే నాక్కూడా గర్వకారణమే" అన్నాను. సదానందరావు నవ్వాడు. ఏదో స్వంత పని మీద వచ్చానన్నట్టుంది ఆ నవ్వు.

"జర్నలిస్టులు ఊరికే వస్తారని నేనను కోను. కార్టూన్లకి, న్యూస్‌కి, వ్యాసాలకి ఆధారం మేమే కనక ఏదో ఒకవిషయంలో కూపీ లాగడానికే వస్తారు. నువ్విలా వచ్చావని నాఉద్దేశం కాదు. జనరల్‌గా చెబుతున్నాను. అవునూ! నువ్వే కదూ



ఆ స్టీల్ స్కాండల్ బైటు పెట్టింది?"

అప్పనన్నట్టు తలూపాను.

"సారథి అంటే ఎక్కడో పేరు విన్నట్టు గుర్తుంది కాని నువ్వేను కోలేదు"

ఐ మస్ట్ ఫైట్ ఎగనెస్ట్ కరప్షన్, నెపొటిజకు ఎక్స్పెట్రా. అందుకే దాన్నిలా బైటకు పెట్టాను" అన్నాననేను. సదానందారావు తమాషాగా నవ్వాడు.

"మీకు ఫోన్‌కాల్ సర్" యువకుడు వచ్చి చెప్పాడు.

"వన్ మినిట్. ఇప్పుడే వస్తాను" అని లోపలి గదిలోకి వెళ్ళాడు సదానంద రావు. రెండు నిమిషాల్లో వచ్చి సోఫాలో రిలాక్స్‌డ్‌గా కూర్చున్నాడు.

"పదవి రాకముందే హాయిగా వుండేది, ఏ గొడవాలేకుండా. ఇప్పుడన్నీ బాధ్యతలే" అన్నాడు సదానందరావు. ఆ మాట లంటున్నప్పుడు అతని గొంతులో బాధ లేదు. గొడవచేస్తున్న పాపని ముద్దుగా కసిరినట్టున్నాయి.

ఏమిటన్నట్టు చూశాను నేను.

"మావాళ్ళ నలుగుర్ని పోలీసులు స్టేషన్లో పెట్టారు. వదిలెయ్యమని ఫోన్ చేసి చెప్పాను" "పోలీసులమీద రాజకీయాలనేద పడకూడదు" అన్నాను నేను వ్రాసిన పెద్ద వ్యాసం గుర్తుకు తెచ్చుకుంటూ. సదానందరావు నవ్వాడు.

"వ్యాసాల్లో రాయొచ్చుగానీ, ప్రాక్టికల్‌గా కుదర్దు. తనవాళ్ళని నలుగుర్ని రక్షించలేనివాడు ప్రజలకి ఏం న్యాయం చేస్తాడని అనుకుంటారు ప్రజలు. ఇలా రెండు మూడుసార్లు జరిగితే, మళ్ళీనేను ఎలక్షన్లో పోటీ చేయాల్సిన అవసరం ఉండదు."

"మనం ఆలోచించాల్సింది అదికా దను కుంటాను. మనవాళ్ళనయినా, ఇతరులైనా, తప్పొ ఒప్పొ అనేది" అలోచించాలను కుంటాను."

రాజకీయం వేరు, జర్నలిజం వేరు. రెంటికీ చాలా భేదం ఉంది" యువకుడు ట్రేలో కాఫీ తెచ్చి టీపాయ్ మీద పెట్టాడు

"అక్కర్లేదు" అని అతనితో చెప్పి లేచి నిలబడ్డాడు సదానందరావు. "ప్లీజ్ కమ్" అని నాతో చెప్పి పక్కగదివైపు దారితీశాడు. నేను అనుసరించాను.

అదో ఏ.సీ. రూమ్. ఆకుపచ్చని కాంతి ఆగదంతా పరుచుకొని ఉంది. చిన్న టేబుల్‌కి ఎదురెదురుగా కూర్చున్నాం యువకుడు కీ ఇచ్చిన బొమ్మలా స్కాచ్ విస్కీ, గ్లాసులూ, ఐస్‌జార్ ఇంకా ఏవో పదార్థాలు సర్ది నిశ్శబ్దంగా బయటికి వెళ్ళాడు.

గ్లాసులునింపి, ఛీర్స్ చెప్పాడు సదానందరావు. చల్లని ద్రవం చల్లగాగొంతులోకి జారింది. పది నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి.


"ఆ స్టీల్ స్కాండల్ ఏమైంది?" హఠాత్తుగా ప్రశ్నించాడు సదానందరావు.

"అసెంబ్లీలో గొడవైంది. ప్రతిపక్షాలు నిరసనగా వాకౌట్ చేశాయి."

"ప్రభుత్వం కమిషన్ వేసింది. తర్వాత ....?"

"ముఖ్యంగా ప్రజలకి తెలిసింది" అన్నాను నేను తృప్తిగా.

"వాళ్ళకి చాలా విషయాలు తెలుసు. మనిద్దరికీ ఇప్పటిలా స్కాచ్ ముందు కూర్చున్నామని కూడా తెలుసు. రెండేళ్ళకో, మూడేళ్ళకో ఆ కమిషన్ ఓ నివేదిక సమర్పిస్తుంది. అలాంటి నివేదికలు కొన్ని పందులున్నాయి ప్రభుత్వం దగ్గర


ప్రతిధ్వని
నిర్మాత డి.రామానాయుడు దర్శకత్వం బి.గోపాల్

అన్నాడు సదానందరావు నవ్వుతూ.

"ప్రజలకళ్ళా తెలియచేయడమే మా డ్యూటీ. ఫలితాలతో పనిలేదు."

"దట్స్ హిపోక్రసీ..." అతనేదో చెప్పబోతూ ఉండగా తలుపుమీద మునివేళ్ళతో కొట్టిన శబ్దం వినిపించింది. "కమిన్" అన్నాడు సదానందరావు. యువకుడు లోపలికి వచ్చాడు.

"ఎక్స్‌క్యూజ్ మి సర్. మీకోసం సిటీ కిళ్ళీకొట్లసంఘం ప్రెసిడెంటు, సెక్రటరీ వచ్చారు."

"ఏమిటి కారణం?"

మీతోనే చెబుతారట"

"వస్తున్నాను." అని అతనితో చెప్పి "ఒన్‌మినిట్" అంటూ బయటికి వెళ్ళాడు సదానందరావు. నేను సిప్ చేస్తూ [illegible] చూస్తున్నాను.

అప్పుడు ఎక్కడో అవినీతి కుంభకోణం బయటపడుతుంది. నాలాటి వాళ్ళము బయటపెడతాము. అసెంబ్లీలో గొడవ జరుగుతుంది. ప్రతిపక్షాలు, ఖండిస్తూ వాకౌట్ చేస్తారు. విచారణ జరుగుతుంది. [illegible] కొన్నాళ్ళకి [illegible] తర్వాతేమిటి? ఏమీ!

[illegible] అతను కాలేజీలో క్లాసులో [illegible] గొడవలు [illegible] అల్లర్లలో [illegible] మేమిద్దరం. [illegible] గొడవచేయడం, [illegible] రెక్క

రక్షించే తపస్సు త్యాగం నాకు తెలుసు. అతని తండ్రి బాగా ఆస్తిపరుడు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పంచదారలో సగభాగం ఆయన ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేసేది. సదానందరావు ఒక గర్ల్ స్టూడెంట్‌తో స్నేహంచేసి, గర్భంచేసి, వదిలిపెట్టినప్పు కోర్టు కేసు నాకు తెలుసు. తర్వాత ఏడాదిన్నర తర్వాత, ఓ కిడ్నాపింగ్ కేసులో ఇరుక్కున్నట్టు పేపర్లో చదివాను. తర్వాత రాజకీయాలలో ప్రవేశించి ఎమ్మెల్యేగా పైకి పోయి మంత్రిగా మారిపోయాడు. అతని జీవితంలో, అనుభవంలో ఎక్కడా సిద్ధాంతాలకు చోటు ఉన్నట్టు అనిపించదు. కాని అతనిలో మొదట్నుంచీ ఒకేరకమైన... సెన్స్ ఆఫ్ హ్యూమర్....

లోపలికి వచ్చాడు. సదానందరావు ముఖ కవళికలు మారాయి. గొంతులో ప్రమాదం [illegible].

"కిళ్ళీషాప్స్... పబ్లిక్‌రోడ్డును సగం ఆక్రమిస్తారు. ప్రమాదాలు జరిగితే అంటే ఇలా వచ్చేస్తారు. వెళ్ళడం కోసం మళ్ళీ రిక్వెస్ట్ చేయాలి...."

"నిజమే. పబ్లిక్ రోడ్లలో సగం ఆక్రమించడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి."

"కాబట్టే వినరు. ప్రమాదం [illegible] కావాలి వాళ్ళ ఓట్లు మనకిరావు మనుష్యులు చాలా సింపుల్" అన్నాడు. సదానందరావు సిగరెట్ ముట్టించాడు.

"అసలు ఓట్లు ఆలోచన తప్పు. మరో ఆలోచన ఉండదా!"

"ఏం వుండాలి?" అడిగాను. సదానందరావు ఆశ్చర్యంగా.

"ప్రతి విషయంలోనూ చెడునే

ప్రోత్సహించడం తప్పుగదా! అది తప్పని తెలిసికూడా"

"ఎన్ని వ్యాసాలు చూడలేదోమ్ సారథీ! దేశంలో చాలామందికి ధన్‌బాద్ మాఫియాల గురించి తెలుసు. కుంభకోణాలు, ప్రాస్టిట్యూషన్, గూండాయిజం, హంతకులు, రేపిస్టులూ, బీహార్ జైల్లో పరిస్థితులూ అన్నీ తెలుసు. అస్సాం ఆందోళన, పంజాబ్ సమస్య, పశ్చిమాసియాలో మారణ హోమం, ఆయుధపోటీ, సెంట్రల్ అమెరికా సమస్య అన్నీ తప్పేనని తెలుసు. కాని వాటికే ఎక్కువ ప్రోత్సాహం ఉంది. నువ్వు కేవలం వ్యాసాలు రాస్తావు అంతే" అన్నాడు సదానందరావు నవ్వుతూ.

"నేను రాస్తాను. మీరుచెయ్యాలి. ఇది నా డ్యూటీ. అది మీ డ్యూటీ. మీ ధర్మం మీరు సక్రమంగా చెయ్యనందువల్లనే పరిస్థితి ఘోరంగా ఉంది" అన్నాను నేను. మరో మంత్రి అయితే నేనిలా మాట్లాడగలిగేవాణ్ణికాను. సదానందరావు నా మిత్రుడు ఆడిగాక అతనికి నా ఆశయాల గొడవ తెలుసు.

"ఇన్ని నిజాలు ప్రజలకి తెలియచేస్తున్నావు గదా! నాకెక్కువ సపోర్టు ఉందా? నీకుందా ప్రజలమంది?" అన్నాడు సదానందరావు శాడిస్టిక్‌గా. వైన్ మందుమనుషులు మనుషుల్లాగా, మృగాల్లాగా ప్రవర్తిస్తారు. సదానందరావు మొదటి దశలో ఉన్నాడు.

"నాకే ప్రజలసపోర్టు ఉంది. అన్నాన నేను నవ్వుతూ. అతను సమాధానం [illegible] క్రింది పెదవి [illegible]. [illegible] స్తుంది.

నేను [illegible] మోగింది.

"హలో"

అవతలి కంఠం [illegible].

"రేపు [illegible] మీరు [illegible] ఉండాలి [illegible] చెబుతున్నాను. [illegible]

"సస్తుంది..సస్తుంది... మేనేజింగ్ డైరెక్టరు మనవాడే. మీరేం [illegible] కాదు"

"రేపు ఉదయం మరోసారి ఫోన్ చేస్తాను. అంది కంఠం.

"అవసరం లేదు. నాకు గుర్తుంటుంది"

"నీకో నాత్రుప్తి కోసం..."

"ఓకే..." రిసీవర్ క్రెడిల్ చేసి నా వైపు చూశాడు.

"ప్రజలు ఎల్లకాలం మీవైపు ఉంటూ వస్తుంటారు. చేవతనం భరించలేని స్థితిలో ఎవరూ తిరుగబడరు"

"మనం ఏసీరూమ్‌లో స్కాచ్ ముందు కూర్చుని 'ఎదురుతిరగడం' గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉంటుంది. నేను ఎదురుతిరగమని చెప్పే నీ వెనక ఎవరూ లేరు. నా వెనుక వందల మంది ఉన్నారు. ఎందుకని?"

నేనేం మాట్లాడలేదు. సదానందరావు చాలా ప్రాక్టికల్‌గా, హిపోక్రసీ లేకుండా మాట్లాడుతున్నందుకు నాకు ఉత్సాహంగా ఉంది.

"ఎందుకంటే నావల్లవాళ్ళకి ఉపయోగం ఉంది. పనులు జరుగుతాయి. ఉద్యోగం ఇప్పించగల్ను. ఉన్నదిపీకించగల్ను. ట్రాన్స్‌ఫర్ చేయిస్తాను, ఆపేస్తాను. కేసుల్లో ఇరుక్కున్నవాళ్ళని పైకి లాగగల్ను. కావాలంటే ఇరికించగల్ను. పర్మిట్లు. కోర్టున్యాయాలూ, కాలేజీ సీట్లు, వరదబాధితులకు విరాళం, పట్టా పాస్‌పోర్ట్లు, కావలసిన డాక్యుమెంట్లు తెప్పించడం, చించడం ఏదైనా చేయగల్ను. నువ్వు సమాజంలో ఏదైనా చెయ్యగలవా? లేవు...ఏంచెయ్యలేవు. కాకపోతే ఓ కుంభకోణం వెలుగులోకి తెస్తావు. ఇది పోవాలనీ, అదిచావాలనీ వ్యాసాలురాసి, ఫోటోలతో ప్రచురిస్తావు. కాని నావల్లవాళ్ళ పనులవుతాయి. అందుకే ప్రజలు నీమాటవిన్నా ముమ్మాటికీ నామాటే వింటారు. నాకే ఓటేస్తారు. నేనే దొంగని, వ్యభిచారిని, హంతకుణ్ణి మోసగాణ్ణని తెలిసీ నాకే ఓట్లేస్తారు. కావాలంటే ఎన్నికల్లో నిలబడదాం. ఎవరు గెలుస్తారో చూద్దాం."

చాలా ఆవేశంగా అన్నాడు సదానందరావు. ఆకుపచ్చనిలైటు వెలుతుర్లో అతని కళ్ళు విచిత్రంగా మెరిశాయి. నేను తనవైపు నిశ్శబ్దంగా చూశాను.

"కానీ ప్రజలు ఎప్పటికో తెలుసుకుంటారు."

"తెలుసుకుంటాయి. కానీ మన ప్రజలు తెలుసుకోరు. ఎందుకో తెలుసా? తెలీదన్నట్టు అడ్డంగా తలూపాను.

హఠాత్తుగా ఏదో నెంబర్ డయల్ చేసి మాట్లాడ్డం ప్రారంభించాడు సదానందరావు.

"రెండు కలెక్ట్ చేశాను."

"చాలదు" అంది అవతలి కంఠం. సదానందరావు ఓక్షణం మాట్లాడలేదు.

"కనీసం ఐదు. ఆర్డర్స్ అలా ఉన్నాయి"

"చాలా కష్టం"


"కష్టమో నిష్ఠూరమో తప్పదు. వారంరోజుల్లో పూర్తిచేయాలి."

"ఓకే" ఫోన్‌పెట్టి మొహం తుడుచుకున్నాడు సదానందరావు.

"పార్టీ ఫండు కోసం పైనుంచి ఆర్డరు. రాజకీయం అంటే డబ్బు. డబ్బంటే రాజకీయం. వి హావ్ ది మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ డెమాక్రసీ అండ్ వి షుడ్ బేరిట్" అన్నాడు సదానందరావు చాలా తేలికగా.

"ఇదంతా మారాలని ఉంది నాకు."

"కాని మారదు. ఎప్పటికో ప్రజలు తెలుసుకుంటారన్నావు కాని తెలుసుకోరు.



ఎందుకో తెలుసా? ఎందుకంటే మా లోనూ, హిపోక్రసీ ఎక్కువ. మావాళ్ళా నాలు వాళ్ళు నమ్మరని తెలిసినా మేం చెబుతాం. వాళ్ళు నమ్మినట్టు నటించి ఓట్లే స్తారు. హిపోక్రసీ ప్రజల్లో తగ్గే వరకూ ఏమార్పూ రాదు"

"కాని నిజమైన ప్రజానాయకుడు వస్తాడు.

సదానందరావు ఒకసారి పగలబడి నవ్వాడు.

"రాడుగాక రాడు. ఎక్కడినించో వస్తాడను కోకపోతే నువ్వే ఎందుకురాకూడదూ? ఎవడో అంతామార్పు తీసుకొచ్చి, ప్రజల్ని గొప్పగా మార్చాలి. మీరు దాని గురించి వ్యాసాలు రాస్తారు. నీకు ఇల్లూ, ఉద్యోగం, భార్యా పిల్లలు, ఇలాంటి స్కాచ్ పార్టీలు కావాలి. కాని ఎవడో వచ్చి ఉద్ధరించాలి, ఎవడో రోడ్లువేయించి మంచి విద్య అందించి, చైతన్యం తీసుకు రావాలి. నువ్వు మాత్రం కుర్చీలోంచి కదలవు. మీ మేధావులకున్న జబ్బే ఇది. మీకు అన్ని సౌకర్యాలు, సుఖాలూ కావాలి. మళ్ళీ ప్రజలూ, బీదరికం, ధరలూ. కుంభకోణాలూ కావాలి. మాకంటే, ప్రజలకంటే, మీలోనే ఎక్కువ హిపోక్రసీ ఉందనుకుంటాను."

నేను చాలాసేపు ఏం మాట్లాడలేదు.

"మీకేవో ఉద్యోగాలని [illegible] రాష్ట్రాలని [illegible] ఏం [illegible]

ఉండదు. ఒకవేళ మీరూహించే ప్రజానాయకుడు వస్తే, వాడి మీదికి అంతా నెట్టేసి తాము తప్పుకుంటారు మన ప్రజలు"

"చాలా బిట్టర్‌గా మాట్లాడుతున్నావు" అన్నాను గొంతు పెగల్చుకుని.

"అంటే చాలా చేదు నిజాలు చెప్పానన్నమాట. మేధావులు చనిపోయాక వాళ్ళ గురించి చాలా హడావుడి చేస్తారు ప్రజలు. వాళ్ళకి కాంస్య విగ్రహాలు, వాళ్ళ మాటల టేపులూ, రచనలూ అన్నీ భద్రపరుస్తారు! గొప్పగొప్ప స్టేట్‌మెంట్లిస్తారు. బిట్టర్‌నెస్ నామాటల్లోలేదు సారథీ! ఎందులో ఉందంటే..." అని ఆపి, చాలా సేపు ఆకు పచ్చని లైటువైపు చూశాడు సదానందరావు. తర్వాత నిదానంగా అన్నాడు.

"మీ మేధావులు బతికి ఉన్నన్నాళ్ళు వాళ్ళ వెనక నిలబడ్డ ఈ ప్రజలకి కొన్ని వేల సంవత్సరాల్నుంచీ లేదు. ఇదే అసలు సిసలైన బిట్టర్‌నెస్. [illegible] మేధావులూ, విప్లవవీరులు, [illegible] నిజంగా ప్రజల్ని ప్రేమించే [illegible] పక్షాన నిలబడరు. [illegible] రోజున మేము, [illegible] శాశ్వతంగా [illegible]

నా భుజం తట్టి [illegible] లోకి తీసుకున్నాడు [illegible] [illegible] చాలాసేపు [illegible] పోయాం.

గజపతిరాజు ఎన్నికలలోకి దిగటం అదే మొదటిసారి. తన తండ్రి మహేశ్వరరాజా తరఫున స్వతంత్ర పార్టీకి ప్రచారం మొదలుపెట్టాడు అప్పటికి స్వతంత్ర పార్టీపుట్టి మూడేళ్ళే అయింది గజపతిరాజా నియోజక వర్గంలోని ప్రజలందరిని కలుసుకోవటం వాళ్ళతో కరచాలనం చేసి మాట్లాడటం అదే మొదటిసారి! మానసికంగా ఇంకా రాజుల పరిపాలనలో ఉండిపోయిన పేదప్రజానీకానికి యువజమిందారు స్వయంగా వచ్చి తమతో మాట్లాడడం ఓ అదృష్టం అనిపించింది అంతవరకూ వారిని ఆకర్షించిన కమ్యూనిజం- అసలు సమయం వచ్చేసరికి గాలికి కొట్టుకుపోయింది బానిసత్వం బావుటా ఎగరవేసింది మహేశ్వర రాజా అత్యధిక మెజారిటీతో గెలిచాడు అంతకుముందెన్నడూ రానంత మెజారిటీ అప్పుడు అర్థమయింది మహేశ్వరరాజాకి

తన కుమారుడు గజపతిరాజుకు రాజకీయంగా ఉజ్జ్వల భవిష్యత్తు ఉందనీ! అ

జరిగిన కథ – అది 1946వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో అల్లకల్లోలమయిన జననాలు నాలుగు జరిగాయి: నిజాయితీగల స్వాతంత్ర్యోద్యమ నాయకుడు ప్రకాశ్‌రావ్‌కి సిద్ధార్థ—

అవకాశవాది అయిన జమీందార్ మహేశ్వర్ రాజాకు గజపతిరాజా, నిజాయితీగల పత్రికాధిపతి సీతారామ్‌కు రామవర్మ తెలంగాణా ఉద్యమ నాయకుడు కృష్ణారెడ్డికి జయలక్ష్మి అనే పాపాయిలు జన్మించారు.

సిద్ధార్థ తండ్రి ప్రకాశరావ్ మరణశయ్య మీదున్నారు అయనకు కొడుకు రాజకీయాల్లో చేరటం ఇష్టంలేదు కానీ సిద్ధార్థకు అదే జీవితాశయం

గజపతిరాజా స్కూలుతోనే చదువాపి రాజకీయాల్లో ప్రవేశించాలనే నిర్ణయాన్ని తండ్రికి తెలియ చేస్తారు

ఆంధ్రదేశం దినపత్రికను తండ్రి అనారోగ్య కారణంగా రామవర్మ నిర్వహిస్తుంటాడు కోట్లు గడించాలనే కోరికతో ఓ రాజకీయపార్టీతో రహస్య ఒప్పందం చేసుకొంటాడు,

ప్రకాశరావ్ మరణిస్తాడు సిద్ధార్థ రాజకీయాల్లో ప్రవేశించటానికి నిర్ణయించుకుంటాడు

కృష్ణారెడ్డి భార్య శ్రీలక్ష్మి నిజాం తొత్తులు మానభంగం చేస్తారు ఆమె మానసికంగా కృంగిపోతుంది

కృష్ణారెడ్డి అతని భార్య శ్రీలక్ష్మి ఇద్దరూ ఉద్యమపోరాటంలో మరణిస్తారు అసానుభూతితో ఎన్నికలలో కృష్ణారెడ్డి తల్లి గెలుస్తుంది తరువాతి ఎన్నికలలో కృష్ణారెడ్డి కుమార్తె జయలక్ష్మి నిలుచుంటుంది స్నేహితుడైన ఇంద్రకాంత్ సహాయం కోరుతుంది

—ఇక చదవండి.


యర్రంశెట్టి శాయి
రాబందుల
రెక్కల చప్పుడు

తర్వాత ఇంక గజపతిరాజాకు ఇంటా, బయటా, ఎదురులేకుండా పోయింది తన ధనిష్కృత్తుకు పునాది వేసుకోవటం ప్రారంభించాడు ఆరోజు నుంచే.

ఎన్నికల్లో తిరుగులేకుండగా పరిచయమయిన వారందరికీ తమ కోటలో పెద్దఎత్తున విందు ఇచ్చాడు.

అందులో చాలామంది ఏనాడూ కోటలోకి వెళ్ళినవారుకాదు. కోటలోకి వెళ్ళ డమే వారికి అపురూపమయిన సంఘటన, అయితే కోటలో గజపతిరాజా సరసన విందు భోజనం చేయటం ఒక వరంగా భావించారు.

గజపతిరాజా ప్రవర్తనను మనసార అభినందించినవారు చాలామంది ఉన్నారు గానీ త్రిపురసుందరి హృదయంలో ఆతని మీద అభిమానం మరో మలుపు తిరిగిందా రాత్రి.

అతని హృదయం అంత విశాలం కాబట్టే తనలాంటి బీదరైతు కుటుంబానికి చెందిన అమ్మాయిని అంతగా ప్రేమిస్తున్నాడు. ఇంతకాలం అతనిమీద వెచ్చని కోరికలుండేవి తనకు కానీ ఇప్పుడు అవి చిక్కని వలపుగా మారాయి.

అందుకే అందరూ విందు సందడిలో ఉండగా తను గజపతిరాజా పంపించిన ఉత్తరం పదేపదే చదువుతూ కూర్చుంది వాళ్ళింట్లో.

"త్రిపురసుందరీ! నాకు ఈ గెలుపులో సహాయం చేస్తున్న వారందరికి విందు ఇస్తున్నానివాళ! తెలుసుకదూ? ఈ శుభసమయం కేవలం మనిద్దరి కోసం ప్రత్యేకమయిన విందు ఏర్పాటు చేస్తున్నాను. రాత్రి తొమ్మిది గంటలకు నా గదిలో నీకోసం ఎదురుచూస్తుంటాను. తప్పకవస్తావు కదూ? రాకపోతే ఎంతనిరాశ చెందు తానో నీకు తెలీదు.

నీ
గజపతి"

లేచి పక్కింటి గడపలోకి నడచిందామె
"పిన్నీ-టైమెంతయిందే?" అడిగిందిది లోపలకూర్చునామెతో.
"ఎనిమిదన్నర-ఇంకా జమీందారుగారింట్లో భోజనానికి వెళ్ళలేదేంటే?"
"ఇప్పుడు వెళ్తున్నా పిన్నీ-"


అని మళ్ళీతనింట్లోకి నడచి అద్దంముందు నిలబడి తన అలంకరణ మరో సారి చూచుకుంది.

తను నిజంగా చాలా అందంగా ఉంది ఉంటుంది. అందుకే గజపతిరాజాన్ని అంతగా ఆకర్షించింది.

అతని చెల్లెలు జగదీశ్వరితోపాటు ఆడుకోడానికి వెళ్ళే అమ్మాయిలు చాలా మంది ఉన్నారు కానీ అతను ఇంకెవ్వరినీ ఇలా పిలవలేదు.

ఎందుకో అతనినే పెళ్ళిచేసుకోవాలని తనకు పదమూడేళ్ళ వయసునుంచే అనిపిస్తూండేది

అతనే తనకలలోకొస్తూండేవాడు తరచుగా! తనతో మాట్లాడుతున్నట్లూ తనను



కార్లో తీసుకెళ్తున్నట్లూ-ఎప్పుడూ అవే కలలు

అకలంకు తను పూర్తిగా బానిస అయిపోయింది. అందుకే ఆరోజు ఆటిరా అతను తనకు దగ్గరగా కూర్చునేసరికి తను అలా-అదిగా ప్రవర్తించింది. ఆ తరువాత తన ప్రవర్తనకు తనే సిగ్గుపడింది. ఇంకోసారిలా బుద్ధిహీనంగానే ప్రవర్తించకూడదని అనుకుంది గానీ-ఈసారి అతిగా ప్రవర్తించటం అతనివంతయింది. ఆరోజునుంచే అతని పెదాలు స్పర్శ తన పెదాలను అలా అంటిపెట్టుకునే ఉంది.

"ఇంకా వెళ్ళలేదేమే- జమీందారుగారింటికి?" వంటింట్లోనుంచి అడిగింది వాళ్ళమ్మ.

"వెళ్తున్నానమ్మా!"

"వచ్చేప్పుడు నాన్నతో కలిసివచ్చేసెయ్-"

'—సరే—''

ఇంట్లోనుంచి బయటికొచ్చి కోటవేపు నడవసాగింది. ఎప్పట్లో తను వీధిలోని కుటుంబాలన్నీ గజపతిరాజా చెప్పినట్లు చేశాయ్. అందుకే ఆ వీధిలో అందరినీ ఆహ్వానించారు. అయితే ఆ విందు కేవలం మగవారికి మాత్రమే! జగదీశ్వరి స్నేహితురాండ్రకు మాత్రం ప్రత్యేకించి ఆహ్వానం అందింది.

వనజ వాళ్ళింటి ముందునిలబడి తనకోసమే ఎదురుచూస్తుంది.

"పదవెళ్దాం-" అంది త్రిపురసుందరి

ఇద్దరూ వడివడిగా నడిచి కోటకు చేరుకున్నారు. కోటంతా రంగురంగుల దీపాలతో అలంకరింపబడి ఉంది.

లోపల విశాలంగా ఉన్న ఆవరణలో కొన్నివందల మంది కూర్చుని భోజనం చేస్తున్నారు వాళ్ళప్రక్కనుంచీ కోటలోపలికి నడిచి జగదీశ్వరి ఉన్నగదిలోకి వచ్చారిద్దరూ. మిగతావారంతా అప్పటికే భోజనం చేస్తున్నారక్కడ. అందరి మధ్యలో జగదీశ్వరి కూర్చుని ఏదో అభినయంతో వర్ణించి చెప్తోంది.

"ఏమే-ఇప్పుడా వచ్చేది?" అంది జగదీశ్వరి అధికారంగా తిట్టిపడే స్వరంతో
"ఆలస్యమయిపోయిందండీ! ఇంట్లో పనితోండి..."
"త్వరగా చేతులు కడుక్కొని వచ్చి కూర్చోండి..."
ఇద్దరూ వెళ్ళి పంక్తిలో కూర్చున్నారు. పనిమనిషి రత్నమ్మవచ్చి ఇద్దరికి కూడా భోజనం వడ్డించింది.

త్రిపురసుందరికి భోజనం ఏమాత్రం సయించటం లేదు. అసలు ఆకలనేదే లేదు. ఆరోజు మధ్యాహ్నం నుంచీ!

ఎంత త్వరగా వాళ్ళనుంచి తప్పించుకొని గజపతిరాజా గదికి వెళ్దామా అని ఉందామెకు.

"ఏమే-ఏమిటినీసంగతి? ఏమీ తినటంలేదేం?" అడిగింది జగదీశ్వరి.

"తింటున్నానండీ—"అంది త్రిపురసుందరి కలవరపాటుతో త్వరత్వరగా తినడానికి ప్రయత్నిస్తూ భోజనాలు ముగిసినయ్.

అందరూ మూడో అంతస్తు పైకి ఎక్కి వెన్నెల్లో కూర్చున్నారు.

"ఏయ్ రజనీ-ఆరోజుపాడావే-ఆపాటపాడవే!" అంది జగదీశ్వరి హుషారు యింపుగా

"ఏం ఫరవాలేదులే-పాడు!"

రజనికి ఇంక పాడక తప్పలేదు.

నీకట్లో నిందులాట ఓనందమామా
ఎన్నెల్లో ఎతుకులాట ఓనందమామా
కన్నెపిల్ల కాపుకాసె ఓనందమామా
కాలవకట్ట కివతలేవు ఓనందమామా
నిన్నోడేమో అవతలకట్ట ఓనందమామా
నగంజాము పోనే పోయే ఓనందమామా
ఎతుకులాట ఎతుకులాట ఓనందమామా
రయికేమో బిగుతాయె ఓనందమామా
గుండెంత గుబులాయె ఓనందమామా
నిన్నోడేమో అవతలకట్టున ఓనందమామా


జగదీశ్వరి నవ్వుతూ తప్పట్లుకొడుతూ విపరీతంగా ఆనందిస్తుందా పాటను త్రిపురసుందరి కళ్ళన్నీ జగదీశ్వరి చేతికున్న గడియారం మీదేవున్నాయ్. ఎప్పుడు తొమ్మిదవుతుందా అని వేయి కళ్ళతో ఎదురుచూస్తోంది. ఒక్కొక్క నిమిషం గడుస్తూంటే గుండె కొట్టుకునే వేగం కూడా పెరుగుతోంది.

తొమ్మిది!

నెమ్మదిగా లేచి నిలబడింది త్రిపురసుందరి.

"ఇప్పుడే మంచినీళ్ళుతాగివస్తా!" వసుకు చెవిలో చెప్పి తడబడుతున్నా అడు


అంచనాలకు మించి అమ్ముడుపోతున్న ఈ యేటి మేటి నవల
చందు సోంబాబు
కలం చిందించిన
సరికొత్త నవల
మాంత్రిక తాంత్రిక శక్తుల ఆర్భాటం!
ధైర్య సాహసాలతో దీర్ఘ పోరాటం!
భయాందోళనతో చదువరి ఆరాటం!
వెల రూ 25/-
* ఆంధ్రయూనివర్సిటీలో శవబాలయోగి లీలలు!
* బాబాల భాగోతం గొప్పవాళ్ళ దాసోహం ఇందులో పరమార్థం!
ఇచ్ఛాపురపు రామచంద్రం వినూత్న నవల
స్వామియే శరణం రూ 17/-
* వసుంధర నవలా చమత్కృతి
రూ 17/-
(సోషియో థ్రిల్లర్)
రూ.18/
7433!



గుంతో మెట్లవైపు నడిచింది.

ఒక్కొక్క మెట్టు దిగుతోంటే గాలిలో తేలిపోతున్నట్లనిపిస్తోంది.

రెండో అంతస్తు చేరుతునే అటుచుట్టూ పరికించి చూసింది. అంతా నిశ్శబ్దం! అన్ని గదుల్లోనూ లైట్లు వెలుగుతున్నాయ్.

గజపతిరాజు తలుపు దగ్గరకు వేసి ఉన్నాయ్.

తలుపు దగ్గర నిలబడి కొంచెంగా తలుపు తోసి లోపలకు తొంగి చూసింది మరుక్షణంలో ఓ చెయ్యి లోపల్నుంచీ తనను పట్టుకుని బలంగా లోపలికి లాగేసింది. భయంతో కెవ్వున కేక వేయబోయి గజపతిరాజుని చూసి నోరు మూసేసుకుంది

“ఎందుకంత భయం?” అన్నాడతను తలుపులు మూసివేస్తూ

అప్పుడు నిజంగానే వణుకు ప్రారంభమయింది త్రిపురసుందరికి. ఇక్కడికి వచ్చి తను తప్పు చేయలేదుకదా!

గజపతిరాజు ఆమెను పట్టుకుని తీసుకెళ్ళి మంచం మీద కూర్చోబెట్టాడు.

“ఏమిటలా అయిపోయావ్?” ఆమె ముఖం పట్టుకుని అడిగాడతను

“నేను వెళ్ళిపోతాను.” అంది త్రిపురసుందరి వణుకుతోన్న గొంతుతో.

“వెళ్ళిపోటానికా ఇక్కడికొచ్చింది?” నవ్వుతూ అడిగాడు.

“మీరు రమ్మన్నారని...”

అతను లేచి వెళ్ళి లైటార్పి వేశాడు.

త్రిపురసుందరి భయం ఆ నైట్ బల్బ్ నీలంరంగు కాంతిలో మరింత ఎక్కువయింది.

“నేను వెళ్తాను...”

గణపతి ఓణీ లాగివేశాడు.

“వద్దు ..వద్దు...” పెనుగులాడుతూ అందామె.

అతని శరీరంలోని వేడి తన అన్ని అవయవాల్లోనూ ప్రవహిస్తోంది

కొద్దిక్షణాల తర్వాత త్రిపురసుందరి నిశ్చలం అయిపోయింది. అంతకు ముందు క్షణంవరకూ ఆవహించిన ఆలోచనలన్నీ ఎగిరిపోయి వాటి స్థానంలో కోరికలు రాజుకున్నాయి. తనకు శరీరం ఉన్నదన్న విషయమే తెలియటం లేదు

అంతకు ముందెన్నడూ చూడని లోకాల్లో విహరిస్తున్న అనుభూతి.

గజపతిరాజా అలసటగా మూసుకున్న ఆమె కనురెప్పల మీద ముద్దుపెట్టు కున్నాడు.

"ఇంకా భయంగా ఉందా?" నవ్వుతూ అడిగాడు.

త్రిపురసుందరి సిగ్గు పడింది. ప్రక్కనే పడివున్న చీర గుండెమీదకు లాక్కుంది.

"రోజూ వస్తావు కదూ?"

"అమ్మో-"

"ఏం ఫరవాలేదు. మధ్యాహ్నం సమయూర్లోరా!- మిగతావంతా నేను చూసుకుంటాను."

త్రిపురసుందరి మాట్లాడలేదు. రోజూ వెళ్ళాలనీ వెళ్ళాలనే ఉంది.

అతను లేచి చూస్తున్నాడు. తనూ లేచి నిలబడింది త్రిపుర సుందరి.

"వెళ్తాను-" అంది బట్టలు సరిచేసుకుంటూ.


"ఆగు-ఎవరైనా వున్నారేమో చూస్తాను-"

అతను బయటికి వెళ్ళి నిముషంలో తిరిగి వచ్చాడు.

"త్వరగా కింద వెళ్ళిపో-జగదీశ్వరికి కనిపించ కూడదు-"

త్రిపురసుందరి కిందకు వచ్చేసింది త్వరత్వరగా.

భోజనాలన్నీ అయిపోయాయి అప్పటికి అంతాఖాళీ అయిపోయింది.



నౌకర్లు ఆవరణంతా శుభ్రం చేస్తున్నారు.

పరుగు లాంటి నడకతో ఇంటికి చేరుకుందామె...

“ఇంతసేపు ఎక్కడికి పోయావే-వనజ ఎప్పుడో వచ్చేసిందిగా...”

“నేను...నేను. జగదీశ్వరితో మాట్లాడు తున్నాను...”తడబడుతూ అనేసి లోపలికి వెళ్ళి తన మంచం మీద వాలిపోయింది.

ఆ రాత్రంతా ఒకటే కలలు!కలవెనుకకల! కలవెనుకకల!

తనకూ గజపతిరాజుగారు పెళ్ళి అవుతున్నట్టు-మధ్యలో మహేశ్వరరాజా పెళ్ళి జరగడానికి వీల్లేదని అడ్డపడినట్టూ-తనను ఎవరో కొడుతున్నట్టూ-

తనకూ గజపతిరాజాకు ప్రణయం జరుగు తున్నాట్టూ-తన తల్లి ఏడుస్తున్నట్టూ-

బాగా తెల్లారి పోయినా ఇంకా నిద్రపోతూనే ఉంటే తల్లి ఆశ్చర్యపోయింది-

“ఎందుకనే ఇంకా పడుకున్నావ్? జ్వరం వచ్చినట్లుందా?” ఆతృతగా అడిగిందామె

“ఏమీ లేదమ్మా.. లేచి బయటకు నడిచింది

మధ్యాహ్నం అవుతో ... మళ్ళీ గందరగోళంగా తయారయింది. శరీరం ...యి ఏనుగుల బల... జపతిరాజా వేపు లాగుతుంటే మనసు గడ్డిపోచ బలంతో అడ్డుపడుతోంది.

ఊహూ తను ఇంక అతని దగ్గరకు వెళ్ళకూడదు ఏవిధంగా ఆలోచించినా అలా వెళ్ళటం తనకు ప్రమాదకరమే!

రెండు రోజులు గడిచిపోయినయ్. మూడోరోజు కోటనుంచి రత్నమ్మ వచ్చింది త్రిపురసుందరి ఇంటికి

“మీ అమ్మాయిని ఒకసారి రమ్మని చెప్పమని జమీందారుగారమ్మాయిగారు నన్ను పంపించారు!” అందామె తన తల్లితో తను లోపల్నుంచి వింటూనే ఉంది వాళ్ళ మాటలు.

“ఎందుకు?” అడిగింది తన తల్లి.

“ఏమో-ఎందుకంటే నేనేం చెప్పను? వాళ్ళకేం మాటలున్నాయో!”నవ్వుతూ అందామె

తనకు అర్థమయిపోయింది.

ఇది నిజంగా జగదీశ్వరి పంపిన కబురుకాదు. జగదీశ్వరి ఎవ్వరిని ఎప్పుడూ పిలవదు గత్యంతరం లేక కోటకు బయల్దేరిందామె.

“అయ్యగారు పైన గదిలోఉన్నారు...” కోటలో కెళ్ళాక చెప్పింది రత్నమ్మ

త్రిపురసుందరి రెండో అంతస్తులో కెళ్ళేసరికి ఎదురుగ్గా నిలబడి ఉన్నారు గజపతిరాజు

“రా! నేనే నీ కోసం రత్నమ్మను పంపాను-” నవ్వుతూ అన్నారతను.

త్రిపుర సుందరికేం చేయాలో పాలు పోవటం లేదు.

"ఇంకా భయం పోలేదా?" ఆమె చేయి పట్టుకుని తన గదిలోకి నడిపిస్తూ అడిగాడు

"జగదీశ్వరిగారు ."

"లేమలే! ఇప్పుడే నాన్నాగారితో ఊరు వెళ్ళింది...."

ఆ తరువాత ఇంక చేయగలిగిందేమీ లేక పోయింది

రోజూ మధ్యాహ్నం రమ్మంటే రావడం లేదే? "తనను కౌగిట్లోకి తీసుకుంటూ అడిగాడు

నాకు భయంగా ఉంది ఒకవేళ...ఒకవేళ..."

"ఒక వెళ...ఏమిటి?"

"నా కేదయినా జరుగుతే..."

"నేనుఉన్నాగా-"

"మీరేం చేయగలరు?"

"నిన్ను పెళ్ళి చేసుకుంటాను-"

త్రిపురసుందరి ఆనందంతో పొంగిపోయింది.

"ప్రామిస్ చేయండి!"

"ప్రామిస్-"

"కానీ మీ నాన్నగారు, అమ్మగారు..."

"వారిని కూడా వప్పిస్తాను..."

ఈ సంఘటన జరిగిన సంవత్సరంలోపలే ఆమె గర్భవతిఅయింది. ఆవిషయం వింటూనే గజపతిరాజా నవ్వాడు

"అయితే-ఏం చేద్దామంటావ్?"

త్రిపురసుందరి అనుమానంగా చూసిందతని వేపు.

"ఏం చేస్తానన్నారో మీకు గుర్తు లేదా?"

"ఎందుకు లేవు! రేపు సాయంత్రం పొద్దుపోయాక ఓసారిరా!"

ఆ మర్నాడు సాయంత్రం చీకటి పడ్డాక కోటకు చేరుకుందామె. గజపతి రాజా గదిలోకి వెళుతునే అక్కడ మరో వ్యక్తి ఉండటం చూసి కంగారు పడింది.

'ఫరవా లేదులే! మా డాక్టరుగారే! రేపు సాయంత్రం ఆయన డిస్పెన్సరీ కెళ్తే అంతా ఆయనే చూసుకుంటారు-'

త్రిపురసుందరి మొఖం కోపంతో ఎరుపెక్కింది.

'నేనెక్కడికీ వెళ్ళను-'

గజపతిరాజా నవ్వాడు. 'నీకోసమేగా వెళ్ళేది! అలా కోపం తెచ్చుకుంటా వెందుకు?'

"మీరు చెప్పిందేమిటి-చేస్తోందేమిటి?" అంది రోషంగా.

"నేనేమీ మాటతప్పటం లేదుగా! నీగర్భానికి కారణం నేనేనని నాకేమిటి నమ్మకం?"

త్రిపురసుందరికి రక్తం సలసల కాగింది. ఆమెలో ఎక్కడలేని తెగింపూ పుట్టుకొచ్చింది

"నీతండ్రి మహేశ్వర రాజాయేనని నీకేమిటి నమ్మకం?"

ఆమె చెంప ఛెళ్ళుమనటం, ఆ వేగానికి ఆమె కిందపడిపోవటం క్షణంలో జరిగాయ్.

గజపతిరాజాకు ఇంక కోపం చల్లార లేదు.

"ఇంకోసారి నీమొఖం చూపించకు-వెళ్ళు-" అన్నాడు కోపంగా.

త్రిపురసుందరి లేచి నిలబడింది

'మొఖం చూపించక పోటానికి తప్పుచేసింది నేనుకాదు! నువ్వు! నీమొఖమే నాకు చూపించ టానికి సిగ్గుండాలి!"

అమాట అనేసి బయటకు నడువ బోయిందామె.

"ఆగు..." అన్నాడు గజపతిరాజు

త్రిపురసుందరి నిలబడి పోయింది

"ఇదిగో-ఈడబ్బుకోసమేగా నీనాటకమంతా! కేవలం దీని కోసమే నువ్వు కావాలని గర్భంతెచ్చుకుని నామీద నెడుతున్నావ్-నీ శ్రమకు ఫలితం లేకుండా పోవటం నాకిష్టంలేదు" ఆమెమీదకు ఒకనోట్లకట్ట విసిరేస్తూ అన్నాడు

త్రిపుర సుందరి జవాబు చెప్పలేదు అతని దగ్గరకు నడిచి "థూ" అని మొఖం మీద ఊసి వేగంగా పరుగెత్తి వెళ్ళిపోయింది. అక్కడి నుంచి.

గజపతిరాజా నిశ్చేష్టుడయినిలబడి పోయాడు డబ్బుతో ఎవర్నయినా కొన వచ్చని అంతకుముందు ఎన్నికల్లో మొదటిసారి తెలిసిందయ్యే! ఇప్పుడు డబ్బుకి అందరూ అమ్ముడు పోరని మొదటిసారిగా అరమయిందతనికి.

కర్నూలుజిల్లా బస్సురూట్ల జాతీయకరణ విషయంలో అప్పుడే సుప్రీంకోర్టు

తీర్పు వెలువడింది. ఆనాటి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి పిడతల రంగారెడ్డి, విజయ భాస్కరరెడ్డి, ప్యారిరేకులపటం మూలానే కర్నూలు జిల్లాలో బస్సుల జాతీయకరణ జరిగించన్న ఫిర్యాదుని సుప్రీం కోర్టు అంగీకరించింది. ముందు నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల బస్సురూట్లను జాతీయచేసి, ఆతర్వాతే కర్నూల్ రూట్లు జాతీయం చేయాలని నిపుణుల సంఘం అభిప్రాయపడింది ఆతీర్పువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. ఆతరువాత ముఖ్యమంత్రి పదవి కోసం మళ్ళీ కుమ్ములాట ప్రారంభమయింది.

మహేశ్వరరాజా వెంటనే హైదరాబాద్ చేరుకోవాలని ఆదేశించింది పార్టీనాయకత్వం. మహేశ్వరరాజాతో పాటు గజపతిరాజా కూడా బయల్దేరాడు.

ఆరురోజులపాటు రాజధాని నగరమంతా విపరీతమైన చైతన్యంతో నిండిపోయింది.

గజపతిరాజా-తండ్రికి తెలీకుండా ఎమ్మెల్యేక్వార్టర్స్‌లోనే ఉన్న తనస్నేహితుడు రాజశేఖరాన్ని కలుసుకున్నాడు రాజశేఖరం అన్నయ్య కాంగ్రెస్ ఎమ్మెల్యే.

ఆఆరురోజులలో నాలుగురోజులు వారిద్దరికీ రిట్జ్‌హోటల్లో, పార్టీఇచ్చాడు గజపతిరాజా.

బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికయిన రోజు సాయంత్రం ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి కార్లో బయటకు వెళ్తోంటేరోడ్డుమీద ఎదురుగా నడిచివస్తూన్న త్రిపురసుందరి కనిపించింవతనికి నెలలు నిండినట్లు స్పష్టం చేస్తున్న ఆమె ఆకారం చూస్తూనే మతిపోయినట్లయింవతనికి. ఆమె తల్లిదండ్రులు ఆమెకు గర్భస్రావం చేయించి ఉంటారని అనుకున్నాడుతను. అతనితో మొదటిసారిగా భయం ప్రారంభమయింది.

ఆ తర్వాత కోటకు చేరుకోగానే రత్నమ్మను పిలిపించాడతను.

"త్రిపురసుందరి వాళ్ళెక్కడున్నారిప్పుడు?" అడిగాడతడు.

"తెలీదుబాబుగారూ- ఈ ఊరువదలి చాలారోజులయింది!"

"మరి...ఆ త్రిపురసుందరి సంగతేమయింది?"

"వాళ్ళ అమ్మానాన్న ఎంత అడిగినా నోరువిప్ప లేదంటండీ! కడుపుతీయించుకోవటానికి కూడా ఒప్పుకోలేదట! బలవంతంగా చేస్తే తను నూతిలో దూకిచస్తానని బెదిరించిందంట! అందుకని ఊళ్ళో తలెత్తుకుని తిరగలేమని, సిగ్గుతో వెళ్ళిపోయారంట!"

కొద్దిరోజులు గజపతిరాజాకు నిద్రపట్టలేదు.

రోజుకోసారయినా త్రిపురసుందరి గుర్తుకొస్తూండేది.

మళ్ళీ 1967లో జనరల్ ఎలక్షన్లు వచ్చాయ్‌గానీ అతనా విషయాన్ని మనసులో నుంచి పూర్తిగా తొలగించ లేకపోయాడు. ఆరోజు రాజశేఖరం హైద్రాబాద్ నుంచి ఫోన్‌చేశాడు.

"బ్రహ్మానందరెడ్డి గ్రూప్‌లోనూ, సంజీవరెడ్డి గ్రూప్‌లోనూ కూడా నీకు పార్టీ టిక్కెట్‌కోసం ప్రయత్నించాను. ఏదో ఒకటి దొరకటం ఖాయం వారంతర్వాత మహేశ్వరరాజా స్వతంత్ర పార్టీతరఫున నామినేషన్ వేయటానికి బయల్దేరేరోజున ఆయన గదిలోకొచ్చాడు గజపతిరాజా.

"నాన్నగారూ–ఈసారినేనూ ఎలక్షన్‌లో పోటీచేస్తున్నాను–"

మహేశ్వరరాజా నివ్వెరపోయాడు–

"నువ్వా పోటీచేస్తావా"

"అవునండీ! కాంగ్రెసుపార్టీ తరఫున!"

"అంటే..."

"మా ఫ్రెండ్ రాజశేఖరం వాళ్ళ నాయన ద్వారా ప్రయత్నించాను. సంజీవరెడ్డి గ్రూప్‌లో నాకు టిక్కెట్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు..."

మహేశ్వరరాజాకు అనుమానం కలిగింది." ఏ నియోజకవర్గం?"

"మనదే–"

మహేశ్వరరాజా నిర్ఘాంతపోయాడు

"మరి...మన నియోజకవర్గం నుంచి నేను పోటీచేస్తున్నాకదా?"

"స్వతంత్ర పార్టీ ఇప్పుడుగెలిచే అవకాశం లేదునాన్నగారూ! క్రిందటి ఎలక్షన్‌కీ ఈ ఎలక్షన్‌కీ చాలా తేడా వుంది! మన రైతుల్లోనే చాలామంది సీ.పి.ఐ, సి.పి.యమ్ పార్టీల్లో చేరారు"

మహేశ్వరరాజా నాలుగురోజులు పాటు ఆలోచించి చివరకు తన నిర్ణయం తెలియజేశాడు.

"నేను రాజకీయాల్నుంచి విరమించుకుంటున్నాను—"

"థాంక్యూ నాన్నగారు!"

అమర్నాడే కాంగ్రెసుపార్టీ తరఫున గజపతిరాజా నామినేషన దాఖలుచేశాడు.

ఇంకావుంది–

బ్రా హుక్కు వీపు మీద సరిగ్గా పట్టక పర్యాయి ఆవిడ అవస్థపడుతున్నవేళ. మధ్య నున్న సందులోంచి, సరిగ్గా వెయ్యనికేటికి రెక్కల ఖాళీలోంచి, ఇవతలింటి మగబుద్ధి గుడ్లప్పగించి గుటకలు మింగుతున్న వేళ.

"దొరికిందండోయ్, దొరికింది!" అని కనకరత్నం హఠాత్తుగా అరచింది! ఆవిడ తుళ్ళిపడి ఇటు తిరిగింది. తన్నెవరో గుర్తించకం గమనించింది, పైట నిండుగా కప్పుకుని పక్క గది లోకి తప్పుకుంది.

సుబ్బరాజు, మనసువిలవిల లాడింది. ఇంతసేపై ఊపిరి బిగబట్టిన మధుర దృశ్యం చేజారినట్టు చేసిందే, బాలక దొరకడ ఏమిటే, గిన్ని దుర్గమ్మకొండ ఎక్కించి, దొర్లించ! అని పెళ్ళాన్ని కసిదీరా తిట్టుకున్నాడు. అయితే పైకి తేలకుండా పైపైకి చేరుకోడం ఎలగో ప్రాక్టీసుచేసి ఫలితాన్ని కొల్లగొట్టడం నేర్చుకున్న పండితుడు ఆయన. చాతకాని దంటూ ఉంటే మళ్ళుతున్న వయసుని వెనక్కి మళ్ళించ లేకపోడమే. జుట్టుకి రంగూ బుగ్గలకి క్రీమూ ఎంతగా పూసినా ఛక్కకింద మచ్చలు దాగడం లేదు ముసపట్లా పై ఆటలకి లైన్‌క్లియర్ అవడం కొంత కష్టంగానే ఉంది. వయసు మళ్ళిన ఆడాళ్ళయితే బాగా ముస్తాబయి ఆలా అద్దం వైపు చూస్తూ ఎంతసేపయినా ఉండి పోగలరు. ప్రతి ఒంబం చూసుకొనే మనసు పడి మరులు కొనగలరు వాళ్ళు. మగాళ్ళకి అలా ఎలా కుదురుతుంది! మూడో పురుషార్థం లోనే కదా, చచ్చేదాకా అతగాడు నాలుగోది అందుకోవాలని తహతహ లా డే ది! పక్కింటి ఇవతలి గదిలోకి ఓ కొత్త నర్సమ్మ అద్దెకి దిగిందని తెలిసిందగ్గిర్నుంచి సుబ్బరాజు మనసు మరీ మారాం చేస్తోంది. ఆ వి డ కి ముప్పై అయిదో ఉండచ్చు. నలుపూ. తగు మాత్రం లావు కూడాను. ఏం చేస్తాం, ఎడ్జెస్ట్ మెంట్ లోనేకదా ఎనిమిదో హెవెను ఉందంటారు! ఈ వయసులో తనకి మరీ "లావొక్కింతయులేదు" అనిపించే మైత్రీగెలు ఎక్కడ దొరుకుతాయి!

కనకరత్నం మాత్రం కూచున్న చోటునుంచి కదల్లేదు. కదిలినా లేచినా ఆయాసం వస్తుందని ఆవిడ అనుమానం అలాగని యాక్టివిటీ తక్కువనుకునేరు. సుబ్బరాజు రిటైరు అయ్యాక, ఒకేసారి చేతికందిన పెద్దమొత్తం ఆ యింటికయిన అప్పుతీర్చడానికే సరిపోయింది.వాళ్లాయనది పింఛను అందుకునే ఉద్యోగం కాదు. ఇల్లుకూడా కనకరత్నం పేరనే ఉంది. పై ఊళ్ళలో స్థిరపడిన ఇద్దరు మగపిల్లలూ డబ్బు నెలనెలా ఆవిడపేరనే పంపిస్తారు ప్రస్తుతం దేనికయినాసుబ్బరాజు పెళ్ళాముందు చెయ్యిజాచవలసిందే

మొదట్నుంచీ సుబ్బరాజుది ఒకరికి నొప్పి కలగకుండా తనకి కావలసింది చేసుకుపోయేరకం. ఈ ప్రపంచం కొన్ని నీతులకీ నియమాలకి కట్టుబడి ఉందనే భ్రమకి అతనెప్పుడూ లోనుకాలేదు. తనకి తోచింది పదిమందికి ప్రచారంచేసి టైము వేస్టుచేసుకోడం అతనికి నచ్చదు. తనకి దైహిక వాంఛలు ఎలావుంటాయో అలాగే ఎదుటివారికి ఇంకోరకం మానసికావసారాలు వుండొచ్చు. దేన్నైనావా కేష్



అవసరాల రామకృష్ణారావు

చేసుకోగలగడంలోనే అతనికి కైవల్యం కనిపిస్తుంది.

కనకరత్నం కూడనే మనిషేగాని ఊరికే ఊరుకొనే మనిషికాదు. అక్కణ్ణుంచే ఎంతటి ఉద్రేకాన్నయినా ప్రవహింప చేయగలదు. ఇన్నాళ్ళూ చాకిరీ చేసిచేసి అలిసిపోయింది. అందుకనే "అలి" చిప్ప అన్నారేమో! కళ్ళమీదకి కళ్ళజోడు దిగిందగ్గర్నుంచీ ఆవిడకి చదవాలనే కోరికతగ్గి, రాయాలనే తపన పెరిగిపోయింది. భర్త ఇచ్చే ప్రోత్సాహంతో మరింత విజృంభించింది. కలం కాగితాలూ, ఆరోజు విడుదలయిన అన్ని తెలుగు పత్రికలూ అడక్క తెచ్చి ఎదురుగా బల్లమీద పెడతారు. ఆ యుద్ధసామగ్రితో అక్కణ్ణుంచే సమస్త పురుషాహంకారాన్నీ చావుదెబ్బ తియ్యగలనని ఆవిడ దృఢవిశ్వాసం. అంతటి ఉత్సాహంతో పోయిట్రీలాంటిది తన్నుకురావడం ఆమెకీ మధ్య ఎంత తృప్తినయినా ఇస్తోంది.


కని పడేసిన కొడుకులు వచ్చినట్టు తల్లిరుణం తీర్చుకుంటున్నారు. వండి పడెయ్యడానికీ, బజారుపనులు చెయ్యడానికీ జీతగాళ్ళు వున్నారు. అవీ ఇవీ అందించడానికి కట్టుకున్న మొగుడున్నాడు. కనకరత్నం మగాడిమీద అక్షరాలా దాడి ప్రారంభించదా మరి! ఆ పూట ఆ ఆడపులి పుల్రేసుపు ఇది

దొరకదంటోయ్ దొరికింది
అనాదినుండీ మగాడుచేసే
కిరాతకాలను సవాలుచేసే
కొత్తవిశేషం దొరికింది!

ప్రశంసాపూర్వకంగా చూస్తూ సుబ్బారావు చప్పట్లు కొట్టేడు. శరీరావసరాలని ఆదుకునే ఎలాంటి పరిస్థితులకయినా అతను అలా సలాం చేస్తూనే ఉంటాడు. ఎవరికి కావలిసింది వారికలా దొరికి అందరూ కులాసాగా ఉండడంకంటే ఎవరైనా కోరేదేముంటుంది! "ఆడదానికిజరుగుతున్న అన్యాయమూ, పదితాలాలపాటు వర్ధిల్లుమూ!" అని పాడుకుంటుంది అతని మనసెప్పుడూ. ఈ రచైర అవడంకాదు గాని ఆవిడతోపాటు పత్రికలు చదువుతూ తెలుగు సినిమాలు చూస్తున్న అతనికి స్పష్టంగా బోధపడింది ఇదే. అదేమిటో తెలిసినా మానినా, దానివల్ల ఏ ఒక్కరూ ఎన్నాళ్ళయినా మారకపోయినా, తెలుగు రైటర్సుకి ఇంత తిండి పెడుతున్న ముడిసరుకు మాత్రం "ఆడదానికి జరుగుతున్న అన్యాయమే."

'డేంజరులో దేవగాంధారి' అనే సీరియల్ వస్తున్న పత్రికని కనకరత్నం మొదట్టి స్టేషనుకి పరిగెత్తించి తెప్పించుకున్నది. మృత్యువుతో హోరాహోరీ పోరాడుతున్న ఇప్పటి వారలవారం వారం ధీరవనిత పాఠకుల బ్లడ్ సర్క్యులేషన్‌తో పాటు ప్రతికల నెట్ సర్క్యులేషన్ పెంచింది' అని వరస బాత్‌రూమ్ కయినా ఒక్కత్తే వెళ్ళగల కనకరత్నం ఆ స్త్రీ సాహసం నెత్తుర్లోకి ఇంకి, ఇప్పుడు లేచి ఎలబడ్డాకయినా భర్త సాయం కోరుతోందన్నది వేరే విషయం.

అంతేకాదు 'నవనారీ, నీకుజోహారు!' అనే పేరున ఈ మధ్య ఓ తెలుగు సినిమా విడుదలయింది. మాంగల్యాన్నీ మాతృత్వాన్నీ వాదని మానవతని రక్షించే మహోన్నత స్థాయికి ఎదిగించి ఇందులో నాయిక. పిశాచాన్ని నెత్తుర్లా పీల్చి విలువె



త్తుగా నిలిచిన ఓ కసాయి రాజకీయవాదిని పడమంచెలో పేర్చేస్తుంది ఆ సాహసి. హింసాంతోపాటు గెడ్డాలు పెంచడంతో రూనా పోటీ పడుతున్న ఎంతటి మగధీరుడైనా ఆ వీరనారికి నీరాజనాలు అర్పిస్తున్నారు. ఓ సారి అదే సినిమాకి ఓ ఫ్రెండుతో వెళ్లాడు సుబ్బరాజు. ఆ ఫ్రెండు జీవితంలో ఓ నిమిషమైనా తను మగాడినని మరచిపోని రకం. అంతటి అహంకారి ఆ హీరోయిన్‌కి జేజేలు పలికాడు. వాళావిడ సినిమా నుంచి యింటికి స్వతంత్రించి రిక్షా వేసుకురాబోతే 'వెనక చెప్పేంత మొగుడు ఉన్నాడనుకున్నావా, చచ్చాననుకున్నావా!' అని అంత మందిలోనూ ఫాట్‌మని ఓ చెంపకాయ ఇచ్చుకున్నాడనేది అప్రస్తుతం.

'నాకెందుకీ సాయుధ పోరాటాలు? నా లాంటి వాడికి 'రసాయుధ పోరాటాలు చాలు' అనుకుంటాడు సుబ్బరాజు. 'ఆ కొత్త విశేషం ఏమిటో అడక్కుండా అలా కూచుంటారేం!' అంది కనకరత్నం అతని ఆలోచనలు చెదరగొడుతూ. 'అదే. కొత్త 'సంగతి' కోసం ఉవ్విళ్లూరుతోంది నా మనసు' అన్నాడు సుబ్బరాజు పక్కింటి వైపు దొంగచూపులు చూస్తూ. 'ఇలా రండి నేను చెబుతా.' 'నాకు నచ్చినదే నువ్వు దాచి చూపిస్తావని. ఇల్లాలే దేవత లంటుంటే అన్నారా అనుభవజ్ఞులు! అని దగ్గరగా వెళ్లాడు. అతని చేతిని ఆప్యాయంగా తన చేతిలోకి తీసుకుంటూ అంది

'మీలాంటి చిత్రములూ, సహృదయులూ, ఆడదాని మనసు కనిపెట్టిన వాళ్లూ నూటికి ఒక్కరో ఇద్దరో ఉంటారు. అందరూ మీలాగే ఉంటే ఇలా ఎందుకు నాశనం అవును! అనాదినుంచి ఆడదాన్ని అతి నీచంగానే చిత్రిస్తున్నారు! ఎంతో ఆరాధించిన మనకు ఓ పాతశ్లోకంలోని పక్షపాత వైఖరి బయటపడింది. చూడండి 'మాతృదేవోభవ. పితృదేవోభవ. ఆచార్యదేవోభవ. అతిథిదేవోభవ' అన్నారు. తల్లినీ తండ్రినీ గురువునీ గెస్టునీ ఆకాశానికెత్తేరు. మొట్టమొదట ఆడదాని పేరెత్తినందే గొప్పని పొంగిపోయారు. ఆడాళ-

సహా ఈ నలుగుర్లోనూ ఒక్కర్తే ఆడది. అంత అన్యాయమా! అంతేకాదు తల్లిదండ్రులకే తప్పు కట్టుకొన్న పెళ్ళానికేదీ ప్లేసు? గెస్టుగాడికంటె కనికష్టమై పో యిందా! దీనిమీద నేనో పెద్ద పరిశోధనా వ్యాసం లాంటిది సమర్పించ దల్చు కున్నాను. ఏమంటారు?'

'వేరే అనడానికి ఏముంది! అందర్ని ఇన్నాళ్లపాటు పెనుత్రోవ పట్టించిన పక్ష పాత సూక్తుల్ని జుత్తు పట్టుకు చిత్తు చేస్తు న్నావు. హిస్టరీ అనే పదం 'హి' లో ప్రారంభమైందనీ అది మార్చాలనీ, 'హి' ప్నటిజమ్ కూడా పురుషులు స్త్రీలపైపన్నిన మాయాజాల పదమనీ వరల్డ్స్ విమెన్ లిబ్ వారు ఆందోళన చేస్తున్నట్టు వినికిడి. 'హి'స్టీరియాని మాత్రం మగవారికి ప్రత్యేకించారు కాబోలు. అవన్నీ ఎందుకు గాని ప్రస్తుతం నీకు కలిగిన సందేహం, ఇంత గొప్పదీ కొత్తదీ ఇదివరకు ఇంకొ కరి కొచ్చినట్లు వినలేదు. కాని కదపకుండా ముల్లోకాలూ గజగజ లాడిస్తుంది నీ అవ లోకనం హేట్సాఫ్. అయాం ప్రౌడ్ ఆఫ్ యు'


మొగుడు పెదిమెల మీద బూరెలు వండేస్తూంటే పరవశిస్తూ వింటూ అది పైకి తేలకుండా చిరుకోపం ప్రకటిస్తూ కనకరత్నం ఇలా అంది. "కబుర్లతో తృప్తి పడే మనిషిని కానండీ, నాకు కార్యాచరణ ముఖ్యం. పట్టదమైతే ఆయువు పట్టు పట్టాను గాని ఆ శ్లోకం ఎందులోదో ఏ సందర్భంలో ఉపయోగించ బడిందో ఆ వివరాలు నాకు తెలీవు'

'నీ విషయం చూస్తే ముచ్చట వేస్తోందే కనకం'

'అదిగో, అలాంటి పొగడ్తలే వద్దన్నాను. మళ్లీ కట్టేస్తాదేమో మీరు వెంటనే సెంట్రల్ లైబ్రరీకి వెళ్లండి. శాన్స్క్రిట్ సెక్షన్ గాలించండి. వీలయితే రిఫరెన్సు బుక్కు తీసుకురండి. అన్నట్లు అలాంటివి బయటికి ఇస్తారా?'

"రూల్సు ప్రకారం ఇవ్వకూడదుగాని పదో పాతికో మనది కాదనకుంటే అక్కడి అసిస్టెంటు కాదంటాడంటావా?'

"అయితే ఇంకా చూస్తారేం, స్పీడప్ ఇవిగో తాళాలు. ఎందుకేనా మంచిది రెండు ఏభై రూపాయిల నోట్లూ. వేరే ఓ ఏభై చిల్లరా పట్టికెళ్లండి ఆటోలోనే వెళ్లండి. తత్తర్తి పడకండి. మీ ఆరో



గ్యారం మాత్రం ఏం బాగుంది. గనక!"

సుబ్బరాజు ఆటో హాస్పటల్ వైపు పూర్తిగా డైరెక్ట్ చెయ్యకుండానే దార్లో సర్వమ్మ ఎదురైంది నడిచి వస్తూ. ఆటో ఆపించి.

"మీ పక్కింటి వాణ్ణి, గమనించే ఉంటారు" అని పరిచయం చేసుకుని అటూ ఇటూ చూసి స్వరం తగ్గించి "మీలాంటి అందగత్తెలు ఇంతగా రోజంతా పనిచేసి అలిసిపోయి నడిచి రావడముందే..." అని ఇంకా ఏదో అనబోతే ఆవిడ అందుకుని "...ఏంచేస్తాం అన్నీ తెలిసినా ఇరుగూ పొరుగూ పెద్ద మనుషులు తమకేం పట్టనట్లు ఊరుకుంటే" అంది. చాలు. సస్పెన్స్ తెగిపోవడానికి టెన్షన్ పెరిగిపోవడానికి ఆ మాత్రం హింట్ చాలు. చెయ్యి అందించి ఆటోలోకి దాని చూపాడు. ఇంకో పావుగంటకి హోటల్ "సుఖసీమ" ఎయిర్ కండిషన్ గదిలో అదే చెయ్యి అందించి గుండెల మీదకి లాక్కున్నాడు.

ఆ వేళకి అదే కుర్చీలో కనకరత్నం కునికిపాట్లు పడుతూవుంది. ఉపనిషత్తులు వెలసిన కాలంలో, శిష్యుల్ని కన్నబిడ్డల్లా పేర్లు చూసుకునే గురుకులాలలో, ఆశ్రా మొగా తేజానెకసుంటా చేస్తుకున్నస్తూడెం ద్వేకి పెద్దలు చెప్పే ప్రథమ వచనం "మాతృదేవోభవ" అని బోధిస్తారే కాబట్టి అందులో భార్య ప్రసక్తి ప్రస్తే ఉండదని. ఇదంతా ఏ లైబ్రరీకీ వెళ్లకుండానే సుబ్బరాజుకి ముందే తెలుసు. కాని భార్యల అజ్ఞానాన్ని పోషించడమే భర్తల సౌఖ్యానికి పెట్టుబడి అని ఆ గమనిక ఎప్పుడో గ్రహించాడు. ●

మైనంపాటి భాస్కర్ సీరియల్

"ఎందుకంటే, ఈ లోకమంతా లుచ్చా వెధవలతో నిండిపోయింది. ప్రతివాడూ పరమ దౌర్భాగ్యుడిగా తయారయ్యాడు. ఈ నీచులందరినీ నల్లులని రాచినట్లు రాచి చంపెయ్యాలి. శ్మశానంలా అయిపోవాలి ప్రపంచమంతా. ఆ శ్మశానంలో నుంచి కొత్త సృష్టి జరగాలి. నాలాంటి సత్పురుషులు కొందరు మాత్రమే మిగిలి దేవుణ్ణి కన్సల్ట్‌చేస్తూ కొత్త సృష్టిని అజమాయిషీ చెయ్యాలి. ఇదే నా ఫిలాసఫీ!

బోస్ చెబుతున్న బోగస్ ఫిలాసఫీని నోటమాట రాకుండా వింటున్నారందరూ.

చాలా సేపటి తర్వాత తేరుకుని అన్నాడు శతృఘ్న.

"అయితే నిన్న డ్రింకులో విషం కలిపింది కూడా నువ్వేనా?"



"మిరవరనుకుంటున్నావ్? నేనే!"

వింటున్న పొలిటీషియన్ వెంకట్రావుకి తిక్క రేగింది. "ఒరి నీ ఫిలాసఫీని తీండంచేసి పిల్లులికి పెట్టా! మాపట్ల యముడిలా దాపురింఛావు గదరా! మనుషుల్ని మూక ఉమ్మడిగా చంపేద్దామనుకున్నావా? నీచేతే గొయ్యి తీయించి నిన్ను పూడ్చి పెట్టా!" అతన్ని తీక్షణంగా చూశాడు సుభాష్ చంద్రబోస్.

"నువ్వో రాజకీయ రాబందువి కదూ! పాలిటిక్స్ ఆర్ ద లాస్టు రిసోర్ట్ ఆఫ్ స్కౌండ్రల్స్ అని సెలవిచ్చిన మహానుభావుడెవరు? రౌడీ వెధవలూ, రోజుకో రంగు మార్చే రంకు వెధవలూ, రంగ ప్రవేశంచేసి భ్రష్టుపట్టిచ్చేస్తున్నారు దేశాన్ని! నీలాంటి వాళ్ళనోట్లో నాలుగేసి కేజీల విషం కూరాలిరా!"

అసలే టెన్షనులో ఉన్న వెంకట్రావు, కోపాన్ని అపుకోలేక కాలెత్తి తన్నాడు బోస్ని.

అనుకోకుండా ఆయువు పట్టుమీద తగిలింది దెబ్బ.

విలవిల్లాడుతూ కిందపడిపోయాడు బోస్.

జరిగిన కథ

బ్యాంకు కాషియరు సుజాతకి ఢిల్లీలో పెళ్ళిచూపులు ఏర్పాటుచేసి ఉంటారు తల్లిదండ్రులు. ఆమెపని చేస్తున్న బ్యాంకుని దోచుకుంటారు శత్రుఘ్న, ఇక్బాల్, విక్టర్. ఆ కేసుని దర్యాప్తు చేస్తుంటాడు ఇన్స్పెక్టరు రెడ్డి.

బ్యాంకు దోపిడీలో అందినంత డబ్బు దొరక్క, ఒక విమానాన్ని హైజాక్ చెయ్యాలని ప్లాన్ వేస్తారు శత్రుఘ్న, అతని ఫ్రెండ్సూ.

విమానాన్ని తన అదుపులోకి తెచ్చుకున్న తర్వాత, ప్రభుత్వానికి తన డిమాండ్సు తెలియజేస్తారు శత్రుఘ్న. తమకి పదికోట్ల రూపాయలు ఇచ్చి, పాకిస్తాన్కి పోనివ్వాలని అడుగుతారు. ఆలోచించుకోవడానికి వ్యవధి కావాలని చెబుతారు ప్రభుత్వాధికారులు.

ఈ లోగా, విమానంలో ప్యూయెల్ అయిపోతోందని చెబుతాడు పైలట్ సవ్యసాచి.

విమానం ఉపయోగంలో లేని ఒక పాతకాలంపు ప్రైవేట్ ఎయిర్స్ట్రిప్ మీద దిగుతుంది.

నిజాయితీ పరుడైన రెడ్డి అంటే గిట్టనివాళ్ళు అతన్ని అమారుమూల ఊరికి ట్రాన్స్ఫర్ చేయించి ఉంటారు. అక్కడ దిగిన విమానం దగ్గరికి చేరుకుంటాడు రెడ్డి. ప్లేన్ని హైజాక్ చేస్తున్నది తన స్నేహితుడు శత్రుఘ్న అని తెలుస్తుంది రెడ్డికి.

తన జీవితం బలవత్తరమైన మలుపు తిరగడానికి కారణమైన మోహన అనే అమ్మాయి చెల్లెలే సుజాత అని తెలుస్తుంది శత్రుఘ్నకి.

అనారోగ్యంగాఉన్న పాసింజర్సుని విడిచిపెట్టెయ్యాలనుకుంటాడు శత్రుఘ్న. సుజాతనికూడా వెళ్ళిపొమ్మంటాడు. కాని ఆమె వెళ్ళదు.

అయోమయం మనిషిలా కనిపించే ప్రొఫెసర్ సుందరం. హైజాకర్లని పట్టుకోవటానికి అమోఘమైన ప్లాను పైలట్ సవ్యసాచికి చెబుతాడు; రహస్యంగా.

తన డిమాండ్లు తీర్చేందుకు అధికారులు తాత్సారం చేస్తే గంటకొకరని చొప్పున చంపుతానని బెదిరిస్తాడు శత్రుఘ్న. కోటీశ్వరుడు జైన్ భయంతో చచ్చిపోతాడు.

—ఇక చదవండి

ఇక్బాల్ చటుక్కునవచ్చి వెంకట్రావు పెడరెక్కలు విరిచి పట్టుకున్నాడు. కోపంతో ఇంకా ఊగిపోతూనే ఉన్నాడు వెంకట్రావు.

బోస్ నాడీ, శ్వాసా చూశాడు శతృఘ్న. అప్పటికే బోస్ ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి.

నెమ్మదిగా లేచి విమానంలోకి వెళ్ళాడు శతృఘ్న. ఎయిర్ పోర్టుని కాంటాక్ట్ చేశాడు.

వెంటనే చెప్పటం మొదలెట్టాడు మెహతా.

"ఇప్పుడే ఒక విషయం తెలిసింది మిస్టర్ షాట్‌గన్! ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి నుంచి తప్పించుకుపోయిన ఒక ముసలాయన మీ విమానంలో ఎక్కాడు. ఆయనపేరు సుభాష్‌చంద్రబోస్. మామూలప్పుడు బాగానే మాట్లాడతాడు. పిచ్చి ప్రకోపించితే మాత్రం దారుణమైన పనులు చేస్తుంటాడుట. జాగ్రత్త!"

కొద్దిక్షణాలు మౌనంగా ఉన్నాడు శతృఘ్న.

"బోస్ ఇక్కడ లేడు!"

"లేడా! ఆ విమానంలోనే ఎక్కాడని రూఢిగా తెలిసిందే!"

ఆయన ఇక్కడనుంచీ వెళ్ళిపోయాడు."

"ఎక్కడికి?"

"పైకి!"


ఆ మాటల అర్థం గ్రహించడానికి చాలాసమయం పట్టింది మెహతాకి


"మైగాడ్! ఆయన్నికూడా చంపేశావా?"

"నేను ప్రామిస్‌చేసిన రెండోశవం. త్వరగా నా డిమాండ్సుకి ఒప్పుకోమని చెప్పు మీ వాళ్ళతో."

"ముసలాడిని చంపావా? నీకు దయా దాక్షిణ్యం అనేవి లేవా?"

నవ్వాడు శతృఘ్న. "ఈ సారి ముసలాళ్ళని చంపను మంచి వయసులో





ఉన్నవాడే చస్తాడులే. బాధపడిపోకు."

తనచుట్టూ ఇంతగొడవ జరుగుతున్నా, అదేమీ పట్టించుకోనిది విక్టర్ ఒక్కడే పంక్తిలో చివర్న కూర్చుని ఉంది శాలిని ఆమెకి కొసరి కొసరి వడ్డిస్తున్నాడు విక్టర్.

తనకి అడుగుల దూరంలోనే శవాలు పడిఉండడం క్లోజప్‌లో కనిపిస్తోంది శాలినికి కడుపులో తిప్పినట్లయి భోజనం సహించడం లేదు అయినా భయాన్నే బయటికి కనబడనివ్వడం లేదు తను

ఆమె మహానటి. అది అందరూ అంగీకరించిన సత్యం!

ఇదివరకు ఒకసారి జరిగిన విషాద సంఘటన గుర్తొచ్చింది శాలినికి

తన తల్లి తెల్లవారుఝామున నిద్రలోనే చనిపోయింది. అదేరోజున శోభనం సీను షూటింగు ఉంది తనకి! ఆ రోజున షూటింగు పూర్తవకపోతే మళ్ళీ హీరోగారి కాల్షీట్సు దొరకవు, నిర్మాతకి లక్షలలో నష్టం వస్తుంది. ఆయన ఇంక తేరుకోలేడు.

అందుకని, తల్లి మరణం సంగతి ఎవరికీ తెలియనివ్వకుండా, స్టూడియోకి వెళ్ళిపోయి, షూటింగు పూర్తిచేసుకుని, తిరిగివచ్చి అంత్యక్రియల్లో పాల్గొంది.

దారుణమైన రోజు అది. ఇంట్లో శవం! సెట్లో శోభనం. మనసులో దుఃఖం! మొహంలో మోహం!

మనసులోని భావాలని మాస్కువేసి, పైకి కనబడనివ్వకుండా చెయ్యడం ఉత్త అలవాటేకాదు, అది వృత్తి శాలినికి.

భయాన్ని బలవంతంగా అణిచిపెట్టుకుని, విక్టర్‌వైపుచూసి నవ్వింది.

తనకి ఆరాధ్య దైవమైన తారతో అంత చనువుగా ఉండగలుగుతున్నందుకు పొంగిపోతున్నాడు విక్టర్.

"అసలు మీరు సినిమాల్లో ఎలా చేరారు" అన్నాడు ఉత్సుకతగా.

"మా ఊళ్ళో, రైలెక్కి మెద్రాసు వచ్చేశాను మెద్రాసు సెంట్రల్ స్టేషన్లో బోలెడంతమంది ప్రొడ్యూసర్లు నా కోసం ఎదురుచూస్తూ బార్లుతీరి నిలబడి ఉన్నారు' చేతుల్లో ఏనుగు తొండాలంతటి పూలహారాలతోసహా వందరూపాయల కట్టలు అడ్వాన్సుగా ఇచ్చేశారు వరసగా ఆరుపిక్చర్లు అంగీకరించాను తెల్లారేటప్పటికి పెద్ద తారనయిపోయాను" అంది శాలిని నవ్వుతూ

అతను అపనమ్మకంగా చూసాడు ఆమె హాస్యం చేస్తోందని అర్థమయింది అతనికి మొహం గంటు పెట్టుకున్నాడు

తనతప్పు గ్రహించి, మొహంలో ఎక్స్‌ప్రెషనూ, గొంతులో మాడ్యులేషనూ మార్చింది శాలిని అప్పటివాకా మరెవ్వరికీ చెప్పని మహారహస్యాన్ని చెబుతున్నట్లు మెల్లిగా చెప్పింది "మా ఊళ్ళో గుడిముందు పూలమ్ముకునేదాన్ని చిన్నప్పుడు. ఆ ఊళ్ళోనే అవుట్‌డోర్ షూటింగుకి వచ్చింది ఒక యూనిట్ హీరోయిన్‌కి నే నే పూలు సప్లయి చేసేదాన్ని ఆ యూనిట్ మెంబరొకడు నన్ను హీరోయిన్ని చేస్తానని చెప్పి మెద్రాసు తీసుకొచ్చాడు "రేపు సెట్లో నీ కోసం ఆర్క్‌లైట్లు వెలుగుతాయి" అనిచెప్పి ఆ రాత్రి రూములో బెడ్‌లైటు ఆర్పేశాడు. తెల్లారేసరికి ఫ్రేములో లేకుండా ఫేడయి పోయాడు అతను అప్పట్లో సెట్లలోకి అడుగుపెట్టడం నాకు కుదరలేదు గానీ ఎన్నెన్నో ప్రొడక్షన్ ఆఫీసుల మెట్లుమాత్రం ఎక్కి దిగాను మొండిప్రాణం కాబట్టి ఛావకుండా బతికాను ఆ తర్వాత ఎప్పటికో స్టారుతిరిగి తార నయ్యాను"

"అయ్యయ్యో! నిజంగా అన్ని కష్టాలుపడ్డారా?" అన్నాడు విక్టర్ సానుభూతిగా శాలిని తాలూకు ఈ వివరాలు అతను ఇంతవరకూ ఏ సినీపత్రికలోనూ చదవలేదు అందుకని ఏనుగెక్కినంత సంబరంగా ఉంది అతనికి

"పోన్లెండి! మొదట్లో ఎన్నికష్టాలుపడ్డా స్టారయ్యాక జీవితం ఇదిగో, ఇలా వడ్డించిన విస్తరిలాగే ఉంటుంది కదా! ధగధగ మెరిసే బట్టలూ, తళ తళ మెరిసే కార్లు, కట్టలు కట్టలు డబ్బు, గ్లామరు......

నిట్టూర్చింది శాలిని.

"గ్లామరుంటుంది గానీ బతుక్కి ఒక గ్రామరంటూ లేకుండా పోతుంది స్టార్ అయ్యాక పనికి ఓ వేళా పాళా అంటూ వుండదు అన్నీ ఉన్నా కడుపునిండా తినడానికి వీల్లేదు. కంటికి నిద్ర ఉండదు రోడ్లమీద తిరిగే స్వేచ్ఛ ఉండదు

ఒక్కోసారి అనిపిస్తుంది. రోడ్డుపక్కన బండిలో మిరపకాయబజ్జీలు తింటూ నిలబడి నిశ్చింతగా కబుర్లు చెప్పుకుంటున్న వాళ్ళనిచూస్తే, వీళ్ళు ఎంత అదృష్టవంతులో అని!" అంటూ ఆగిపోయింది శాలిని "సారీ! మాటల్లో మెలోడ్రామా ఎక్కువయి పోతోంది కదూ! మధ్య మధ్యలో కామెడీ రిలీఫ్ ఉండకపోతే డ్రాగయి పోతుంది ఒకసారేమయిందో తెలుసా?"

శ్రద్ధగా వింటున్నట్టు మరికొంత ముందుకివంగి, ఆమె గుండెలమధ్య లోయలోకి దొంగచూపులు చూస్తున్నాడు విక్టర్

మాయా రచయిత్రి
జొన్నలగడ్డ లలితాదేవి రచనలు!

సంసార మాయ	రూ 7 50
మనిషి మమత	రూ 6 00
స్వార్థం కోసం త్యాగం	రూ 6 00
చిరుగాలిలో గుడిగంటలు	రూ 8 00
చెటర్ షేఫ్	రూ 8 00
శివ జ్యోతి	రూ 8 00
ఓ తండ్రి కొడుకుల కథ	రూ 8 00
అగ్నిపుత్రి	రూ 10 00
ఆకాశ గంగ	రూ 10-00
సుమతి కథ	రూ 10-00
విష్ణుప్రియ	రూ 9-00
త్యాగాల రేవులో రాగాల పడవ	రూ 8 00
సాములోరి సంతానం	రూ 9-00
ప్రెసిడెంటు గారబ్బాయ్	రూ 11-00
డాక్టరు గారి భార్య	రూ 10-00
ఛాలెంజ్	రూ 12 00
మాయ	రూ 13-50
ఎందరో మహానుభావులు	రూ 15-00
రసగంగ	రూ 15 00
నీలాకాశంలో నెలవంక	రూ 15 00
కాంట్రాక్ట్ పెళ్ళి	రూ 15 00

నవజ్యోతి పబ్లికేషన్స్

[illegible]-2 Ph 74005

అది గమనించనట్లే చెబుతోంది శాలిని "కొత్తతారలతో చిత్రం తీద్దామను కున్నాడు ఒక నిర్మాత. చీమలపుట్ట పగిలినట్లు వచ్చారు కేండిడేట్లు. అందులో ఒక కేండిడేటు, నమ్మూ నమ్మకపో, జయప్రద ఫేస్‌కట్! శ్రీదేవి పర్సనాలిటీ, శాలిని డైలాగ్ డెలివరీ, జయసుధ ఎక్స్‌ప్రెషన్స్, సుజాత నడక..."

"ఇహ చెప్పకండి! దెబ్బతో సెలెక్టు చేసేసి ఉంటారు ఆ అమ్మాయిని!" అన్నాడు విక్టర్ ఊగిపోతూ.

"ఎలా చేస్తారు? ఆ కేండిడేటు అమ్మాయి కాదు, అబ్బాయి! హీరో వేషం కోసం వచ్చాడు."

ఆపుకోలేనంత నవ్వొచ్చింది విక్టర్‌కి.

అతను నవ్వడం ఆపాక,

"మీకూ సినిమాల్లో చేరాలని ఉన్నట్లుందే చూస్తే!" అంది శాలిని.

"నేను పనికి వస్తానంటారా?" అన్నాడు విక్టర్ సంతోషంగా.

అతన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తల వంకరగాపెట్టి చూసింది శాలిని. "ఎందుకు పనికిరారు! నాతో మెడ్రాసు వచ్చేయండి!"

అప్పుడే తను సూపర్‌స్టార్ అయిపోయినట్లూ, శాలినితో రెండర్థాల డైలాగులు చెబుతున్నట్లూ, ప్రేక్షకులు హాలు కూలిపోయేలా చప్పట్లు కొడుతున్నట్లూ ఊహించుకున్నాడు విక్టర్.

"ఇంకేం వేసుకుంటారు? వంకాయ కూర వెయ్యనా?" అన్నాడు అభిమానమంతా ఒలకబోస్తూ.

"వద్దొద్దు! క్లైమాక్స్‌కి వచ్చేశాను"

"క్లైమాక్సా?" అన్నాడు అతను ఆశ్చర్యంగా.

"సినిమా పరిభాష! భోజనానికి క్లైమాక్స్ అంటే ఏమిటి? పెరుగన్నమాట!"

"మీరు భలే సరదాగా మాట్లాడతారు" అని హుషారుగా పెరుగు తెచ్చాడు విక్టర్.

మనసులో చులకనగా నవ్వుకుంది శాలిని. ఈ సినిమా నియాక్ట్‌ని జాగ్రత్తగా టాకిల్ చేసి, మరింతగా తన పట్టులోకి తెచ్చుకోవాలి, అప్పుడు మిగతా ప్లాన్‌ని ఆచరణలో పెడుతుంది తను. పెరుగు కలుపుకుంటూ చెప్పడం మొదలెట్టింది. "ఇంకోసారి ఏమయిందో తెలుసా? అవుట్‌డోర్ షూటింగ్ జరుగుతోంది. ఇలాగే చుట్టూతా బోలెడంత జనం! హీరో హీరోయిన్లు చెట్టాపట్టాలు వేసుకుని చెట్టుచుట్టూ పరిగెడుతూ డ్యూయెట్ పాడాల్సిన సీను, 'యాక్షన్' అని డైరెక్టరు చెప్పగానే హీరో నా వెనకాల పరిగెత్తుకు రావాలి. కానీ, డైరెక్టర్‌గారు పెద్దగా కేకపెట్టగానే, అక్కడేఉన్న ఒక గాడిద బెదిరి నా వెనక పరిగెత్తింది, నేను......"

ఆమెమాట పూర్తికానే లేదు.

నిజంగానే గాడిద ఓండ్రపెట్టి...... వినబడింది.

వంకర టింకరగా పరిగెడుతూ వాళ్ళ మధ్యకు వచ్చేసింది ఒక గాడిద

దాని వెనకే మరొకటి జనంలోనుంచి అరుపులు! కంగారు!

ఇక్బాల్ పెద్దగా నవ్వి శతృఘ్న భుజం మీద కొట్టాడు "బ్రదర్! ఆడ గాడిద వెనకపడింది ఒక అడ్డగాడిద! మాంచి రొమాంటిక్ మూడ్లో ఉంది దీని శిగదరగ!"

అనుకోకుండా జనం మధ్యకు వచ్చేసిన ఆ ఆడగాడిద బెదిరిపోయి వెనక్కి తిరిగి పారిపోయింది

మొగగాడిద గాభరాగా అటూ ఇటూ చూస్తూ తనువచ్చిన పని మర్చిపోయి అక్కడే నిలబడిపోయింది తెలివితక్కువగా నవ్వుతున్నట్లు కనబడుతోంది దాని మొహం

దాన్ని చూస్తూంటే, అంత టెన్షన్‌లోనూ అందరికీ నవ్వొచ్చింది

శతృఘ్న నవ్వు కనబడకుండా ఉండడానికి పెదిమలు బిగించాడు

ఆ తర్వాత అతని ప్రయత్నం లేకుండానే మరింతగా బిగుసుకుపోయాయి పెదిమలు-

గాడిదలు సృష్టించిన గందరగోళంలో అందరి కన్నుకప్పి పారిపోతున్నాడు డాక్టర్ రంజన్!

"ఆగు!" అని కేక వేశాడు శతృఘ్న!

తిరిగిచూడకుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోతున్నాడు రంజన్!

తన జీవితాన్ని భగ్నంచేసిన రంజన్ తప్పించుకు పోతుంటే శతృఘ్నగుండె మండిపోయింది వీణ్ణి వదలడు తను! బతికి ఉండగానే భూమ్మీదే నరకం చూసేలా చేస్తాడు!

రంజన్ వెనక పరిగెత్తడం మొదలెట్టాడుఅతను

రంజన్ వేగం హెచ్చించాడు కొంచెం దూరంలో చెట్లు గుబురుగా కనబడు

మేము చావడానికి సిద్ధంగా ఉన్నాం! మీరు చచ్చినా వీళ్ళకి లొంగకండి. ప్లీజ్! మాట్లాడటం పూర్తిచేసి నిర్భయంగా హైజాకర్స్ వైపు చూసింది స్మిత

అనుకోకుండా ఆపాప కథని అలా మలుపు తిప్పేసరికి ఉగ్రుడైపోయాడు శతృఘ్న.

స్మితని బరబర కిందికి లాక్కొచ్చి అందరిముందూ నిలబెట్టాడు

రివాల్వర్ బారెల్‌ని బలంగా ఆమె నోట్లోకి తోశాడు అతని కళ్ళు అగ్ని గోళాల్లా ఉన్నాయి

అతను ట్రిగ్గర్ నొక్కితే, స్మిత నోరూ, దవడలూ, మెడా అన్నీ ఛిన్నా భిన్నం అయిపోతాయి, క్షణంలో.

తున్నాయి మరో పదిగజాలు పరిగెత్తిన తర్వాత ఉన్నట్లుండి దట్టమైన చెట్లచాటున అదృశ్యమయ్యాడు రంజన్

మరుక్షణంలో, ఒళ్ళు జలదరించేలా వినబడింది చావుకేక!

ఆ గొంతు రంజన్‌ది!

పొద్దున ఇన్స్పెక్టర్ రెడ్డి ఆ పల్లెలో ప్రవేశిస్తున్నప్పుడు దొమ్మీజరిపి, పంది జాన్ అనే మనిషిని నరకటోయిన ఊరిపెద్దలు ఆ చెట్లలో దాక్కుని ఉన్నారు వాళ్ళ చేతుల్లో గొడ్డళ్ళు ఉన్నాయి

పరిగెత్తి తమవైపు వస్తున్న మనుషులని చూసి, పోలీసులని భ్రమపడ్డారు వాళ్ళు.

భయం వివేకాన్ని కోల్పోయేలా చేస్తుంది

వాళ్ళ చేతుల్లోని గొడ్డళ్ళు అనాలోచితంగానే గాల్లోకి లేచాయి

నాలుగువేట్లు ఒక్కసారిగా తగలగానే నాలుగు ఖండాలుగా తునిగిపోయింది డాక్టర్ రంజన్ శరీరం.

* * * * *

"మూడోశవం తయారుగాఉంది! ఎవరైనా పోస్టుమార్టెమ్ చెయ్యదలచుకుంటే వాళ్ళపని సులభం! నాలుగు ముక్కలుగా ఉంది శవం! కోసే శ్రమ తప్పుతుంది!" అన్నాడు శతృఘ్న వెటకారంగా, రేడియోలో

"జస్ట్ ఏ మినిట్!" అన్నాడు మెహతా, అతను అక్కడ ఎవరినో సంప్రదిస్తున్నట్లు కొంతసేపు నిశ్శబ్దం

ఆ తర్వాత హోం మినిష్టరే పలికాడు "ప్లీజ్! నీ మారణహోమాన్ని కొద్ది సేపు ఆపు! మేము ఇంక ఏ నిమిషంలోనయినా ఒక నిర్ణయానికి రావచ్చు ప్లీజ్! కొంచెం ఓపికపట్టు! ఈ లోగా ఇంకెవరినీ చంపకు!"

నవ్వాడు శతృఘ్న.

"ఓకే! ఓకే! మీరు త్వరగా ఒక నిర్ణయానికి రావడానికి వీలుగా చిన్న కార్యక్రమం ఏర్పాటు చేశాను. మీ ఆనందం కోసం. బాలానందం లైవ్ బ్రాడ్‌కాస్ట్!"


మీ అందానికి వేరతులు పట్టే
కంచి, ధర్మవరం
పోచంపల్లి, గద్వాల్, చందేరి
మరియు, వెంకటగిరి చీరలకు
ప్రసిద్ధిచెందిన
శ్రీ జయలక్ష్మి
సిల్క్ హౌస్
శాంతిసినిమా ఎదురుగా
నారాయణగూడం
హైదరాబాదు-
LEPAKSHI

అంటూ ఇక్బాల్‌కి సైగచేశాడు.

స్మిత చెయ్యిపట్టుకుని విమానంలోకి తీసుకొచ్చాడు ఇక్బాల్

ఆమెకి హెడ్‌ఫోన్స్ అమర్చారు. వదిలించుకోవడానికి పెనుగులాడుతూ "మమ్మీ!" అని కేకపెట్టింది స్మిత, కొండలూ, బండలూ రాళ్ళూ, రప్పలూ అన్నీ కూడా కరిగి పోయేటంత ఆర్తిగా

అవతల వైపునుంచీ హోంమినిష్టరు అడిగాడు.

"ఎవరమ్మా నువ్వు?"

"నేను స్మిత ... మమ్మీకావాలి నాకు ... మమ్మీ!"

"మమ్మీ వస్తుందమ్మా! వస్తుంది! కొంచెం ఓపిక పట్టు! బంగారు తల్లి కదూ!"

"మమ్మీ ఇప్పుడే కావాలినాకు! ఇప్పుడే! మీ రెవరు? మీరూ హైజాకర్సేనా?"

ఆయన విషాదంగా నవ్వాడు

"కాదుతల్లీ నేను హోం మినిష్టరునమ్మా!"

"హోం మినిష్టరంటే ఇంట్లో కూర్చుని గోళ్ళు గిల్లుకుంటూ ఉంటారా అండీ! కాకపోతే ఏమిటి? మీరు హైజాకర్స్ డిమాండ్స్‌కి ఒప్పుకుని మమ్మల్ని ఎందుకు విడిపించరూ?"

"మిమ్మల్ని విడిపించే ప్రయత్నాలలోనే ఉన్నామమ్మా! చర్యలు జరుగుతున్నాయి"

"మీ చర్యలు పూర్తయ్యేలోగా మేమంతా చచ్చి ఊరుకుంటాం! అవునా!"

హోం మినిష్టరు జవాబు చెప్పలేదు

"మీ కెన్నేళ్ళండీ?" అంది స్మిత.

"ఎందుకు? అరవై మూడు!"


"నాకు పదేళ్ళే! నేను మిమ్మల్ని తాతయ్యాఅని పిలవచ్చా?"

"తప్పకుండా పిలవచ్చమ్మా! నాకు నీ వయసు మనవరాళ్ళు అయిదుమంది ఉన్నారు"

"చదువుకుంటున్నారా తాతయ్యా? ఎన్నోక్లాసేం?"

చెప్పాడాయన.

దిగులుగా అన్నది స్మిత "మీ మనవరాళ్ళందరూ పొద్దున్నే హాయిగా శాండ్‌విచెస్‌తిని, డ్రింకింగ్ చాకలెట్ తాగి, స్కూళ్ళకి వెళ్ళారా తాతయ్యా! నాకు మమ్మీ రోజూ డ్రికింగ్ చాకలెట్ ఇస్తుంది! నీకూ ఇష్టమేనా తాతయ్యా? నేను రెండ్రోజులు స్కూలుకి డుమ్మా! డాడీ దగ్గర కెళదామని విమాన మెక్కాను దారితప్పించి ఎక్కడెక్కడో తిప్పారు మమ్మల్ని "ఏడవడం మొదలెట్టింది స్మిత నేనెక్కడున్నానో కూడా నాకు తెలియదు తాతయ్యా! నాకు భయమేస్తోంది! హోంమినిష్టరు తాతయ్యా! నాకు మా స్వీట్ హోంకి వెళ్ళిపోవాలని ఉంది. ఈ హైజాకర్స్ చెప్పినట్టు



చేసి మమ్మల్ని త్వరగా విడిపించవూ?

ఉక్కుమనిషి, చండశాసనుడు అని పేరుబడ్డ ఆహోంమినిస్టర్ కళ్ళద్దాలుతీసి, చెమర్చిన కళ్ళను కర్చీఫుతో అద్దుకున్నాడు ఆయన గొంతు కంపిస్తోంది

"అలాగే చిట్టితల్లీ! ఇంక ఆలస్యం చెయ్యం! వాళ్ళ షరతులన్నిటికి ఒప్పు కుంటాం! నువ్వు ఢిల్లీ వచ్చేసరికి మమ్మీ నీకోసం ఎయిర్‌పోర్టులో ఎదురు చూస్తుం డేలా ఏర్పాట్లు చేస్తాను సరేనా? ఒక్కసారి నవ్వు! నవ్వమ్మా!"

పెద్దగా, పరిహాసంగానవ్వింది స్మిత చటుక్కున మారిపోయింది ఆమెగొంతు మాట్లాడటం మొదలెట్టింది పదేళ్ళ పసివయసుపిల్ల మాటల్లాలేవు అవి నవ్వమంటావా తాతయ్యా! నవ్వే వస్తోంది నాకు! నవ్వుతూనే ఉన్నాను నేను! పదేళ్ళపాప చెప్పిన పది డైలాగులువిని అమాంతం కరిగిపోయావా తాతయ్యా! షేమ్‌షేమ్ పప్పీషేం! అలా కరిగిపోవద్దని హెచ్చరించడానికే ఈ ప్రయత్నమంతా! ఈ హైజాకర్స్ బెదిరిస్తే లొంగిపోవడానికి మనం పిరికి పందలమా తాతయ్యా! ఇవాళ భయపడితే రేపు మళ్ళీ బెదిరిస్తారు వీళ్ళు లేదా వీళ్ళనుచూసి మరొకళ్ళు పుంజుకుంటారు ఈ సారి హైజాక్ కాబడే అప్లేన్‌లో నీ ముద్దుల మనవరాళ్ళే ఉంటారేమో ఆలోచించు తాతయ్యా!

మేము చావడానికి సిద్ధంగా ఉన్నాం! మీరు చచ్చినా వీళ్ళకి లొంగకండి ప్లీజ్! మాట్లాడటం పూర్తిచేసి నిర్భయంగా హైజాకర్స్ వైపు చూసింది స్మిత

అనుకోకుండా ఆపాప కథని అలా మలుపు తిప్పేసరికి ఉగ్రుడైపోయాడు శతృఘ్న.

స్మితని బరబర కిందికి లాక్కొచ్చి అందరిముందూ నిలబెట్టాడు.

రివాల్వర్ బారెల్‌ని బలంగా ఆమె నోట్లోకి తోశాడు. అతని కళ్ళు అగ్ని గోళాల్లా ఉన్నాయి.

అతను ట్రిగ్గర్ నొక్కితే, స్మిత నోరూ, దవడలూ, మెదడూ అన్నీ ఛిన్నాభిన్నం అయిపోతాయి, క్షణంలో.

న్నందుకు ఆమె మనస్సుకూడా బాధతో వేగిపోతున్నది ఇంతవరకూ కోడలు అన్ని పనులలోను చేదోడు వాదోడుగా వుంటున్నది మనుమలిద్దరు కలివిడిగా సందడిగా వుంటున్నారు ఇంట్లో ఇటుపై తామిద్దరూ ఒంటరిగా ఎలా గడపాలో?" సావిత్రమ్మ కన్నులనుండి నీరు జాలు వారింది

"పద్మినీ నువ్వయినా చెప్పమ్మా నీ భర్తతో ఈ ట్రాన్స్‌ఫర్ ఆపించుకోమని!" కోడలికి దగ్గరగావచ్చి అన్నాడు రామ్మూర్తి

కోడలు మౌనం వహించింది

సావిత్రమ్మ కోడలి ముఖంలోకి ఓసారి చూసి అంతలోనే నిరాశను పొందింది కోడలిలో ఏదోమార్పుని గుర్తించింది ఇంతవరకూ తను కోడల్ని కన్న కూతురిలా చూసింది ఆమెకేం తక్కువ చేసింది తను? ఈ సాంఘిక వ్యవస్థలో అత్తమీద కోడలికి ఇంతకంటే మంచి అవగాహన కలగదేమో?"

"సామాన్లన్నీ సర్దుకోవడం పూర్తయ్యింది ఇక బయలుదేరదామా పద్మినీ!" అన్నాడు సుధాకర్



'ఆఖరిసారిగా చెప్తున్నాను బాగా ఆలోచించు! ప్రమోషన్ వదులుకోమని నేను చెప్పలేను! కాని ఒక్క సంవత్సరం ఆగితే ఆ సన్యాసయ్యగారు రిటైర్ అవుతారు. అప్పుడు ఆ ప్రమోషనేదో నీకే వస్తుంది! ఈ స్వంతఇంటిని ఈ వయస్సులో మమ్మల్ని విడిచి వెళ్ళిపోవడం అంతమంచిదికాదు!" అన్నాడు రామ్మూర్తి కొడుకు సుధాకరంతో.

సుధాకరం ఓసారి తండ్రిముఖంలోకి చూసి, చిన్నగా నవ్వి, "నాన్నగారు ఉద్యోగాలనేవి మనకి కావలసినప్పుడు కావలసినచోట లభిస్తాయా?" అందునా ప్రమోషన్ రావడం మరీ కష్టం!" సూట్‌కేస్‌లో బట్టలు సర్దుకుంటూ అన్నాడు.

నిరాశ నిండుకుంది రామ్మూర్తి ముఖంలో. "ఎన్నిచెప్పినా కొడుకు తన మాట వినే పరిస్థితిలో లేడు!" ఇంత వరకూ కొడుకుని వదిలి ఒక్కక్షణం కూడా లేడు తను. ఈనాడు ఇలా దూరంగా వెళ్ళిపోతున్నాడంటే ఎంతో బాధగా వుంది.

అక్కడికి కొంచెం దూరంలో క్రింద కూచుని చేటలో బియ్యంపోసి ఏరుతున్నది సావిత్రమ్మ కొడుకు వెళ్ళిపోతు

పునరావృతం

కె. శారదమ్మ



పిల్లలిద్దరూ ఉత్సాహంగా ఉన్నారు.

"ఒరే సిరీ. ఒసే చిన్నీ ఈ మామ్మని తాతయ్యనీ వదిలి ఉండగలరా?" అంది సావిత్రమ్మ. మనుమలిద్దర్నీ దగ్గరకు తీసుకుని.

"ఓ. విజయవాడ ఎంతో బావుంటుంది! ఇక్కడ ఏమీ బాగోదు!" అన్నారు పిల్లలిద్దరు. వాళ్ళకి కొత్తచోటు చూడాలన్న కోరిక బలంగా నాటుకుపోయింది.

గాఢమైన నిట్టూర్పు వెలువడింది సావిత్రమ్మ దంపతులనుండి,

నీటిపొరలు కమ్మినకళ్ళకి బియ్యంలో రాళ్ళు కనుపించడం లేదు. చేట లోపల పెట్టివచ్చింది.

సుధాకరం హడావిడిగా రిక్షాలు పిలుచుకు వచ్చాడు. ఒ దాన్లో సామాన్లు ఎక్కించి, రెండోదాన్లో పిల్లలు, తాము ఎక్కారు.

"వెళ్ళగానే ఉత్తరంరాయి అబ్బాయ్" అన్నాడు రామ్మూర్తి గొంతులో బాధ సుడులు తిరుగుతుండగా.

"అలాగే నాన్నగారూ!" అన్నాడు సుధాకరం. అతని గొంతులో తల్లితండ్రుల్ని విడిచి వెళ్ళిపోతున్నానన్న బాధ లేశమైనా కనుపించలేదు రామ్మూర్తికి. అతని పితృహృదయం అంతులేని ఆవేదనని అనుభవించింది.

"అమ్మాయ్ ఇవిగో ఇవి తీసుకో!" అంటూ రెండు ఊరగాయ సీసాలు అందించింది సావిత్రమ్మ కోడలి చేతికి

"వస్తాం అత్తయ్యగారూ!" అంది ద్మని సీసాలు అందుకుంటూ

"పిల్లలు జాగ్రత్త అమ్మాయ్! అసలే విజయవాడలో ఎండలు జాస్తి!" అంది సావిత్రమ్మ.

రిక్షాలు కదిలాయి.

నిరాశా నిస్పృహలు నిండిన మనసులతో లోపలికి నడిచారు రామ్మూర్తి సావిత్రమ్మ కూడా.

ఆ ఇంటిని ఏదో శూన్యం ఆవరించినట్టయ్యింది. బోరుమంటోంది.

"తను సుధాకరానికేం తక్కువ చేశాడు? వాడీ నిర్ణయం తీసుకోవడంలో గల అంతరార్థం?"


రామ్మూర్తిని పీడిస్తున్న ప్రశ్న ఇదే.

ఎందరి కాళ్ళో పట్టుకుని ఉన్న ఊర్లోనే ఉద్యోగం వేయించాడు సుధాకరానికి. అలాచేస్తే ఎప్పుడూ తనకొడుకు తన కళ్ళముందే వుంటాడన్న ఆనందం తనకుంది. అతని ఉద్యోగజీవితంలో పదేళ్ళు హాయిగా గడిచాయి. కోడలు పద్మిని అణకువగల పిల్ల. ఏ పొరపొచ్చాలూ లేకుండా రోజులు సాఫీగా గడిచిపోయాయి ఇంతవరకు. ఈలోగా ఇద్దరు మనుమలుకూడా కలిగారు ఇంటికి దీపాల్లా.

ఈనాడు ఇలా ట్రాన్స్ఫర్ మీద కొడుకువెళ్తూవుంటే భరించలేకపోయాడు రామ్మూర్తి. మళ్ళీ ఎందర్నో ఆశ్రయిం చాడు. "ఈ సంవత్సరానికి ప్రమోషన్ వదులుకుంటే, వచ్చే సంవత్సరం ఇక్కడే ప్రమోషన్ వచ్చేలాచూస్తాను! ప్రస్తుతం ట్రాన్స్ఫర్ తప్పించడం కుదరదు." అన్నాడు ఆఫీసర్

నిరాశ చెందాడు రామ్మూర్తి

ఎన్నోవిధాల కొడుక్కి చెప్పిచూశాడ సుధాకరం మొండిపట్టు విడువలేదు న కంటే తరువాత వచ్చినవాళ్ళంతా ప్రమోషన్లమీద వెళ్ళిపోయారు వేనుమాత్ర



ఇలా వుండిపోయాను!" అని విసుక్కున్నారు

సావిత్రమ్మకి కూడా మనుమలు ఇంట్లో లేకపోవడంతో ఏమీ తోచడం లేదు, ఏ పనీ చేతపడడంలేదు వెనుక వెనుకే తిరిగే కోడలు, అనుక్షణం అది కావాలి, ఇదికావాలి అని వేధించే మనుమలు ఎప్పుడూ ఏదోసందడిగా వుండేది కాని ఇప్పుడు ఇల్లంతా వింత నిశ్శబ్దాన్ని సంతరించుకున్నది

"ఏమండీ కోడలికి నేనేం తక్కువ చేశానండీ?" ఆ పిల్లయినా ఇక్కడ వుందామని చెప్పలేదు అబ్బాయితో ఆ సుధాకరంకూడా మాటవరసకైనా "అమ్మా మళ్ళీ ఇక్కడికివచ్చేస్తాను! నువ్వు బెంగ పెట్టుకోకు" అన్నాడా? ఎంతయినా తల్లి మనసు తల్లికే తెలుస్తుంది అందుకే అన్నారు "రాయివంటి బిడ్డ లక్కవంటి తల్లి!" అని, భర్త కంచంలో అన్నం వడ్డిస్తూ అన్నది సావిత్రమ్మ

రామ్మూర్తి వేదాంతిలా నవ్వాడు

"సావిత్రీ ఇది లోకనైజం! పిల్లలకి రెక్కలొచ్చేవరకే తల్లితండ్రుల అవసరం వాళ్ళకుంటుంది ఆ తరువాత వాళ్ళు పక్షుల్లా ఎగిరిపోతారు " అన్నం పూర్తిగా తినకుండా కంచంలో చెయ్యి కడుక్కులేచాడు రామ్మూర్తి అతనికి అన్నం సహించలేదు రోజూ తనచుట్టూ కొడుకు మనుమలు కూచుని వుండేవారు నలుగురూ కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు ముగించేవారు కాని ఇప్పుడు ఈ ఒంటరితనం పీల్చి పిప్పిచేస్తున్నది అక్కడ నుంచి ఆరుబైట వేసివున్న నవారు మంచంవైపు నడిచాడు రామ్మూర్తి

సావిత్రమ్మకి భర్త ఆవేదన తెలుసు ఆమెకి కూడా ఏమీ తినాలనిపించలేదు గ్లాసు మజ్జిగ మాత్రం తాగింది అంట్లూ ఎంగిళ్ళు పూర్తిచేసుకుని తనుకూడా ఆరుబయటకి వచ్చింది సావిత్రమ్మ

భర్త చుక్కల్ని లెక్కిస్తున్నాడు "ఏమండీ మనకి ఇది ఏనాటి శాపం? ఎవరిని మనం అన్యాయం చేశాం?" కన్నులలో నీరు సుడులు తిరుగుతుండగా అన్నది సావిత్రమ్మ

రామ్మూర్తి హృదయం ఎవరో సమ్మెటతో బాదినటనిపించింది "నిజం

ఇది... ఆ శాపమే!" అనాడు! తను ఎంత మొండిపట్టు పట్టాడు అనాడు రామ్మూర్తి కన్నులనుండి అవిరామంగా వర్షించసాగింది ... ఆ కన్నీటి వలయా లలో . గతం .. సినిమా రీల్లా తిరగ సాగింది.

కేశవపురంలో గోవిందయ్య పౌరో హిత్యం చేస్తూ వుండేవాడు అగ్రహా రంలో అందరూ బ్రాహ్మణులే వాళ్ళ పిల్లలకి కూడా పౌరోహిత్యం నేర్పిస్తూ వంశపారంపర్యంగా తామే పౌరోహిత్యం నెరపుతున్నారు ఇలాంటి సమయంలో గోవిందయ్య తన కొడుకు రామ్మూర్తికి మాత్రం ఇంగ్లీషు చదువు చెప్పించాడు

పట్నంలో చదువుతున్నాడు రామ్మూర్తి ఫస్టుక్లాసులో ఫస్టుక్లాసులో ఎస్ ఎల్. సి పాసయినాడు పరమా నంద భరితుడైనాడు గోవిందయ్య తమ అగ్రహారంలో చదువుకున్నవాడు రామ్మూర్తి మాత్రమే పెద్దవాళ్ళ కాళ్ళ పట్టుకుని పట్నంలో ఉద్యోగం వేయిం చాడు కొడుక్కి గోవిందయ్యగారు నిజంగా అదృష్టవంతులు! కొడుకుని ఉద్యోగస్తుణ్ణి చేశారు! ఎన్ని పౌరోహి త్యాలు చేస్తే ఈసాటివస్తుంది?" అన్నారు అగ్రహారంలో అందరూ

"ఒరే అబ్బాయ్ మేమూ నీతోపట్నం వస్తామురా!" ఎన్నాళ్ళిలా పౌరోహిత్యం చేస్తూ ఈ పల్లెలో పడివుంటాము? అంద రం కలిసేవుండొచ్చు!" అన్నాడు గోవిందయ్య రామ్మూర్తితో.

రామ్మూర్తికి తండ్రి మాటలు రుచిం చలేదు అప్పటికి సావిత్రి కాపురానికి వచ్చి ఆరునెలలయ్యింది పట్నంలో తామిద్దరు హాయిగా వుండే సినిమాలు షికార్లు చెయ్యవచ్చు! పల్లెటూరు ఛాంద సాలు ఒంటపట్టించుకున్న తమ తల్లి దండ్రులు తమ స్వేచ్ఛకు భంగకారులు అవుతారేమో?" క్షణకాలం అలా ఆలో చిస్తూ వుండిపోయాడు రామ్మూర్తి. సావిత్రికూడా ఏమీ మాట్లాడలేదు.

గోవిందయ్య కొడుకువైపు ఆత్రుతగా చూడసాగేడు

కొంతసేపటికి రామ్మూర్తి అన్నాడు.

"నాన్నా మీరు ఆ పట్నంలో ఇరుకు గదులలో ఉండగలరా? పైగా మీకు ఇక్కడ వున్న గౌరవం అక్కడ లభిం చదు! అయినా మేము సెలవులు కలిసిన ఇక్కడికి వస్తూనే వుంటాంగా!" మీమడీ తడీ అక్కడ కుదరవు! మీరుకూడా ఆలోచించండి!"

కొడుకు అంతర్యం గ్రహించిన గోవిందయ్య మౌనం వహించాడు. కొడుకుతో మేము పట్నం వెళితే అగ్ర హారీకులలో ఎంతో గొప్పగా వుంటుం దని భావించాడు కాని ఆ ఆశ నిరాశే అయ్యింది

రామ్మూర్తి పట్నంలో కాపురం పెట్టాడు

అప్పుడప్పుడు సెలవులకి కేశవరపు అగ్రహారం వెళ్ళివస్తున్నా మూడువంతుల కాలం పట్నంలోనే గడుపుతున్నాడు అప్పుడుకూడా తండ్రిని తనతో రమ్మన లేదు రామ్మూర్తి

కాలం జరిగిపోతోంది.

రామ్మూర్తి పట్నంలో డాబాఇల్లు కట్టాడు! కొడుకు సుధాకరం పెరిగి పెద్దవాడయ్యాడు సుధాకరానికి పెళ్ళ

య్యింది కోడలు వచ్చింది. మనుమలు కలిగారు అప్పుడుకూడా తండ్రివిరమ్మన లేదు రామ్మూర్తి అగ్రహారంలో దూరపు బంధువొకామె వండిపెడితే తింటున్నాడు గి విందయ్యే

ఇప్పుడు సుధాకరం దూరంగా వెళ్ళి పోయాడు "ఇది ఎవరి శాపం? ఇది ఏ పితృహృదయం తాలూకు ఆవేదన. జీవితం పునరావృతం అవుతున్నదా?"

"ఏమండీ రామ్మూర్తిగారూ మీ అబ్బాయికి విజయవాడ బదిలీ అయ్యిందిట కదా?" పక్కయింటి పరంధామయ్య ప్రశ్నతో వాస్తవంలోకి వచ్చాడు రామ్మూర్తి

హృదయగతమైన బాధతో అతనికళ్ళు తడిసాయి ఇప్పుడు తండ్రి తనని క్షమిస్తాడా? సుధాకరం ఇలా వెళ్ళిపోయిన సంగతి చెప్తే తనని హేళన చెయ్యడూ? ఈ సంగతి ఆయనకి తెలియకూడదు!" దృఢమైన నిశ్చయం చోటు చేసుకుంది రామ్మూర్తిలో

సుధాకరం వెళ్ళిన వారంరోజులకి ఉత్తరం వచ్చింది ఓ మాదిరి ఇల్లు కుదిరిందనీ, అద్దె రెండువందల యాభై అనీ ఆఫీసుకి ఇంటికి చాలా దూరం అనీ, రోజూ సిటీబస్సులో వెళుతున్నాననీ రాసేడు

రామ్మూర్తి హృదయం బాధతో బరువెక్కింది ఇక్కడ ఎంత సుఖంగా వుండేవాడు సుధాకరం కడుపులో చల్ల కదలకుండా హాయిగా గడిచిపోయేవి రోజులు కాని తనుమాత్రం ఏంచెయ్యగలడు? సుధాకరంది మొండిపట్టుదల. చెప్పినమాట వినడు!

రాస్తున్నాడు సుధాకరానికి

మనుమలు లేని వెల్తి కొట్టవచ్చినట్టు కనుపిస్తున్నది ఆది కావాలి! ఇదికావాలి అని అల్లరిచేసే మనుమలు లేకపోవడం ఇల్లు నిశ్శబ్దంగా వుంది ఎక్కడివస్తువులు అక్కడేవుంటున్నాయి ఇదివరలో అయితే వాళ్ళు చిందర వందర చేసేవారు కోడలుపిల్ల తనకి ఏ క్షణంలో ఏదికావాలో అమర్చిపెట్టేది కాని ఇప్పుడు సావిత్రి ప్రతిదానికీ విసుక్కుంటున్నది ఇది సావిత్రి తప్పుకాదు. వయస్సు మీద పడుతున్నకొద్దీ ప్రతి వాళ్ళకి ఎదురయ్యే సమస్యలే ఇవి


రామ్మూర్తికి రోజులు నిర్లిప్తంగా వున్నట్టనిపిస్తున్నాయి పోనీ సావిత్రీ తను ఈ ఇల్లు అద్దెకిచ్చేసి విజయవాడే కొడుకుదగ్గరకెళ్తే?" ఆ మాటే అన్నాడు సావిత్రమ్మతో

సావిత్రమ్మకూడా కొడుకుదగ్గరకెళ్ళడానికి ఉత్సుకత చూపించింది

మర్నాడు సుధాకరానికి ఉత్తరం రాసి పడేశాడు "వెంటనే జవాబురాయి! నువ్వు ఎప్పుడు బయలుదేరి రమ్మంటే అప్పుడు బయలుదేరుతాము నువ్వు ఆ రోజు స్టేషన్‌కి రావచ్చు!" అంటూ.

రోజులు దొర్లుతున్నాయి

సుధాకరం ఉత్తరం కోసం ఎదురు చూడసాగేడు రామ్మూర్తి ఓ రోజు రామ్మూర్తి ఏదోపనిలో వుండగావచ్చింది సుధాకరం దగ్గరనుంచి ఉత్తరం రామ్మూర్తి కళ్ళు ఆనందంతో వెలిగాయి "వాడు నా కొడుకు! అనుకున్నాడు గర్వంగా 'ఏంరాసుంటాడు?'



నాన్నగారూ మీరు అమ్మా వెంటనే బయలుదేరిరండి! అనిరాసుంటాడా? క్రితం రోజే చెప్పాడు తెలిసినవాళ్ళకి త్వరలో నేను మా అబ్బాయి దగ్గర కెళ్ళిపోతున్నాను! ఇల్లు ఎవరికైనాకా వలిస్తే అద్దెకిస్తాను! అని ఇవాళ సుధాకరంనించి ఉత్తరం వచ్చింది

"ఏమోయ్ సావిత్రీ నీ సుపుత్రుడు ఉత్తరం రాశాడు!" ఇలారా! అంటూ కేకేసాడు భార్యని ఉద్దేశ్యించి

తడి చేతులు గుడ్డకి తుడుచుకుంటూ వచ్చింది సావిత్రమ్మ.

ఉత్తరం చదవడం మొదలెట్టాడు రామూర్తి పూజ్యులైన నాన్నగారికి నమస్కారాలు

మీరురాసిన ఉత్తరం అందినది సంగతులు బోధపడినవి మీరు ఇక్కడికి వస్తారని రాసినారు "ఈ నిర్ణయం మీరు ఎందుకు తీసుకున్నారో నాకు అర్థం కావడంలేదు' ఈ నెల నించి మాకు ఇంటి అద్దె వందరు పాయలు పెంచి నారు! 'ఈ ఇరుకు గదులలో మేమే నానా అవస్థపడుతున్నాము ఇక్కడ అన్నీ ఖరీదు ఎక్కువ' ఇలాంటి పరిస్థితులలో మీరు ఇక్కడకు వచ్చి ఏం సుఖపడతారు? "మీరు ఆస్వంత ఇంట్లో అక్కడే హాయిగా వుంటే మంచిది! మీ కోడలు ఆరోగ్యం కూడా అంత బాగుండడంలేదు! మీ మనువలలు మిమ్మల్ని అడిగినట్లు రాయమన్నారు! ఇలా రాసినందుకు నన్ను అన్యథాభావించవద్దు!

ఇట్లు
మీ కొడుకు
సుధాకరం

ఉత్తరం చదవడం ముగించిన రామూర్తి హతాశుడయ్యాడు ఎవరో కొరడాతో ఛళ్ళున చరిచినట్లయ్యింది "సుధాకరం ఎంత మారిపోయాడు?" అవమానభారంతో అతని హృదయం పరితపించింది తను సుధాకరాన్ని ఎలా పెంచాడు? ఏది కావాలంటే అది కొని పెట్టాడు బిడ్డలు తల్లితండ్రులకిచ్చే బహుమతులు ఇవేనా?, వెచ్చని నీటి బిందువులు జారాయి అతని కన్నుంచి

"చూశావా సావిత్రీ నీ కొడుకు ఎలా రాశాడో ?" ఈ నాటికి వాడికి మనం ఎందుకూ పనికి రానివాళ్ళమయ్యాము! అతని గొంతులో జీరధ్వనించింది.

మనం బాధపడి ప్రయోజనం లేదండీ వాడికి రెక్కలు వచ్చాయి. వాడు ఎగిరి పోయాడు! మళ్ళా ఎప్పుడైనా వాడు ఈ గూడు చేరుతాడోలేదో ? భవిష్యత్తుని ఎవరూ నిర్ణయించలేరు! మనం దైవం మీద భారంచేసి జీవితాన్ని వెళ్ళదియ్యవలసిందే! అంది సావిత్రమ్మ కొంగుతో కళ్ళు ఒత్తుకుంటూ. ఆమెకీ బాధగానే వుంది కొడుకు ప్రవర్తన.


రామ్మూర్తి కొడుకు దగ్గరకెళ్ళే ప్రయత్నం మానుకున్నాడు. ఖాళీ సమయాలలో పురాణ పఠనంలో కాలం వెళ్ళదీస్తున్నాడు. అప్పుడప్పుడు సుధాకరం దగ్గరనించి క్షేమంతో ఉత్తరాలు వస్తున్నాయి. సుధాకరం ఇప్పుడు డబ్బు కూడా పంపించడంలేదు. వాడికేం ఇబ్బందులో ? అనుకుంటూ వుండేవారు తల్లితండ్రు లిద్దరు. అప్పుడప్పుడు కేశవపురం నించి కూడా ఉత్తరాలు వస్తున్నాయి. రామ్మూర్తికి కేశవపురం కూడా వెళ్ళాలనిపించడంలేదు.

ఆరోజు సుధాకరం పుట్టినరోజు ఏమోయ్ సావిత్రీ వాడికిష్టమైనసేమియా పాయసం చెయ్యి! నేను వెళ్ళి దేవాలయంలో వాడిపేరు మీద అర్చన చేయించివస్తాను! అన్నాడు రామ్మూర్తి గుడికి బయలుదేరుతూ.

సేమియా సాయసం చెయ్యడంలో నిమగ్నురాలయ్యింది సావిత్రమ్మ. సుధాకరం ఇక్కడుంటే తనని ఇలా బ్రతకనిచ్చేవాడా ? పుట్టినరోజు నాడు ఎంత హంగా మా హడావిడీ చేసేవాడు! సేమ్యా పాయసం మళ్ళామళ్ళా వేయించుకుతినేవాడు. డాడీ పుట్టినరోజు అంటూ పిల్లలు సంబరపడిపోయేవారు సినిమాలు సరదాలు ఎంత ఆనందంగా వుండేవి ఆ రోజులు! సావిత్రమ్మ కళ్ళుచెమర్చాయి

భర్త కంచంలో అన్నం వడ్డించింది సావిత్రమ్మ. ఏమండీ మన దగ్గర వుండాలనిపించలేదా వాడికి ? సజల నయనాలతో ప్రశ్నిస్తున్న భార్యకే ఏం సమాధానం చెప్పాలో బోధపడలేదు రామ్మూర్తికి మరికొంచెం పాయసం





వడ్డించు సావిత్రీ! అన్నాడు ప్రసంగం పూర్వ "ధోరణిలో పెదవులు దాటిరాని ఆవేదన అతని అంతరంగంలో సుళ్లు తిరిగింది.

ఇద్దరూ మౌనంగా భోజనాలు చేస్తున్నారు. ఇంతలో వీధిలో రిక్షా ఆగిన శబ్దం అయి అటు చూశాడు. రామూర్తి.

రిక్షాలోంచే సుధాకరం దిగి పిల్లల్ని దింపుకున్నాడు వెనువెంటనే పద్మినికూడా దిగి లోపలికి సామాన్లు పంపిస్తున్నది.

ఆశ్చర్యంగా హడావిడిగా వీధిలో వచ్చారు రామూర్తి దంపతులు

సామాన్లన్నీ తెక్కపెట్టుకొని లోపలికి నడిచారు సుధాకరం భార్యాపిల్లలు అంతా.

పరస్పరం కుశల ప్రశ్నలయ్యాయి.

ఇప్పుడు ఇల్లు కళకళలాడుతున్నది.

తరువాత అసలు విషయం బయట పెట్టాడు సుధాకరం. "నాన్నగారూ నా మట్టుకి నాకు విజయవాడ ఏమీ బాగా లేదు" "పిల్లలు పాడయి పోయారు. మీ కోడలు ఆరోగ్యం చెడిపోయింది." అందుచేత మళ్ళీ ఈ ఊరు ట్రాన్స్ఫర్ చేయించుకున్నాను! అన్నాడు తలవంచుకుని.

రామ్మూర్తి హృదయంగాలిలో తేలిపోయింది. "జా మ్మా సున్నుండలు చెయ్యావూ! పిల్లలు వంట ఇంట్లోచేరి మారాం చేస్తున్నారు.

మళ్ళీ ఆ ఇంట్లో ఆనందం వెల్లి విరిసింది.

నాలుగు రోజులు సరదాగా గడిచాయి.

ఆ రోజు ఉదయం రామూర్తి స్నానాదికాలు ముగించుకుని ఎక్కడికో వెళ్ళడానికి తయారవు తున్నాడు.

"ఎక్కడికి నాన్నగారూ ప్రయాణం?"

కాఫీ తాగుతూ ప్రశ్నించాడు సుధాకరం

కేశవపురం వెళ్తున్నానురా సుధా! "తాతయ్యని ఇక్కడికి తీసుకువస్తాను!" ఈ వయస్సులో ఆయన ఒంటరిగా ఆ అగ్రహారంలో "ఎలా వుంటాడు? ఇటుపై ఆయన మనతోనే వుంటాడు" అంటూ వీధిలోకి నడిచి ఖాళీ రిక్షా ఒకటి ఆపి అందులోకి ఎక్కి బస్సు స్టాండువైపుగా పోనిమ్మన్నాడు రామ్మూర్తి. ●

మన్నెం శారద సీరియల్



నెవర్ మీడ స్ట్రేంజర్

ఆ అమ్మాయి కళ్ళవెంట నీళ్ళు కూడ రాలేదు! అంతే దాన్ని బట్టి అర్థమవుతోంది—ఆమె ఎంతగా షాక్ తిన్నదో!

ఇంట్లో కూడ ఎవరూ లేరు!

ఆమె ఏదైనా అఘాయిత్యం చేస్తే ?

ఆమె రచయిత శివప్రసాద్‌ని ఎంతగానో ప్రేమించింది అందుకే అంత తెగింపుగా తనని సమర్పించుకోగల్గింది! ఇప్పుడు ఆ వ్యక్తి తమ ఆరాధించిన వాడు కాదని-తను నిజంగా దగా చేయబడ్డానని తెలిసి ఆమె భరించలేదు!

ఆ ఊహ రాగానే అతను ఉలిక్కిపడ్డట్లుగా లేచి నిలబడి వడివడిగా అడుగు లేసాడు

అలేఖ్య యిల్లు దగ్గరవుతుంటగా అతని మనసేదో కీడుని శంకించింది.

గబగబా గేటు తీసుకుని లోపలి కెళ్ళేడు

కిటికీ లోంచి కనిపించిన దృశ్యం అతణ్ణి విచలితుడిణ్ణి చేసేసింది!

ఆమె ఒక సీసా తెరచి చేతినిండా వంపుకొంటున్న టాబ్లెట్స్ మీద పడింద తని దృష్టి

అతనికి అర్థమయ్యింది ఆమె చేయబోతున్న పని!

ఒక్క వుదుటన గదిలో కెళ్ళి వాలియం టాబ్లెట్స్ వున్న ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు

అలేఖ్య ఉలిక్కిపడ్డట్లుగా అతనివైపు చూసింది

"ప్లీజ్! మీరంత ఘోరానికి పాల్పడవద్దు మీరు చచ్చిపోవద్దు!" అన్నాడు శివప్రసాద్ ఎంతో ఆవేదన నిండిన గొంతుకతో

ఆమె నవ్వింది పేలవంగా

"మీరలా మాట్లాడొద్దు!" అన్నాడతను వేడికోలుగా.

"ఎందుకు? నన్ని చావునుండి తప్పించి-ఈ క్షణం చచ్చేటట్లు చేయడానికా?" అందామె బాధగా

"అదికాదు నామాట వినండి"

"వినాల్సింది వినడం అయిపోయింది!"

"నావలన ఒక పొరబాటు జరిగిపోయింది తిరిగి ఆ తప్పునిదిద్దుకునే అవకాశం నాకివ్వండి" అన్నాడతను ప్రాథేయపడుతున్నట్లుగా

ఆమె అతనివైపు నిర్లిప్తంగా చూసింది

"ప్రామిస్! మళ్ళీనేను గొంతెమాటలు చెబుతున్నానని అనుకోకండి నేనిప్పుడే బయల్దేరి హైద్రాబాద్ వెళ్ళి మీ అభిమాన రచయితని కలుసుకొని జరిగినదంతా చెబుతాను ఇందులో మీతప్పేమీలేదని అంతా నావలన ఇలా జరిగిపోయిందనీ అతనికి వున్నదున్నట్లు జరిగింది జరిగినట్లు చెప్పి మీదగ్గరకి తీసుకొస్తాను అతను అభ్యుదయభావాలున్న యువరచయిత! తప్పక విశాల దృక్పథంతో ఆలోచించి తీరుతాడు ప్లీజ్!" అన్నాడు శివప్రసాద్ ప్రతిమిలాడుతున్నట్లు

అలేఖ్య అతనివైపు సాలోచనగా చూసింది

అతని కళ్ళల్లో ఆమెకు నూటికి నూరుపాళ్ళూ నిజయితీ కన్పించింది

ఆమె గుప్పిట తెరచింది

అదే అదనుగా అతనా మాత్రల్ని తీసుకొని జేబులో వేసుకున్నాడు

"మీకు మూడు రోజులు మాత్రమే టైమిస్తున్నాను ఈలోపున ఏ సంగతీ మీరు చెప్పాలి! ఆ తర్వాత నేనేమనుకున్నా ప్రయోజనం వుండదు" అందామె దృఢంగా

శివ ప్రసాద్ తల పంకించేడు

"ఈలోపున మాత్రం ఏఅఘాయిత్యమూ తలపెట్టనని ఒట్టువేయండి!" అంట అర్థించేడతను.

అమె చెయ్యి అతని చేతిలో పెట్టింది అంగీకారంగా

* * * *

హోటల్ అశోకా అది!

రూమ్ నెంబర్ టూట్వెంటీ సిక్స్‌లో టేబుల్ దగ్గర కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు శివ ప్రసాద్

రచన అంటే అతనికి వెన్నతో పెట్టిన విద్య!

అతను ఒక పూట భోజనం లేక పోయినా బాధపడడు కాని-ఒక రోజు వ్రాయలేక పోతే మాత్రం గాలి అందనంతగా ఉక్కిరిబిక్కిరి అయిపోతాడు.

ప్రస్తుతం అతను ఆంధ్రదేశంలో అందరికంటే ఎక్కువ ప్రతిఫలం తీసుకుంటున్న ఏకైక రచయిత!

వెళ్ళి డోర్ తెరిచాడు

ఎదురుగా నిలబడ్డ వ్యక్తిని చూడగానే అతని పెదవులు సంభ్రమంగా విచ్చుకున్నాయి

"రండి! రండి! విజిటింగ్ కార్డు యిచ్చినప్పటికీ మీరు వస్తారని ఆశించ లేకపోయేను" అన్నాడతను నవ్వుతూ

శివప్రసాద్ కూడ బలవంతంగా నవ్వి "రావల్సి వచ్చింది మీకేమైనా డిస్టర్బెన్సా?" అన్నాడు

"లేదు లేదు! మీరు రావడం నిజానికి నాకు చాలా సంతోషమైన విషయం!" అంటూ లోనికి తీసుకెళ్ళేడతను.

శివప్రసాద్ అతని వెనుకే లోపలికి కెళ్ళి కూర్చున్నాడు.

"మీబిజీలో నన్ను గుర్తు పెట్టుకొని నా కోసం వచ్చారన్నమాట! థాంక్ ఫర్ యువర్ ఎఫెక్షన్" అన్నాడతను తిరిగి నవ్వుతూ.

శివప్రసాద్ యిబ్బందిగా చూశాడతని వైపు!


అసలు విషయాన్ని ఎటునుండి ఎలా మొదలు పెట్టాలో అర్థంకావడం లేదతనికి!

అనుకోకుండా చాలా యిబ్బందికరమైన పరిస్థితిలో ఇరుక్కున్నందుకు తన తానే లెక్కలేనన్ని సార్లు తిట్టుకున్నాడు.

"నేనొక ముఖ్యమైన విషయం మీతో మాట్లాడాలని...అంటూ సందిగ్ధంగా చూశాడు శివప్రసాద్ అతని వైపు

నాతో ముఖ్యవిషయమా చెప్పండి" అన్నాడతను ఒక విధమైన ఆశ్చర్యంతో.

"మీ అభిమాని అలేఖ్య గురించి." అంటూ ఆగి అతని ముఖంలోకి చూ



క్షన్ కోసం పరిశీలనగా చూశాడు శివప్రసాద్.

అతను ఆశించినట్టు రచయిత శివప్రసాద్ ముహంలోకొట్టొచ్చే మార్పులేవీ కన్పించలేదు

కాకపోతే కొంత ఆసక్తి మాత్రం కన్పించిందతని కళ్ళలో.

"అదే ..మీఫాన్ అలేఖ్య గురించి:" అన్నాడు మళ్ళీ అదే మాట రిపీట్ చేస్తూ.

అతను చిత్రంగా నవ్వి "ఏఅలేఖ్య: అనకాపల్లి అలేఖ్య? కర్నూలు అలేఖ్య! ఈమధ్య ప్రొద్దుటూరు నుండి కూడా మరో అలేఖ్య లెటర్స్ వ్రాస్తున్నట్లు గుర్తు:" అన్నాడు

శివప్రసాద్ మొహమ్మీద ఎవరో ఈడ్చి కొట్టినట్లయింది. "నేను చెబుతున్నది విశాఖపట్నం అలేఖ్య గురించి" అన్నాడు గొంతు పెగల్చుకొని ఎలాగో!

అతను గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించినట్లు ఆలోచించి "అవునవును. ఈ మధ్య వాల్తేరు వస్తే కలుస్తానని రాసేను. ఆ ట్రిప్ లాస్ట్ మూమెంట్ లో కాన్సి లయింది. అదిగో చూడండి అదంతా ఫాన్ మెయిలే ఎంతో అభిమానంతో ఎంతెంత దూరం నుంచో ఎంతో అభిమానం కురిపిస్తూ వుత్తరాలు రాస్తారు. ఎవరికి వా నేను వాళ్ళ స్వంతమని భ్రమిస్తారు. వాళ్ళని డిజప్పాయింట్ చెయ్యటం యిష్ట వుండదు నాకే! అందుకే నేను కూడ వాళ్ళమీద ప్రత్యేక అభిమాన మున్నట్లుగానే వాళ్ళకి సంతృప్తి కలిగించేలా జవాబులిస్తారు ఒక్కోసారి వీళ్ళకి రిప్లయి వ్రాయ టానికే నా టైమంతా సరిపోతుంది" అన్నాడతను చిరునవ్వుతో.

"ఆc ఇంతకీ అసలు సంగతి చెప్పనేలేదు మీరు!" అంటూ రెట్టించేరతను.

"అదే, అలేఖ్య..." అంటూ మాటలు తడుముకున్నాడు శివప్రసాద్.

సరిగ్గా అప్పుడే అతని టేబుల్ మీద ఫోను గణగణ లాడింది.

అతను రిసీవర్ని అందుకున్నాడు.

శివప్రసాద్ అతనివైపే చూస్తున్నాడు
"హలో, డార్లింగ్!" అన్నాడతను చాల ఉత్సాహంగా
శివప్రసాద్ ఉలిక్కిపడ్డాడు ఆ సంబోధనకి
నిటారుగా కూర్చొని అతని వైపే చూసేడు
"అబ్బే, అంత అర్జంటేం కాదు నీ కోసం ఆ మాత్రం త్యాగం చెయ్య లేనూ!" అన్నాడు
" . ."
"తప్పకుండా వెళదాం డియర్!"
శివప్రసాద్ నివ్వెరపోయాడు. అతను ఫోన్లో మాట్లాడే సంభాషణ విని.
"షూర్ షూర్ దేవిగారి ఆజ్ఞ అయితే కాదనే శక్తి వుందా నాకు!"
అతని గొంతులో పరిహాసం తొణికిసలాడుతోంది.
అంటే...అంటే...ఇతనికి వివాహమైపోయిందన్నమాట! తనింకేం చేయగలడు!" అతనికి మతి చెడిపోయినట్లయింది.
నిలువునా నీరయిపోయినట్లు చూస్తున్నాడు కుర్చీలో.
"అలాగే ఇప్పుడే బోయ్‌ని పంపి టిక్కెట్లు రిజర్వ్ చేయిస్తాను. అద్సరే! నువ్వు మొన్న నేను బొంబే నుండి వస్తూ తెచ్చిన తెల్లచీర కట్టుకో!"
"....   ...   ..."
"వెరీగుడ్! ఆ చీరే కట్టుకోవాలనుకున్నావా? భర్తగారి కోరికల్ని చెప్పకుండానే గ్రహించగల శ్రీమతివి నువ్వు! పాపని కూడ తీసుకురా! పిల్లలుకూడ ఎంజాయ్ చేయగల పిక్చరిది!"
"ఓ.కె.! ఓ.కే.!" అతను ఫోను పెట్టేసి తిరిగొచ్చి సోఫాలో కూర్చున్నాడు.
అతని ముఖం ఇంకా వీడిపోని సంతోష ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
చాలా అన్యోన్యమైన దాంపత్యం వాళ్ళదని యిట్టే అర్థమైపోతున్నది శివ ప్రసాద్‌కి.
అతనింకా షాక్ నుంచి కోలుకోని వాడిలా అలాగే చూస్తున్నాడు
"ఆఁ చెప్పండి! ఇందాక ఏమంటున్నారు? అదే... వైజాగ్ అలేఖ్య గురించి కదూ! బాగుందా! నేను వస్తానని బాగా ఎదురు చూసుంటుంది! ఆకస్మాత్తుగా ఆ ప్రోగ్రాం కాన్సిలయింది. ఈసారి తప్పక వస్తానని చెప్పండి!" అన్నాడు రచయిత శివప్రసాద్.
శివప్రసాద్ లేచి నిలబడ్డాడు.
"అదేంటి వెళ్ళిపోతున్నారు! ఏదో ముఖ్యమైన సంగతి మాట్లాడాలన్నారుగా!" అన్నాడతను ఆశ్చర్యంగా చూస్తూ.
శివప్రసాద్ నవ్వి "ఏం లేదు!" అన్నాడు..
అదృష్టవశాత్తు తను చేసిన అపచారం తెలిసే ఇతను ఏమనుకుంటాడు!

శివప్రసాద్ యిక అక్కడ వుండలేనట్లు చేతులు జోడించి బయటికి నడిచేశాడు

ం ం ం

ఈ మూడు రోజాలూ అలేఖ్య విపరీతమైన టెన్షన్‌కి గురయ్యింది,

చావుకి–బ్రతుకీ – మధ్య ఆమె మనసు ఊయల లూగుతోంది.

ఏం జరుగుతుందో–అతనేమని జవాబిస్తాడోనని ఒకటే ఆందోళన ఆమెని నిలువనీయడం లేదు.

ఇంట్లో ఎవరూ లేకపోవడం వలన–ఒంటరితనం మరీ ఆమెను పిచ్చిపిచ్చిగా ఆలోచించేటట్లు చేస్తోంది!

ఎంతో విశాల హృదయంతో అతను ఒప్పుకున్నా...తను జరిగినదంతా మరచిపోయి అతనితో సుఖంగా కాపురం చేయగలదా? అంతా తెలిసికూడ అతను తనని ప్రేమించగలడా?—ఆమెకి ఆలోచించే కొలది మతి చెడిపోతున్నట్లుగా అనిపించసాగింది.

రాత్రి ఎనిమిదవుతుండగా కాలింగ్‌బెల్ అదేపనిగా మ్రోగింది.

అలేఖ్య బాహ్య స్మృతిలో కొచ్చి కళ్ళు తుడుచుకొని పైకి లేచింది.

ఆమె తలుపు తెరచి ఎదురుగా నిలబడివున్న శివప్రసాద్‌ని చూసి "మీరా?" అంది.

ఆమె హృదయం ఒక రకమైన ఉద్వేగానికి లోనయింది.


"అవును. లోనికి రావచ్చా?" అడిగేడతను.

ఆమె పక్కకి తొలిగింది.

అతను కూర్చున్నాడు.

ఆమెకు వెంటనే ఎన్నో అడగాలని వుంది. కాని...తిరిగి ఏం వినాల్సి వస్తుందోనన్న భయం ఆమెను మాట్లాడ నివ్వడం లేదు.

ఇద్దరి మధ్య నిశ్శబ్దం ఆవరించుకుంది.





అతనేం చెప్పకపోవడం ఆమెను మరింత నిరాశకి, నిస్పృహకి, భయానికి లోను చేస్తున్నది.

అతనామె వైపు అదోలా చూసేడు.

అలేఖ్య తలదించుకుంది.

“ఆయన...ఆయన...కనిపించలేదా?” అడిగిందామె మెల్లిగా ధైర్యంచేసి

“కనిపించేడు”

“ఏమన్నారు?” ఆమె కంఠంలో చెప్పలేని ఆత్రుత.

“ఏమీ అనలేదు.”

అతని జవాబు ఆమెకు ఆశ్చర్యాన్ని, కోపాన్ని కలిగిస్తోంది.

“అసలు...అసలు మీరతనితో ఏం చెప్పేరు?” అంది అతని వైపుసూటిగా చూస్తూ.

“ఏం చెప్పలేదు. అసలా అవసరం రాలేదు.” అన్నాడతను. యెంతో శాంతంగా.

అలేఖ్య కళ్ళు ఎర్రబడ్డాయి.

పెదవులు వణికేయి.

“ఎందుకని?” అంది కంపిస్తున్న స్వరంతో.

“చెబుతాను. ఎలా చెప్పాలో తెలియకే ఇంతసేపూ మౌనాన్ని పాటించేను.” అన్నాడు శివప్రసాద్ ఆమెవైపు అదోలా చూస్తూ.

“ఫర్వాలేదు. చెప్పండి.” అందామె కాస్త కఠినంగా.

“నేను మీపట్ల అన్యాయంగా ప్రవర్తించేను. కాదనను...కాని ఆరోజు నేను రాకుండా మీ అభిమాన రచయిత శివప్రసాద్‌వచ్చినా ఈ కథకి మరో క్రొత్త ముగింపు లభించేది కాదు. ఆ సంగతి ఎలా చెప్పాలో నాకు తెలియడం లేదు.”

అన్నాడు శివప్రసాద్ చాలా నిర్లిప్తంగా.

అలేఖ్య కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"సరిగ్గా చెప్పండి." అందామె అసహనంగా.

"చెబుతాను. చెప్పేముందు ఒక విషయం కూడ మీకు గుర్తు చేయడంలో తప్పు లేదనుకుంటాను. ఆరోజు మీరెలా వచ్చేరు! సాయంత్రం ఆరుగంటలవేళ... చాలా ధైర్యంగా, ఒంటరిగా ఎవరైనా చూస్తారనే నదురు బెదురూ లేకుండా మీ అభిమాన రచయితని కలుసుకోవాలనే వెర్రి ఆవేశంతో హోటల్‌రూమ్‌కి వచ్చేసారు. అకస్మాత్తువంక కన్నెత్తి చూడటానికి భయపడి వచ్చేనేను...మీ కళ్ళలో ఒలుకుతోన్న ఆరాధనకి పిచ్చివాణ్ణయ్యేను. మీరు నాపేరు మాత్రమే అడిగారు. మరే వివరాలు తెలుసుకోకుండానే నా చేతిని ముద్దుపెట్టుకున్నారు. ఆ క్షణం— అంతవరకు బ్రహ్మచారిగా బ్రతుకుతోన్న నాలో ఎంత అలజడి రేపిందీ బహుశా మీరు గ్రహించకపోయి వుండొచ్చు" అంటూ ఆమె వైపు చూసేడు శివప్రసాద్.

అలేఖ్య తలదించుకుంది.

బహుశా ఆనాటి ప్రవర్తన తలచుకొని ఆమె సిగ్గుపడుతున్నదేమో!'' అనుకున్నాడతను.

''వేలెత్తిచూపి మిమ్మల్ని హేళన చెయ్యాలన్నదికాదు నా ఉద్దేశ్యం. మీరు చూపించిన చొరవ, ఉద్రేకం నన్నెంతగా రెచ్చగొట్టాయన్నది చెప్పాలనే! ఏ వంద మందిలోనో ఒక్కరుగా మిగిలే అపురూప సౌందర్యం మీది! అంత అందం గదికి ఒంటరిగా వచ్చి తొలిముద్దు యిస్తే ఏ మగవాడు కాదంటాడు! నిశ్చలంగా పారుతోన్న నీటిలోకి విసిరిన రాయి అయ్యింది నాకు మీ స్పర్శ! మిమ్మల్ని వదలుకోడానికి మనస్సంగీకరించలేను. అందుకే నన్ను రచయిత శివప్రసాద్‌ని చేస్తే కాదనలేక పోయేను.'' అన్నాడతను ఆవేశంగా.

ఆమె కళ్ళెత్తి అతని వైపు చూసి "ఇదంతా ఇప్పుడెందుకు చెబుతున్నారు?" అంది.

ఆమె గొంతులో ఇందాకటి కరకుదనంలేదు.


గమనిస్తే ఆమె గొంతులో అణచుకోలేకున్న దుఃఖం వుందని కూడ అర్థమవుతుంది.

"ముందు వినండి!" అన్నాడతను గంభీరంగా.

అలేఖ్య మరింక మాట్లాడలేదు.

"ఎంతో ఇంటిమేట్‌గా ముఖంపరిచయం తెలియని మనిషితో చాల చనువుగా ప్రవర్తించేరు మీరు! మీరేమి రెసిస్టు చేయకపోవడం నాకు ఎంతో ధైర్యాన్ని యిచ్చింది. అవకాశం యిచ్చింది మీరు! ఉపయోగించుకున్నది నేను! ఇందులో ఎవరిది తప్పు అనే ప్రసక్తి లేదు!"

"ఎందుకంత కష్టపడి సమర్థించుకుంటున్నారు? నేనేం, మిమ్మల్ని తప్పు పట్టలేదుగా!" అందామె నిర్వేదనగా చూస్తూ.



"నేను తప్పు చేయలేదనడం లేదు. ఈ తప్పులో యిద్దరికీ భాగముందని మాత్రమే చెబుతున్నాను."

"ఇదంతా నాకు తెలిసిన సంగతే."

"అవును. తెలియని సంగతి మరొకటుంది. ఆ రోజు నేను కాకుండా .. మీ అభిమాన రచయిత వచ్చినా ఈ కథే జరిగి వుండేది! మిమ్మల్ని అతను వదులుకొనేవాడు కాదేమో!" అంటూ ఓరగా చూసేడతను.

"అయితే ఏమంటారు మీరు? అతనూ మీరూ ఒకటేనంటారా?" అంది అలేఖ్య కోపంగా.

"కాదు. అతను వివాహితుడు. ఒక పాపకి తండ్రి!" అన్నాడు శివప్రసాద్ ఆమె వైపు అదోలా చూస్తూ.

ఆమె ఉలిక్కిపడింది—పక్కనే బాంబు పేలినట్లు.

"ఏంటి? ఏమంటున్నారు మీరు?" అంది ఆవేశంగా.

"అవును. మిమ్మల్ని బాధపెట్టే ఉద్దేశ్యంతో నేనీ సంగతి చెప్పటం లేదు. నేను చేసిన తప్పు దిద్దుకోడానికి ఎంతగానయినా అతన్ని ప్రాధేయపడదామని అతన్ని కలిసేను. నేను అసలు సంగతి చెప్పకుండానే నాకీనిజం తెలిసింది. చాల అన్యోన్య దాంపత్యం వాళ్ళది!"

ఆమె కళ్ళలోంచి తెగిన ముత్యాల్లా అశ్రువులు జారిపోతున్నాయి

"బాధ పడకండి! నిజానికి మీరు ప్రేమించింది అతని రచనల్ని! చదివే కొలది మీరు, అతను మీరు రాసే వుత్తరాల్ని చూసి అతను మీ కొక్కడికే స్వంతమని వెర్రి ఊహలో పడ్డారు. కాని ..అతనికి మీలాంటి అభిమానులు చాలా మంది వున్నారు. మీ అభిమానాన్ని అతను మరొక కోణంలోంచి చూడలేదు. ఈ విషయాలు నేను వ్యక్తిగతంగా తెలుసుకున్నాను." అన్నాడు శివప్రసాద్ ఊరడిస్తున్నట్లుగా

అలేఖ్య మాట్లాడలేదు. ఆమె తలదించుకుంది మోకాళ్ళ మీదుగా.

కదులుతున్న భుజాలు ఆమె ఏడుస్తున్నదనే విషయాన్ని చెబుతున్నాయి.

అతను లేచి నిలబడ్డాడు.

"మీరు వింటే మరో విషయం కూడ చెబుతాను." అంటూ ఆమె కళ్ళలోకి చూసేడు శివప్రసాద్.

ఆమె విసనన లేదు.

"నేను మిమ్మల్ని ప్రేమించలేను. మీరు కూడా! కాని చాలా చిత్రంగా ఒక టయ్యేము. మీకు ఈ నిజాన్ని చెప్పాలని ప్రయత్నిస్తూనే గట్టిగా చెప్పలేక పోయే నంటే దానికి కారణం వుంది. అది నేను మిమ్మల్ని ప్రేమించడం మొదలు పెట్ట డమే! ఎప్పటి కప్పుడే మిమ్మల్ని చూడగానే నా నోరు మూసుకుపోయేది. అయామ్ నాట్ గ్రేట్ మాన్! చాల సామాన్యుణ్ణి! ఆ విషయం నాకు తెలుసు! ఒక సామా న్యుడి భార్య కావడానికి మీ కభ్యంతరం లేపోతే నేను మిమ్మల్ని వివాహం చేసు కుంటాను. మీమీద ఎలాంటి వత్తిడి లేదు. ఈ రాత్రంతా బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి ఫోన్ చేయండి!" రేపు తొమ్మిది గంటలతర్వాత రూమ్ ఖాళీ చేస్తాను. తెలుసుగా హోటల్ అప్సరా రూమ్ నెంబరు పార్టీ త్రీ!"

అతనా మాటలు చెప్పి గిరుక్కున వెనక్కి తిరిగి బయటకి వచ్చేసేడు.

ఆమె చూస్తోంది అతనివైపు విభ్రమంగా.

ం ం ం ం ం

టైము తొమ్మిది గంటలవుతోంటే శివప్రసాద్ చాల టెన్షన్‌గావుంది.

పిచ్చి పట్టినట్లు రూమ్‌లో అటూయిటూ పచార్లు చెయ్యసాగేడు.

కొంపతీసి ఆమె ఆత్మహత్య చేసుకున్నదేమోనన్న భయం క్షణక్షణానికి వరోదమప్టంలా పెరిగి అతన్ని తీరని వ్యధకి గురిచేస్తోంది.

"రాత్రి ఒంటరిగా వున్న ఆమెని వదలిరావడం తను చేసిన రెండో తప్పు" అనుకున్నాడు బాధగా.

ఆమె చచ్చిపోతుందేమోనన్న ఊహరాగానే అతను నిలువెల్లా చలించిపోయేడు భయంతో.

కాని...ఏం చేయలేని స్థితి!

తొమ్మిది గంటల అయిదు నిముషాలకి అతను బ్యాగ్ సర్దుకున్నాడు చాలా నిర్లిప్తంగా. సర్వర్‌ని పిలిచి బిల్ తెమ్మని సోఫాలో కూర్చుని కళ్ళు మూసు కున్నాడు.

కళ్ళు మూసుకున్నా తెరచినా గత పదిహేను ఇరవై రోజుల్నుండీ జరిగిన సంఘటనలు కళ్ళముందు రీళ్ళలా తిరుగుతున్నాయి!

ముఖ్యంగా ఆ హోటల్ని జీవితంలో మరచిపోలేదు. అక్కడే అలేఖ్య తన దయిపోవడం....ఆమె నవ్వు, చూపులు, ఆమె సిగ్గు —ఎలానో అయిపోతున్నది అతని మనసు !

కాలింగ్ బెల్ మ్రోగింది.

ఉలిక్కిపడ్డాడు ఫోన్ అనుకుని.

కాలింగ్‌బెల్ అని తెలియగానే నీరసం ఆవహించిందతన్ని.

నిర్లిప్తంగా వెళ్ళి తలుపు తెరిచాడు.

ఎదురుగా సర్వర్ బిల్లుతీసుకుని. అతనికి డబ్బిచ్చి పంపి ఆటో ఒకటి తెప్పన్నాడు.

మళ్ళీ వచ్చి కూర్చున్నాడు సోఫాలో.

"ఆటోని అలేఖ్య ఇంటిమీదుగా మళ్ళిస్తే—?" అనే ఆలోచన వచ్చిందతనికి.

కాని—ఆమె ఏదైనా చేసుకుంటే ఆ ఘోరాన్ని తను చూసి భరించలేడు.

అందుకే ఆ ఆలోచన మానుకున్నాడతను.

కాలింగ్‌బెల్ మళ్ళీ మ్రోగింది.

బ్యాగ్ అందుకొని వెళ్ళి తలుపు తెరిచాడు.

ఎదురుగా ఒక అపరిచిత వ్యక్తి.


"ఎవరు కావాలి!" అన్నాడు శివప్రసాద్.

"మీపేరు శివప్రసాదేనా?" అడిగాడతను నవ్వుతూ.

"అవును." అన్నాడు శివప్రసాద్ అతనివైపు ఆశ్చర్యంగా చూస్తూ.

"పదండి. ఇంటికెళదాం!" అన్నాడతను చనువుగా.

"మీరు—?" సందేహంగా అడిగాడు శివప్రసాద్.



నా పేరు భద్రరావు. ప్రొద్దున బస్‌కి వచ్చేనో లేదో—మీరు వచ్చేరని వెంటనే ఇంటికి తీసుకురమ్మని అమ్మాయి ఒకటే కంగారు పెట్టేసింది. మీరూ అమ్మాయి ప్రేమించుకున్నారటగా!" అన్నాడతను నవ్వుతూ.

శివప్రసాద్ సిగ్గుగా తలదించుకున్నాడు.

అతని మొహం అకస్మాత్తుగా ఎరుపెక్కింది.

కళ్ళు చిత్రంగా మెరిసేయి.

o o o

ఆ గదిలో అగరొత్తుల పరిమళం, మల్లెపూల వాసనతో పెనవేసుకుని సరి క్రొత్త సుగంధాన్ని పంచుతోంది.

ఆమె మెల్లిగా నడుస్తూ వచ్చి అతనికి నాలుగడుగుల దూరంలో నిలబడి పోయింది.

శివప్రసాద్ తల ఎత్తి చూశాడు.

ఆమె తలవంచుకొని వుంది

"అంభా!" అన్నాడతను మృదువుగా.

"మన పెళ్ళయిపోయింది కదూ!" అన్నాడతను ఆమెవైపు చూస్తూ.

ఆమె అవునన్నట్లుగా గుండెలమీదున్న పసుపుతాడుని పట్టుకొని చూపించింది

"ఈ పెళ్ళి వలన నీలో యింకా ఏదైనా వెలితిభావం వుందా?" నేను రచయితని కాను—"

"ఉష్!" అందామె అతని మాట పూర్తి కాకుండా "మీరు రచయితకాదు గాని ఆ రచయిత సృష్టించిన హీరో అని ఇప్పుడే తెలిసింది!" అందామె గమ్మత్తుగా నవ్వుతూ

("ఎలా?" అతను ఆశ్చర్యంగా అడిగేడు.

"ఏనోచ చెప్పింది మీరు బస్‌లో గిరిజన యువతికోసం పడ్డ ఆవేశం చూసి దానికి ముచ్చటేసిందట అన్నీ తెలిసికూడ ఎవరికి ఉపయోగపడని పలాయనవాదికన్నా, ఏమీ తెలియనట్టుండి ఇతరుల కింత మేలుచేసే అమాయకుడే మిన్న" అని తెలిసికొన్నాను) మిమ్మల్ని పెళ్ళి చేసుకోవడంలో ఎలాంటి సర్దుకుపోవడమూ లేదు! అయ్ లవ్ యూ! నన్ను నమ్ముతారా?" అందామె ఆవేశంగా.

శివప్రసాద్ కళ్ళు మెరిసేయి సంతోషంగా


అతను ఆమె పొడవైన జడని పట్టుకొని మెల్లిగా తనవైపుకి గుంజేడు.

ఆ అవకాశం కోసమే చూస్తున్నట్లుగా ఆమె అతని విశాలమైన ఛాతిమీద ఒరిగిపోయింది!

"అందరికీ పెళ్ళయ్యేక శోభనం' మనకి ముందే—" ఆమె అతని నోరు మూసేసింది సిగ్గుగా.



ఆరుద్ర గళ్ళనుడికట్టు 24



చిరునామా - ______________________________

____

ఆధారాలు

అడ్డము:

1. సామెత ప్రకారం పిల్లిబిర్ర గొరిగేవాడు. 6. తెలుగులో భయమ? 8. కసిగట్టి మధ్యలో తరిగేది 1(. రోట్లో పచ్చడి చేయడం, నోట్లో బట్టి పెట్టడం 12. ఇదిలేకపోతే నబోత్తరమ్. 18. వార్తాపత్రిక శీర్షికలో గలాభా అంటే ఇవి వస్తాయి. 15. గుడ్డలాగే గూడుకోసం నేసేది ' 17. నిండుచంద్రుడు రాకుండా

శేక రావడం 19. పై16లోన వుండి ఎందులోన ఉన్నట్టు 21. పదనలుకట్టేది: దాకట్ను పెట్టేది 22 దిండునుండి రమారమీ అతిగా ఉడికిన అన్నం వస్తుంది. 23. చిర్గాలో పద్దు 27. నాలుగోవంతు దగ్ధమైన మార్గాలం.

నిలువు;

5. ఉస్కో అంటూ వదిలిన సరే చుట్టుపక్కలలో చెట్టెక్కే కుక్క. 7. దండె తాడిక్కభుజంగం కాదు వాలుపుస్తకసర్పం. 9 దొమ్మరులుకట్టేది పడవవాడు పట్టేది 11. చివరకుకట్టేది 14. నిలువ సాగాయిస్తుంటే పంచాలి. 16 కథపటంలో మొదట వచ్చే ఊరు 18 శ్రీమంతులకు ఆదిలో వచ్చే స్వప్నం 19. పర్వతవనవాటిక 20 ముఖక్షవరంలేని షేలోఖాన్. 24. బొక్కచింపి కట్టేవా? ఈ చర్మవాద్యం. 26. శుకపికశారికలలో మరుగనపడ్డ తిమ్మన్న.

ఆరుద్ర గళ్ళనుడికట్టు 23 వి జేత:

కె. ఎస్. ఆర్. శర్మ, విజయవాడ-9

1 ఆ	రం	2 భ	శూ	3 ర	త్వ	4 ము	■	5 పై
■	■	శ్రీ	■	సి	■	గ్గ	■	జో
6 అం	మ	■	7 జెం	క	తి	రు	గు	డు
బ	■	8 క్షు	■	త	■	మా	■	పే
9 ర	షా	స్త్ర	ము	■	10 ధూ	మ్ర	రా	ట
చుం	■	ప్ర	■	11 చ	■	ట	■	ప్ర
12 బి	ల	బి	లా	క్షి	ట	■	13 శ్రా	ట
త	■	రు	■	ప్రి	■	14 రం	■	■
మ	■	15 దు	ర్భా	తి	సం	భ	వ్ర	ట

నిబంధనలు

1. ప్రతినెలా పూరించిన గళ్ళనుడికట్టు మా కార్యాలయానికి 20వ తేదీకి చేరాలి.
2. సంచికలో గడినే వాడాలి. విడికాయితాలపై గళ్ళుగీసి నింపరాదు
3. గళ్ళనుడిపై మీ చిరునామా రాయడం మరవకండి.
4. నుడికట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళనుడికట్టు" అని విడిగా రాయాలి.

మాయ స్థంభాలు

సర్ క్రిస్టఫర్ రెన్ ఇంగ్లండు దేశంలో పేరు ప్రఖ్యాతి గాంచి గొప్పశిల్పి అతడు ఒక గొప్ప దేవాలయం బురుజు నిర్మించుటానికి ఎన్నుకోబడ్డాడు ఆ [illegible]ంకం ఎంతో అద్వితీయమైనది అటువంటి పనితనం మరెక్కడా కనుపించదు అందుచేత అతని సహోద్యోగులు ఈర్ష్యచెంది అతని పనితనాన్ని విమర్శిస్తూ, అందులోని లోపాలను ఎంచుతూ అల్లరి చేస్తుండగా, అధికారులు కల్పించుకొని ఆ [illegible]ం కూలిపోతుందా దానికి ఆధారంగా రెండు స్థంభాలను కూడా నిర్మించమని ఆ శిల్పికి ఆజ్ఞాపించారు శిల్పితన పరిజ్ఞానాన్ని పనితనపు పటుత్వాన్ని వివరించి చెప్పి ఆ బురుజుకు ఆధార స్థంభాలు అనవసరమని చెప్పి ఎంత వాదించినా అతనికి విరోధు లెక్కువగా వున్నందువల్ల ఆ స్థంభాలు నిర్మించక తప్పలేదు

కాలవాహినిలో 50 సంవత్సరాలు గడిచిపోయాయి బురుజుకు తిరిగి రంగులు వేయవలసిన అవసరం ఏర్పడింది పనివారు పైకెక్కి చూచినప్పుడు ఆ ఆధార స్థంభాలకు బురుజుకు మధ్య రెండంగుళాల ఖాళీస్థలం వుంది. ఆ మాయ స్థంభాలు బురుజుకు ఏమాత్రం ఆధారంగా లేవు కేవలం అలంకార ప్రాయంగా నిలిచి వున్నాయి తన శిల్ప విద్యలో సంపూర్ణంగా విశ్వాసం కలిగిన ఆ శిల్పి అధికారుల సంతృప్తికోసం ఆ స్థంభాలను నిర్మించాడేతప్ప అవి ఏమాత్రం ఆధారంగా లేవు అధికారులు, చూపరులు ఇవి ఆధార స్థంభాలని తలచి మోసపోయారు

దేవుని యెడల ధనవంతులు కాకుండ తన కోసమె తినుచు త్రాగుచు సంతోషించే వారితో క్రీస్తు ఇలాగన్నాడు "వెర్రివాడ! ఈ రాత్రి నీ ప్రాణమును అడుగుచున్నారు నీవు సిద్ధపరచినవి ఎవరివగును" యౌవనుడా నీవు ఈనాడు మరణిస్తే ఆ మరణాన్ని ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉన్నావా!"

ఈ నెల

స్వాతి

నవలానుబంధం

ఎం. వి. వి.
సత్యనారాయణ

ఎదురింటి శ్రీమతి

షోదయం నీరెండ తమాషాగా ప్రకృతిమీద పడుతోంది. చెట్లూ, టెలిఫోన్ స్తంభాలూ, నీటి చెలమలూ, పొలాలకు బయలుదేరిన రైతాంగమూ అతివేగంగా దాటి పోతున్నారు.

నీరెండలో నీడలు పొడవుగా సాగి పుట్టలమీదా, నీళ్ళలోనూ పడుతున్నాయి. బంగారపురంగు నీరెండ శత్రువులాగా కాకుండా ఆత్మీయత ప్రదర్శించే మిత్రుడిలాగా కిటికీలోంచి చొచ్చుకువచ్చి యినుపకమ్మీలకు అంటుకుంది.

ఇనుప కమ్మీమీద ఎప్పుడో పడిన మంచుబిందువు సూర్యకిరణంపడి వజ్రమే అయింది.

ధనుంజయ వజ్రానికి దగ్గరగా కళ్ళుంచి దాని తళతళలు సొంతం చేసుకోవాలనుకుంటున్నాడు.

గాలి ఆహ్లాదంగా కిటికీలోంచి దూసుకువస్తోంది. అతడి తలవెంట్రుకలలోంచి చొచ్చుకుంటూ వెళ్ళి వాసననూనె పరిమళాన్ని కంపార్ట్‌మెంట్‌లో పంచుతోంది.

ప్రకృతిలోని సత్త చైతన్యంలాగా, వూహలలో కేంద్రబిందువులాగా అంతసేపూ పరవశించి పోయిన ధనుంజయ తలతిప్పి కంపార్టుమెంట్‌లోకి చూశాడు.

ఇంకా కొంతమంది రాత్రి బడలిక తీరక ఆవులిస్తున్నారు. పిల్లలు విజయవాడ స్టేషనులో కొనుక్కున్న తినుబండారాల అంతం చూస్తున్నారు.

“కొన్నయినా వుంచుకోండిరా! రాజమండ్రివరకూ బండి ఎక్కడా ఆగదు!” అంటోంది వాళ్ళ తల్లి.

పిల్లలు ఆమెను పట్టించుకోవడం మానేశారు.

సమోసా తింటోన్న పిల్లవాడిమీద చూపు నిలిపాడు ధనుంజయ. వాడు తింటూంటే బఠాణీకూర ప్రక్కకు జారిపోతోంది. చేతులతో దాన్ని పడిపోకుండా చూసుకుంటూనే మొహాన్నికూడా అటుప్రక్కకు వంచాడు. వాడి పెదిమలు ఆత్రంగా తెరచుకున్నాయి. తినడంలోనే పరవశించిపోయివున్నాడువాడు.

పిల్లల తండ్రి పెద్ద ధనవంతుడుకాడు. మధ్యతరగతికి ఇంకా దిగువన వున్నాడు. పాంటూ చొక్కా మాసిపోయివున్నాయి మూడురోజులయి మాసినగడ్డంతో తెల్లవెంట్రుకలే ఎక్కువగా వున్నాయి'

తల్లి సాదా కాటన్ చీరకట్టింది బీదరికం ఆమె మొహంలో దాక్కొనిపోయింది. ప్రయాణం చేస్తున్నందువల్లకాబోలు కాస్త నాజూకుగా తయారయ్యే ప్రయత్నం చేసింది. మెడలోని పసుపు నూలుతాడు ఆమె ప్రయత్నాన్ని నీరుగార్చుతోంది.

ధనుంజయ ఆమె కళ్ళలోకి చూశాడు.

పిల్లలు ఆవురావురు మని తింటూంటే ఆమె తృప్తిగా చూస్తోంది. తను సంతోషపడటమేగాకుండా తన భర్తకూడా ఆ సంతోషంలో పాలుపంచుకోవాలన్నట్టు అతడివైపు తిరిగింది.

ప్రక్కవాళ్ళ పేపరడిగి పుచ్చుకుని అతడివేవీ పట్టించుకోకుండా పేపర్లో మునిగిపోయాడు.

ధనుంజయకు దృశ్యం మసకబారింది. తెల్లగుడ్డుమీద యీ చివరనుంచి ఆ చివరవరకూ నీటిపొర అల్లుకుపోయింది.

కష్టం సుఖం తెలియని వయసది! తండ్రిప్రేమా, రక్షణా, తల్లి మమతా, లాలనా సంపూర్ణంగా అందే ప్రాయం అది!

తన కడే కరువయింది. తనకు తల్లీ తండ్రీ అన్నీ మామయ్యే అయ్యాడు. అంతలో తక్కెట్లో అత్తయ్య కూర్చుంది. మామయ్య తనపట్ల చూపించే ఆదరణకూ ఆప్యాయతకూ అంత తూకంలోనూ ఈర్ష్యాద్వేషాలు పంచిపెట్టింది.

తీరా తన డాక్టర్ చదువు ముగిసేటప్పటికి ఆమెలో స్వార్థం పెరిగింది. తన కూతురుకు తగ్గవరుడు ధనుంజయలో స్పష్టంగా కనిపించి వూరించాడు.

ఆమెలో ఒకేసారి ప్రేమాభిమానాలు పుట్టుకొచ్చాయి.

అవే ధనుంజయకు అసహ్యంగా తోచాయి.

శాంతి చిన్నప్పటినుండీ తన గుండెలమీద పెరిగిన పిల్ల!

అత్తయ్య పనిలోవుంటే శాంతి నోటికి తాను పాలసీసా అందించేవాడు. దానికి స్నానం చేయించేవాడు. శాంతిని ఎత్తుకున్నప్పుడు ఎన్నోసార్లు అతడి బట్టలు పాడుచేసింది. అదికూడా ధనుంజయ తప్పిదంలాగానే కనిపించేది అత్తయ్యకు.

"కింద గుడ్డ వేసుకుని తలగడ వేయలేకపోయావా?" అనేది అత్తయ్య.

"శాంతి!" అతడి పెదిమలు వుచ్చరించాయి.

శాంతి సహకారం లేకపోతే తను యింట్లోంచి బయట పడేవాడేకాదు.

"బావా! అమ్మ నిన్ను ప్రేమించ మంటోంది!" అంది శాంతి.

"వూఁ! ప్రేమించు!" అన్నాడు ధనుంజయ.

ఆమె అతడి గుండెలమీద సున్నితంగా గుప్పెళ్ళతోకొట్టింది. "వూఁ" అంటూ గారంపోయింది.

"ఏం?" అన్నాడు ధనుంజయ.

"నాకు నీలో నాన్నగారు కనబడతారు బావా!"

ధనుంజయ కదిలిపోయాడు. అంతవరకూ పెదిమల చాటున దాచుకున్న అతడి నవ్వు కాస్తా వాత్సల్యపూరితమైన భంగిమగా మారిపోయింది. అతడి కళ్ళు ప్రేమతో చూశాయి.

"శా...ం...తీ !"

ఆమె బుగ్గలు అరచేతితో నిమిరాడు ధనుంజయ. నున్నని మెత్తటి కన్నెపిల్ల చెక్కిళ్ళు అతని బలమైన అరచేతుల మధ్య గులాబీల్లాగా యిరుక్కున్నాయి. గదిలోకి వస్తున్న వెలుగు కిరణాలు ఆమె కళ్ళలో విరిగి తళతళలాడాయి. ఆర్ద్రతతో వొణుకుతోన్న ఆమె ఎర్రటి పెదిమలు ఆదరణకోసం అన్నట్టు మూగపోయి అతడి అరచేతులను ముద్దుపెట్టుకోబోయాయి.

"బావా!..." పిలుపు ఆమె గొంతులోనే ఆగిపోయింది.

ధనుంజయ అలా ఎంతసేపు వుండిపోయాడో అతడికే తెలియదు.

ఆ రాత్రే అత్తయ్య యింట్లో దుమారం లేపింది శాంతిని పెళ్ళిచేసుకుని సుఖపెడదామనే భావింతకాలమూ అతడి రక్షణ భారం చూశాడుంది. ఓడదాటాక బోడి మల్లయ్య అనుపట్టింది. శాంతిని పెళ్ళిచేసుకోవడానికి ఏవో కుంటిసాకులు చెప్పి సున్నిత ప్రయోజనికి పెల్పిదం పడ్డంది.

[illegible] మామయ్య యింట్లో వుండివుండే పరిస్థితి మరీ అంత [illegible] [illegible]. కొంతకాలంపోయినా కొంత అయినా మామయ్య అడుకునే [illegible] పెళ్ళి [illegible]. కర్తవ్యం కర్తవ్యంకోసమే కాని [illegible] మామయ్య.

[illegible] అత్తయ్యకు ఎలా తెలిసిపోయిందో ప్పుని ఎవరో [illegible] [illegible] మేనల్లుడిమీ మనసుని ఇచ్చి పుచ్చుకున్నారని తెలిసిపోయింది. పల్లెని [illegible] కుటుంబంలో పుట్టి పుస్తుతమైన కలలుకనే ఆడపిల్ల! ధనుంజయకు [illegible] మనసుమాత్రం ఇచ్చేసిన ముగ్ధ. ఆమె విషయం శాంతికి తెలుసు.

శాంతి మనసారా బావను ఆమెతో సుఖపడమని కోరుకుంటుకూడా. మేనల్లుడి మీద [illegible] అత్తయ్య సూశుకోలేదు. ధనుంజయగదిలోకి శాంతిని నెట్టి తలుపు

చూసింది.

ధనంజయకు తన మేనత్త ఎంత పున్యమూర్తో అర్థమైపోయింది. [illegible] సమస్యలలోనూ రెండు యువహృదయాలు జంటకట్టినట్టు సౌఖ్యం రూపొందించుకున్న యవ్వనం తొలివ్యూహాలతో, వెయ్యిరకాల మధురమైన స్మృతిలాగా మిగిలిపో వలసిన మొదటిరాత్రిని మేనత్త ఇంతత్వరగా దగ్గరకు తీసుకు వచ్చేసింది.

కాంతి అతని గుండెలమీద వాలిపోయింది.

ధనంజయకు మతిపోలేదు. ఏం చేయాలో అతను అప్పుడికే ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చేశాడు. ఆ నిర్ణయం కాంతికి చెప్పి ఆమెనుండి ప్రోత్సాహం అందుకోవాలి.

"కాంతీ! నేను ఇక్కడ వుద్యోగంతోపాటు నీకు కాంతి వుంచను!" అన్నాడు.

"బావా! నువ్వు డాక్టర్‌వి పైపెచ్చు మగాడివి! మా అమ్మను ఎదిరించు. పట్నంలోనే పెళ్ళాడుతానని చెప్పు!" అంది కాంతి!

ధనంజయ నిట్టూర్చాడు.

"నామీద కృతజ్ఞత చూపించుకోవలసిన బరువు బాధ్యతలున్నాయి కాంతీ! ఇప్పుడు ఈ దశలో అత్తయ్యమీద తిరగబడలేను. ఆ తిరగబడేది ఏనాడో తిరగబడివుంటే ఆ తిరుగుబాటులో అర్థమూ అందులో న్యాయమూ కనిపించేది! ఇప్పుడు ఆ రెండు లక్షణాలూ కృతఘ్నత అనే అనిపించుకుంటాయి. ఏమైనప్పటికీ చిన్నప్పుడే తల్లిని కోల్పోయిన నాకు అత్తయ్యే తల్లి! తండ్రిలేని నాకు మామయ్యే తండ్రి!"

కాంతి అతనివైపు జాలిగా చూసింది.

"నాకోసం ఇల్లు వదలిపెట్టి వెళ్తావా బావా" అంది.

ధనంజయ మాట్లాడలేదు. పురుషత్వం [illegible] స్వయం నిర్ణయశక్తిని [illegible] శరీరంలో నింపుకొంటున్నాడు. భవిష్యత్తును [illegible] మెదడులో ఎన్నోరకాల [illegible] చేస్తున్నాడు,

ఆమెను అతి సున్నితంగా తన గుండెలమీదనుంచి తప్పించాడు.

"కాంతీ! నిద్రొస్తోందా?" అన్నాడు.

బావ గుండెల్లో [illegible]

[illegible] పెరిగింది. అయితే [illegible]

[illegible] చేసింది. బావ [illegible]

ధనంజయ ఆమె చేతిని [illegible] చేతులలో [illegible] లో పుష్పమాలికల్లాంటి ఆభరణాలు [illegible] ఒక అందమైన అదనపు యవ్వన సింగారాలమీద [illegible] గాజులు [illegible] చేతిలో [illegible] ఉండిపోయింది.

తలుపువైపు వేగంగా అడుగులు వేసి [illegible] తన్నాడు. కాలికింద [illegible] శక్తి కిరణాలకంటే అతనిలో పెనవేసుకున్న ఆత్మవిశ్వాసం ఉప్పొంగుతున్న తలుపులు [illegible] వదవద లాడించింది.

"అదేమిటి? తలుపులను పగుల గొట్టేస్తావా?" అరచింది మేనత్త.

ధనంజయ మాట్లాడలేదు. ఫెడీఫెడీ తలుపులను తన్నాడు. మరల తన్నబో తుంటే తలుపులు తెరచుకొన్నాయి.

మేనత్త చూపులకే కాల్చే శక్తివుంటే ఎత్తిన కాలుతో వున్న ధనుంజయ అలాగే జ్వాల అయిపోయేవాడు.

"నీకు బుద్ధుందా?" ఏమిటి నువు చేసేది? ఏ యిల్లయితే నీకుయింత నీడ యిచ్చి నీకెంత విద్యాబుద్ధులిచ్చిందో ఆ యింటినే కూలగొడదామని చూస్తున్నావా? ఇంత నమ్మక ద్రోహమా? డాక్టర్ విద్య చదివావు. నీ చదువు ఏమయింది?" అంటూ అత్తయ్య లోపలకు చూసింది. కూతురు బేలగా కూర్చునివుంది తల్లిని ఆమె చూస్తుంటే—ఆమె చూపు అచ్చంగా రక్తం రుచి మరగిన పులిచూపులాగావుంది అంటే నువ్వు ఇంకా ఈ బుడతడిని బుట్టలో వేసుకోలేదా అన్న ఎకసక్కెంవుందనీ శాంతికి అర్థమవుతోంది.

ధనుంజయ మాట్లాడలేదు.

ఎందుకు మాట్లాడాలి.

మామయ్య తన చిన్నప్పుడే తనతో అన్నాడు.

"నీకు తల్లీ తండ్రీ లేరంటే ఈ లోకంలో బతకడానికి నీకు వేరే ఆధారం లేనట్టుమాట అలాగే నీకు అన్యాయం జరిగినా తిరగబడే శక్తివుండదు. ఎంత వరకూ? నీ సొంత రెక్కల్ని నువు తగిలించుకునే వరకూ. అందుకే నువు నా యింట్లో వున్నంతకాలమూ తిరగబడకూడదు. నువు చదువుకో! అంతకంటె ఎక్కువగా సహనం నేర్చుకో!"

ఈ మాటలు అతడి భవిష్యత్తు గురించి అన్నదెలా వుంచినా అత్తయ్యను దృష్టిలో పెట్టుకునే అయుండాలి!

అందుకే ధనుంజయ మాట్లాడలేదు.

శీలం కోల్పోయిన ఆడపిల్ల తల్లికెదురాడలేక మౌనంగా యింట్లోంచివెళ్ళిపోతూ యింటికంటిన మచ్చను తన వెంట తీసుకుపోయినట్టు అతడు తన పెట్టెను సర్టిఫికేట్లు ఇవతలికి తీశాడు.

అత్తయ్య అతడి కడుపులో చెలరేగుతున్న దురూహను పసిగట్టినట్టుంది. చటుక్కున మీదపడి సర్టిఫికేట్లను లాక్కుంది. అతడిని విసురుగా నెట్టింది.

ధనుంజయ స్థాణువైపోయాడు. చిన్నతనంలో అత్తయ్య తనను కొట్టింది. రాచిరంపాన పెట్టింది.

ఈ రోజున ధనుంజయ చిన్నపిల్లాడు కాదు. ముక్కునకారే చీమిడిని నిక్కరుకు రాసుకునే అమాయకుడూ కాదు.

మెడికల్ ఎంట్రెన్స్‌పాసయి క్రమబద్ధంగా వైద్యపరీక్షలో ఉత్తీర్ణుడయిన మొదటి తరగతి యువవైద్యుడు రేపో మాపో ప్రయివేట్‌గా క్లినిక్ తెరవడమో

ప్రభుత్వోద్యోగం చేయడమో నిర్ణయించుకోవలసిన వృత్తినిపుణుడు.

"ఎక్కడికి పోతావు? ఈ సర్టిఫికేట్లతోనే రెక్కలొచ్చేసినట్టు భ్రమపడక! నీకు ఉద్యోగం రావాలంటే నీ మామయ్య లంచం కట్టాలి! ఏ కారు షెడ్లోనో బోర్డు కట్టాలన్నా పెట్టుబడి పెట్టాలి! కాబట్టి...నోరుమూసుకుని పడివుండు!" అంది.

ధనుంజయ నరాలలో వేడిరక్తం ఒక ప్రక్కా, మంచుముక్కలొక ప్రక్కా ప్రయాణించి అతివేగంగా ఢీకొట్టుకుంటున్నాయి.

అత్తయ్య చేతిలో చదువును ధృవపరిచే పత్రాలన్నీ ఉండ చుట్టుకుపోయివున్నాయి. ఏనాటివో కాగితాలవి! నేపథ్యం కోల్పోయి పరపర విరిగే కాగితాలు.

ధనుంజయలో వేడిరక్తం పురకలువేసింది తలతిప్పి ఒక్కసారి- అదీ చివరిసారే అనుకుంటున్నాడు-శాంతిని చూశాడు.

ఆ ముగ్ధ మనసులో ఎన్ని కోరికలున్నాయో-ఏం సంఘర్షణలున్నాయో అన్నీ తనకు తెలుసు! తండ్రిలాగా తాను ఆమె బాధ్యతలు స్వీకరించగలడా?

ప్రస్తుతానికి తాను తప్పుకోవాలి!

తనకోసుపాధి ఎంచుకోవాలి!

దగ్గరకు వెళ్ళి శాంతి తల నిమిరాడు.

శాంతిలో స్పందనలేదు. మనసు స్పందించే తడిసిన ఆ క్షణాలు భౌతిక శరీరంమీద కనిపించవు.

రెండు హృదయాలకు మాత్రమే అర్థమయ్యే మూగ క్షణాలివి!

అంతే!

అత్తయ్య గర్జించి దూకబోయే మృగంలాగా ఇంకా అలాగే చూస్తుండగా ధనుంజయ నిటారుగా అయి వేగమైన కదలికలతో ఈ ప్రపంచాన్నే జయించాలన్న దూకుడులో బయటకు నడిచాడు.

"ఎక్కడికి. ఎక్కడికిపోతావ్! యిదిగో ఈ సర్టిఫికేట్లన్నీ చింపి బాయిలర్లో వేస్తాను. నా సంగతి నీకింకా తెలియదు."

ధనుంజయ పట్టించుకోలేదు.

గుండెల నిండా ఆత్మ విశ్వాసం పూరించుకున్నాడు.

కండరాల్లో, చైతన్యం, నరాల్లో నిబ్బరం హత్తుకుంటూ రోడ్డుమీద నడుస్తున్నాడు.

అతడి చిన్న ప్రయత్నానికి కలలుకనే కన్నెపిల్ల ఆశీస్సులున్నాయి.

ఆ విషయమే అతడి ప్రోత్సాహానికి ఊపిరి.

"శాంతీ!" పాంటుజేబు తడిమాడు. డాలర్ ఆపిల్ల గుండెలాగా తగిలింది. ఆఠీన్ డాలర్! ఎర్రటి డాలర్! దాన్ని పాములాగా చుట్టుకున్న ఒంటిపేట గొలుసు!

రాత్రి పన్నెండవుతూండగా ఆరోడ్డులో ఆగాడు. ఖరీదయిన వీధులు. ఆ వీధిలో అన్నీ ఖరీదయిన వాహనాలే తిరుగుతాయి. అన్నియిళ్ళకూ గూర్ఖాలు కాప గా

వుంది. ఆయిళ్ళ విలువను మరింత పెంచుతున్నారు.

తర్వాత వీధి చివరకు నడిచి ఎడమవైపుతిరిగాడు.

ఆ వీధిలో ఎప్పుడో కట్టినట్టు వందగజాల ఆవరణలో వుంది పెంకుటిల్లు. ముందువరండాలో మడత మంచం మీద ముసలాయన పడుకున్నాడు. వీధిదీపం వెలుతురు ఆయన మీద పడుతోంది

ఎక్కడో అల్సేషియన్ మొరుగుతోంది.

పెంకుటింట్లో దీపం వెలుగుతోంది.

ధనుంజయ తటపటాయిస్తూ యింటివెనక్కి సందులోకి నడిచాడు. అతడి గుండె గుబగుబలాడుతోంది. పద్మిని మధ్యగదిలో నిద్రపోతోంది. ఆమెనెలా లేపడం?

మడత మంచం కిర్రుమంది.

ఇంట్లో కదలికలేదు.

అతడు మౌనంగా చూస్తున్నాడు.

ఎంత సేపు అలాచూడటం?

మడత మంచం మరల కిర్రుమంది. ధనుంజయ యీసారి ఆగలేదు. ఈసమయంలో యిక్కడికి రాకూడదు. తాను తప్పు పనిచేశాడు. ఆవేశంలో ఏంచేస్తోంది సంకచిపోయాడు

జీవితగమ్యం ముందు!

ప్రణయమూ పలకరింపూ తర్వాత!

ఏమిలేకుండా రోడ్డుమీద పడినవాడిని ఏ శైలాకూడా ప్రేమించదు. పద్మినిని తాను పోషించగలడా? రెక్కలేవి? అత్తయ్య వాటిని గుప్పెట్లో యిరికించుకుంది కదా?

ధనుంజయ రోడ్డు మీదకి రాబోయాడు

ముసలాయన దగ్గుతున్నాడు.

దగ్గు మధ్యలో, 'ఎవరది?' అని అరచాడు. అరపులో భీతి వుంది. తెగింపు వుంది. అన్నింటినీ మించి అధికారం వుంది.

ధనుంజయ మాట్లాడకుండా రోడ్డుమీద నిలబడ్డాడు.

చేత వెన్నెట్లో ఆకారాన్ని గుర్తు పట్టాలని ప్రయత్నించి విఫలమయాడు ముసలాయన

పద్మిని [illegible] అటు తిరిగి తల్లిని కావలించుకుంది. పెంకుటింట్లో దీపం యింకా వెలుగుతూనే వుంది.

తెల్లవారే వరకూ కృష్ణానది ఒడ్డున కూర్చున్నాడు ధనుంజయ.

తెల్లవారుతూనే స్వామీజీ ఆశ్రమానికి వెళ్ళాడు.

స్వామీజీ అతనిని చూచి మందహాసం చేశారు. ఆశ్రమంలో శిష్యులంతా ఎవరి పనులమీద వాళ్ళున్నారు.

"[illegible] వచ్చుకున్నావా?" అన్నాడు స్వామీజీ.

ధనుంజయ తలవూపాడు

ఆరోజే ఆశ్రమం నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో ఒక వైద్యుడిగా చేరిపోయాడు ధనుంజయ.

అతడిలోని వైద్యుడు అక్కడ ఎంతోకాలం నిలవలేకపోయాడు

ఒక ఆడ పేషెంటును స్వామీజీ బలాత్కరించాడు

ఆరోగి ధనుంజయ దగ్గర వైద్యం చేయించుకుంటోంది

"చూసి చూడనట్టు పోనివ్వు! ఇక్కడ యిలాంటివి సర్వసాధారణం అసలు అందుకోసమే యీ శిబిరం తెరచారు కావాలంటే నువ్వూ చూసుకో ఎవరూ కాదనరు" అన్నాడో ముసలి డాక్టర్

ధనుంజయ స్వామీజీని నిలదీశాడు

స్వామీజీ చిరునవ్వు నవ్వి, కాగితం తీసి చూపించాడు.

ధనుంజయే తనను బలాత్కరించాడని ఆ రోగి రాసి యిచ్చిన కాగితం!

ధనుంజయకు మొదటిసారి తెలిసివచ్చింది

భారతస్త్రీ అబల!

తనను బలత్కరించింది ఎవరో కూడా చెప్పుకోలేని అబల! పాప ఫలితం తానే మోస్తూ కుంగిపోయే అబల!

బలాత్కారం సంగతి పైకిపొక్కకుండా చేయమని లొంగిపోయివుంటుంది

ఎర్రటి కాలర్ గొలుసుతో ధనుంజయ మళ్ళీ రోడ్డున పడ్డాడు

ప్రకాష్ కలిశాడు దారిలో

ధనుంజయతో కలిసి చదివాడు ప్రకాష్ మర్నాడే క్లినిక్ తెరుస్తున్నాడు ధనుంజయను వదల్లేదు అతడు

క్లినిక్ ప్రారంభోత్సవంలో పెద్దలు పరిచయమయారు.

ధనుంజయ వులిక్కిపడ్డాడు

ఆలోచన తెగిపోయాయి

కంపార్ట్‌మెంట్‌లో చిన్న పిల్లలు కొట్టుకుంటున్నారు

తండ్రి కలగచేసుకొని వాళ్ళను దగ్గరకు తీసుకున్నాడు

రైలు రాజమండ్రి వస్తోందని సూచనగా వంతెనమీద పరుగెత్తుతోంది నదిమీద నుంచి గాలి చల్లగా వీస్తోంది పిల్లలతల్లి ధనుంజయ వైపు వదలి వచ్చింది మొహమాటం జయించి కిటికీలోంచి నదివైపు చూస్తోంది.

పిల్లలు కూడా ఎగబడి ధనుంజయను కాళ్ళతొక్కి మరీ చూస్తున్నారు

నీటిలోంచి లాంచీ కదులుతోంది

ధనుంజయ జరిగి కిటికీ దగ్గర వాళ్ళకు చోటిచ్చాడు

కళ్ళు మూసుకొని ఆలోచనలో పడ్డాడు

ఎర్రటి కాలర్ గొలుసు తనచేతిలో ఇరుక్కుపోయింది బట్టలూ కొంటున్నాడు ప్రకాష్ సూట్‌కేసు యిచ్చాడు

"వెళ్ళిరారా! నీ ప్రయత్నం నెరవేరాలని కోరుకుంటున్నాను ఏనాడూ భయ
పడకు. అంతగా భయం పుట్టిన రోజున యీ ప్రకాష్ గాడొకడున్నాడని గుర్తుంచుకో
అన్నాడు ప్రకాష్.

ఇంత బతుకూబతికి యింటివెనక చచ్చినట్లు యిప్పుడు శిఫారసు వుత్తరంతో
తాను గమ్యం వెతుక్కుంటున్నాడు.

శాంతిని అత్తయ్య తిడుతోంది.

మామయ్య నచ్చేసేవుంటే ఆమెకు ఫర్వాలేదు.

పద్మని ఏంచేస్తోంది?

ఆమె తండ్రి తనను గుర్తుపట్టాడా?

గుర్తు పట్టేవుంటాడు. లేకపోతే దొంగగా భావించి అరచేవాడే కదా! పద్మని
కిష్టం' పద్మని తల్లి ఇష్టం! ముసలాయనకు యిష్టం లేదు.

బండి రాజమండ్రిని వదలిపెట్టింది.

కాస్తపప్పు కొని తిన్నాడు ధనుంజయ పిల్లలకు కొన్ని యిచ్చాడు

♦ ♦ ♦ ♦

కారు యింటిముందాపాడు ధనుంజయ. కారు దిగి గేటు తెరచి కారును పోర్టికోలకు
నడిపాడు. పోర్టికోలో ఆపి ఇగ్నిషన్ కీ జేబులో వేసుకున్నాడు. తాళం తెరచి
యింటోకి నడిచాడు.

షూవిప్పుతూ కిటికీలోంచి ఎదురింటివైపు చూశాడు. నడుమట్టంగా కట్టిన ఆకు
పచ్చరంగుడాబా. డాబాచుట్టూ అందమైన పూలతోట. గేటువరకూ వెడల్పయిన
సిమెంట్ చప్టా. డాబాపైనుండి సన్నజాజి తీగల్లుసుని పోర్టికోమీద పడుతున్నాయి.

సిమెంట్ చప్టాకి అటూయిటూ పూల కుండీలున్నాయి.

పసుపుపచ్చటి చేమంతి పూలూ, ఎర్రటి కనకాంబరాలూ కుండీల్లో సగర్వం
గా నిలబడ్డాయి.

కిటికీలోంచి చూస్తూనే బట్టలు మార్చుకున్నాడు.

ఇంట్లో ఏకాంతం రాజ్యంచేస్తోంది. కేవలం అతడి కదలికలే ఏకాంతాన్ని
భంగం చేస్తున్నాయి.

గ్యాస్ స్టౌ ముట్టించి టీ కాచుకున్నాడు టీకప్పు అందుకుని తిరిగి హాలులోకి
వచ్చాడు. ఎదురింటివైపు చూస్తూ టీ చప్పరించాడు.

ఎదురింటి తలుపు తెరుచుకుంది.

ధనుంజయ టీ చప్పరించడం కూడా మర్చిపోయాడు.

గుమ్మంలోంచి ఎవరు బయటకు వస్తారు? ఇంటావిడేనా? ఆవిడ పేరేమిటో?

నిన్న పొద్దున కనిపించింది. అప్పుడే తాను యింటర్వ్యూకి బయలుదేరుతు
న్నాడు. ఆమె యివతలకి వచ్చింది. అదే మొదటిసారి ఆమెను చూడటం.

ఆమె మొహంలో అనిర్వచనీయమైన కళవుంది తెలుగింటి ఆడపడుచు
తనం పొందా మిళాయించి వున్నకళ అది

నల్లటి కనుబొమ్మలు వాటి క్రింది అందమైన నల్లటికళ్ళూ, తీర్చిదిద్దిన నుదురూ, నుదటిమధ్య గుండ్రటి చింత పిక్కరంగు బొట్టూ, రెండుకనుబొమ్మలు మధ్యనుండి సన్నగా ప్రారంభమై భాగసైన ఎత్తులేనా నాసికా, వచ్చటిమిన్నటి చెక్కిళ్ళూ విల్లులాగా వంగిన పైపెదవీ, దానికి అనుగుణమైన కింది పెదవీ బొట్టురంగుతో పోటీపడుతున్నాయి

శంఖంలాంటి మెడ నిగుతైన జాకట్టు మీద నిలబడివుంది. సంపెంగ పువ్వు ఛాయ నేతచీర కట్టిందామె తెల్లటి జాకెట్టు వేసింది. హుందాగా అడుగులు వేస్తూ గేటు దరకూ వచ్చింది కూరగాయల మనిషి వద్ద కూరలు పుచ్చుకుంది.

ఆమెను చూస్తూ ధనుంజయి ఇంటర్వ్యూకి వెళ్ళబోయేదికూడా మరచిపోయి అపట్టునే నిలబడి పోయాడు

కళ్ళెత్తేసాలు కనకాభిషేకాలు!

... తో మాట్లాడేటప్పుడు పలువరుస తళుక్కుమంది. తలంటుకుని జాదుముగా వాయలలుకున్నదేమో ఆమె మొహం నల్లటిమబ్బు గర్భంలో యిరుక్కుపోయి పూర్తిగా కనిపిస్తోన్న పున్నమిచందమామలాగా వుంది.

"మిస్టర్ ధనుంజయీ! ముందు మీరా యింట్లోవుండండి! ఇంటర్వ్యూలో మీ విషయం నిర్ధారణ అవుతుంది మాకు మీలాంటిచదువుకున్న యువకుడు కావాలి కూడా" అన్నాడు కంపెనీ యజమాని

భీష్మనారాయణ అనిపేరుకు తగ్గట్టే వున్నాడాయన.

ఆమెను చూచి బయల్దేర బట్టే తన యింటర్వ్యూ విజయవంతమయింది. తనకో కారు కూడా అమరింది జిల్లానుంచి వచ్చే సేల్స్ ప్రమోటర్లూ, రిప్రెజెంటేటివ్‌లూ, అతడి ఆదేశం మేరకు నడుచుకుంటారు కంపెనీ వుత్పత్తులు నానాటికీ బాగా అమ్ముడుపోయి అధికలాభాలు ఆర్జించాలి అదీ ధనుంజయ నుండి కంపెనీ వాంఛించింది

ధనుంజయ టీ కప్పు అలాగేవుంచి చూస్తున్నాడు

ఎదురింటి గుమ్మంలోంచి బయటపడిన ఆకారం చూచి నవ్వొచ్చింది ధనుంజయకు.

చిట్టి చిట్టి అడుగులతో ఆకారం ముందుకొచ్చింది గేటుమీదకు లేత పాదాలాన్చి ఎక్కి గడియ తీసింది గేటుదాటి యివతలికి వచ్చి అటూయిటూ చూస్తోంది.

ధనుంజయ టీకప్పు బల్లమీద వుంచి లేచాడు పోర్టికోలోకి వచ్చి నిలబడ్డాడు. తెరచివుంచిన గేటులోపల నుండి కారు కనిపిస్తోంది పాపకు.

ధనుంజయ చెయ్యిచాపి హారన్ మ్రోగించాడు

పాప ఆసక్తిగా చూచింది చకచక అడుగులు వేస్తూ ధనుంజయ యింటిగేటు దాటింది కారు వద్దకు వచ్చి తాకుతూ నిలబడింది

కరుగుతూన్న బంగారు ద్రవంలోంచి ముంచి తీసినట్టుంది పాపవొళ్ళు. తల్లి శరీరంలోంచి అచ్చమైన మినియేచర్‌ని యివతలికి తీసినట్లుగా బొద్దుగావుంది పాప.

పెదవులు ఎర్రటి గులాబీ రేకుల్లాగా విరిచాయి
"అంకుల్! కాలు ఎవరిది?"
ధనుంజయ మృదువుగా ఆమె వైపు కదిలాడు
"నీకు కావాలా? అన్నాడు.
పాప మొహంలో ఆనందం తాండవించింది కళ్ళు మిలమిలలాడాయి
"మానాన్నాలు కొంటాలు" అంది.
ధనుంజయకు ముసిపెం అణుచుకోవాలన్నా అణగలేదు పాపను ఎత్తుకున్న చెక్కిలిమీద మృదువుగా ముద్దుపెట్టుకున్నాడు.
"మీనాన్నారేం చేస్తారు? అన్నాడు
పాప ఒక్కక్షణం నిర్ఘాంతపోయి, అంతలోనే తేరుకుని కేరింతలు కొట్టింది.
"మీకూ మాటల్లావా?" అంది.
"వుహూ! లావు !
"ఏం?యింత పెద్దోలు!"
"అమ్మ చెప్పింది. పెద్దోలయితే మాటలెంచక్కా వొత్తయ్యి!"
ధనుంజయకు ఆధారం దొరికింది. పాప తల్లిపేరు తెలుసుకోవడానికి ఆస్కారం దొరికింది.
"నీ పేరేమిటి?" అన్నాడు.
"వూ! ముందు మీ పేలు చెప్పండి!"
"ధనుంజయ!"
"దనుజ్జ... అదేంపేలు..."
"దనుజ్జ కాదూ...ధనుంజయ"
"మానాన్నాలిపేలు...గోపాలకుత్తన!
ధనుంజయ తెరలుగా వచ్చేనవ్వును పెదిమలనాటున నొక్కిపట్టుకున్నాడు
"నీపేలు..." అన్నాడు
"తుతమా..."
"తుతమా...చీ......"
"తుతమా కాదు... సుతమ.... వుహో...సుసమ"
"అలా అయితే మంచి పేలే?
"మా అమ్మ పేలు యింకా మంచిపేలు!"
"నీ పేలు కంటేనా?"
"వూ! మా అమ్మ అంటే నాకు ..వూ...బోలెడిట్టం!"
వూ! నాకూ యిట్టమే!"
సుషమ అనుమానంగా చూచింది.
ధనుంజయ కంగారుపడ్డాడు. తనకాయిలాగ ఎత్తుకున్నోయే శత్రువును చూచి

నిష్టి చూస్తోంది సుషమ

అవ్వే...యిష్టమంటే...గొణిగాడు ధనుంజయ

"యిష్టమయితే పేరు చెప్పండి...చూద్దాం!"

"పేరా! నాకెలా తెలుస్తుంది?"

"యిష్టమన్నాలు మరి!"

"అదా! మీకిష్టమని నాకూ యిష్టమన్నాను!"

పాప ఒప్పుకున్నట్టు తలూపి, "అమ్మ పేరు పియంవద!" అంది

ధనుంజయ కళ్ళు మెరిశాయి. పాపను మరోసారి ముద్దుపెట్టుకుని, "చాలా మంచిపేరు! నాకెంతిష్టమో ఆపేరంటే!" అన్నాడు

"అలా మాటలాడితే నత్తొస్తుంది!"

"ఎవర్లన్నాలు?" చిరుకోపం ప్రదర్శించాడు ధనుంజయ

సుషమ కిలకిలనవ్వి, "వెళ్లిపోరా!" అంది.

"అప్పుడేనా?"

పాప అమాయకంగా చూసి, "మీకు నత్తి లేదు!" అంది.

ధనుంజయ నాలుక కరచుకుని, "అప్పుడే వెళ్లిపోతావా?" అన్నాడు.

సుషమ కాళ్ళు గింజుకుంది. కిందకు దిగబోయింది. ధనుంజయ కిందకు దింపాడు.

"పాలు తాగాలన్నావు. వొద్దా?"

సుషమ మాట్లాడలేదు. వెనక్కి తిరిగి పరుగెత్తుతూ బుగ్గ తుడుచుకోవడం మర్చిపోలేదు. ఎదురింటి తలుపు మూసుకుంది.

ఏదో అంది అంతలోనే దూరం జరిగినట్టు వెలితి అయిందన్న భావనకు గురయాడు ధనుంజయ.

స్కూటర్ చప్పుడు చేస్తూ రోడ్డుమీద వస్తోంది. ధనుంజయ ప్రహరీ గోడ మీద నుండి చూశాడు.

అతనికి ముప్ఫయి సంవత్సరాలుంటాయి. పొడగ్గా పుష్టిగా వున్నాడు. ముక్కు కురచగావుంది. కళ్ళలో! స్కూటర్ నడపడంలో ఆత్మ విశ్వాసం వ్యక్తమవు తోందనుకున్నాడు ధనుంజయ.

స్కూటర్ ఎదురింటి వాకిట్లో ఆగింది.

o o o o o

తలుపుమీద గబగబ కొట్టిన చప్పుడయింది. ధనుంజయ బద్ధకంగా యిటు తిరిగాడు. కళ్ళరెప్పలు తెరచుకోనని మారాం చేస్తున్నాయి.

దుప్పటి ముసుగుపెడుతూ క్షణాలను సుఖవంతమైన ఘడియలుగా వూహించు కుంటున్నాడు.

పాలమనిషేమో! పాకెట్ తెచ్చి వుంటుంది.

"పైన పూలతొట్టిలో పెట్టి వెళ్ళు!" అరిచాడు ధనుంజయ

తలుపు దబదబలాడి, విరామంలో, "నేను...ఏయ్...తలుపుతియ్యి... తురమని..." అనివినిపించింది

ధనుంజయ లేచి దుప్పటిని జారిపోతున్న లాల్చీ పైజామా సర్దుకుంటూ తలుపు వైపు ఉరికాడు ఒక్క క్షణంలో తలుపు తెరిచాడు.

మంచు బిందువులు రాలిపడి మిలమిలలాడే గులాబి నవ్వులాగా వుంది సుషమ తెల్లటి పాలియెస్టర్ గౌనుమీద ఎర్రటి నడుముపటకా, కుచ్చులుగా కుట్టినా మెడా, గౌను అంచులో కుట్టిన అద్దాలూ, కాళ్ళకు స్లిప్పర్లూ, జుత్తు వెనక్కిదువ్వి కుచ్చుగా కట్టిన పోనీటైల్, తలమీద చుట్టివచ్చిన రిబ్బన్.

సుషమ చేతిలో అరటి ఆకువుంది దొన్నెలాగా మూసివుంది

"గుడ్ మోనింగ్!" అంది సుషమ

ధనుంజయ పాపతల నిమిరి. రా సుషమా! "అన్నాడు వెంటనే నాలుక కరుచుకుని, గుడ్ మార్నింగ్ డియర్!" అన్నాడు.

"నాకు తెలుసు నీవు నాటకం ఆడేవు!" అంది సుషమ

ధనుంజయ నవ్వి సుషమ భుజం పట్టి లోపలికి తీసుకు వెళ్ళాడు. సోఫాలో కూర్చోబెట్టి ఆమె మోకాళ్ళ వద్ద మోకాళ్ళ వేశాడు.

"యింకా మొకం కడుగ లేదా? అసయ్యం!" పెదిమలు దగ్గరకు ముడిచి. పైకొకటి క్రిందకొకటి విరచింది. సుషమ.

"ఆగు, మొహం కడుక్కుని వచ్చేస్తాను!"

"వుహు! బడి కెళ్ళాల!"

"అప్పులే బలా!"

సుషమ చక్రాల్లా కళ్ళు తిప్పి, ఇంకా బట్టలేసుకోవాల! బూట్లు తొడుక్కోవాల నాన్నారు కూటలుమీద తీస్కెల్తారు!' అంది.

"ఒక్క నిమిషం!" చటుక్కున లేచి బాత్ రూంలో ప్రవేశించాడు ధనుంజయ. బ్రష్షుకి పేస్ట్ రాసుకుని నోట్లో పెట్టుకోబోయాడు

"సు...ష...మా!"

నీలి మేఘాల్లోంచి గాలికెరటంల్లోంచి దూసుకు వచ్చింది పిలుపు తియ్యగా, సుస్నిగ్ధమైన ఆధికారం మిళాయించినట్టుగా వుంది ఆ పిలుపు

బాత్ రూంలోంచి తొంగి చూశాడు ధనుంజయ.

సంకేతం అందిన సుశిక్షితుడైన సైనికుడిలాగా లేచి నిలబడింది సుషమ లేస్తూనే రెండు చేతుల్తోనూ అరటి దొన్నెను పదిలంగా పట్టుకుని టీపాయ్ మీద వుంచబోతూ నీళ్ళ గదివైపు చూచింది.

ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి.

"అమ్మ పిలుత్తాంది!" అంది సుషమ.

"వెళ్ళి మళ్ళీ రా!" అన్నాడు ధనుంజయ.

"యింక లానియ్యదు:

"నేనురమ్మన్నానని చెప్పు!"

టీపాయ్ మీద అరటి దొన్నెనువుంచి, గుమ్మంవైపు పరుగెత బోయింది సుషమ

"సుషమా! ఏమిటది?"

"చలిమిడీ కొబ్బరి ముత్తా!"

"ఎక్కడిది?"

"అమ్మ పూత తేతింది. మీకు తెత్తాను!"

ధనుంజయ చేతిలోంచి బ్రష్ జారిపడింది వొంట్లోంచి ఏదోశక్తి కెరటంవుత్పత్తయి విద్యుత్తులాగా వెన్నులోంచి ప్రాకి చిన్నమెదడులో తిష్ఠవేసింది

కళ్ళు చెమర్చాయి.

పెదిమలు వొణికాయి.

సుషమా. హాలూ, సోఫా అస్పష్టమైన ఆకారాలుగా మారాయి

ఎప్పుడో చిన్నప్పుడు మేనత్త గారింటికి కొత్తగా వచ్చినప్పుడు మామయ్య పూజ చేశాడు. అప్పటికి యింట్లో తనొక్కడే పిల్లవాడవ్వటంగా పిల్లయినాసూ మేనత్త తనను దగ్గరకు తీసుకుంది.

తల్లి గుండెలవేశి తనకు అప్పుడే తెలిసింది. మేనత్త తన శిరస్సు గుండెలకు హత్తుకుంటే మామయ్య కొబ్బరి వొలిచి వడపప్పుచలిమిడి కలిపి అత్తయ్య చేతికి అందించాడు.

అత్తయ్య తన బుగ్గలు చిదిమింది.

"వీడు మేనమామ పోలికండీ!" అంది అత్తయ్య. తర్వాత చలిమిడి ముద్ద తుంపి తన నోటి కందించింది. తర్వాత వడపప్పు కొబ్బరి తునకలూ అందించింది. తాను తింటూ వుంటే అప్యాయంగా చూసింది.

మధ్యలోనే మామయ్య తనను అందుకుని బుగ్గలు ముద్దుపెట్టుకున్నాడు. గ్లాసులోకి తీసిన కొబ్బరి నీళ్ళు త్రాగించాడు

ఆ అత్తయ్యకీ, తన చదువు తాలూకా పత్రాలు కర్కశంగా పట్టుకుని నిప్పులురిమిన అత్తయ్యకీ ఎంతతేడా!

మనుషులు పెరిగేకొద్దీ అసూయా ద్వేషాలు అద్దుకుంటారా?

"....సు....ష...మా..." అతడి గొంతు వణికింది.

పసి మనసుకు తెలియదు. తన వయసునాటి పదిలమైన జ్ఞాపకం పొరధనుంజయిలో రేగిందనీ, అప్పటి ఆత్మీయతే చిరమైన, స్థిరమైన అఖండమైన అనుభూతిగా మిగిలి పోతుందని ప్రస్తుతం అతడా అనుభూతి సముద్రంలో కొట్టుమిట్టాడు కుంటున్నాడనీ మూడేళ్ళ పసిమనసు కెలా తెలుస్తుంది?

అందుకే సుషమ వెనక్కి తిరిగి పారిపోయింది.

ధనుంజయ చాల సేపటి వరకూ తేరుకోలేక పోయాడు.

మొహం కడుక్కుని వచ్చేటప్పటికి సుషమ పళ్ళెం పట్టుకుని వచ్చింది. యూనిఫాం ధరించినట్లుం [illegible] ముక్కలు [illegible].

“మా నాన్నాలు పోలిన రేగాయి!” అంది. అంటూనే [illegible] మీదకు చూసి కన్ను పైపడి చేసి చూపింది,

“యింకా తినలేదా!” అంది అంటూనే అరటి పొట్టు విడదీసి. “పూర్తిగ తినండి!” అంది,

“ప్రాహా! తినిపించు!” ముద్దుగా చూశాడు ధనుంజయ.

బుల్లిచేత్తో కొబ్బరిముక్క అందుకుని అతడి నోటికి అందించి, “పూర్తిగా తినడం మానారాదు!” యింత పెట్టాను! అంది.

కొబ్బరిముక్క తింటూనే పండ్లమధ్య ఆమె వేళ్ళు నొక్కి పెట్టాడు.

సుషమ తియ్యగా నవ్వి, “నాన్నాలు కూడా అంతే!” అంది.

బయట స్కూటర్ హారన్ మోగింది.

“నాన్నాలు పిలుస్తున్నాయి!” అంది సుషమ, చటుక్కున మొత్తం అతడి నోట కందిస్తూ.

“నేను రాను మీరు వెంటవస్తే...”

సుషమ అతడి బుగ్గ మీద రెండు ముద్దులు వేసి పారిపోయింది.

ధనుంజయ కొంపెసేవరకి చేయకుండా గబగబా మంచినీళ్ళు తాగాడు. రోడ్డుమీద స్కూటర్ బయలుదేరుతోంది. ధనుంజయ గ్లాసుతోనే పోర్టికోలోకి నడిచాడు.

ధనుంజయ గుండె గొంతులో కొట్టుకుంది.

గేటుదగ్గర ప్రియంవద నిలబడివుంది. బంగారువన్నెరంగు పాలిస్టర్ చీరలో [illegible] అర్ధచంద్రముగా ముడివేసుకుని కుంకుమబొట్టు పెట్టుకుంది. పాపిట్లో కూడా కుంకుమ అద్దుకుంది.

ధనుంజయ చూసేటప్పటికి ఆమె సుషమను కూడా చెప్పేదంగెపుతో వుంది.

ధనుంజయను చూసి గాలిలో ఊగే ఆమెచెయ్యి అలాగే ఆగిపోయింది. అంతలో ఒకతని చూడనట్టుగా తల తిప్పి, పక్క మొహంలోకి చూసింది.

“వెళ్తా!” నవ్వుతూ చెయ్యూపాడు గోపాలకృష్ణ.

ప్రియంవద సిగ్గుతో ముడుచుకొంటూ [illegible] అద్దుకుంది. వెళ్ళి [illegible] సంతోషంగా [illegible]...

“తమ్మా, టా! టా!” అంది సుషమ.

ప్రియంవద నవ్వింది.

స్కూటర్ స్టార్టయింది.

గుర్రం ఎక్కే తీరులో వెనకసీటు మీద ఎడాపెడా కాళ్ళు వేసి హాండిల్ పట్టుకొని వెనక్కి చేతులూపుతోంది సుషమ.

ధనుంజయకు సుషమ అలా కూర్చోవడం నచ్చి తెప్పించింది. స్కూటర్ పిడికెడంత దూరం వెళ్ళి మాయమయిపోయింది. ధనుంజయ నవ్వుతోన్న తలగిన

తానే ప్రియంవద వైపు తిరిగాడు

ప్రియంవద తలదించుకుని వెనక్కి తిరిగింది.

ధనుంజయలో నవ్వు క్రమంగా హరించుకు పోయింది.

ప్రియంవద వెనుక యింటి తలుపు మూసుకుంది.

ధనుంజయ ఇంట్లోకి నడిచాడు. టీపాయ్‌మీద అరటి ఆకుగాలికి కదులుతోంది. అక్కడయింకా సుషమ నిలబడేవున్నట్టూ అరటి అకులోంచి చలిమిడి కొబ్బరిముక్కా ఎంచి తన నోటికి అందిస్తోన్నట్టూ భ్రాంతికి గురయ్యాడు.

అరటి ఆకును మెల్లిగా స్పృశించాడు.

కళ్ళు చెమర్చాయి.

o o o o o

వాకిట్లో స్కూటర్ ఆగిన చప్పుడయింది. ప్రియంవద వెలుపలికి ఛురుకుగా వచ్చింది. గేటు తెరచుకుంటూ భర్త లోపలికి వస్తున్నాడు.

గోపాలకృష్ణ చేతిలో పుస్తకాలసంచి చిన్నకారియరూ వున్నాయి. వెనుక చిన్నచిన్న బూట్లు టకటక లాడించుకుంటూ సుషమ దూకుడూ వస్తోంది.

ప్రియంవద భర్తనుచూచి నవ్వి, సుషమ వైపు చేతులు చాపింది.

సుషమ గువ్వ పిట్టలాగా తల్లి గుండెల్లో వొదిగిపోయింది.

"బువ్వ మొత్తం తిన్నావా?" అడిగింది ప్రియంవద.

గోపాలకృష్ణ సంచినీ కారియర్‌నూ లోపల బల్లమీదవుంచి బయటకునడిచాడు

సుషమ తలూపింది. "కూరా పప్పూ బాన్నాయమ్మా!" అంది.

సుషమ చెక్కిళ్ళను పెదిమిలతో రాస్తూ ప్రక్కకి నడిచింది.

గోపాలకృష్ణ స్కూటర్‌ను లోపలికి నడిపించాడు. ప్రియంవద గేటు మూస్తూ వీధిచివరకు క్రీగంట చూచింది. పాపదిగి లోపలకు పారిపోయింది.

కారు వస్తోంది. ధనుంజయగేటువైపే చూస్తున్నాడు

ప్రియంవద గేటుకు గొళ్ళెం తగిలించి వెనక్కి తిరిగి లోపలికి వెళ్ళి పోయింది కారు వాకిట్లో ఆగడం ఆమెకు తెలుస్తూనేవుంది.

వీధిగుమ్మంమూసి హాలులోకి నడిచింది.

సుషమ దుస్తులు మార్చుకుంటోంది. గోపాలకృష్ణ పడకకుర్చీలో శరీరం వాల్చాడు. ప్రియంవద అతడికి కాఫీ కలిపి అందించింది.

"కాలొచ్చిందా అమ్మా!" అంది సుషమ.

ప్రియంవద సమాధానం చెప్పకుండా సుషమను నీళ్ళ గదిలోకి తీసుకు వెళ్ళింది. సబ్బురాసి స్నానం చేయించింది పౌడిబట్టలుకట్టి తిరిగి హాలులోకి వచ్చింది గోపాలకృష్ణ స్కూటమ్ కలిపివుంచాడు.

సుషమ తాగుతోంటే భార్యాభర్తలు మొహాలు చూసుకుని నవ్వుతున్నారు తర్వాత ప్రియంవద వంటింట్లోకి నడిచింది.

"అమ్మా! నేను...ఆ...టు...కు....ంటా...." అంది సుషమ.

గోపాలకృష్ణ రైల్లూ, హెలికాప్టర్, పిల్లిబొమ్మా, యింకా ఇతర 'కీ' బొమ్మలు తీసి కిందపెట్టాడు.

"టీచర్ ఏం చెప్పారు సుషమ్మా?" అడిగాడు గోపాలకృష్ణ.

"టిం కి...ల్... టిం...కి....ల్" సుషమ బొమ్మలను గుండెలకు హత్తుకుంగి నా . న్నా....లూ...తలుపు...అంది.

"ఎక్కడికి వెళ్తావు?"

"కాలుందే...ఆ యింటికి"

"ఇంటిలో ఆడుకోవే" వంటింటిలోంచి కేకపెట్టింది తల్లి;

"నాన్నాలూ...ఎల్తాను..."

పోనీ వెళ్ళనివ్వు. కాస్త కొత్త మొహం అయితే..."

"వూఁ అయితే?"

"మన యిద్దరి మొహాలూ చూచి చూచి పాపకు బోర్ కొట్టి వుంటుంది."

ప్రియంవద వంటింటిలోంచి వెలుపలికివచ్చి చోద్యంగా భర్త మొహంలోకి చూ౦చి. తర్వాత సుషమను గద్దిస్తున్నట్టు చూచి, "అవునా! నీకు యింటిలో బోర్ కొడుతుందా?" అంది.

సుషమ కిలకిల నవ్వి "బో....ల్..." అంది.

గోపాలకృష్ణ నవ్వి తలుపు తెరిచాడు.

సుషమ బయటకు నడిచింది. గేటు క్షణంతెరచి పాపను వెలుపలికి పంపు తూ, "త్వరగా వచ్చెయ్యి; టి.వి.లో ఈపూట సర్కస్‌వుంది!" అన్నాడు.

సుషమ తలూపి ఎదురింటిలోకి నడిచింది.

కిటికీలోంచి చూస్తున్న గోపాలకృష్ణ తర్వాత కిటికీమూసి వంటింటిలోకి నడిచాడు ప్రియంవద నిలబడి కూరలు తరుగుతోంది.

అరుగుమీద గాస్ స్టౌ మీదున్న కుక్కర్ శబ్దం వదుల్తోంది.

ప్రియంవద మెడచుట్టూ చేతులువేసి జుత్తు వాసనచూశాడు గోపాలకృష్ణ.

ఆమె తడిచేత్తో అతడి మోచేతిని అందుకుని పెదిమలతో రాసింది గోముగా, "ఇందుకేనా సుషమ వెళ్తానంటే తలుపు తీశారు!" అంది.

"వూఁ! పాపకూ బోర్ కొడుతోంది. నిన్ను దూరంగావుంచి చూస్తూ నేను కూడా బోర్ అనుభవిస్తున్నాను" అన్నాడు.

"వూఁ" అంది ప్రియంవద అతడి జుత్తులోకి వేళ్ళు జొనుపుతూ.

ఆమె నడుముచుట్టూ చెయ్యివేసి తన వైపు తిప్పుకున్నాడు.

వెచ్చటి కౌగిలి యిద్దరినీ పరవశులను చేస్తోంది.

కుక్కర్ యీల వేస్తోంది.

"కూర తయారు చేయొద్దా?" అంది ప్రియంవద.

"వుహూఁ!"

"పాప వచ్చేస్తూందేమో!"

"వుహూఁ!"

"ఏమిటి వుహూఁ!"

"వుహూఁ!" చెయ్యిచాపి సిలిండర్ ఆఫ్ చేశాడు గోపాలకృష్ణ. కౌగిలి సహజంగానే పమిటిచెంగుతో చేతులు తుడుచుకుంటె ప్రియంవద. ఆమెను ప్రక్కకు నడిపించబోయాడు.

ప్రియంవద కళ్ళుమూసుకుంది. నిస్త్రాణగా అతడిచెయ్యి పట్టుకుని, "వుంతండి ఒళ్ళుతోగి..." అతడిమీదకు మెల్లగా ఒరిగిపోయింది.

గోపాలకృష్ణ ఆమెను పొదివి పట్టుకున్నాడు. పట్టుకుంటూనే వీపు క్రింద ఒక చేతినీ మోకాళ్ళవద్ద ఒకచేతినీ అమర్చుకొని శక్తి మొత్తం చేతులలో కేంద్రీకరించుకున్నాడు.

ప్రియంవదను పడకమీద చేర్చి ఫాన్ పూర్తి స్పీడ్‌లో పెట్టాడు తర్వాత ఫ్లాస్క్ తీసుకువచ్చి ఆమె ప్రక్కలో కూర్చుంది. మొహంలోకి చూశాడు.

ప్రియంవద చెమటలు కక్కుతోంది. కళ్ళుతెరవలేదుకాని ఆమె పెదిమలు పోణుకుతున్నాయి. చెమటలు పట్టి వొళ్ళుచల్లబడింది.

"ప్రియా! ప్రియా! గోపాలకృష్ణ కుదిపాడు.

ఎదురింట్లోవున్న సుషమకు యీ సంగతి తెలియదు ధనుంజయ కు యిచ్చిన రైలు పట్టాలమీద వేగంగా పరుగెత్తుతోంది. వలయం తిరుగుతోంది. సుషమ ఎగిరి చప్పట్లు కొడుతోంది.

ధనుంజయ పాపను కళ్ళనిండా నింపుకొని చూస్తూన్నాడు. పాపం పుణ్యం ప్రపంచమార్గం తెలియని మూడేళ్ల బంగారుప్రాయంలోని రంగుల వాన వెల్లిని చూస్తోన్నాడు. తుళ్ళుతూ తూలుతూండే బాల్యపు చైతన్యరవళి వింటున్నాడు.

అరచెయ్యి చాపి పెదిమలవద్ద అటూయిటూ రాశాడు ధనుంజయ

రెండుమూడు పిట్టలు కలసి వింతగా అరచినట్టయింది.

సుషమ కేరింతలు కొడుతు అతడిచేతులు అందుకుని పరీక్షించింది. చేతులలో ఏమీ కనిపించలేదు.

"ఏమిటది?" అడిగాడు ధనుంజయ

"మీచేతుల్లో..."

"వుహూఁ! ఏమీలేదు నువ్వూచెయ్యవచ్చు."

సుషమ అనుమానంగాచూచింది.

ధనుంజయ మరల చప్పుడు చేసిచూపించాడు.

సుషమ పక్షిలా చప్పుడు చేయబోయింది. ఆమెమృదువైనచేతికి చిన్న పెదిమ లకూ జతకలసి కిచకిచ చప్పుడు వచ్చింది.

ధనుంజయ పకపక నవ్వాడు.

సుషమ సిగ్గుగా చూచింది. సుషమను దగ్గరకు తీసుకుని ముద్దుగా కౌగలించు కున్నాడు.

కోతిబొమ్మ డ్రమ్స్ మోగించింది. ఎప్పుడో యిచ్చిన కీ మిగిలిపోయినట్టుంది.

రాత్రి ఏడింటికి సుషమ తిరిగి వెళ్ళింది.

ఇల్లు నిశ్శబ్దంగా వుంది. టెలివిజన్ వేయలేదు నాన్నగారు. హాలులోంచి లోపలకు నడిచింది సుషమ

అమ్మ బెడ్ మీద పడుకునివుంది.

నాన్నగారు చెంచాతో అన్నం కలుపుతున్నారు.

సుషమని చూస్తూనే ప్రియంవద కళ్ళు మిలమిలలాడాయి.

సుషమ ఆటవస్తువులు బల్లమీద వుంచి మంచం ఎక్కింది. తల్లిమీద చెయ్యి వేసింది. అసాధారణమైనదేదో జరిగిందని పసిమనసుకు తెలుస్తోంది.

"అమ్మా!" అంది

గోపాలకృష్ణ పళ్ళెం ప్రియంవదవద్దకు తీసుకువచ్చాడు.

"లేచి కూర్చో. తినిపిస్తాను!" అన్నాడు.

ఆమె అన్నం తిన్న తరువాత తండ్రీకూతురూ తిన్నారు.

సుషమకు త్వరగా నిద్రపట్టింది.

గోపాలకృష్ణ భార్యవద్ద కూర్చున్నాడు.

"ఎందుకిలా జరిగింది?" అన్నాడు గోపాలకృష్ణ.

ప్రియంవద అతడిని మీదకు లాక్కుంది.

"దీపం తీసెయ్యండి!" అంది.

"వుండనివ్వు!"

"వూహూఁ!" అతడిని యింకా మీదకులాక్కుంది.

గోపాలకృష్ణ లేవలేదు, ఆమె అతడిని కదలనివ్వడంలేదు.

కిటికీమీద యిద్దరి నీడలూ పడుతున్నాయి.

ధనుంజయ మెల్లగా హాలులోంచి కదిలి చూపు తప్పించుకున్నాడు. సుషమ వెళ్ళిన తర్వాత అతడి చూపు ఆ యింటి మీదేవుంది.

ఇంట్లోంచి టీ.వి. చప్పుడుకూడా రావడంలేదు.

సుషమ కోసం పిలుపు రాలేదు.

ప్రియంవద బెడ్ మీదే పండుకున్నట్టు స్త్రీ నీడచెబుతోంది.

ప్రియంవద కేముంది?

అప్పుడే ఎదురింట్లో దీపాలారిపోయి వున్నాయి.

ధనుంజయుకు గుండెను పట్టి పిండినట్టయింది. ఆమె ఎవరో తానెవరో-తన కెందుకింతగా ఆలోచనల్లోకి చొరబడుతోంది ప్రియంవద.

సాయంకాలం తన కారు వచ్చే వైపు చూస్తోంది. తానటు చూడగానే చటుక్కున తలతిప్పుకుంది. నల్లనిరేకుల్లాంటి ఆమె కళ్ళూ, కళ్ళచుట్టూ నల్లని నీడ్డిమైన ఆకర్షణీయమైన నలుపూ కొన్ని క్షణాలపాటు తనను దూరంగా మెరిసి చటుక్కున మాయమయ్యాయి.

గ్రీష్మర్ రేఖవెలుగు గదిలోకి చొరబడ లేకపోయింది. వెలుగు తాలూకా ఛాయ మాత్రం గదిలో ప్రతిఫలిస్తోంది.

ధనుంజయ కళ్ళు మూసుకున్నాడు.

ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు.

సూర్యాంక్ బర్కిమాన్ చప్పుడవుతోంటే మెలకువ వచ్చింది. టేబుల్ మీద గడియారం ఏడున్నర చూపిస్తోంది. తూర్పువైపు అద్దాల కిటికీ కిరణాలు పడి తళతళలాడుతోంది.

కిటికీ తెరచి చూశాడు.

ప్రియంవద నవ్వుతూ చూస్తోంది. సుషమ బాగ్‌ను వీపుమీద అమర్చుకుని రెండు భుజాల కింద నుండి గుండెల మీదకు సర్దుకుంది. చేతులు రెండూ స్టీరింగ్ చక్రం తిప్పుతోన్నట్టు అభినయిస్తూ కొద్దిపాటి స్థలంలో అటూ ఇటూ పరుగులు పెడుతోంది.

"సుషమ నువ్వు అలా పరుగులు పెడుతూ వెళ్ళావంటే కారిడార్ పాడయి పోతుందే!" నవ్వు ఆపి అంది తల్లి.

ఆమె కళ్ళలో కరుణనూ వాత్సల్యాన్నీ చూస్తున్నాడు ధనుంజయ.

"ఏం పలవా లేదు-యెంచక్కా...కూటల్ లేక పోయినా...పలుగెత్తుకెల్లి పోతా..." అంటోంది సుషమ.

"బస్సులువస్తే...రోడ్డుమీద ...ఎలా తప్పుకుంటావే!"

సుషమ గడుసుగా తల్లి మొహంలోకి చూసి, "నా కాలుకి దాలి యివ్వక పోతే...అల్లని ..డీ...డీ...." అంది తలవోంచి కుమ్ముతోన్న భంగిమలో.

ధనుంజయ నవ్వుకున్నాడు.

o o o o o

"సార్! మిమ్మల్ని జి. ఎం. గారు పిలుస్తున్నారుసార్!"

ధనుంజయ తలెత్తి చూశాడు. అటెండర్ వినయంగా చేతులు కట్టుకు నిలబడ్డాడు అతడి మొహంలో జి.ఎం. తనను పిలిపించిన కారణం గురించి వెతకాలనుకున్నాడు ధనుంజయ. అటెండర్ మొహంలో ఎలాంటి భావ ప్రకటనా లేదు.

జి. ఎం. గదికి వెళ్తున్నాడేకాని ధనుంజయ మస్తిష్కంలో ఎన్నెన్నో ఆలోచనలు రేపతోన్నాయి. భీష్మ నారాయణ ఎందుకు పిలిపించాడు?

భీష్మ నారాయణ ఒక కవర్ అతడి ముందువుంచి, "ప్రకాష్ పంపించాడు!" అన్నాడు.

ధనుంజయ పేరు భీష్మనారాయణ కేరాఫ్‌తో వచ్చిన కవరది.

ధనుంజయ తన ఆలోచనలను మళ్ళిస్తూ ఉత్తరం తెరిచాడు. అతని కళ్ళు సంబోధనకు అతుక్కుపోయాయి.

"ప్రియమైన ధనూ!

నీకోసం ఎక్కడని వెతకను? ఎలా వెతకను? ప్రకాష్ గారు కనిపించక పోతే యిక నాపని అంతే సన్నమూ. నాకు చెప్పకుండా వూరువదిలావు నేనేమై పోవాలి?

నీకంటెం నాకుంకో ఏకీభవించదట.

నా యిష్టం వచ్చిన వాళ్ళని పెళ్లాడేహక్కు నాకులేదట. ఇంట్లో నాన్నతో యుద్ధమై పోయింది ఒక ఆడపిల్లను ఎలాపోరాడగలను? నాఉద్దేశం సరయినదేనని ఎలా సమర్థించుకోగలను? నాబాధ ఎవరితో చెప్పుకొని ఉపశమనం పొందగలను? నాధనుంజయ యిక రాడు యికదే నాజీవితానికి ఆరంభమా, సమస్తమూ అని ఏ ఆధారాన్ని చూపించగలను!

నీగమ్యం నువ్వు వెతుక్కున్నావు.

నాగమ్యం మానాన్న వెతికాడు.

శివబ్రహ్మాం! కాలేజీలో మాకు చాలా సీనియర్.

ఏం చేయగలను? కసాయికి మెడఒప్పచెబుతున్నాను. వరమాల వేస్తాడో కరకు కత్తులతో తలతీసుకుంటాడో - రెండూ ఒకటే!

మనసు నీతో వచ్చేసినా కట్టైయింది.

పన్నెండు రాత్రి గుడిలో పెళ్ళి.

నువ్వూ నేనూ కలిసి మెట్లెక్కిన గుడి అది.

నిన్ను మెట్లకిందే వదిలేసి బలిపశువులాగా గుడిమెట్లెక్కుతున్నాను.

ఎవరిని తప్పు పట్టగలను గనుక!

వుంటాను

పన్నెండురాత్రి నిన్ను అక్కడా గుడిలో చూడలేను. రాకు!

—నీది కాలేని పద్మిని.

ధనుంజయ అలాగే వుండిపోయాడు. అతడి చేతిలోని వుత్తరములోని పదాలు ఫేడౌట్ అయిపోయాయి. శరీరం లేని పద్మిని శిరస్సు ఆ స్థానంలో కనిపిస్తోంది. ఆమెకళ్లలోంచి ఎర్రటిచుక్కలు రాలుతున్నాయి. వెలుగుచుక్కల్లో ఎరిగి చుక్కలు పగడాలవుతున్నాయి.

మధ్య తరగతి ఆడపిల్ల కళ్ళలోంచివచ్చే పగడాలవి!

ఎదురుగా భీష్మనారాయణ వున్నాడనీ, అతనుతననే పరిశీలనగా చూస్తోన్నాడనీ ధనుంజయ మరచిపోయాడు.

అందుకే వుత్తరం మరలమరల చదివాడు.

తల బరువెక్కుతోంది. మోయలేని ఆలోచన బరువుతో తల దిమ్మెక్కు—

తోంది.

ఆ రోజు రాత్రి పద్మిని తండ్రి తనను గమనించాడు. వెంటవెంటనే ఆవ్వ ఙలోకి వచ్చేశాడు. శివబ్రహ్మాన్ని అల్లుడిగా కుదిర్చేసుకున్నాడు.

శివబ్రహ్మం! అస్పష్టంగా గుర్తొస్తున్నాడు.

ఇంటర్ సెకండియర్‌లో అతడిని డిబార్ చేశారు. ప్రిన్సిపాల్‌ని కత్తితో బెదిరించి హైద్రాబాద్ స్థాయిలో 'డిబార్' సుకూడా రద్దుచేయించుకున్న ఘనుడు.

పండ్లవరసలు ఒకదాని మీద వొకటి బలంగా నొక్కుకున్నాయి. ఆక్రమంలో ధనుంజయ చెక్కిలిఎముకలు చర్మంలోంచి ముందుకుపొడుచుకు వచ్చి అతనిలో చెల రేగుతోన్న భావాల రాపిడికి అద్దం పట్టాయి.

"కాఫీతాగండి మిస్టర్ ధనుంజయ!"

ధనుంజయ యీలోకంలోకి వచ్చిపడ్డాడు. భీష్మనారాయణ గొంతులో ఆత్మీయత! కళ్ళలో ఆర్ద్రత! పసివాడికి చూస్తోన్నట్టుగా మమత!

అటెండర్ ట్రే ముందుకు చాపాడు.

రెండు కప్పులు పొగలు క్కుతున్నాయి.

ధనుంజయ చప్పున చైతన్యంలోకి రాలేకపోయాడు. అటెండర్ ఒక చేత్తో ట్రే పట్టుకుని రెండో చేత్తో కాఫీకప్పు అందించాడు.

"రిలాక్స్ అవండి మిస్టర్ ధనుంజయ! అన్ని ఒడిదుడుకులకూ కాలమే సరయిన పరిష్కారం చూపిస్తుంది! లైట్‌గా తీసుకోండి!

ధనుంజయ ఆయన మొహంలోకి చూశాడు.

నిన్నటికి నేటికి ఆయన మొహంలో ఎంతతేడా! అనుభవం నేర్పిన సంయమనం! సహనం!

తనసీటులోకి వచ్చాడన్నమాటేగాని కళ్లఎదుట పద్మినే కనిపిస్తోంది. పద్మిని మీద ఎన్ని ఆశలు పెంచుకున్నాడుతాను! పద్మినితో తన పెళ్లి జరిగిపోయినట్టే వూహించుకున్నాడు.

ఆమెకు జవాబు రాయలేదంటే? ఎలారాయగలడు

యింటికి రాస్తే అందదు.

శాంతికి రాస్తే అత్తయ్య ఆమెకు అందనివ్వదు.

ప్రకాష్‌ను యిరికించాలని అప్పట్లో అనిపించలేదు.

పన్నెండో తారీకు!

రేపే పన్నెండు! తన గుండెలోంచి జీవరక్తాన్ని తీసి నేల మీద పారబోసే రోజు రేపే!

ఏం చెయ్యాలి తాను?

పద్మిని తనను రావద్దని రాసింది. వస్తే తాను తట్టుకోలేనని అంది. రాకుండా ఆమెటుకు తాను ఆగగలడా? ఆమె అతడు ఆగిపోయాడని తెలుసుకుని మాత్రం తట్టుకోగలదా? తాను వెళ్తాడు. పెళ్ళికి వెళ్లితీరతాడు. పద్మిని తండ్రితో కయ్యంవేసు

వుంటాడు.

యువతరం పౌరుషం ఏమిటో— ప్రేమకోతులేమిటో తాను అతడికి తెలియ చెబుతాడు. పద్మినికి సాహసం వుంటే దీనుకుని వచ్చేస్తాడు.

సాయంకాలం యింటికి వచ్చాడేకాని మనసంతా అన్యాక్రాంతంగా వుంది.

టీ కాసుకు తాగాలనిపించడం లేదు. మనసంతా పరాధీనంగావుంది. ఏంచేయను? జీవితంలో మొదటి ప్రేమ పద్మినికే అంకితమయింది. అరకమైన ప్రేమ ఆమెకొక్క-తెకే పరిమితం. ఆమే తన సర్వస్వం అనుకున్నాడు. సర్వస్వం కోల్పోతోంటే ఏం చేయాలి?

కళ్ళు మూసుకుని నిశ్చయానికివచ్చేశాడు.

యువ హృదయంలో అలజడి రేగకూడదు. రేగితే అది ఒక పట్టాన ఆగదు. అది ఏదారి తొక్కుతుందో హృదయానికే తెలియదు.

పద్మిని...పద్మిని...పద్మిని...

సోఫాలోంచి నిటారుగా అయి ముందుకువొంగి లేచికూర్చున్నాడు.

• • • •

"మీరా?" అంది పద్మిని.

తెరచిన తలుపుకు ఆనుకుని నిలబడ్డాడు ధనుంజయ. గుమ్మంలో పోత పోసిన విగ్రహంలాగా, మూర్తీభవించిన భంగపాటులాగా— నిలబడివున్నాడు.

అద్దం దగ్గర తలదించుకుని కూర్చుంది పద్మిని.

అలంకరణలో ఐశ్వర్యకాంతీ, ఆమెబుగ్గల్లో, కళ్ళల్లో, ఒంట్లో— ఒంటి అనే అణువణువులో నీరసం-నిశ్శబ్దతా, నిస్తబ్దతా, వాడిగిపోయిన తెగింపూ...

"మీరు...మీరు వస్తారనుకోలేదు...." పద్మిని వణికింది. వణుకుతూనే అర చేతులలో మొహం కప్పుకుంది. ఒకేఒక్క-క్షణం!

ఆమెచేతులు ఎర్రటి లక్కపిడతల్లాగా గోరింటాకును పండించుకున్నాయి. మణికట్లవద్ద బంగారుగాజులు కణకణమని తియ్యటి శబ్దాలు చేశాయి.

ఇవేవీ ఆమె బ్రతుకును పండించడంలేదు. ఆ విషయం ఆమె మొహంలో అతి స్పష్టంగా ద్యోతకమయింది.

అద్దంలో ముందుకు వచ్చాడు ధనుంజయ. బూట్ల శబ్దం క్రమంగా తనను సమీపించడం పద్మినికి తెలుస్తోంది.

"రైలు దిగి అరగంటకూడా కాలేదు" అన్నాడు ధనుంజయ.

"మిమ్మల్ని...ఎవరూ చూడలేదా?"

పద్మం చుట్టిన చేతులు విడిపడిపోయాయి. కన్నీళ్ళు మంచు బిందువులు రేకులను తడిపినట్టు తడిపాయి. మంచుబిందువులలో చెక్కిళ్ళ ఎరుపూ, గోరింట ఎరుపూ ప్రతిఫలించి రక్తవర్షం పులుముకున్నాయి.

"చూస్తే ఏం?"

"ఎందుకు వచ్చారు? రావద్దని..."

"ఏమిటి చెప్పు. నువ్వే మారిపోయావు!"

"నేనా!"

"నీ పిలుపు మారిపోయింది. నీ ప్రేమ మారిపోయింది. అంత సులువుగా స్త్రీ మనసు ఎలా మర్చిపోయావు?"

"నేను మర్చిపోయానా?" ఆమె గొంతు కీచుమంది. తనకి ధనం కావాలను కున్నాడు. అది అపురూపమైన అందరాని ఆస్తిలాగానే ఉండిపోయింది. తండ్రిగారు నిద్దుర స్వాతంత్ర్యం పోక్కొందా?

"ధైర్యం చేయగలవా?" ఆమె నవ్వుతూ అడిగాడు. మందహాసములు రేఖల మీదనుంచి సుకుమారంగా వచ్చాయి.

"ధైర్యమా?" ఆమె గొంతు బొంగురుపోయింది. మనసు ఊహించుకోగలగడం నాకు అలవాటుగానే ఉంది." ఆమె మెల్లగా అంది.

[illegible] తలపులో ఒక్కొక్కటిగా విచ్చుకున్న స్త్రీయుడి దాహాలా నిప్పుల అంచె [illegible] ఆమె అదే చేయాలని ప్రయత్నించింది.

"ఎప్పుడైనా ఇప్పుడు ఏమిటి దాహంగా ఉంది?" [illegible] పెదవులు [illegible]. పెదవుల మీద సహజమైన [illegible] వెలుగు తనకు అద్దింది.

"దాహమే! దాహమే ఏమిటి. త్యాగమే. నువ్వు నమ్ము.... నీ మనసే గదా!"

"నమ్ముతాను!" ఆమె లేచింది.

[illegible] ఆకారం [illegible]. [illegible], [illegible] [illegible] ఆకారం తనకు [illegible] [illegible] ఆకారం వాళ్ళ [illegible] అయింది.

అంతరాంతరంగా ఆ ఆకారంలో సాహచర్యం పొందిన బాంధవ్యం ప్రపత్యించిన స్త్రీమూర్తి హృదయం ఆరాధనా పండింది.

"ఓహో! నువ్వేనా దాయా! ఈ సమయంలోనూడా దాని కళకళలో నిప్పులు [illegible] దాచుకున్నావా?" అన్నాడు ముకుందరావు.

ధనుంజయ అతడిని తిరిగి చూసి "నిప్పులా మన్మనీని ప్రేమించాను ఆమెతో నా సంసారం పంచుకుంటాను. నిప్పులో నిప్పుని నిప్పుతో [illegible] లేప [illegible]. [illegible] [illegible] చేసింది. [illegible] నేను [illegible] [illegible].

[illegible] అతని [illegible]!" అన్నాడు.

ముకుందరావు [illegible]. [illegible], అసహనం, అసహ్యం, ధిక్కారం [illegible] నిండుకున్నాయి. అతని మాటలు తర్కించలేదు. [illegible] ప్రతిష్ఠ, [illegible] [illegible] [illegible]! [illegible]. ధనుంజయుడు అతడి [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] కోసం [illegible].

[illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]

పోయి మరీ బతిమాలుకున్నాడు. ముసలాయన అంతను అంతా అన్నాడు. చివరకు అతి హేయంగా ధనుంజయ మొహమీద చెయ్యివేసి గెంటాడు.

ధనుంజయ పండ్ల బిగువున ఓరిమి పట్టాడు. తానే తిరగబడి గెంటితే అతడి పెద్దరికం నిలబడదు. అతడే నిలబడలేడు. అతడిని పట్టించుకోవడం మానేసి పద్మినివైపు తిరిగాడు.

పద్మిని లేదక్కడ. బంధువులు గుమిగూడుతున్నారు.

“అమ్మో... అమ్మో... నా కూతురు...” ముసలావిడ పెడబొబ్బలు పెడుతోంది. పద్మినికోసం వెతుక్కుంటోంది.

ఎక్కడిదో తలుపులు బాదుతోన్న చప్పుడు.

ధనుంజయ రివ్వుమని బాణంలాగా అటు పరుగెత్తాడు.

ముసలావిడ తలుపులను దబదబబాదుతోంది. ధనుంజయ ఆవిడను ప్రక్కకు తప్పించి తలుపులను భుజాలున తన్నాడు.

తలుపులు ఒరిగిపోయాయి. అటు ప్రక్కనున్న కొయ్యగడ వూడిపోయిఅంత దూరంలో పడిపోయింది.

ధనుంజయ స్థాణువైపోయాడు.

పైన పెంకులు. మధ్యలో దూలం. దూలానికి చీరపొడవుగా వ్రేలాడుతోంది. చిలచిన పద్మంలాంటి మొహం ముడిలో వాలుకుపోతోంది. పాదాలచివర ఖాళీ స్థలం, కాస్త అటుగా అటూఇటూ దొర్లుతోన్న సంద్రపటి టీపాయ్.

ధనుంజయలో చైతన్యం పుంజుకొంది.

ఒక్క వుదుటున ముందుకు దూకాడు. ఆమెను శరీరానికి హత్తుకుని బరువు పైకెత్తాడు. కాలితో టీపాయ్‌ని తనవైపు జరపబోయాడు. బంధువులలో ఎవరో కుర్రవాడు సహాయం చేశాడు.

ధనుంజయ బరువును అలాగే పట్టుకుని టీపాయ్‌మీదికి ఎక్కాడు. ఉరిముడి తప్పించి ఆమెను క్రింద పడుకోబెట్టాడు.

తల్లిదండ్రులు కేకలు పెడుతున్నారు.

బంధువులు అతడికి శాపాలు పెడుతున్నారు.

ధనుంజయ పట్టించుకోలేదు. పద్మినికి కృత్రిమశ్వాస కల్పించడంలో నిమగ్నమైపోయాడు.

ఒత్తిడికి లోనైన వక్షం కదిలిపోయింది.

అతడు చెమటలు కక్కుతున్నాడు.

శివబ్రహ్మం అంతకుముందే అక్కడికి రావడం ఎవరికీ తెలియదు. అతడి కన్ను కోపంలో, ఉద్రేకంలో ఎరుపెక్కడం ఎవరికీ తెలియదు. గోత్రప్రవరలు తప్పుతున్నాడు. శిష్యుకి నాలకి చేరుతున్నాడు.

టీపాయ్‌మీద ధనుంజయ నిలబడి ముందుకుంచే అతడు పరిశీలిస్తున్నాడు. కోపం సరిగాసుకుంటున్నాడు.

అతని కన్ను తీక్షణంగా పరిశీలిస్తూండటం అతడి కొక్కడికే తెలుసు.

పద్మిని లో కదలిక వచ్చింది నీరసంగా కళ్లెత్తి చూసింది. నేను యింతా బతికేస్తున్నానా అని ఆ కళ్లు అమాయకంగా ప్రశ్నిస్తున్నాయి. తనను ఎవరు బతికించాలని దర్యాప్తు చేస్తోన్నాయి.

"అమ్మా!" నేనేమైపోవాలి! నువ్వు ఒక్కపిల్లకూ పెళ్ళిచేయలేకపోయామని కుళ్ళికుళ్ళి ఏడవాలా? ఒలికన్నంతకాలమూ తలచుకుని తలచుకుని కుమిలిపోవాలా? అమ్మా! పుట్టకపుట్టక...పుట్టించి గర్భశోకం మిగల్చడానికా?" ముసిలిది వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ధనుంజయ లేచి నిలబడ్డాడు.

అతడి మొహంలో ఎలాంటి భావమూ లేదు.

పద్మిని పురిపోసుకుంది. ఎందుకు? తనవెంట రావాలని కాదు. శివబ్రహ్మంతో బతుకు పంచుకోవాలని కాదు. మరెందుకు?

ప్రశాంతంగా పోవాలని?

తనలోకాని శివబ్రహ్మంలోకాని బతుకుపంచుకోవడానికి ఆమెకు ప్రశాంతత వహించిన బతుకు అని ఆమె చెప్పింది.

ప్రేమకు పర్యవసానం అలాంటి బతుకే అయినపుడు ప్రేమకు అర్థంవేరని కూడా పద్మిని చెప్పింది.

పద్మిని మొహంలోకి చూశాడు ధనుంజయ. ఒక్క క్షణమే. అంతే బంధువులను తప్పించుకుంటూ పెంకుటింటిలోంచి యివతలకు వచ్చాడు. షామియానా వెలవెలపోతోంది. బంధువులంతా ఇంటిలో వున్నారు.

ధనుంజయ విరక్తిగా నవ్వుకున్నాడు.

రోడ్డుమీద వేగంగా నడవసాగాడు. తాను ఎక్కడికి వెళ్లాలి? ప్రపంచం మొత్తం కత్తి కట్టినట్టయింది. తాత్కాలికమైన వైరాగ్యం అతడి మనసుకు ప్రస్తుతానికి శాశ్వతజాఢ్యంలాగా తోస్తోంది.

o o o o o

గోపాలకృష్ణ కాలెండర్ లోంచి పన్నెండోతారీఖు కాగితం చింపాడు పదమూడు స్పష్టంగా కనిపిస్తోంది.

"నాన్నాలు! నాకియ్యండి!" అంది సుషమ

గోపాలకృష్ణ నవ్వుతూ కాగితం అందించాడు.

"ఎందుకు?" అన్నాడు గోపాలకృష్ణ.

"అంకుల్ ఎక్కడికెళ్లారు? అందుకే యీకాయితం!" అంది సుషమ

గోపాలకృష్ణ ఆత్మీయంగా నవ్వాడు.

ప్రియంవద తాసీకప్పుతో వచ్చింది.

"ఏమిటి మీలో మీరే మాటాడుకుంటున్నారు!" అంది ఛలోక్తిగా.

పాప తలతడిమి భార్యవైపుతిరిగాడు. గోపాలకృష్ణ

“అంకుల్ గురించి కలవరిస్తోంది!” అన్నాడు గోపాలకృష్ణ.

సుషమను బాత్‌రూంకి తీసుకు వెళ్ళింది. స్నానంచేయిస్తో, “అస్తమానం అందరి యిళ్ళకూ వెళ్ళకూడదమ్మా!” అంది'

“ఎందు కమ్మా?”

“తప్పమ్మా! అంతే!...

“తప్పా... చిన్నకళ్ళు ఉత్సాహవంతంగా తిరిగాయి.

ప్రియంవద మాట్లాడలేదు. సబ్బుతో స్నానం చేయిస్తోంది.

యూనిఫాం తొడిగేటప్పుడు తిరిగి సుషమ అడిగింది. “తప్పా?” అని ప్రియంవద తలూపింది.

“అస్తమానం అలావెళ్తే ‘బాడ్‌గర్ల్’ అంటారు!” అంది.

తండ్రి మామూలుగా స్కూలులో దింపి వచ్చాడు. వచ్చేటప్పటికి ప్రియంవద వాష్‌బేసిన్ దగ్గరవుంది. వాంతి చేసుకుంటోంది. గోపాలకృష్ణ ఆమెను భుజాలవద్ద పట్టుకున్నాడు.

తర్వాత బెడ్ వరకూ సాయంపట్టాడు.

“నోట్లో నీళ్ళు వూరుతున్నాయి! ఒక్క నిమ్మబద్ద...” అందామె.

గోపాలకృష్ణ తెల్లబోయిచూచి అంతలోనే కళ్ళు మెరిపించాడు.

“నిజమా! అన్నాడు.

ఆమె సిగ్గుగా తలూపింది.

పదయ్యే వరకూ ప్రియంవద అలాగే బెడ్‌మీదనే వుండిపోయింది.

“వంట కాలేదుకదా! కారియర్ తీసికువెళ్ళనా?” అన్నాడు గోపాలకృష్ణ.

“నేను వద్దంటానని వంటచేసేస్తానని ఎదురుచూస్తున్నారేమో—ఆ పప్పులు ఉడకవ్!”

గోపాలకృష్ణ నవ్వాడు. ప్రియంవద శృతికలిపింది.

గోపాలకృష్ణ కారియర్ తీసుకుని బయల్దేరబోయాడు. ఎదురింటిముందు టాక్సీ ఆగింది. గోపాలకృష్ణ అనుకోకుండానే టాక్సీలోకి చూశాడు.

ధనుంజయ టాక్సీలోంచి దిగాడు. అతడి చూపులు ఎవరినీ పరిశీలించడం లేదు. నిర్లిప్తంగా డబ్బు చెల్లించి టాక్సీని పంపేశాడు. ఎయిర్‌బాగ్‌తో యింట్లోకి నడిచాడు.

గోపాలకృష్ణ స్కూటర్ మీద వెళ్ళిపోయాడు.

హాలులో అలాగే నిలబడి పోయాడు ధనుంజయ.

ప్రియంవద అంతసేపూ అతడివైపే చూస్తోంది కాబోలు అతడు చూచేసరికి ఆమె తలతిప్పింది. చూపు తప్పించుకునే వెనక్కి తిరిగింది.

ఒకక్షణంపాటు మిలమిలలాడే చేపలు కనిపించిమాయమైనట్టూ మన్మథబాణం వొంపుతిరిగి అటుప్రక్కకు వొరిగినట్టూ అనిపించింది.

ధనుంజయ పక్కకి తిరిగి యింట్లోకి వెళ్ళిపోయాడు.

సోఫాలో కూర్చుండి అలాగే వాలిపోయి కళ్ళుమూసుకున్నాడు.

వొంట్లోకి చలిపెట్టుకొస్తోంది.

ధనుంజయ ఎయిర్‌బాగ్‌లోంచి దుప్పటి తీసుకుని కప్పుకున్నాడు.

o o o o

గదిలో దీపం వెలుగుతోంది.

అమ్మలక్కలు కిలకిల నవ్వుతూ పద్మినిని చుట్టు ముట్టారు. గదిలో అగరు వత్తుల పరిమళమూ, పువ్వులవాసన మిళితమై వింత గుబాళింపుగా వుంది.

పద్మిని ఉక్కిరి బిక్కిరవుతోంది.

అమ్మలక్కలు వెటకారమాడు తున్నారు గిలిగింతలు పెడుతున్నారు. అంత వరకూ తెలియని అనుభవం గురించీ ఎదురు చూస్తోన్న కమ్మటి దాంపత్య జీవితం గురించీ వాళ్ళ సంభాషణలూ, చతురోక్తులూ నడుస్తోన్నాయి.

తర్వాత ఆమెను గది దాటించి ప్రక్కగదిలోకి నెట్టి తలుపు మూశారు. గదిలో తలుపు దగ్గరే నిలబడిపోయింది పద్మిని.

గదిలో డిమ్మర్ వెలుగుతోంది. అగరువత్తులవాసన గదిలో అలుముకుని మధురంగా వుంది వాతావరణం ఒక ప్రక్కగా డబుల్ కాట్ వుంది. డబుల్ కాట్‌కి మల్లెపూలు హారాలుగా వ్రేలాడు తున్నాయి.

నీలం రంగు డిమ్మర్ కాంతిలో మల్లెపూలు చిన్నచిన్న వెన్నముద్దల్లాగా వూగుతున్నాయి. డబుల్ కాట్‌కి అవతలివైపున శిలావిగ్రహంలాగా కూర్చుండి ఆమెవైపే వెన్నముద్దల మధ్యనుండి చూస్తున్నాడు.

అతడి చూపులలో ఆనందంలేదు, ఉత్సాహంలేదు.

దర్యాప్తు చేయాలనే ఆతృతా, దర్యాప్తు ఫలితాలిచ్చే కుటిలమైన సంతృప్తే వున్నాయి.

ఇవేవీ పద్మినికి తెలియవు. పద్మిని తలదించుకు నిల్చుంది.

శివబ్రహ్మం కొద్దిగా కదిలి, “రా! రా! అంతా కొత్తలాగానే వున్నట్టుందా!” అన్నాడు.

పద్మిని నెమ్మదిగా తలెత్తి చూసింది. అర్థం కానట్టు చూసింది.

శివబ్రహ్మం మరల అవే మాటలు అన్నాడు.

పద్మిని ఆ మాటలలో తీవ్రత అర్థమయింది. అతడు తనను దగ్గరకు రమ్మంటున్న సంగతి అర్థమయింది. అంతేకాదు. అతడి కడుపులో వున్న వూహ ఏమిటో పూర్తిగా తెలుసుకోవాలన్న సంగతీ అర్థమయింది.

అందుకే మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ నడిచింది. డబుల్‌కాట్ యివతలి కమ్మీ వద్ద నిలబడింది.

“పద్మినీ! యిలా కూర్చో! సిగ్గు నటించకు! అన్నాడు శివబ్రహ్మం.

పద్మిని కన్నెత్తి అతడి కళ్ళలోకి చూచింది.

“నాకు అంతా తెలుసు' ధనుంజయతో నీవ్యవహారం ఎంత వరకూ వెళ్ళిందో మాత్రమే తెలియాలి!” అన్నాడు శివబ్రహ్మం.

మధురమైన వూహలతో తొలిరాత్రి పరువం పంచుకోవాలని తహతహ లాడే ఆడపిల్లకు తన తొలిపరిచయం గురించీ, తొలిప్రేమ గురించీ పరువం పంచుకుని పరవశించవలసిన మగాడు ప్రశ్నిస్తే అచ్చమైన. తల్లిదండ్రుల చాటు ఆడపిల్ల ఏం చెబుతుంది?

అడగకూడని ప్రశ్న అది!

తీసుకు రాకూడని ప్రస్తావన అది!

ఆడపిల్ల విషయంలో మాత్రం అది బలహీనమైన క్షణం. అంతేకాదు. అతి సున్నితమైన స్థానం మీద వుంచివుంచి కొట్టినదెబ్బ!

పద్మినికి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

“అతడితో పెళ్ళి అని వూహించుకున్నాను. కాలేజీలో పరిచయం! అంత వరకే!” అంది పద్మిని.

“మీరిద్దరూ కలిసి ఎన్ని అడుగులు నడిచారు?”

పద్మిని ఏడుస్తోంది గదిలో ప్రక్కన తోడుండగా ఆమె దుస్సహమైన ఒంటరితనాని గురయింది. కూర్చోవడానికి గానీ, నిలబడ టానికిగానీ అస్వతంత్రత ఆమెమీద పడింది.

నే...ను...చెప్పలేను...కాని వొక్కటి మాత్రం...చెప్పగలనండి...నేను ఎలాంటి తప్పూ చెయ్యలేదు. మన పెళ్ళికీ, సంబంధానికీ అవమానకరమైన పనేమీ చేయలేదునేను. నన్ను నమ్మండి! చేసివుంటే-కనీసం తర్వాతి కాలంలో రుజువయినా మీయిష్టం వచ్చిన శిక్షవేయండి!' వొణుకుతోంది ఆమె. వొణుకుతూనే అనవలసిన దంతా అనేసింది. అన్నతర్వాత మరింత వొణికి పోయింది.

తన మాటను భర్త నమ్ముతాడా?

భర్త! సంబంధం—ఆయనతో తనకి భార్యభర్తల సంబంధం అన్న సంగతి గుర్తొచ్చింది. గుర్తొచ్చి యింకా వొణికి పోయింది.

ఈ సంబంధం చచ్చిపోయేవరకూ వుండేది.

“ఈకథలన్నీ నమ్మేస్తానను కుంటున్నావ్ కదూ!” నవ్వాడు శివబ్రహ్మం ఆ నవ్వుకంటె అపహాస్యమె ఎక్కువగావుంది. నవ్వుకంటె శాపత్యమే ఎక్కువవుంది.

ఆమెలో ధైర్యం అడుగంటింది.

“మీయిద్దరూ కలిసి ఎక్కడెక్కడ తిరిగారో—ఎన్నెన్ని బాసలు చేసుకున్నారో ఎంత దూరం వెళ్ళారో అంతా నాకు తెలుసు.” అన్నాడు శివబ్రహ్మం.

ఆమె యిక మాట్లాడలేకపోయింది.

భర్త మొండిపట్టు పట్టుకూర్చున్నాడు. తొలిరాత్రి! అతడిని తానెలా వొప్పించగలదు? ఎంతకని నమ్మించగలదు?

శివబ్రహ్మం గ్లాసొక్కలాప్పి జేబులో చెయ్యిపెట్టాడు. ఎర్రటిరంగు కాగితం బయటికి తీశాడు.

కాగితం చూసి వులిక్కిపడింది పద్మిని.

"నువ్వు విపరీతంగా ధనుంజయకు రాసిన వుత్తరం!" అన్నాడు శివబ్రహ్మం ఆమె సందేహం తీరుస్తూ.

"నన్ను క్షమించండి! నేను గతాన్ని గతకాలం సంబంధాలనూ తుడిచివేసు కుంటాను! మీపాదాల దగ్గర..."

"నాన్సెన్స్... ఇంత అయినా సరే నువ్వింకా అమాయకురాలి లాగా, కన్నె పిల్లలాగా నటించకు!"

అతనేమంటున్నాడో పద్మినికి సులువుగా అర్థమైపోయింది. ఆమెకు అర్థంకాని దేమిటంటే అతనిమీదనున్న ఇష్టం పూర్తిగా మబ్బు విడిపోయింది.

"రేపు మనం లేడీడాక్టర్ను సంప్రదించబోతున్నాం ఆమె చెబుతుంది. నువ్వు కన్నెపిల్లవో కామినీ పిశాచానివో—!"

పద్మినికి వొళ్ళు తూగుతోంది. గిరుక్కున మెలికతిరిగి డబుల్ కాట్ మీదకి వొరిగిపోయింది.

వెన్నముద్దల్లాంటి మల్లెపూలు ఆమెకు దారిచ్చాయి.

శివబ్రహ్మం పకపక నవ్వాడు.

తర్వాత గదిలో నిశ్శబ్దం.

నీలం ట్రిమ్మర్ యింకా మూగగా వెలుగుతూనేవుంది.

వెలుగులో క్షణాలు నిముషాల్లో దొర్లి అర్థరాత్రి వైపు పరుగులు తీస్తోన్నాయి. శివబ్రహ్మం యింకా అలాగే చూస్తున్నాడు.

○ ○ ○ ○ ○

ప్రియంవద తలంటుకున్న వెంట్రుకలు చిక్కుతీసుకుంటూ పెరటిలోకి వచ్చింది. ఆమె వెనుకనే గోపాలకృష్ణకూడా వచ్చాడు.

"ప్లీజ్...తప్పదు!" అన్నాడు గోపాలకృష్ణ.

ప్రియంవద తల విసిరింది. కురులు పొడవాటి కుచ్చులాగా అయి వీపు మీదకు పడ్డాయి.

"ఎందుకొచ్చిన వుద్యోగం బాబూ! శుభ్రంగా రాజీనామా ఇచ్చేయండి. మన వూరుపోయి వ్యవసాయం చేసుకుందాం!" అంది ప్రియంవద.

"వ్యవసాయమా? నేను చేయగలనంటావా?"

"నేను తోడుంటాను కదా!"

"అంటే మధ్యాహ్నం గంపలో అన్నం పెట్టుకొని పొలానికి వస్తావా?"

"వూఁ! ఎక్కడయితే యేం? మనిద్దరమూ ఒకచోట బతికేలాగా అయితే— ఇలా కాళ్ళంపులు లేనిదాన్నాటి అయితే?"

"ఒక్క సారి మన సుషమ పంపకాల్లో పేకముక్కలు విసుక్కుంటూ చిందేస్తూ వాకిట్లో ముచ్చట్లు లోపలుంటూ..."

"హూఁ! మీరంతా ఉపకారం' ఒళ్లెడ చివరో హైదరాబాదుకంటే పచ్చగాలితో స్వేచ్ఛగా ప్రకృతి మధ్య—కాయకష్టం చేసుకునే గ్రామీణజనం పలకరింపులతో పల్లెవాతావరణంలో..."

"అహా! పల్లెటూళ్ళు అంత ప్రశాంతంగా ఉంటాయా..."

"పోనీ మీరక్కడ ఉండాలి!"

"సరే...నాదక్కడ ఉద్యోగాలు...కాస్తంత బట్టలు సర్దరాదా?"

ప్రియంవద దీనంగా చూసింది. ఆమెలో అంతసేపూ వున్న గడుసుతనం వెంటనే మాయమైపోయింది.

"ఏమండీ! అప్పుడే వెళ్ళిపోవాలా?" అంది.

"హూఁ!"

"ఎన్ని గంటలకి రావలసిన బస్సు...."

"మరో గంటలో...."

"హూఁ!"

"కాస్సేపు ఇంటిలోంచి బయట్టేరాలి! డిపోలో ఎక్స్‌ప్రెస్సు బస్సు. సీటు దొరుకుతుంది!"

"ఎంత తొందర! నాకంటే పారిపోవాలనే?"

"హూఁ! ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా"

"ఏం? నేనంత భయంకరంగా వున్నానా?"

"హూఁహూఁ! నేనే భయంకరంగా వున్నానని పారిపోతున్నాను!"

ప్రియంవద తేరిపారచూసింది. ఏమిటీ సంభాషణ ఇటు మళ్ళుతోంది. ఆయన లేకుండా తాను ఒక్క క్షణం కూడా ఈ మహానగరంలో వుండలేను. ఆయనా అంతే!

అయితే ఆ విషయాలు ఒకరితో ఒకరు వ్యక్తం చేసుకోవడం ఎలా? ఇలా మాట్లాడటం కాదేమో! ఆమె అతడి శిరస్సును దగ్గరగా తీసుకోవాలనీ, ఆత్మీయంగా వాటిని అనుమానం లేకుండా మాట్లాడాలని తన గుండె చప్పుడు వినిపించాలని అతనితో ఈ మిగిలున్న గంట సమయమూ తదేకంగా గడపాలని ఎన్నెన్నో వూహించుకుంటోంది.

అయితే వూహ ప్రస్తుతానికి సాధ్యంకాదు. అందుకే ఆ భంగపాటునుండి తప్పించుకోవడానికే పనులు అరపెట్టుకునే నెపంతో పెరటిలోకి వచ్చింది.

ఆయన తన కాంపికి పనికివచ్చే కాగితాలు సర్దుకుంటున్నారు.

"ఏమి ఇలా చూస్తున్నావు?" అడిగాడు గోపాలకృష్ణ తిరిగి.

ప్రియంవద వెనక్కి తిరిగి వంటింట్లోకి పారిపోయింది.

కళ్లు మసకబారిపోతున్నాయి అలాగే సూట్‌కేసులో బట్టలు సర్దుతోంది.

గోపాలకృష్ణ మూడురోజుల క్యాంప్ కెళ్తున్నారు. రాయగఢలో ఆయన చేసే ఆఫీసుకు బ్రాంచి ఆఫీసు తనిఖీ బాధ్యతకూడా ఆయన కర్తవ్యాలతో చొకటి

"ఛీ ఛీ! వెధవాఫీస్ ." తిట్టుకుంది ప్రియంవద.

ఆమె భుజంమీద చెయ్యిపడింది. ఆమెకు గుండె ఝల్లుమంది. ప్రేమగా ఆ చేతిని తడిమింది.

భార్యాభర్తలు అలా ఎంత సేపున్నారో వాళ్ళకే తెలియదు.

బయట కారు హారన్ మోగింది.

"మనకోసమే! ధనుంజయ తయారయి సిద్ధంగా వున్నాడు!" అన్నాడు గోపాలకృష్ణ.

"ఎందుకు? మీరు స్కూటర్ మీద వెళ్ళ...."

"డిపోసుండి ఎవరు తీసుకువస్తారు?"

"నాకు నేర్పిస్తేకాదూ- ఇలాంటి సందర్భంలో పనికొచ్చేది!"

ఆమె చెక్కిళ్ళు చిదిమాడు గోపాలకృష్ణ. సూట్ కేసు చేతిలోకి తీసుకున్నాడు ఆమెను బలంగా కౌగలించుకున్నాడు.

"మీరు రాగానే మనం ఆసుపత్రికి వెళ్లాలి!" అన్నదామె.

"వద్దు. వుంచేసుకుందాం! సుషమకు ఎటూ నాలుగో సంవత్సరం వచ్చేసింది కదా?"

ప్రియంవద అర్థాంగీకారంగా తలూపింది.

ఆమెకు చెక్కిలిమీద ముద్దుపెట్టుకొని బయలుదేరాడు గోపాలకృష్ణ సూట్ కేసు కారులో పెట్టి ముందుసీట్లో కూర్చున్నాడు. అతడుతల తిప్పి యింటివైపు చూడ లేదు. ప్రియంవద మొహం చూడలేకనే అతడు తల తిప్పలేదు.

"వెళ్దామా కృష్ణగారు?" అడిగాడు ధనుంజయ అడుగుతూనే యదాలాపంగా యింటి వైపు చూశాడు.

గుమ్మంలో ప్రియంవద దిగాలుగా నిలబడివుంది. లేని సంతోషాన్ని మొహం మీద చూపించాలని ప్రయత్నిస్తుంది.

"వెళ్ళిపోదాం!" అన్నాడు గోపాలకృష్ణ.

కారుచిన్న కుదుపుతో కదిలింది.

గోపాలకృష్ణ వెనక్కి తిరిగి చెయ్యివూపాడు.

ప్రియంవద బొమ్మలాగా నిలబడిపోయింది కారు బలమైన పళ్లచక్రాల సాయంతో తన గుండెను వాడిసిపట్టి లాగుతోన్నట్టుగా ఆమె నిస్సత్తువగా చూస్తోంది

— కారులో నిశ్శబ్దంగా కూర్చున్నాడు గోపాలకృష్ణ.

"మీకు తరచూ క్యాంపులుంటాయా?" అడిగాడు ధనుంజయ.

"రెండు నెలలకూ మూడు నెలలకూ ఒకసారి!" అన్నాడు గోపాలకృష్ణ.

"ప్రియంవదగారు చాల బాధపడుతున్నారు!"

"పూఁ! పిచ్చిది! ఉద్యోగం అన్నతర్వాత తప్పదుకదా!

"సుషమకి చెప్పారా?"

"పూఁ! తల్లికంటె నయం! ఎప్పుడొస్తావు నాన్నాలూ?. అంది

ధనుంజయ నవ్వాడు. హైవే ప్రక్కనేవుంది బస్‌డిపో.

డిపోముందు కారాగింది.. గోపాలకృష్ణ కారు దిగాడు.

చెయ్యి చాపి సూట్‌కేస్ అందుకున్నాడు.

ధనుంజయ కారుకుతాళం పెట్టి దిగబోయాడు.

"మీరు వెళ్ళిపోండి? అసలే మీ వొంట్లో బాగుండలేదు కదా విశ్రాంతి తీసుకోండి " వారించాడు గోపాలకృష్ణ.

ధనుంజయ వాచీ చూసుకున్నాడు. సమయం సాయంత్రం నాలుగవుతోంది.

"కాన్వెంటుకు వెళ్తాను!" అన్నాడు ధనుంజయ.

"మిమ్మల్ని శ్రమపెడుతున్నాం—యింటల్లిపాడిపోయి!"

"అలాగా! తప్పకుండా శ్రమపెట్టండి!

గోపాలకృష్ణ నవ్వి చెయ్యివూపి డిపోలోకి నడిచాడు.

ధనుంజయ కాన్వెంటునుంచి పాపను యింటికి చేర్చి తిరిగి బయటకు వెళ్ళబోయాడు నీళ్ళగదిలో వుండగానే పాప వచ్చింది.

ఆమె చేతిలో కాఫీ కప్పు వుంది.

"థాంక్యూ డియర్! కప్పు అందుకుని చప్పరించసాగాడు ధనుంజయ. చివరిసారిగా చప్పరించి కప్పు కడిగి టీపాయ్‌మీద బోర్లించాడు.

సుషమ అంతసేపూ ధనుంజయనే రెప్పార్పకుండా చూస్తోంది.

"ఏమిటిలా చూస్తున్నావమ్మా?" ఆమె తల నిమిరాడు ధనుంజయ.

"నాన్నాయీ అలాగే అంటారు! అలాగే తాగుతారు! కప్పుకడిగిబోర్లింతారు"

ధనుంజయ వులిక్కిపడ్డాడు. సుషమకు తన తండ్రిపట్ల అంతరాంతరాల్లో ఎంత ఆత్మీయత! మరెంతో సామీప్యత!

o o o o

ఆఫీసునుంచి మనుషులొచ్చారు.

సార్! తమరిని జి.ఎం.గారు రమ్మన్నారుసార్! అన్నారువాళ్ళు. వాళ్ళవెంట ధనుంజయ బయల్దేరాడు.

ఆ రాత్రంతా ఆఫీస్ పనితోనే సరిపోయింది.

నిద్రలేక కళ్ళు మండుతున్నాయి. రాత్రంతా అలసిపోవటంవలన వొళ్ళు నొప్పులు చేసింది. బెడ్‌మీద వాలిన అరగంటకే పాలమనిషి పాలపేకెట్ తీసుకవచ్చింది.

పేకెట్ ఇచ్చి వెళ్ళిపోకుండా సంకోచిస్తూ నిలబడింది.

ఏం కావాలన్నట్టు చూశాడు ధనుంజయ.

"ఏమటండి అమ్మగారు బాధపడుతున్నారు! నిద్దుర ఇంట్లో బాగుండలేదట!"

అంది పాలమనిషి.

ధనుంజయ ఒక్క నిముషం లేచి ఎదురింటికి వెళ్ళాడు. ప్రియంవద హాలులో వుంది. సింకపట్టి సుషమను ఎత్తుకొని వుండి వాంతి చేయిస్తోంది.

సుషమ తోటకూర కాడలాగా వాడిపోయింది. కేవలం ఒక్క రాత్రి బెంగ పాపను కుంగదీసింది.

అడుగుల చప్పుడు వినిపించినా ప్రియంవద తలెత్తలేదు.

ధనుంజయ ఆమెకు కొద్దిదూరంలో నిలబడ్డాడు.

సుషమ నోరు కడిగి వెనక్కి తిరిగింది. సుషమ తల్లి భుజాలమీద తల వాల్చి నీరసంగా పడుకుంది.

"ధనుంజయగారూ!" అంది ప్రియంవద.

ధనుంజయ మరో క్షణంలో అయితే పులకించిపోయేవాడు. ఆమెతో సంభాషించాలని అతనికి అంతరాంతరాల్లో ఇంకిపోయి ఎటువంటిదో పెరిగిపోయిన కోరిక!

ఇదే ఆమె మొదటిసారిగా మాట్లాడటం! అది దగ్గరగా! నేరుగా!

ధనుంజయ సంభ్రమంలో మునిగిపోయి ఆమెనే చూస్తున్నాడు.

"సుషమకు రాత్రి మీరెళ్ళిపోయినా వుంటానంటుంది! తప్పు పనిచేశాను. సుషమకు మీమీద ఎంత వాళ్ళ నాన్నగారి మీద అభిమానం అని గుర్తించలేకపోయాను. ఒళ్ళు కాలిపోతుంది. ఏం చేద్దాం?" అంది ప్రియంవద.

"మీరు భయపడకండి!" అన్నాడు ధనుంజయ.

ప్రియంవద సుషమను హాలులో సోఫాలో పడుకోబెట్టింది.

ధనుంజయ వొంగి పాపను స్పృశించాడు. ఒళ్ళు కాలిపోతోంది. నాడి అదురు లెక్కపెట్టాడు. తర్వాత కనురెప్పలు వొత్తిగించి చూశాడు.

ఆమె అతననే నిర్ఘాంతపోయి చూస్తోంది.

ధనుంజయ ఆమెకంటికి మామూలుగా లిక్కర్స్ అమ్ముకునే సంస్థ ప్రతినిధి లాగాలేడు. వైద్య విద్య సంపూర్ణంగా నేర్చుకున్న మొదటి తరగతి వృత్తి నిపుణుడిలాగా వున్నాడు.

వృత్తియందు నేర్పూ, హితవ్రులాటి జాగ్రత్తలూ, వేళ్ళ కదలికలలో ఎంతోకాలంపాటు శిక్షణ పొందినట్టున్న నేర్పూ, చూపులలో నైశిత్యమూ, నిర్ణయం తీసుకోవటంలో దృఢత్వమూ, వ్యవహరించే తీరులో పెద్దరికమూ ఆమెను చకితురాలిని చేశాయి.

పెట్టె వొక్కసారి చూశాడు ధనుంజయ. తల పంకించాడు.

అంతలోనే తేరుకున్నాడు. తనను రెండు కళ్ళు ఆసక్తితో పరిశీలిస్తున్నాయి. ఆసక్తికి అవకాశం ఇవ్వదలచడు.

"డాక్టర్ని తీసుకువస్తాను! ప్రమాదంలేదండి. మామూలుగా టెంపరేచర్ పెరిగింది. అంతే!" అన్నాడు ధనుంజయ. అని ఆమె అంగీకారంకోసం చూశాడు.

ఆమె అంతసేపూ ధనుంజయనే చూస్తూ పరధ్యానంలో వున్నదల్లా అతడి

సంభాషణకు ఫుల్‌స్టాప్ పడింది. పూర్తిగా అర్థంకాకపోయినా సరే తలూపింది.

ధనుంజయ బయటికి నడిచాక

డాక్టర్లు ఎవరూ అతనివెంటరావడానికి ఒప్పుకోలేదు. పేషెంటును తమ దగ్గరకే తీసుకువమ్మన్నారు.

"ప్రత్యేక పరిస్థితి డాక్టర్‌గారూ! రోగిని ఈ సమయంలో కదిపితే ప్రాణం కోల్పోవచ్చును- అందుకే రిక్వెస్ట్ చేస్తున్నాను!" అన్నాడు ధనుంజయ.

డాక్టర్లు ఖాళీగానే వున్నారు. కాని అతడి వెంట రావడానికి ఇష్టపడలేదు వాళ్ళకు తెలీదు. ధనుంజయకూడా డాక్టరేనని! కేవలం స్టెతస్కోప్‌తో రోగిని పరీక్షించే నైతిక బాధ్యతకోసం మాత్రమే అతడు వేచివున్నాడని వాళ్ళకు తెలియదు

వాళ్ళ నిర్లక్ష్యం చూశాక గానీ వైద్యవిద్యలోకి ఎలాంటి బాధ్యత వున్న వాళ్ళు ప్రవేశించాలో అతడికి తెలిసి రాలేదు.

కారును మెయిన్ రోడ్డు వదలిపెట్టి ప్రక్కరోడ్డుకి తిప్పాడు.

ఒక ప్రక్కగా మురికివాడ మరో ప్రక్క ఎత్తయిన భవనాలూ వున్నాయి. భవనాల రోడ్డు ప్రక్క చిన్న బోర్డు కనిపించింది.

డాక్టర్ వీణ.

పిల్లల స్పెషలిస్ట్.

చిన్నదైనా డాబాయిల్లది. డ్రాయింగ్ రూంనే సంప్రదింపుల గదిగా కేటాయించారు. ఇద్దరు ముగ్గురు రోగులు బల్లమీద కూర్చున్నారు.

ధనుంజయ కారుదిగి లోపలకు ప్రవేశించాడు.

ఒక ముసలావిడను పరీక్షిస్తోంది లేడీ డాక్టర్. ఎవరోవచ్చినట్టు తోచి తల తిప్పి తిరిగి రోగిని పరీక్షించడంలో మునిగిపోయింది.

ముసలావిడకు మందులు రాసి వాటిని వాడేవిధానం కూడా చెప్పి ధనుంజయ వైపు చూసింది.

"రండి!" అంది లేడీడాక్టర్.

"నాలుగేళ్ళపాప. టెంపరేచరెక్కువుంది తీసుకు రాలేదు. చూడటానికి రాగలరా ప్లీజ్." అన్నాడు ధనుంజయ.

డాక్టర్ వీణ ప్రశ్నార్థకంగా చూసింది. ఈ యువకుడెవరో- ఎంత సభ్యతగా ఎంత స్పష్టంగా మాట్లాడాడు! అతడి మాటను కాదనే వెసులుబాటు దొరకదు అంతటి ఆహ్లాదకరంగా మాట్లాడాడు.

"ఎంతదూరం?"

ధనుంజయ చిరునామా చెప్పాడు.

"గోపాలకృష్ణ... వాళ్ళ మనిసా..." ఆగింది డా. వీణ,

"ప్రియంవదగారు. వాళ్ళపాప సుషమ సుషమకి సుస్తీగావుంది.

డా. వీణ లేచింది. మిగతా రోగులను వేచివుండమని చెప్పి కారులో

...చ్చింది.

డా. వీణను చూడగానే ప్రియంవద ప్రాణం లేచివచ్చింది.

"నువు ఎక్కడ పెట్టావమ్మా ప్రాక్టీస్?" అడిగింది ప్రియంవద.

ధనుంజయ డా. వీణను సరాసరి రోగిదగ్గరకు తీసుకువెళ్ళాడు.

"మనం రేపే విశాఖపట్నం వెళ్తున్నాం" అన్నాడు శివబ్రహ్మం.

పద్మిని అతడిని వికారంగా చూసింది.

నల్లటిపాంటూ, అడ్డచారల బనీనూ, నోట్లో సిగరెట్టూ, కాళ్ళకు శాండల్ షూట్లూ, చిన్న సైజు కోరమీసాలూ...

"అక్కడికెందుకు? బతకాలంటే మనం యిక్కడే బతకొచ్చుకదా!" అంది పద్మిని.

లేడీడాక్టర్ దగ్గరకు వెళ్ళి వచ్చాక ఆమెకు భర్తపట్ల భయం పోయింది. చీకటి గదిలో తరమనంత సేపే పిల్లి భయపడుతుంది. తరమడం మొదలు పెట్టాక ఎప్పుడో తిరగబడుతుంది.

పద్మిని విషయంలో ఆదే జరిగింది

"మీ నాన్నమీద ఆధారపడి ఎంత కాలం వుంటాం?"

భర్త వైపు నమ్మలేనట్టు చూసింది.

"బతకాలంటే యీ నగరంలోనే ఏదో వొకమూల బతకవొచ్చుకదా! అంత దూరం వెళ్ళి పోవడం ఎందుకు?" అంది పద్మిని.

శివబ్రహ్మం కుటిలంగా నవ్వాడు.

"ఈ వూళ్ళో నీకు పొగరెక్కువయింది. కృష్ణ నీక్కకదా! అక్కడయితే వుప్పుగాలి. యిరుకయిన అద్దె కొంపలూ, అన్నింటికంటె ముఖ్యం నీ మనుషులకు దూరంగా వుండటం!

పద్మిని నవ్వలేదు

"వస్తావా? రావా పతివ్రతా?"

"నేను పతివ్రతనే ఎవరు కాదన్నారు?"

"కావడం మాత్రం వూరుకుంటాడా నీపాతప్రియుడు అవును కానీ మీ వ్యవహారం అంతవరకూ వెళ్ళలేదనుకుంటాను పాపం! ఊరపెట్టి చంపి వుంటావు!"

పద్మిని మాట్లాడలేదు. నీటికి నాచు తెగులు, మాటకు మాట తెగులు!

"రేపే బయల్దేరదాం! సర్దుకో నేను అలావెళ్ళి ప్రయాణం ఖర్చులు సంపాదించుకు వస్తాను! శివబ్రహ్మం ఆమె బుగ్గ చిదిమాడు.

పద్మిని నొచ్చుకుంది. అతడిని సరసంతాను 'శాడిజం' ఏం చేస్తుంది? కట్టుకున్న తర్వాత.

బయటకు శివబ్రహ్మం వెళ్ళి పోయిన, తర్వాత పద్మిని కూడా రెండోవైపు బయల్దేరింది. అమ్మా, నాన్నా గుడికి వెళ్ళారు ఇంట్లో వొంటరి తనం భరించ లేక

పోతోంది

ం ం ం ం

మూడో నాటికి సుషమ మామూలు మనిషయింది. మూడురోజులూ వుదయం సాయంత్రాలలో డాక్టర్ వీణ వచ్చిపోతూండేది.

ఉదయం ఆఫీసు వెళ్ళేటప్పుడూ సాయంత్రం ఆఫీసునుండి వచ్చేటప్పుడూ ధనుంజయ ఆమెవద్దకు వెళ్ళి వెంటపెట్టుకుని వచ్చేవాడు.

సుషమకు వాంతులు క్రమంగా తగ్గాయి.

ధనుంజయ సుషమ దగ్గర కూర్చున్నాడు.

"అంకుల్! నాన్నాలు యికలాలా!" అంది. సుషమ.

"వస్తారమ్మా! రేపుకానీ ఎల్లుండికానీ వస్తున్నట్టుగా టెలిగ్రాం యిచ్చారు!" అన్నాడు ధనుంజయ.

"మీకు ఏం చదువుకున్నారు?" వీణ చూపులు తిప్పి ధనుంజయను అడిగింది.

ధనుంజయ నవ్వి "ఏం అలాఅడిగారు?" అన్నాడు.

"పాపకు ఎప్పుడేం మందులువాడాలో, ఎలాంటి పథ్యంచేయాలో మీకుపూర్తిగా తెలిసింది. పాపకు వచ్చినజబ్బుకు టెక్నికల్ నేమ్ చెప్పారు. కాబట్టి..."

"దానిదేముంది డాక్టర్‌గారూ! అనుభవం వున్నరోగి కొత్త వైద్యుడి కంటె మెరుగుకదా!"

"అనుభవమా?"

"కొంతకాలం ఆసుపత్రిలో పనిచేశాను."

"ఏం పని?"

"హౌస్ సర్జన్ వద్ద సహాయకుడిగా!"

"పనిలో పని! మీలాంటి చురుకైనా యువకులు మెడిసన్‌చదవాలి!"

"అవును డాక్టర్‌గారూ! చదివివుండాలి!"

డా.వీణ సిగ్గుగాచూచింది. అతనిచూపులు కొంటెగావున్నాయి. మాటతీరు చతురంగా వుంది. మెడిసన్ చదివి కొత్తగా ప్రాక్టీసుపెట్టిన ఒక ఆడపిల్ల యించుమించు అదేస్థితిలోవున్న అబ్బాయితో ఏం మాట్లాడుతుంది.

ఇద్దరూ మెడిసన్ కోర్స్‌లో రాటుతేలినవాళ్ళే!

"వీణా. ఒళ్ళిగా ఎముకల్లెప్పుడలు దూగేలాగా వున్నావు. తిండి తినటం మానేస్తున్నావా!" కలగచేసుకుంది ప్రియంవద.

"స్వస్థగావుంటే ఏంచయినా ఆరోగ్యంగావున్నాను! చాలదూ!" అంది వీణ నవ్వుతూ

"స్పెషలైజేషన్ ఏం తీసుకున్నారు?" అడిగాడు ధనుంజయ

"నేను ఏ స్పెషలిస్ట్‌నో బల్లమీద రాసి వ్రేలాడగట్టాను! అది చూచే మీరు నా దగ్గరకు వచ్చారు!" అందివీణ.

ధనుంజయ ఆమెను పరిశీలనగా చూశాడు.

వీణ సన్నగా పొడవుగా వుంటుంది. చంతం రంగు చామనఛాయ. తలపైకి ముడుపుకుని చిన్నచొట్టు పెట్టుకుంది. అంతగా ఖరీదుకాని పధ్రకం ఫుల్‌వాయిల్ చీర కట్టి తెల్లటి బ్లవుజ్ ధరించింది. చెవులకు చిన్నస్టార్స్ మెరుస్తున్నాయి.

ఆమెనుచూస్తే ఖరీదయిన వైద్యవిద్య నేర్చుకున్నదానిలాగా లేదు. మంచి నిరాడంబరమైన వైద్య కార్యకర్తలాగా వుంటుంది. మిలమిలలాడే నల్లటికళ్ళు దర్పాన్ని చేస్తూ స్పష్టంగా చూస్తాయి.

వీణ సిగ్గు పడింది.

"అన్నయ్య ఎప్పుడొస్తారు?" అంది టాపిక్ మార్చడానికో, తన బిడియం కప్పి పుచ్చుకోవడానికో.

ప్రియంవద మొహంలో విషాదం ఆవరించింది. అయినా గంభీరంగా వుండ డానికే ప్రయత్నిస్తూ "వచ్చేస్తారు, వీణా! ఎప్పుడూ యిలా ఆలస్యం కాదేమ" అంది.

వీణతలూపి, "సాయంకాలం ఎటయినా వెళ్దాం. బోర్‌కొడుతోంది!" అంది.

ప్రియంవద సంశయంగా చూస్తోంది.

"ఏం వదినా, రావా!" అంది వీణ తిరిగి.

"వద్దమ్మా! మీ అన్నయ్య ఏవేళకయినా వస్తే"

ధనుంజయ నిట్టూర్చాడు.

ప్రియంవదలాంటి యిల్లాలిని పొందగలిగిన గోపాలకృష్ణ ధన్యుడు. ఎట్టయినా సుఖమైనా భర్తతోనే ఆమెకు!

వీణ మరికొంతసేపు మాట్లాడి వెళ్ళిపోబోతూ పోతూ, ధనుంజయను చూసింది.

"సాయంకాలం రావడం మర్చిపోకండి. సుషమకి తగ్గిపోయిందని కాస్త వాక్ చేసుకుందాం!" అంది డా వీణ.

ధనుంజయ నవ్వుతూ, "మొదటి ఛాన్స్ ప్రియంవదగారికి యిచ్చారా డాక్టర్ గారూ! ఆమెగారు కాదంటే... నన్ను హస్పిటల్‌కి పిలిచారు అంతేనా!" అన్నాడు.

డా వీణ చురుకుగా చూసి, "అలా ఎందుకనుకోవాలి? వదిన ఎటూ రాదుకాబట్టి సంగతితెలిసే ఆవిడను పిలిచానని అసలు పిలుపు మీకోసమేనని ఎందుకనుకో కూడదూ?" అంది.

ధనుంజయ ఆమె నిష్కర్షస్వభావానికి తెల్లబోయాడు. ఈ డాక్టర్ పిల్ల తన పట్ల ఆకర్షితురాలు కావడం లేదుకదా ?

ప్రియంవద మెల్లగా అప్పుడే కుంటి లేచి సుషమ పక్కన వెళ్ళింది. సుషమ యింకా నిద్రపోతోంది. ఆమె నుదురుమీద చెయ్యి వేసింది ప్రియంవద.

వాళ్ళిద్దరూ మాట్లాడుకుంటూ బయటికి వెళ్తున్నారు.

తనకి ఏకాంతం [illegible] క్షణంలో తన దుఃఖం [illegible]. వారెప్పుడూ ఇంతకాలం [illegible] యడుగలేదు.

ఏం జరిగిందో [illegible] అడిగినప్పుడు [illegible]

తనకుతాను సంజాయిషీ యిచ్చుకోవడానికే! తన అంతరంగానికి తెలుసు అసలు నిజాలేమిటో?

ధనుంజయ వస్తానని మాట యిచ్చాడుగానీ డాక్టర్ పెళ్ళిపోలేదు ఆమెను వీధి చివర వరకూ సాగనంపి వెనక్కి తిరిగి నడుచుకుంటూ వచ్చాడు

ఎవరో వ్యక్తి అతడికి అడ్డంగా వచ్చాడు

ధనుంజయ అతడిని తేరిపారచూశాడు అతడిని ఎక్కడో చూసినట్టుగా ఆలోచనలో పడ్డాడు

"నేను గుర్తురావేడం లేదా మీకు" అన్నాడతడు

"అవును చెప్పండి" అన్నాడు ధనుంజయ ఆశ్చర్యంగా

"మీరు నాపెళ్ళికి కూడా వచ్చారు!"

"పెళ్ళికా ఎన్నిరోజుల క్రితం

"రోజులే! అఫ్‌కోర్స్! మీరు నన్ను మరచిపోలేదనుకుంటా!"

"మీరు మీరు శివబ్రహ్మం కదూ!"

"హారా! ఎంతచటుక్కున వూహించేశారో!"

ధనుంజయకి అతడి నవ్వేమ ఏరకంగా అర్థం చేసుకోవాలో తెలియలేదు తనువూపి వూరుకున్నాడు అతడి మస్తిష్కంలో ఆలోచనలు పరిపరి విధాలా పోతున్నాయి

శివబ్రహ్మం యిక్కడికి రెందుకువచ్చాడు? ఎలావచ్చాడు తనను కలుసుకోవడం కేవలం కాకతాళీయమా! అతడిధోరణి చూస్తే అలాలేదు కేవలం తనకోసమే వచ్చినట్లు మాట్లాడుతున్నాడు!

"రండి ఎక్కడికి వుండేది మీరు" తిరిగి శివబ్రహ్మమే అన్నాడు

ధనుంజయ చిరునవ్వు చిలికించాడు

"మీరెక్కడ వుంటున్నారు ఎదురు ప్రశ్న వేశాడు

శివబ్రహ్మం పకపక నవ్వి "భలేవారే నన్ను మీయింటికి తీసుకువెళ్ళనను కుంటున్నారా ఎన్నాళ్ళు మా యింటిమీకు తెలుసునటకదా 'అన్నాడు ఏకవచనంతో శివబ్రహ్మం నేరుగా ఆ ప్రస్తావనలోకి వస్తాడనుకోలేదు ధనుంజయ తెలిసివుండే అతడు ప్రశ్నిస్తున్నాడు అలాంటివాడికి తెలిసితెలిసి అబద్ధం చెప్పడం ఎంత కష్టమో నిజం చెప్పడం కూడా అంతే కష్టం చెప్పకుండా వూరుకోవడానికి వీలులేదు కూడా!

శివబ్రహ్మం చూపులు అతడి మొహాన్ని గుచ్చిగుచ్చి చూస్తున్నాయి మనసులో చెలరేగే భావాలను అణచుకోవడానికకూడా అవకాశం లేదు

"తెలుసు" అన్నాడు క్లుప్తంగా

తెలుసా అంతేనా?"

"అంతే!"

"భలేవాడివయ్యా! ఇప్పుడు వెళ్ళిన అమ్మాయెవ్వరూ?"

"ఏం! ఎందుకూ?"

"అబ్బే! కేవలం కుతూహలం! అంతేసుమా! కాని ధనుంజయ! నీకు మంచి అందగత్తెలు పరిచయం అవుతారయ్యా! ఆపిల్ల డాక్టర్ కూడానా?

ధనుంజయుడు అతడి సంబోధనతో పడుపులో నగలుకుపోతోంది. ఎక్కడో చోట ప్రశాంతంగా బతకాలని తాను యీమారుమూల వుద్యోగం వెతుక్కుంటూ వచ్చేశాడు. ఇక్కడికి వీడు దాపరించేట్టేవున్నాడు ఇతడికొకటే మందు చెప్పకుండా చేయకుండా వెళ్ళిపోవడమే!

ఆపనే చేశాడు ధనుంజయ నేరుగా యింట్లోకి వెళ్ళకుండా వీధి మలుపుతిరిగి ఎటో మాయమయ్యాడు. శివబ్రహ్మం వూహించలేదు

ధనుంజయ యింత నిర్మొహమాటంగానూ, నిష్కర్షగానూ, ప్రవర్తించగలడను కోలేదు. నిర్ఘాంతపోయి క్షణాలలో ధనుంజయను అనుసరించి వెళ్ళడంకూడా మరచిపోయాడు.

o o o o o

వీణ ఆలోచిస్తోంది. డిమ్మర్ వేసి టేబుల్ లైట్ ఆర్పి బెడ్ మీద వాలిపోయింది.

కింద గదిలోంచి అమ్మా నాన్నా మసలుతోన్నట్టుగా చప్పుళ్ళు వస్తోన్నాయి. వాళ్ళిద్దరూ ఏవో మాట్లాడుకుంటున్నారు మాటలు కూడా లీలగా వినిపిస్తోన్నాయి.

అమ్మా నాన్నా ఏం మాట్లాడుకుంటున్నారో తనకి తెలుసు. తన పెళ్ళి గురించే యిద్దరూ చర్చించుకుంటున్నారు.

కామేష్!

కామేష్ తన క్లాస్‌మేట్ గవర్నమెంట్ డాక్టర్‌గా పనిచేస్తున్నాడు తనంటే యిష్టపడుతూ తల్లిదండ్రులతో సంప్రదింపులు మొదలు పెట్టాడు.

నాన్నగారు తన యిష్టం అడిగారు.

"అతడు డాక్టర్. నువ్వూ డాక్టర్‌వి! మీరిద్దరూ పెళ్ళి చేసుకుంటే వృత్తిలో చేదోడు వాదోడుగా వుండవచ్చు కదా" అన్నారు నాన్నగారు

ఆలోచించి చెబుతానంది తాను.

"దీంట్లో ఆలోచించుకోవడానికేముంది! కామేష్‌కేం తక్కువా? చదువుంది. సంస్కారంవుంది. అంతో యింతో ఆస్తిపాస్తులున్నాయి! అంది తల్లి.

"అది కాదమ్మా! యిద్దరమూ డాక్టర్లమే...అయితే–?" అందితాను.

'–వూఁ! అయితే'

"వృత్తిలో వైరుధ్యం వుంటే అదో తమాషాగా వుంటుందేమో! ఇద్దరు డాక్టర్లు ఒకే యింట్లో వుంటే..."

"వుంటే?..."

"మాట్లాడుకునే విషయాలేముంటాయి ఒకరితో ఒకరం చెప్పుకుని వుప శాంతి పొందే అంశాలేముంటాయి రోగుల్లా యిద్దరమూ విసుగెత్తిపోయి చిర్రు

ఒ..రు లాను నంటాం! అంతేనా?"

కూతురి వైపు రెప్పవాల్చ కుండా చూచింది తల్లి. కూతురు ఎంత ఎదిగి పోయింది. అరితేరిన యిల్లాలులాగా మాట్లాడుతోంది. రేపటి దాంపత్య జీవితం గురించి స్పష్టమైన ఆలోచనా అవగాహనా పెంచుకుని మాట్లాడుతోంది.

అందుకే తల్లి ఆమెను యిక రెట్టించ లేదు

వీణ తనలో తాను నవ్వుకొంది.

విద్య! యవ్వనం! వివాహం! వృత్తి! సంసారం! పిల్లలు! పెంపకం! తిరిగి విద్య! యవ్వనం...పునరావృతం!

వివాహం తన ఇష్ట ప్రకారంగా జరుగుతోంది. అది సంతోషించవలసిన పరిణామం!

ఆయనకేం పనో?

ప్రియంవదను అడిగితేనో!

మాటలలో గడుసుతనం! ఆడపిల్లలతో అరమరికలులేని కలుపుగోలుతనం! పిల్లలపట్ల మమకారం! సామాజిక సంబంధాలలో ఆసక్తి!

మధ్యాహ్నం తనను దిగబెడుతున్నపుడు నిష్కల్మషమైన ఆత్మీయత! పేరు కూడా బాగుంది.

ఎక్కడో గంటలు మోగుతున్నాయి.

పువ్వుల వరుసల్లోంచి మెత్తటిపాన్పుపై అతడు నవ్వుతూ చూస్తున్నాడు.

వీణ తలతిప్పి తలగడ దిండులో మొహం దాచుకుంది

ఆమెతల నిమిరినట్టయింది. ఓరగంట చూచింది.

తల్లి!

"రేపు పెళ్ళి కొడుకు చూసుకొను వస్తున్నాడమ్మా! త్వరగా క్లినిక్‌నుండి వచ్చేయ్!" అంది తల్లి.

వీణకు చెవులు దిబ్బెళ్ళ పడ్డాయి.

పువ్వుల వరసలు గాలిదుమ్ముకు చెదిరిపోతున్నాయి.

మెత్తటి పాన్పులో అతడు కూరుకుపోతున్నాడు.

వీణ భావోద్రేకం అణచుకుని మందహాసం చేసింది.

ఏ వొడిదుడుకులయినా తాను తట్టుకోగలదు. ఎలాంటి పరిస్థితులయినా తాను కాచుకోగలదు! తనకు అమ్మా నాన్నా సహకరిస్తారు.

వీణ తల్లిచెయ్యి పట్టుకుంది. ఆత్మీయతా వాత్సల్యాల హామీ ఆ స్పర్శలో దొరికింది.

"పిచ్చిపిల్ల!" నవ్వింది తల్లి.

o o o o

రాయగఢ వదలి వెళుతోంది బస్సు. కండక్టర్ ప్రయాణీకులను లెక్క పెట్టుకుని టిక్కెట్లు సరిచూసుకుంటున్నాడు.

ఎటుచూచినా బంజరు భూములూ, ఎత్తరాళ్ళూ, ఎత్తుపల్లాల బాటలూ, వాటి మధ్యలో పెరిగే పిచ్చి మొక్కలూ, ముళ్ళపొదలూ...

గోపాలకృష్ణ దూరంగా చూస్తున్నాడు. కొండలు మట్టితిన్న పాముల్లాగా అడ్డంగా పడివున్నాయి. బస్సు క్రమంగా కొండలకు దగ్గరవుతోంది.

"ఘాట్ మొదలవుతోంది!" అన్నారెవరో.

రోడ్డువారగా ఒంటిఇటుక తెల్లటిగోడ ప్రారంభమయింది.

బస్సు గంభీరంగా ఒకసారి వుక్కిలించినట్టు శబ్దంచేసి తిరిగి ఒకే గేర్‌లో ఒడుపుగా ఘాట్‌రోడ్డు ఎక్కుతోంది. రోడ్డుకు ప్రక్కగా పల్లంలో యూకలిప్టస్ మొక్కలూ యితర అడవి మొక్కలూ వెనక్కి జరిగి పోతున్నాయి.

గోపాలకృష్ణ మెలిక తిరుగుతూ వెనక్కి గడిచిపోతున్న రోడ్డును చూస్తూ నిట్టూర్చాడు.

ప్రియంవద ఇప్పుడు ఏం చేస్తూంటుందో? ఒంటరితనంతో తనను తిట్టుకుంటుందా? కాస్త ఎక్కువ రోజులయివుంటే ఆమెనూ పాపనూ వాళ్ళ పుట్టింటిదగ్గర దిగబెట్టివుండేవాడే! పైగా సుషమకు పరీక్షలు! మానేసినా ప్రమాదంలేదుకానీ ఇప్పటినుంచీ పరీక్షల సమయంలో తప్పించుకోవడం నేర్పకూడదు.

మబ్బుల మధ్య ఆకాశం వుండి అక్కడ వెలుగుతున్న బంగారపు ముద్ద లాగా సూర్యుడు కన్పిస్తున్నాడు. పైన ఆకాశం మేఘావృతమైవుంది. మెరుపును మరింత పెంచింది.

"నాన్నగారూ ఏం తెచ్చారు!" అంటుంది ఇంటికి వెళ్ళగానే.

గోపాలకృష్ణ నవ్వుకున్నాడు.

ప్రేమ! ప్రేమ ఒకసారి వెలిగించాక జీవితం అంతటా అది వెలిగిస్తూనే వుంటుంది అన్న రచయితకూడా ప్రేమ్‌చంద్.

చల్లటిగాలి కిటికీలోంచి దూసుకువస్తోంది.

పర్వతాల పువ్వుపట్టికి అడవులు దట్టంగా పెరుగుతోన్నాయి. వాటి మధ్య నుండి బస్సు ఒడుపుగా దూసుకుంటూ ఎత్తు ఎక్కుతోంది! రోడ్డు అంతమైనట్టే కనిపించి అంతలోనే అకస్మాత్తుగా మలుపు తిరిగి పల్లంలోకి తిరిగి మెరకలోకో ప్రయాణిస్తోంది.

బస్సు కరకర చప్పుడు చేసి చిన్న కుదుపుతో ఆగి అంతలోనే ముందుకు దూకింది. పల్లంలోకి పరుగెత్తుతోంది. అదుపు తప్పిన గుర్రంలాగా కొండచిలువ లాంటి రోడ్డుమీదకు పోతోంది.

డ్రయివరు చెమటలు కక్కుతున్నాడు. చల్లటిగాలి అతడిమీద అంతగా ప్రభావం కనిపించడంలేదు. గేర్ మార్చాలని ప్రయత్నిస్తోనే నిస్పృహగా తలతిప్పాడు. ప్రయాణీకులలో ఒకరిద్దరు అతడి యిబ్బందిని కనిపెట్టారు.

"ఏమయింది డ్రయివర్?" అడిగారు వాళ్ళు.

బస్సు గెంతుతోంది. చిందులు తొక్కుతోంది. ఒకే స్థాయిలో తిన్నగా పరు గెత్తుతోంది. రోడ్డు ప్రక్కగానున్న ఒంటెముకుక తెల్లటిగోడా, ఎర్రటిరంగుపూసిన స్తంభమూ బస్సును వేగంగా సమీపిస్తోన్నాయి.

ప్రయాణీకులు గందరగోళంగా లేచారు. హడావుడిగా అటూఇటూ పరుగెత్త బోయారు. స్త్రీ ప్రయాణీకులు ఆందోళనగా కేకలు పెట్టారు. పిల్లలు ఏడుపులు మొదలు పెట్టారు. కండక్టర్ వాళ్ళను అదుపులో వుంచాలని ప్రయత్నించాడు. హెయిర్‌పిన్ బెండ్‌లోకి తిప్పబోయాడు డ్రయివర్.

ఆ యిద్దరి వుద్యోగస్థుల ప్రయత్నాలూ ఫలించలేదు.

బస్సు చక్రాలు దూకుడుగా పిట్టగోడను ఢీకొట్టాయి. గోడ విరిగి అగాధం లోకి వాలిగింది. వాలుసుతోన్న గోడమీద నుండి బస్సుగెంతింది. బస్సు చెట్లలోకి లోతుగావున్న అగాధంలోకి దూకింది.

కొంతమంది ప్రయాణీకులు తలుపు తెరచుకుని దూకారు. దూకినవాళ్ళుదూకి నట్టే దొర్లిపోయి రోడ్డుమీద కొందరూ, ఇంకా విరగకుండా వున్న పిట్టగోడమీద కొందరూ అగాధంలో పిచ్చిగా పెరిగిన చెట్లమీదా, పుట్లమీదా దబ్బున పడ్డారు.

వాళ్ళను పట్టించుకొనకుండా బస్సు ఇంకా దొర్లిపోతోంది.

బస్సులో ప్రయాణీకులు ఆసీటుకూ ఈ సీటుకూ ఆ కిటికీకి, ఈ కిటికీకి ఆ రాడ్‌కి ఈ ఈడ్‌కి కొట్టుకొంటున్నారు. బస్సు మొగ్గవేసి అంతలో ఆగకుండా యింకా మొగ్గమీద మొగ్గ వెస్తోంది.

o o o o

"ఏమిటి ఆలోచిస్తున్నారు డాక్టర్‌గారూ?"

ఆమె తలెత్తి అతడి మొహంలోకి చూచింది. సముద్రం గాలికి అతడి ముంగురులు ఎగిరి విశాలమైన నుదుటిమీద సల్లటి గీతలు సృష్టిస్తోన్నాయి అతడి కనురెప్పలమీద అవి కొసలతో అల్లల్లాడుతూ సంబంధం కలుపుకోవాలని ప్రయత్ని స్తున్నాయి.

ఆమె కెరటాలమీదనుంచి చూపు మార్చినపుడు ఆ కళ్లలో విరిగిన నీలి రంగు కిరణాలు ధనుంజయ పరిశీలనలోంచి తప్పించుకుపోలేదు.

"ఏమీలేదు. మిమ్మల్ని ఒకమాట అడగాలి!" అంది డా. వీణ.

ధనుంజయ ఆశ్చర్యపోయాడు. ఈ డాక్టర్ పిల్ల యిలాంటి ఏకాంతంలో ఒక యువకుడిని ఏ మడుగుతుందో తెలియనిదికాదు వూహకు అందనిది కూడాకాదు ఈ పిల్లకు ఎంత ధైర్యం?" ఎంత నిష్కర్ష స్వభావం!

ప్రపంచంపది సుంభనగావుండే స్వభావం అయితే ఈ పిల్ల డాక్టర్‌ది 'బోళా మనస్తత్వం' అంతమాత్రాన అందరిలోనూ చనువుగావుండదు. మనసుకు నచ్చితే ప్రాణం వొలిచి పెడుతుంది.

"మీరేం అడుగుతారో నాకు తెలుసు" అన్నాడు ధనుంజయ.

"ఏం అడుగుతాను?"

"మీమీద నా అభిప్రాయం!"

ఆమె బుగ్గల్లో కెంపులు పూసి, "చెప్పను!" అంది.

"ఏం చెప్పను?"

"తెలియదా?"

"ఊహూఁ!"

ఆమె చిలిపిగా చూచి, "నేనేమడుగుతానో చెప్పగలిగినప్పుడు అడిగిన విషయానికి సమాధానం తెలియదంటే ఎవరు నమ్ముతారు?" అంది.

ధనుంజయ అకస్మాత్తుగా గంభీరంగా మారిపోయాడు.

"మిస్ వీణా! నేను ఇదివరకే ఒకరిని ప్రేమించాను."

"కావచ్చు. ఆమె ఇంకా మీ జీవితంలో ప్రవేశించలేదుకదా!"

"ఇక ప్రవేశించదు!"

"ఏం? నా వల్ల కాదుకదా!"

"కాదు వీణా! ఆమెకు పెళ్ళయిపోయింది!"

ఆమె కిలకిల నవ్వి "అయితే మీరు దేవదాసులాగా కాలేదేం?" అంది.

ధనుంజయకూడా నవ్వి, "ఆమె వద్దంది!" అన్నాడు.

"అయితే యింకా ఏమిటి అభ్యంతరం?"

"దేనికి?"

"నాలాంటి అందమైన పిల్లడాక్టరును ప్రేమించడానికి!"

మిసమిసలాడే పాలసపోటాలాంటి ఆమెబుగ్గలను ముద్దుపెట్టుకోవాలనిపించింది ధనుంజయకు. బుగ్గలలో తేనెరంగు మెరుపువుంది.

"మీరు అందమైన వాళ్ళా?"

"ఊఁ ఆడది మెచ్చిందే అందం! వినలేదా!"

"మా వదిన—ప్రియంవద!"

ప్రియంవద పేరు వినిపించేటప్పటికి అతడి మొహంలో మార్పు కనిపించింది. అంతలోనే ఆ మార్పును హావభావాలతో కప్పిపుచ్చుకుంటూ, "అలాగా!" అన్నాడు.

డాక్టర్ వీణ అతడి మొహంలోకి చూచి, "మా వదిన పేరు వినిపించేటప్పటికి మీ మొహంలో ఏదోకాంతి! ఏదో ఆనందం! ఏమిటిది?" అంది.

ధనుంజయ మాటాడలేదు.

"మీ అభిప్రాయం చెప్పనేలేదు!" అంది విషయం మార్చి.

ఆమె ముందు యిసుకలో వేలితో గీతగీచాడు ధనుంజయ.

"కొంత సమయం కావాలా?" ఆమె తిరిగి అంది.

"నాలో ఏం చూశావ్?"

"భర్తను!"

ధనుంజయ విచలితుడయ్యాడు. ఈ కన్నెపిల్ల శ్రావణమాసం వెన్నెల్లో పట్టు పరికిణీ పట్టు జాకెట్టుతో దాగుడుమూతలాడుకునే అమాయకురాలు కాదు. సంసారానికి సిద్ధమైపోయిన జాణ!

ఆమె చేతిని అందుకున్నాడు ధనుంజయ. మెత్తగా ఝల్లుమంది శరీరం. ఆమె స్పర్శ ధనుంజయ నరాల్లో వుత్తేజం రేపుతోన్నాయి. ఆహ్లాదకరమైన భావం ఒకటి ధనుంజయ వెన్నులోంచి రేగి మస్తిష్కం చేరుకుంది. వుత్తేజంలో ఒక హామీవుంది. జీవితకాలం నీ వెంట నడుస్తానని! మనిద్దరం కలసి ప్రణయావేశాలను సరిసమానంగా పంచుకుందామని!

o o o o

ప్రియంవద మొహం తెల్లగా పాలిపోయివుంది. శక్తులన్నీ వుడిగిపోయినట్టూ ఒంట్లోంచి రక్తం ఎవరో తోడేసినట్టూ, కంఠరాల్లో భయభ్రాంతులు చొప్పించినట్టూ ఆమెలో కళాకాంతులు లేవు.

గొంతులోంచి హీనస్వరంతో మూలుగువస్తోంది.

ప్రియంవద చేతిలోంచి టెలిగ్రాం జారిపడింది. సుషమ తల్లివైపు దిగాలుగా చూస్తోంది. తల్లి చేతిలోంచి జారిపడిన కాగితం ఏమిటో, కాగితంలో విషయమేమిటో ఆ పసిమనసుకు తెలియలేదు.

"అమ్మా!" అంది దిగులుగా.

ప్రియంవదలో దుఃఖం కట్టలు తెంచుకుంది. అంతసేపూ ప్రియంవద తన చుట్టూతాను నిర్మించుకున్న వేదనా స్రవంతికి సుషమ కట్ట తెంచింది. తను భర్త మీద మమతా వాత్సల్యాలు పెంచుకున్నట్టే తనమీద కూడా అవే పెంచుకున్న మరో చిన్నప్రాణి కూడా వుందని ప్రియంవదకు గుర్తొచ్చింది.

పసిదాన్ని పట్టుకుని బావురుమని ఏడుస్తోంది ప్రియంవద.

కారు రోడ్డుమీద ఆగడం కారులోంచి యిద్దరు దిగి యింట్లోకి రావడమూ కూడా ప్రియంవదకు తెలియదు.

"వదినా!" వీణ ఒక్క వుదుటున ప్రియంవదను సమీపించింది. తల్లినీ తల్లి కౌగిట్లో వున్న సుషమనూ చేతులతో చుట్టేసింది.

ప్రియంవద వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ధనుంజయ మెల్లగా ఆమెకు ఇవతల ఎగురుతోన్న కాగితం అందుకున్నాడు టెలిగ్రాం!

గోపాలకృష్ణా అడ్మిటెడ్ జనరల్ హాస్పిటల్ రిసీవ్ హిం.—సూపరింటెండెంట్

ధనుంజయకు చేతులు వణికాయి.

ఏమిటిది? ఏం జరిగింది? ప్రియంవద భర్తకు ఏమయింది? అతడికేమైనా అయితే ప్రియంవద తట్టుకోగలుగుతుందా? ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవడం?

ప్రియంవద వైపు తలతిప్పాడు. ప్రియంవద తలెత్తడంలేదు. కేవలం ఏడు

పడం మాత్రమే తన కర్తవ్యంగా ఆమె ఏడుస్తోంది.

"వదినా! ఏం జరిగింది?" అడిగింది వీణ.

ధనుంజయ మనసంతా బరువెక్కిపోతోంది. ప్రియంవదను సమీపించాడు.

"బాధపడకండి! ఏం జరిగిందో మనకిపూర్తిగా తెల్సియదుకదా! నేను రాయగడ వెళ్ళివస్తాను!" అన్నాడు ధనుంజయ.

ప్రియంవద మాట్లాడలేదు. వెక్కివెక్కి ఏడపడంవలన పోయిన వూపిరి కోసం లొ ప్పతోంది. మెల్లగా తలెత్తిమాత్రం చూచింది. ఆమె కళ్ళు ఎర్రటి అగ్నికణాల్లాగా వున్నాయి. తెల్లగా పాలిపోయివున్న మొహంలో ఆమె కన్ను భయంకరంగా వున్నాయి.

చెక్కిళ్ళు కన్నీటితో తడిసి మలినమైపోయాయి.

అమెనుండి సుషమను విడదీసి పట్టుకుంది వీణ.

ప్రియంవద పెదిమలల్లాడాయి. ఏదో చెప్పబోయి ఆగిపోయింది తరువాత హీనస్వరంతో అంది.

"నేనుకూడా మీ వెంట వస్తాను!"

డా. వీణ అందుకుంది. "అవునండి! వదినను కూడా మీవెంట తీసుకు వెళ్ళండి! వదిన ఇక్కడవుండి తట్టుకోలేదు. అన్నయ్యకు అక్కడ పరిచర్యలు చేయడానికి వుంటుంది! సుషమను నాదగ్గర వుంచుకుంటాను!"

"నీ దగ్గలుండను...నాన్నాల దగ్గరికి ఎల్లిపోతాను!" అంది సుషమ.

సుషమను సమాధాన పరచి ప్రియంవద ప్రయాణమయింది. ఈలోపుగా ధనుంజయ బయటికి వెళ్ళి భీష్మనారాయణ్‌కి విషయంచెప్పి వచ్చాడు.

రాయగడ బస్సు బయలుదేరడానికి అయిదుగంటల వ్యవధివుంది.

ఇద్దరూ టాక్సీలో వెళ్ళారు.

ఉదయం పదిగంటలకుగానీ ఆసుపత్రికి చేరుకోలేక పోయారు.

ధనుంజయ ఆసుపత్రి సిబ్బందితో సంప్రదించాడు.

ఆసుపత్రి కలియ తిరిగినా ఫలితం కనిపించలేదు.

ప్రియంవద యికతిరగలేక బయటబల్లమీద నిస్త్రాణగా కూర్చుండిపోయిం

అరగంట తర్వాత ధనుంజయ మొహం వ్రేలాదేసుకు వచ్చాడు.

"మనం ప్రమాదం జరిగిన చోటకు వెళ్దాం!" అంది ప్రియంవద.

ఇద్దరూ టాక్సీవైపు కదిలారు. చెట్టు ప్రక్కకు ఒక భయంకరాకారం తప్ప కోవడం యిద్దరికీ తెలియదు.

టాక్సీ ఘాట్ రోడ్లో ఆగింది.

పిట్టగోడ పగిలిపోయివుండటమూ, చెట్లు విరిగిపోయీ, పొదలు నలిగిపోయి వుండటమూ, అక్కడక్కడా చింతపిక్కరంగులో మరకలయివుండటమూ జరిగిపోయినదృశ్యం తాలూకా చిత్రానికి సాక్షీభూతంగా మిగిలిపోయివున్నాయి.

బస్సు యింకా లోయలోనే వుంది.

ప్రియంవద అరచేతులతో మొహం కప్పుకుని ఏడుస్తోంది. అకస్మాత్తుగ ఏడుపు ఆపి పిచ్చిగా చూసింది.

పిట్టగోడమీద నిలబడి అకస్మాత్తుగా అటు ప్రక్కకు గెంతింది ఆమె. క్షణంలో వెయ్యోవంతు వూహకందే ప్రియంవద కోరుకున్న ప్రమాదమే జరిగిపోయేది.

హిస్టీరికల్‌గా ఆమె మొహంలో చెలరేగే భావాలను అంతకుముందు నుండి ధనుంజయ కనిపెడుతూవుండబట్టి ఆమె అటుదొర్లిపోకుండా ఆగింది.

ప్రియంవద అతడిచేతులలో ఇరుక్కుపోయిన తన చేతిని గింజుకుంటూ పిచ్చిగా అరుస్తోంది.

"వదలండి! నన్ను చచ్చిపోనివ్వండి! బతకను! వారులేకుండా యింకా బతుకేమిటి? మీకు పుణ్యం వుంటుంది వదలండి!

ధనుంజయ వదలలేదు. ఆమె పిచ్చి కోపాన్ని లెక్కచేయకుండా బలవంతంగా రెండోచేతిని ఆమెభుజంచుట్టూవేసి పిట్టగోడకు దూరంగా లాక్కుంటూపోయాడు.

కంగారు పడకండి ప్రియంవదగారూ! గోపాలకృష్ణగారికి ఏం జరిగిందో మనకి తెలియదుకదా! గోపాలకృష్ణగారు ఈ బస్సులోనే వున్నారు. కాబట్టే లగేజీలు తారుమారయ్యాయి. గోపాలకృష్ణగారు బస్సులోంచి దూకేసివుంటారు..." అంటున్నాడు ధనుంజయ.

"లోయలో ఇంకావున్న బస్సులో వున్నారేమో!" అన్నదామె.

"ఎవరూ వుండివుండరు. బస్సుచుట్టూ పగలగొట్టారు. అంటే బస్సులోంచి ప్రయాణీకులంతా వాళ్ళ సాయంతో పైకి చేరవేశారన్నమాట. ఆ పరిస్థితిలోనే గోపాలకృష్ణగారి లగేజి..."

ఆమె తల అడ్డం తిప్పింది.

ధనుంజయ టాక్సీ డ్రయివర్‌కి సైగచేశాడు.

టాక్సీ వాళ్ళ ప్రక్క ఆగింది.

ప్రియంవద క్రిందకు జారిపోబోయింది. ధనుంజయ ఆమెను పొదివిపట్టుకుని డ్రయివర్ సహాయంతో వెనకసీట్లో పడుకోబెట్టాడు.

వూపిరి పీల్చుతోందా లేదా అన్నట్టుగా వున్నది ప్రియంవద.

○ ○ ○ ○

పోలీస్ జీపు రోడ్డుమీద మలుపు తిరగబోయింది చిన్న రోడ్డు కావడంతో అది సాధ్యపడలేదు. పోలీస్ సిబ్బందీ సబ్ ఇన్‌స్పెక్టరూ ఇతర సాంకేతిక నిపుణులూ జీపు దిగి సందులోకి నడిచారు.

సందులో జనం గుమిగూడి వున్నారు పోలీసులను చూడటంతో వాళ్ళకు దారిచ్చారు సబ్‌ఇన్‌స్పెక్టర్ యింట్లోకి దారితీశాడు. అతడి వెనుకనే ఆ యువకుడు వెంబడించాడు

యువతి శరీరం మాసివుంది. బట్టలు నలిగిపోయివున్నాయి. పిచ్చి పిచ్చి కాటోలు అక్కడక్కడ ఎర్రబడివున్నాయి. దైన్యానికి మరోరూపంలాగా వున్నాడతడు. అతడి వెనుక పోలీసు సిబ్బంది ఇంట్లో ప్రవేశించింది.

ఆమె దూలానికి వ్రేలాడుకొంది. పాతకాలపు ఇంట్లో పై కప్పుకి అడ్డంగా కట్టినదూలం అది. ఆమె వొంటిన కొత్త వాయిల్ చీర వుంది. చీరకు రెండు ప్రక్కలా చేతులు తోటకూర కాడల్లాగా వ్రేలాడుతోన్నాయి. పాదాలు నేలకు నాలుగడుగుల ఎత్తున బొటనవ్రేళ్ళు ముందుకు వాలివుండి కనిపిస్తోన్నాయి.

కన్నీటితో, కాటుకతో, కుంకుమతో ఆమె మొహం, బుగ్గలూ మలినమైపోయి వున్నాయి. మొహంలో చిరకాలం అనుభవించిన వేదనకు చిహ్నంగా ఎండిపోయిన చెక్కిళ్ళూ, తెరచుకుని నిర్జీవంగా కనిపిస్తోన్న కళ్ళూ... హాట్ తీసి చేత్తో పట్టుకున్నాడు సబ్ఇన్‌స్పెక్టర్.

ఎన్నో శవాలు చూశాడు సబ్ఇన్‌స్పెక్టర్. అయినా పద్మిని శవాన్ని చూడగానే అతడికి వొళ్ళు జలదరించింది. ఇరవైకీ ఇరవై అయిదుకీ మధ్య వయసున్న పడుచు పిల్లను ఎవరు పొట్టన పెట్టుకున్నారు? పాతికేళ్ళ వయసుకే ఈవిడ నూరేళ్ళ అనుభవం పొందిందా?

ఎస్.ఐ. గుప్పెళ్ళు బిగుసుకున్నాయి.

"నా భాగ్యసార్! నేను బయటికి వెళ్ళేసరికి బాగానే నవ్వుతూ వీడ్కోలు ఇచ్చిన నా భార్య తిరిగి వచ్చేసరికి ఇలా అవుతుందనుకోలేదండిసార్!" శివబ్రహ్మం రొప్పుతున్నాడు.

ఎస్.ఐ. అతడిని విచిత్రంగాచూసి, "కంగారు పడకండి! హత్య ఎలా జరిగిందో లేదా ఆత్మహత్యో ఒకవైపు నిర్ధారణ చేసుకోవాలి. హత్యకు లేదా ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులూ, కారకులయిన వ్యక్తులూ మేము దర్యాప్తుచేస్తా" అని తన సిబ్బందివైపు తిరిగి కనుసైగ చేశాడు.

ఫొటోగ్రాఫర్ శవాన్ని వివిధకోణాల్లో ఫొటోలు తీయసాగాడు. వేలిముద్ర నిపుణుడు వేలిముద్రలుంటాయని తోచిన చోటనల్లా పౌడర్ స్ప్రే చేయసాగాడు.

శవ పంచాయతీ ముగిసేసరికి వుదయం పదకొండయింది.

ఎస్.ఐ. ఇంటరాగేషన్ ప్రారంభించాడు. శివబ్రహ్మంతో మొదలయింది.

"మీ పేరు?"

"శివబ్రహ్మం."

"చనిపోయిన స్త్రీ మీకేమవుతుంది?"

"భార్య సార్!"

"మీకు పెళ్ళయి ఎంత కాలమయింది?"

"రెండు నెలలు సార్!"

ఎస్.ఐ. నుదురు చిట్లించి, "రెండు నెలలా? ఘోరం!" అన్నాడు.

"అవునుసార్! ఘోరం! నాభార్య నాకు ప్రాణం!"

ఆమె ఎలా చనిపోయింది అని మీ నమ్మకం!"

"హత్య సార్!"

"హత్యా!"

"అవును సార్!"

ఎవరు హత్య చేశారని మీ అనుమానం!"

"ఆమె పాత ప్రియుడు—ధనుంజయ."

"ధనుంజయా! ఈ వూర్లోనే వుంటాడా?

"అవును సార్!

"అడ్రసు చెబుతారా?"

శేషబ్రహ్మం చెప్పాడు. ఎస్.ఐ. వివరాలు రాసుకుంటూ అడ్రస్‌కూడా నోట్ చేసుకున్నాడు.

"ధనుంజయ మీద అనుమానం కలగడానికి కారణమేమిటి?"

"నిన్న మధ్యాహ్నం మాయింటికి వచ్చాడు సార్! అసలు పెళ్లయేవరకూ నాభార్యకు బాయ్‌ఫ్రెండ్ వున్నట్టు తెలియదుసార్! తెలిశాక ఏంచేస్తానుసార్! మృదువుగా మందలించాన్‌సార్! చెప్పానుకదాసార్! నాభార్య నాకు ప్రాణంసార్! ఆమెకూడా నా పట్ల విశ్వాసం ప్రకటించిందిసార్! నేను వచ్చేసరికి నిన్న మధ్యాహ్నం నాభార్యను ఎత్తుకొన్నాడుసార్! ఆమె స్పృహతప్పిపోయింది సార్! నన్ను చూడగానే పద్మినిని దింపి వెనక గుమ్మంలోంచి పారిపోయాడు సార్! వెనక గుమ్మంలోంచి వెనక సందులోకి దారివుంది సార్!"

"ఏంజరిగిందో మీరు మీ భార్యను అడగలేదా?"

"అడగలేదుసార్ 'ఆమెను అడిగి బాధ పెట్టవల్చుకోలేదు! చెప్పానుకదాసార్! ఆమె ప్రాణంఅని!"

"రాత్రి అతడు మరల వచ్చాడా?"

"వచ్చేవుంటాడు సార్! నేను నైట్‌వాచ్‌మాన్‌గా పనిచేస్తున్నాను సార్! డ్యూటీకి వెళ్ళిపోయానుసార్ నాభార్య నాకు నవ్వుతూ వీడ్కోలు యిచ్చిందిసార్! తెల్లవారుఝామున నాలుగున్నరకి డ్యూటీ నుండి తిరిగివచ్చానుసార్! అప్పటికి యిది సార్ పరిస్థితి! తలుపులు బార్లాతెరిచివున్నాయిసార్!"

"ధనుంజయ మీయింటికి వచ్చి వెళ్ళినట్టు మీకు తెలుసా?"

"తెలియదు సార్! వూహించగలను!"

"పద్మినిగారే ఆత్మహత్య చేసుకున్నారేమో!"

"అసంభవంసార్! ఆమెకు నేను ఆరో ప్రాణంసార్!"

"చుట్టుప్రక్కల ఎవరయినా ధనుంజయ రాకపోకలు చూశారా?"

చెప్పలేనుసార్! నేను యింట్లో లేనుకదాసార్!"

ఎస్.ఐ. జేబులోంచి మనీపర్సు తీశాడు "ఈ పర్సును ఎప్పుడయినా చూశారా? బాగాగుర్తు తెచ్చుకుని చెప్పండి!" అన్నాడు.

"పద్మిని వ్రేలాడే చోట నేలమీద చూశానుసార్!"

"ఎవరిది యీ పర్సు!"

"తెలియదుసార్!"

"తీసి చూడలేదా?"

లేదుసార్! మా ఆవిడ పురిటిలో వ్రేలాడుతూంటే చూశాక నామతి పోయింది సార్! వెంటనే మీ వద్దకు పరుగెత్తానుసార్!"

"మీ ఆవిడ పురిటిలో ప్రమాదం ఎలా జరిగింది? పాదాలవద్ద ఎత్తుగున్న పీట వంటి దేం లేదు కదా!"

"ఏమోసార్! నాకేలా తెలుస్తుంది సార్!"

"ఇప్పుడు మీరు చెప్పినదంతా రాసిస్తున్నాం! కేసు కట్టుకోవడానికి ఒప్పచెప్తాం! కేసు కోర్టుకు వస్తుంది. లాయర్‌ను పెట్టుకోండి!"

శివబ్రహ్మం తలూపాడు.

o o o o

"వీణా!" ధనుంజయరావు గొంతు పూడుకు పోయింది. ఒక్కరోజుకే అతడి ముఖంలో కళాకాంతులు తప్పాయి, బెక్కు ప్యూర్లోకుడు పోయాడు. నీరసంగా ముందుకు వాల్చి తల ఆన్చాడు.

వీణ అతడిని జాలిగా చూసింది.

"కంగారుపడకండి! మీరు తప్పు చేసివుంటారంటే నమ్మను! బెయిల్ మాట్లాడుతున్నాడు లాయర్. మీరు బయటపడతారు. నాకా నమ్మకం వుంది." అంది వీణ.

"ఎలా సాధ్యం వీణా! పద్మిని చనిపోయినరోజు సాయంత్రం నేను ఆమెను యింట్లో కలిశాను. కాని అప్పుడామెను చూడనయినా చూడలేదు. శివబ్రహ్మం నామీద అభాండం వేశాడు. స్వయంగా ఆమెను చేతులతో ఎత్తుతున్నట్టుగా చెబుతున్నాడు. అలాగే రాసిచ్చినట్టు కూడా!"

"అన్నీ బయటపడతాయండి! మీరు మాత్రం మనోనిబ్బరం కోల్పోవద్దు, తార్కికంగా ఆలోచిస్తే పద్మినిని హత్య చేయడానికి మీకంటె శివబ్రహ్మానికే ఎక్కువ వీలు! అంతేకాదు. అది లేకపోతే సాధించలేడు. అతడికి మాత్రమే! కోర్టు డిఫెన్స్ ముందు అతడు నిలవలేడు చూస్తూండండి!"

ధనుంజయ మౌనంగా ఆమె మాటలు వింటున్నాడు. ఆమె మాటలు వినేకొద్దీ ధైర్యం పుట్టుకొస్తోంది. అదివరకు కొత్త మనిషిలాగా మాట్లాడుతోంది వీణ.

పావుగంట సమయం గడిచాక వీణ కోసం సార్జెంట్ వచ్చాడు.

"మేడం! పూచీకత్తుమీద మీ సంతకం కావాలట! ఇన్స్పెక్టర్ గారు రమ్మనారు" అన్నాడు సార్జెంట్.

సార్జెంట్ వెంట వీణ వెళ్ళిపోయింది.

ధనుంజయ నిట్టూర్చాడు.

పద్మిని ఎలా చచ్చిపోయింది? ఆత్మహత్యచేసుకుందా' ఆత్మహత్యే అయివుంటే శివ బ్రహ్మం పత్రికలో ప్రకటించాల్సిన అవసరం కానీ వుండాలి. కాని అలా కాదు. హత్యచేసి వుంటే శివబ్రహ్మమే చేసివుండాలి. హింసించింది హింసించి చివరకు ఆమెను ప్రాణం తీసేవరకూ వదలలేదు. శివబ్రహ్మం.

భార్యను శివబ్రహ్మం ఎందుకు చంపివుంటాడు? వరకట్నం కోసమా!

వరండాలో అలికిడయింది. సుభిమెత్తటి అడుగులతో హుందాగా ఆమె నడిచి వస్తోంది.

"మీరా?" అన్నాడు ధనుంజయ. ఇక్కడికి...మీరెందుకు వచ్చారు.

"ఏంరా హమదా! ఎందుకిలా ధనుంజయగారూ!" ప్రియంవద కళ్లలో నీళ్ళు తిరిగాయి. ప్రక్కనున్న చిరిగి కర్చీఫ్‌తో తుడుచుకుంది.

ఆమె యీ వారంరోజులలోనూ రెట్టింపు వయస్సుకు ఎదిగి పోయినట్టయింది.

"చెప్పలేనండి! శివబ్రహ్మం గొప్పగా పకడ్బందీగా కేసు బనాయించాడు!"

"కేసు? సులభంగా తేలిపోతుంది లెండి! మీరు పద్మినిని చంపవలసిన అవసరం ఏముంటుంది. వుంచేగించే అతడికేవుంది.—త్వరగా మళ్ళీ పెళ్లి చేసుకోవడానికి

"ఎవరు నమ్ముతారు!"

"భయపడకండి! కోర్టులూ న్యాయమూ మరీ అంత గుడ్డిగాలేవు."

ధనుంజయ నిట్టూర్చి, నేను అరెస్టయిన వెంటనే భీష్మనారాయణగారు కలిసి చేయకుండా వుంచే పోలీసులు నన్ను చావచితకదన్ని నేరం వొప్పించేవారు!లేదా లాకప్‌లో ఆత్మహత్య... చేసుకున్నట్టు...

ఊచలమధ్య నుంచి ఆమె చెయ్యి ధనుంజయ పెదిమలను మూసింది.

ధనుంజయ వొదిలాడు. లాకప్‌లోచావు గుర్తొచ్చిరాదు. ఆత్మీయతతో వొణికాడు. ఒక తోడబుట్టిన దానిలాగా ప్రియంవద కనబడుతోంది. అందుకే ధనుంజయకి వొణుకుతోబాటు కళ్ళనీళ్లు తిరిగాయి.

ఆమె చేతిని ఆలాగే అందిపుచ్చుకున్నాడు.

పోలీస్‌స్టేషన్ వెలుపలనుండి రెండుకళ్లు కిటికీలోంచి చూస్తోన్నాయి. భయంకర మైన మొహంలో వూడి పడటానికి సిద్ధంగా వున్న కళ్లవి!

ప్రియంవద స్థాణువులాగా నిలబడి పోయింది.

హోరుగాలిలో కొట్టుకుపోతున్న శిశువు తల్లి చెయ్యిపట్టుకుని అదే సమస్తమైన ఆధారంలాగా భావించి చేతిని అల్లుకుపోయినట్టుగా ధనుంజయ ఆమె చేతిని అల్లుకు పోయాడు.

ప్రియంవద రెండో చేతితో అతడితల నిమురుతోంది.

సరిగ్గా అదే సమయానికి వీణ అక్కడికి వచ్చింది.

అక్కడి దృశ్యం ఆమెని విచలితురాలిని చేసింది. ఎంతసేపు అలా నిల్చిపోయిందో ధనుంజయ ముందుగా తేరుకుని వీణను చూశాడు.

ప్రియంవద చేతిని మెల్లగా విడిచి పెట్టాడు.

"యాభైరుపాయిల పూచీకత్తుమీద మిమ్మల్ని విడుదల చేస్తున్నారు!" అంది వీణ.

కాగితాలమీద తిరిగి సంతకాలు కార్యక్రమం జరిగింది.

ధనుంజయ ఇంటికి వచ్చాడన్నమాటేకాని మనశ్శాంతి లేకుండా పోయింది. దారిన పోయేవాళ్ళంతా తనవైపే ఒక నేరస్తుడిని చూస్తోన్నట్టుగా అనిపిస్తుందతడికి.

"...బా....వా...!"

ధనుంజయ చెవులమీద గులాబీరేకులు రాసినట్టయింది. ముక్కుపుటాలకు మరువం గుత్తులు చేరువయినట్టయింది,

"బా...వా... బా...వా...! నేను వచ్చేశాను. నువ్వు రాకపోయినా నీ కోసం...వచ్చేశాను బావా!"

o o o o

"యువరానర్! ముద్దాయి ధనుంజయకు చనిపోయిన పద్మినితో పూర్వ సంబంధం వుంది. వాళ్ళ ప్రణయం చాలా దూరం వెళ్ళింది. పద్మిని పెళ్ళి సాంప్రదాయసిద్ధంగా శివబ్రహ్మంగారితో జరిగింది. అయినప్పటికీ ముద్దాయి తనపాత ప్రియురాలిని కలుసుకోవడం మానుకోలేదు. పద్మిని నాలుగురోజులకు చనిపోతుందనగా అంటే ఫిబ్రవరి పద్దెనిమిదో తేదీన ముద్దాయి ఇంటికివెళ్ళి తనను ఇకమీదట కలుసుకోవద్దని బతిమాలింది అయినప్పటికీ ముద్దాయి ఆమె మాటలు వినలేదు. ముద్దాయి ఆమె ఇంటికి ఆతర్వాత ఫిబ్రవరి ఇరవై ఒకటోతారీఖున సాయంత్రం వేళలో వెళ్ళాడు. ఆమెను బలవంతం చేయబోయాడు. పద్మిని నిర్ఘాంతపోయింది. తన సంసారంలో నిప్పులు పోయవద్దని బతిమాలింది. ఇక మీదట తనఇంటివైపు రావద్దని చేతులెత్తి మొక్కింది.

యువరానర్! కామావేశంలో వణికిపోతున్న ముద్దాయి ఆమె మాటలు వినిపించుకునే దశలోలేడు ఆమెచేత బలవంతంగా పెళ్ళినాటి పట్టుచీర కట్టించాడు. ఆమె అతడి హింసకు తట్టుకోలేక స్పృహతప్పిపోయింది. యువరానర్! ఈ ఫొటోలు పరిశీలించండి.

ఎగ్జిబిట్ "ఎ"గా మూడు ఫొటోలు ప్రజెంట్ చేస్తున్నాను యువరానర్! స్పృహ తప్పిపోయిన పద్మినిని కిరాతకంగా అనుభవించాడు ముద్దాయి. పద్మినిభర్త శివబ్రహ్మంగారు రావడంచూసి వెనకవీధిలోకి పారిపోయాడు. తన భార్యమీద అనుమానం వచ్చినప్పటికీ కేవలం ప్రేమతో పద్మినిని ఏం జరిగిందో అడగకుండానే శివబ్రహ్మంగారు నైట్‌డ్యూటీకి వెళ్ళిపోయాడు. ముద్దాయి పద్మిని మీద భ్రాంతి వదులుకోలేక రాత్రి మరల వచ్చాడు. ఆమెను మరల బలవంతం చేశాడు.

యువరానర్! పద్మిని అరవలేకపోయింది. చుట్టుప్రక్కల దగ్గరదగ్గరగా కట్టిన ఇళ్ళూ, చిన్నచిన్న దుకాణాలూ... ముద్దాయికి ఆమె నోటిని మూయక తప్పలేదు. క్షణికావేశంలో చేసిన హత్య ఇది! ఆమె వురి తీసుకున్నట్టుగా సన్నివేశం సృష్టించి ముద్దాయి మాయమయ్యాడు.

బలాత్కారం, హత్య, పరారీ నేరాల క్రింద ముద్దాయిని 299,300(ఐ.పి.సి) సెక్షన్స్ ప్రకారంగా కోర్టువారు శిక్షించాలని కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను! అన్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

కోర్టు హాలు ఒక్క నిమిషంపాటు నిశ్శబ్దమైపోయింది.

ఒక ప్రక్క బోనులో ధనుంజయ నిలబడివున్నాడు. రెండో ప్రక్క బోనులో శివబ్రహ్మం వున్నాడు.

ధనుంజయ ప్రేక్షకుల గాలరీలోకి చూశాడు.

ప్రియంవదా, డాక్టర్ వీణా. శాంతి అతడివైపే చూస్తోన్నారు.

ధనుంజయకి ధైర్యంగావుంది. ఎందుకు ధైర్యం వచ్చిందో అతడికే తెలియదు. కేసు పైన పడకముందు అతడిలో పెంపొందిన ఆత్మ విశ్వాసం, సమయస్ఫూర్తీ, ఎలాంటి పరిస్థితినయినా తేలికగా తీసుకునే మనస్తత్వం పెల్లుబికాయి.

ముద్దాయివైపు చూశాడు న్యాయమూర్తి.

"మీరు చెప్పుకునేది ఏమయినావుందా?" అన్నాడు న్యాయమూర్తి.

"నేను ఆమెను బలాత్కరించలేదు. హత్య చేయలేదు. అంతే యువరానర్! పద్మిని చనిపోవడంవలన లాభించేది నేను కాదని మనవి చేసుకుంటున్నాను యువరానర్!"

"డిఫెన్స్ లాయర్‌ని ఏర్పరచుకున్నారా?" అడిగాడు న్యాయమూర్తి.

డిఫెన్స్ లాయర్ లేచి నిలబడ్డాడు.

కోర్టు ఒక్క క్షణంపాటు నిట్టూర్చింది. డిఫెన్స్‌లాయర్ బొత్తిగా కుర్రవాడు యూనివర్సిటీనుండి తాజాగా పట్టా తెచ్చుకున్నవాడిలాగా కనిపిస్తున్నాడు.

తన పత్రాలు న్యాయమూర్తికి సమర్పించి ముద్దాయిముందుకువచ్చి నిలబడ్డాడు. కళ్ళలోనే ప్రోత్సాహకరంగా ధనుంజయను పలకరించి శివబ్రహ్మం నిలబడిన బోనువద్దకు వచ్చి నిలబడ్డాడు.

o o o o

"యువరానర్! ముద్దాయి ఆ సమయంలో ఎక్కడ వున్నాడనేదానికి ఎలిబీ ఒక్కటే ప్రాసిక్యూషన్‌వారు తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను. మిగిలిన విషయాలతో ముద్దాయికి ఎలాంటి సంబంధమూ లేదు యువరానర్!" అన్నాడు డిఫెన్స్ లాయర్.

"ఎస్. మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను" అని న్యాయమూర్తి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌వైపు తిరిగాడు. "యూ కెన్ ప్రొసీడ్ టు ఎలిబీ వోన్లీ!" అన్నాడు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ దగ్గరకి వచ్చి అభివాదం చేసి, "మిస్టర్ ధనుంజయ! మీరు హత్య జరిగిన ఫిబ్రవరి 21 రాత్రి 11 గంటల తర్వాత 11—30కి ముందూ ఎక్కడున్నారో చెప్పగలరా?" అన్నాడు.

ధనుంజయలో అంత సేపూ ద్యోతకమైన నిర్లక్ష్యం, ఆత్మవిశ్వాసం, పరిస్థితిని ఎదుర్కొనే సాహసమూ చప్పున ఇగిరిపోయి ముఖం పాలిపోయింది. ఫిబ్రవరి 21వ తేదీ రాత్రి ఆ సమయానికే పద్మిని ప్రాణాలు పోగొట్టుకుంది. ఆ సమయానికి తాను ఎక్కడ వున్నాడని చెప్పగలడు?

ఎలా చెప్పడం?

కోర్టుహాలు సూదిపడితే వినబడే నిశ్శబ్దంతో మూగవోయింది.

న్యాయమూర్తి, కోర్టు గుమాస్తాలూ, డవాలా బంట్రోతులూ, పోలీసు వుద్యోగులూ, ప్రేక్షకులూ ధనుంజయ ఏం చెబుతాడా అని నోరూ, మొహాలు చూస్తున్నారు. వాళ్ళ చెవులు అతడికి ఒప్పచెప్పేశారు.

డిఫెన్సు లాయరయితే పిచ్చెత్తినవాడిలాగా గుడ్లప్పగించి నిశ్చేష్టుడైపోయాడు కేసు ఎలిబీమీద ఆధారపడి ముగియనున్నది.

కొద్దిగా ఆలస్యంగా నయినా సెషన్స్‌కోర్టులో శివబ్రహ్మం మెడకు వురి బిగియనున్నది. అంతా ధనుంజయ చెప్పబోయే ఎలిబీని ప్రధానం చేసుకుని వుంటుంది. శాంతీ!, వీణా సరేసరి! వూపిరి బిగబట్టి చూస్తున్నారు.

ఆ నిశ్శబ్దంలో ఒక స్త్రీ మూర్తి డిఫెన్సు లాయర్ వద్దకు నడిచింది. ఆమె ప్రేక్షకులలోంచి నడిచిరావడం ఎవరూ గమనించలేదు. డిఫెన్సు లాయర్‌వద్ద ప్రత్యక్షమయినపుడు మాత్రమే ఆమెను ప్రేక్షకులు చూశారు.

"వదిన!" గొణుక్కుంది వీణ.

డిఫెన్సు లాయర్ ఆమెను నోరావులించిచూశాడు.

"నేను సాక్ష్యం చెబుతాను. ఏర్పాటు చేయండి!" అంది ప్రియంవద.

క్షణాలలో ఏర్పాట్లు జరిగాయి ప్రమాణం చేయడం ముగిసింది. డిఫెన్సు లాయర్ ఆమెను ప్రశ్నలు వేయడం మొదలుపెట్టాడు.

"మీరు?"

"ప్రియంవద!"

"మీకు ముద్దాయి తెలుసా?"

"తెలుసు!"

"ఎలా తెలుసు?"

"మా యింటి ఎదుట వుంటున్నారు!"

"మీవారేం చేస్తుంటారు?"

"చెట్టియార్ ట్రావెల్స్‌లో పనిచేస్తారు!"

"ఫిబ్రవరి 21వ తేదీరాత్రి 11 గంటల తర్వాత ముద్దాయి ఎక్కడున్నా

చెబుతారా?"

కోర్టు వూపిరి బిగబెట్టి వింటోంది.

"నా గదిలో!"

"ఏం చేస్తున్నారు?"

"నిద్రపోతున్నారు!"

"దట్సాల్!" అని న్యాయమూర్తి వైపు తిరిగి "యువరానర్! ముద్దాయికి సంబంధించిన ఎలిబీ రుజువయింది: ముద్దాయిని నిర్దోషిగా కోర్టువారు విడుదలచేయా లని కోరుతున్నా!" అన్నాడు డిఫెన్స్ లాయర్.

న్యాయమూర్తి ఆలోచనలో పడ్డారు

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆమెను క్రాస్ పరీక్ష మొదలు పెట్టాడు.

"మీయింట్లో మీగదిలో పరపురుషుడు వున్నాడని చెప్పారు అవునా?"

"అవును"

"ఎందుకు వున్నాడో చెబుతారా?"

"చెప్ప నక్కరలేదనుకుంటాను. మగాడూ ఆడదీ కలసినట్టైతేనే శృంగారం వూహించుకోగల ఈ రోజుల్లో ఒకే గదిలో అదీ రాత్రి వేళ భర్త ఇంటలేని ఏకాంతంలో...ఆమె గొంతుకు దుఃఖం పొర అడ్డు పడింది.

ధనుంజయ ఆమె పాదాలు చూస్తూన్నాడు.

అనురాగమూర్తి! తనకే అక్క వుండివుంటే...ఈ అక్కే అయివుంటే.... ఆత్మీయతా ఆదరణా స్నేహమూ తనకి ఈ అక్కరూపంలో అంది వుంటే...

"అ...క్కా...అక్కా....అక్కా...." ఒళ్ళు విసిరింది అతడికి తుళ్ళి బోనులోకి జారిపోయాడు.

ప్రేక్షకులు లేచి నిలబడ్డారు.

వీణా శాంతీ ముందుకు పరుగెత్తారు.

న్యాయమూర్తి కళ్ళద్దాలు తీసి చేత్తో పట్టుకున్నాడు.

o o o o

"తమ్ముడూ .." ప్రియంవద ఆక్రోశిస్తోంది

తమ్ముడు ఎదురింట్లో వున్నాడు. అతడు వస్తే బాగుండును. వీణా శాంతీ అక్కడే తమ్ముడిదగ్గర వున్నారు. ముగ్గురూ కలసి ఇక్కడికొస్తే బాగుండును. సుషమను నడిపించుకొంటూ తానే అటు నడిచింది.

ధనుంజయ యింటిగేటు తెరుస్తోంటే ఎవరో కుర్రవాడు పరుగెత్తుకుంటూ ఆమె వైపువచ్చాడు ఆమెచేతిలో కవర్ వుంచాడు

"ధనుంజయగారికి యివ్వమని ఆయనెవరో యిచ్చారండి!" అన్నాడు.

ప్రియంవద కవర్‌తో యింట్లోకి ప్రవేశించింది.

ధనుంజయ ఆఫీస్ రికార్డురాసుకుంటున్నాడు. వీణా,శాంతీ హాలులో కూర్చుంది

ఓ వ్వాపోతీ వేసుకుంటున్నారు.

ప్రియంవద రాక ముగ్గురికీ సంతోషం కలిగించింది. సుషమను ఆప్యాయంగా ఎత్తుకుంది కాంతి.

"వదినా! కాంతి కుర్రలాయర్‌ని వలవేసి పట్టింది." అంది వీణ.

కాంతి మొహం ఎర్రనయింది. కుర్రలాయరంటే డిఫెన్స్‌లాయర్.

"బాగుంది. కుర్రలాయర్‌కి పేరులేదూ!" నవ్వింది ప్రియంవద.

"ఎందుకు లేదూ! మిస్టర్ కాంతి!"

ఈసారి ధనుంజయ నవ్వకుండా వుండలేకపోయాడు.

ప్రియంవద అతడికి కుర్రవాడు అందించిన కవర్ ఇచ్చింది.

"వదినా! ఎంతకాలానికి నువ్వు నవ్వావు?" అంది వీణ.

ధనుంజయ కవర్ తెరిచాడు. తెల్లకాగితం మీద గజిబిజి అక్షరాలు

ప్రియమైన ధనుంజయగారూ!

నాకోసం వెతుక్కున్నారు మీరు. ప్రియంవద అనురాగ దీపం. ఆదీపం కాంతి నాలాంటి నిర్భాగ్యుడి మీద పడికొంత వెలుగు యిచ్చింది. అది యీ జీవితమంతా వెలుగు యిస్తోనేవుంటుంది. నేను ఆ ప్రేమమూర్తికి తగను ధనుంజయగారూ!

ఆమె ప్రేమ పంచుకున్న మీరు ధన్యులు. నాకు అసూయలేదు. అసూయ పడవలసినస్థితిలో లేను. కోర్టుహాలులో ఆమెను చూశాను. మాట విన్నాను. నాకు అంతే చాలు! నేను మీ యిద్దరి జీవితానికి అడ్డురాను.

సుషమకు నా ముద్దులు.

ఆప్యాయతతో

—మీ గోపాలకృష్ణ."

ధనుంజయ చేతిలోంచి వుత్తరం జారిపడింది. అతడి మొహం మ్లానమై పోయింది. ఆడవాళ్ళు ముగ్గురూ అతడిని చూసి వుత్తరం అందుకున్నారు.

"ఉత్తరం ఎవరిచ్చారక్కయ్యా?" అడిగాడు ధనుంజయ.

ప్రియంవద వుత్తరంలోకి చూడబోయేకల్లా ఆగిపోయింది. వెన్నులోంచి ప్రేమకెరటం ఉవ్వెత్తున రేగి చరాలున చిన్న మెదడులోకి ప్రాకింది. కళ్ళు చెమర్చాయి.

ప్రియంవద వుద్వేగం అణుచుకుంటూ చెప్పింది.

ధనుంజయ లేచాడు. ఒక్కసారిగా లేచిన అగ్నికెరటంలాగా కారులోకి దూకాడు. ప్రియంవద భుజం పట్టుకుని చరచరా కారు వైపు కదిలాడు.

కాంతీ, వీణా చిత్తరపోయి చూస్తున్నారు.

డాల్ఫిన్స్‌నోస్ మీద నడుస్తున్నాడతడు. తెల్లటిపొంచా, చారల టోపీ వేసుకున్నాడు మనిషి వొణుకుతున్నాడు. వికారమైన మొహంలో ముక్కు స్థానంలో గుంట వుంది. చర్మం ఆ చివర ఈ చివర బిగించి లాగికుట్టినా మెడ కింది గడ్డమూ కలిసి

పోయినట్టూ... రాత్రి చూచ ధైర్యం యివ్వనట్టూ......

ఈ ప్రపంచానికే వెలితయిపోయి, తన సర్వస్వం దానంచేసిన వాడిలాగా విరాగిలాగా అతడు కదిలిపోతున్నాడు

దూరంగా కారు వస్తున్న చప్పుడవుతోంది.

ఎదర సిమెంట్ రోడ్ వుంది. రాగాకర పార్క్ నుంచి వచ్చే రోడ్ అది.

రోడ్డుకు దూరంగా నడుస్తున్నాడతడు.

కారు చప్పుడు వినిపించడంలేదు.

తాను త్వరగా పారిపోవాలి. డాల్ఫిన్స్ నోస్ అంచుపూ...దిగంతాల కవతలకూ...ప్రేమకు అనుబంధానికి అవలివొడ్డుకూ...

ఒకేఒక్క గొంతు!

అతడు గాలిలో ఆగి వెనక్కి పడ్డాడు.

ఒకేఒక్క క్షణం! మృత్యువుకూ జీవితానికీ వారధి! ఒక్క క్షణం.

"ఏమండీ! నన్ను ఏం చేస్తారు?" ఆమె గొల్లుమంది. అతడి పాదాలకు చుట్టేసుకుంది. "ఆరోజు నానుంచి పారిపోవాలనుకున్నారు...యి...ందు...కేనా!?"

బిగించినట్టున్న చర్మంలోనుండి అతడికళ్ళు కుంచించుకుపోయి కనిపిస్తున్నాయి.

ధనుంజయ కళ్ళు తడిశాయి

ఆ గోపాలకృష్ణకు యాక్సిడెంట్లో అంతా అయిపోయిన ఈ అనాకారికి ఎంత తేడా! భయంకరమైన ఈ ఆకారంలో సైతం మారని కరుణ!

అక్కయ్య గుర్తుపట్టకపోతే ఎంత ప్రమాదం జరిగిపోయేది!


"మీరెలా వుంటే నేమండీ! మీరే నా ప్రాణం!" ఆమె కన్నీళ్ళు అతడిని అభిషేకిస్తున్నాయి. గోపాలకృష్ణ భార్యను లేవనెత్తాడు.

నీలాలనింగి కింద నాప్పు ముగ్గుకూ!

సాక్షీభూతంగా సముద్రపు పెద్ద పెద్ద కెరటాలతో నురగలు చిమ్ముతూ డాల్ఫిన్స్ నోస్ బండలమీద విరుగుతోంది సముద్రం.

ప్రేమలో దోమలు

ధరణికోట (డి.వి) రమణకుమార్



సాయంత్రం ఆరు దాటు
తోంది!

ఫోన్ చేయాలి! ప్రమీలకి...

ప్రమీలెవరని చచ్చు పుచ్చు ప్రశ్న లేస్తే పుచ్చొంకాయల్ని విసిరేసినట్టుమిమ్మల్ని విశిరేగల్ను! అయినా చెప్తోన్నా — ఆమె నాజాజీ, విరజాజి, సన్నజాజి, చేమంతి, పూబంతి, నావలపుల ఇంతి!

ఎంత 'పూలబిజినెస్సు' వుంటే మటుకిలా పూల గూర్చి సుత్తేసి మిమ్మల్ని విసిగించటం భావ్యమా అని మీకంటే మటుకు వాడిన మల్లెల్ని విసిరేసినట్టు మరోసారి మిమ్మల్ని విసిరేయగలను-! ఫోనెత్తాను-182 రింగ్ చేశాక్! ఈరోజే నాకు ఫోనొచ్చింది! మొదటగా నాఇంటికి చేయాలనీ—

"ట్రింగ్...ట్రింగ్—ట్రింగ్"

"హల్లో 182 యేనా? ప్రమీలా?" అరిచేను!

"హాఁ—ప్రేమాలయమే? ఎవర్ని ప్రేమించాలి మీరు? మాకీజు — ఆదే! ప్రేమించే పద్ధతులు చెప్పినందుకు ఫీజు పంద..." టక్కున పెట్టేసు- వెధవ ఫోను- అన్నీరాంగ్ నంబర్లే—మరోసారి రింగ్ చేసేను-

"హల్లో—హల్లో...హ-ల్లో-హ..ల్లో-హాఁ" నాగొంతు జీరోయింది. 'వాడండి సెక్స్ ఫాట్మలో 302 ఫార్ములో టాబ్లెట్లు టాంక్లెట్లు-ఛ!'

"హల్లో హ-ల్లో-ల్"

"ధన్-ఢుబ్-డబ్ ఢాం"

నాచెవి అదిఆరంపోయింది. ఇవేం శబ్దాలబ్బా? కొంపదీసిప్రమీలా "అయ్యో ఆర్ బాబు" వెధవ పీనుగేమన్నా మాట్లాడ్తోన్నాడేంటి?— ఒళ్ళుకొచ్చింది! టక్కున పెట్టి. మళ్లీ అయిదు నిమిషాలకి మళ్ళీ "కొట్టేసు!"

"హల్లో-హా ం వ .హ..లో..ల్ప..."

"ఎవరూ! తలో షుగర్ మింగినంత ఆనందం! ప్రమీలా..! ఓనా ప్రమీలా! లైన్లోకి వచ్చితివా? ఏమినా భాగ్యమూ! పలవ్వూ ఓ ప్రమీలా? నీ ఫోనుకే జోహారి కాఁ.."

"ప్రమీలా...నువ్వేనా!.నువ్వేనాడాళిం గ్!"

"ఎవరూఁ.. రవణాఁ.. హాయ్య్యో య్యో..,ఏంటీ?

"నాకల్లో-నాఒంట్లో -నా ప్రక్కల్లో! నువ్వు రోజూ. వచ్చేస్తున్నావ్ "మీలా.. చంపెయ్యకు.ఒక్కసారి ఈరోజు సాయంత్రం పార్క్కి రావూఁ..! అరుస్తొండగా అప్పుడొచ్చేయవి...

"ధబ్..కుయ్యో-ఢింఢిం" ఫోన్లో శబ్దాలు!

అవతలి నుంచి ప్రమీల అరుస్తోంది,

"ఓకే! అలాగే కానీ, ఇంకేంటి కబుర్లు?

"ఏమని చెప్పుదును దేవీ...."

అదెవటి?మధ్యలో ఆదెవటాంటాం?"

అరుపు!(ఉరుము!).

"అయ్యో! ప్రేమకుక్కై నేనే అలా పిల్చేను మీలా?"

కిలకిల! కళకళ! అది 'మీల'నవ్వే! ఆమెలా నవ్వుతోండగానే నాఫోన్లో రకరకాల సౌండ్స్, బప్పీలహరీ మ్యూజిక్కులు విన్పడ్డాయి! క[illegible]పడి "హలో హలో" అంటూ అరవసాగేను! అదిగో అప్పుడు మొదలయ్యింది ఒకే ఫోన్లో అరుగురి అరుపులు!

"హల్లోవ్ ప్రమీలా-"

"ఆనేనే, ఏంటి! పచ్చడి పెట్టారా.. ధన్'ధం!"

"అకాంట్రాక్ట్ ఎలాగన్న ఒప్పించవయ్యా మొగుడా?"

ధాంధంధొంతుస్ బుస్స్...

"ఏంటి. ఆశబ్దాలేంటి రవణోయ్... హల్లో..."

"హల్లో పాల్వంచ కాల్ బుక్ చేసారుగా, ఇదిగోండి-"

"ట్రింగ్. జుయ్య్ సుయ్యుసుయ్యో"

"హల్లో పాలకొల్లు సుబ్రావ్‌గారేనా? మీ ఆవిడ "డాం" అట! పరి పార్టీ?"

వదినమ్మాయ్. మాపిల్ల 21వరోజు ఈరోజే మీరూ.."

ఢఢీం సుయ్యో జ్ఞాయ్యో—

"ప్రమీలా-ప్రమీలా ప్ర--

"ఆవకాయ పచ్చడా?"

"హల్లో సిచ్చాసుపత్రండి ఏవరూ 12వబెడ్డా."

"హల్లో రవణా...ర....వ....ణా."

"హల్లో పత్రికాఫీసా....నా, కధేమయ్యిందాస్సర్?"

"హల్లో...హ....ల్లో ..ర..వ..ణా"

"నాయకోయ్ ..అమ్మోయ్ .ఈయన ఈమధ్య అసలు వంట చెయ్యట్లేదమ్మోయ్...మీరొంది అర్జెంట్!"

"ప్ర.... ...మీ.... ....

"ఆ 'కాంట్రాక్టు..."

"ధఢోం జుయ్....ధాం...సుయ్."

"రవణా...ర....ర...."

"ప్రమీలా...ప్రమీలా..ప్ర..మీ..లా"

జుట్టు పీక్కొని, షర్టు చింపుకుని, ఓసారి కొత్త ఫోన్‌చూసి, పళ్ళు కొరుక్కొని దాన్ని నేలకేత్తి కొట్టి భోరుమంటూ క్రింద కూల బడ్డాను.—

फिल्मोत्सव 86
Filmotsav 86

కేజ్డ్ బ్లాసమ్స్



మన చలన చిత్రోత్సవాల

లో ఫిలిప్పైన్స్ చిత్రాలు అరుదు. అలా అరుదుగా యీసారి ఫిల్మోత్సవానికి వచ్చిన చిత్రం యిది.

ఈ చిత్రం అసలు పేరు

Bulaklak Sa City Jail

పేరును బట్టే తెలుస్తుంది. జైలుకు సంబంధించిన కథఅని. ఆంగ్లీకరించిన పేరు "కేజ్డ్ బ్లాసమ్స్."

కథస్థలుకీ, ఖైదీలకీ నేరాలకీ సంబంధంలేకపోయినా వాళ్ళనందర్నీ అణగదొక్కిన మానవతా వ్యతిరేకాన్ని, మార్పులేని సమాజపు తీవ్రతని అద్భుతంగా చిత్రీకరించటం వల్ల యీ చిత్రం ఈయా చిత్రోత్సవంలోని అయిదారు మంచిచిత్రాల సరసన చేరింది.

[illegible] హత్య ప్రయత్నంలో యిం మన్నే నేరంమీద జైలు పాలైంది ఏంజిలా అనుభవం ఏంజిలా తన సొంతాన్ని [illegible]. అర్థరాత్రి అనుకోకుండా ఒకటి చేస్తుంది. కానీ అంతకు ముందు వివాహం అయిన ఒకరి ప్రియురాలిగానే ఏంజిలా మీద తప్పుడు నేరం మోపి జైలు పాలు చేశారు.

ఏంజిలా చెప్పలేని మనసుని యీ చింత భీభత్సం చేసింది. ఆ జైలు వాతావరణం. ఎక్కువ కాలం ఆడవాళ్ళే వున్న ఆ జైలులో [illegible] అందనంత విశృంఖలత్వం, వ్యభిచారం, క్రౌర్యం, దాస్యం మొరటుతనం...పాకవే

మిటి అన్ని రకాల దరిద్రాలు తీవ్రస్థాయిలో వున్నాయి.

అసలే సందిగ్ధంగా వున్న జీవితం దానికి తోడు అస్థిమితమైన వాతావరణం ...యీ పరిస్థితుల్లో ఏంజిలా తాను గర్భవతినని తెలుస్తుంది. రోజురోజుకి గర్భం పెరుగుతున్న కొద్దీ ఆమె లోని మాతృత్వం పెల్లుబుకుతుంది. దుర్గంధ పూరితమైన అకలుష వాతావరణంలో కూడా ఆమెలోని మాతృత్వం మొగ్గతొడిగి మమతాపుష్పమై వికశిస్తుంది.

జైలు వార్డెన్ ఎన్ని రకాలుగా చెప్పినా ఏంజిలా గర్భస్రావానికి వొప్పుకోదు పుట్టబోయే తన బిడ్డే తన జీవితం, తన భవితవ్యం అన్న నిబ్బరం...ఏంజిలాకి తన చుట్టూ జరిగే పనులు ఎంత వికృతంగా వున్నా ఏంజిలాలో రేపటి జీవితం మీద వో ఆశ.

ఆ జైలులోనికి ఆడ ఖైదీలు రెండు గ్రూపులు...వో గ్రూపుకి మకుటం లేని మహారాణి, బీ బీ అంటే అందరికి భయం. అజైల్‌కి గాంగ్‌లీడర్ ఆమె జైలు అధికారులతో కుమ్మక్కయి బీ చెయ్యని పనిలేదు. తోటి ఖైదీలను బలవంతంగా లొంగదీసుకుని జైలు వార్డెన్‌కి అధికారులకి తారుస్తుంది. జైలు లోకి మత్తుమందుల దగ్గర్నించి సిగరెట్లవరకూ స్మగుల్ చేస్తుంది. అక్కడ ఆమె మాట వేదం. ఈ ఆడ రౌడీకి మరో కొంత మంది ఆడ రౌడీలు బలగం తమ మాట వినని వారిని వేధించి కొట్టి హింసించి నానా యాతనలు పెట్టి లొంగ దీసుకుంటారు. యీ గాంగ్ మిగిలిన వారిని యించుమించుగా వీరికి దాస్యం చేస్తుంటారు. రెండువర్గాలు జీవితంలోను మొరటుతనం వుంది.

పరమ నికృష్టంగా కనిపించే యీ ఖైదీల మొరటు ప్రవర్తన వెనక ఎన్నో రకాల జాలికథలు అక్కడిబాధలకి తట్టుకోలేక పిచ్చిదానిలా మారిన ఖైదీ...జైలు గార్డు రాక్షస రతికి బలైన మరో ఖైదీ.. యిలా రకరకాలు హాయిగా ఆనందంగా గడవాల్సిన సామాన్యజీవితానికి భిన్నంగా మరో లోకంలో మారినచోటది...తన దరిద్ర జీవి తప్పు ఛాయ. యుక్తవయస్కుడవుతున్న తన కొడుకు మీద పడకూడదని, పడుపువృత్తి చేస్తూ...ఆఖరికి ఆ జైలుల్లో కూడా ఎంత దొరికితే అంతకి శరీరాన్ని అమ్ముకుంటున్న కూడు కోసం బతికే వోతల్లికి ఆజైలులోనే భయంకర సంఘటన ఎదురవుతుంది.

కొందరు బాల ఖైదీలని కూడా జైలుకి తీసుకొస్తుంటారు. అలా కొడుకు కూడా అదే జైలుకి చేరటం అన్యాయంగా కొడుకు మీద పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలయ్యాయి. ఆ తల్లికి అయినా ఆశ...ఏదోచిన్న నేరమేకదా! త్వరలో విడుదలవుతాడు దాకనపడాలని.

ఆ వుద్రాత్రికి ఆ వాతావరణం కొత్త పరుచుకుంటే...రోజుల్రాత్రి ముగ్గు...వో వుద్రాత్రు యీరాత్రికి స్త్రీ పురుషుల మధ్య శృంగార కార్యాలు చూపిస్తానంటాడు. అందరూ ఆసక్తిగా ఆ రాత్రి ఎదురుచూస్తారు. అందరితోపాటు యీ దు రాడు చూస్తాడు. అశృంగార కార్యం లోవున్నది తనతల్లి... తోటివాళ్ళందరూ వినోదంగా చూస్తుంటారు. ఏమిచెయ్యలేడు. తల్లి చేసే వ్యభిచారం...అది చూసి అందరూ హాస్యంగా ఆనందించే

మరుసటిరోజు ఆజైలు విశేషం. అతనికి దుర్భరంగా ఉంటుంది...తనకోసమే తల్లి అరావేస్తుందని తెలుసు...అయినా కసి కోపం...ఆమన్నాను అక్రమాను హత్య చేస్తాను...తల్లితో అంతకుముందు రాత్రి రతి సల్పిన అతన్ని ఘోరంగా చంపుతాను...ఏజైలుజీవితం నుంచి కొడుకుని దూరంగా వుంచాలనుకుందో అదేజైలు జీవితానికి శాశ్వతంగా కొడుకు బలి అవ్వటం చూసిన ఆ తల్లి బాధ ఘోరం...అంతటి మొరటు వాళ్ళైనాతోటి ఖైదీలందరికీ యీ సంఘటనతో మనసు కలతచెందుతుంది.

ఈ సంఘటనకి కొద్ది రోజుల ముందే వో పద్దెనిమిదేళ్ళ అమ్మాయి ఆ జైలుకి ఖైదీగా వచ్చింది. అమాయకమైన ఆపిల్లని ఎలాగైనా లొంగ దీసుకోవడానికి గేంగ్ లీడర్ బీ ప్రయత్నం. ఎంతగా భయ పెట్టినా లొంగని ఆపిల్లకి కొన్ని బహుమతులు యిచ్చి కొంతవరకూ మంచిచేసుకుంటుంది. ఆ పిల్ల సుముఖంగా వుందని భ్రమించింది ఆ రాత్రి స్వలింగ సంపర్కానికి పాల్పడిన బీ కి ఆశాభంగమేకాక అవమానం కూడా ఎదురవటంతో ఆ పిల్లని నాశనం చేస్తానని పంతం పట్టింది.

పంతం పట్టిన బీ అవకాశం కోసం ఎదురుచూస్తోందని, ఎప్పుడు ఆ పిల్లని ఏం చేస్తుందోనని కొందరు ఖైదీలు ఆ పిల్లని అహర్నిశలు కాపు కాస్తుంటారు. ఆ పిల్లంటే తెలియని ప్రేమతో దగ్గరైన ఏంజిలా మరింతగా కాపుంటుంది.

అధికారుల పర్యవేక్షణతో ఖైదీలనిభయం కరంగా హింసించే జైలుగార్డుతో ఆ అమ్మాయిని బీ పంపుతుంటే ఏంజిలా చాటుగా వాళ్ళని అనుసరిస్తుంది. జైలు గార్డ్ కి ఎదురు తిరిగి పారిపోతున్న ఆ పిల్లని అతను తుపాకీతో కాల్చిచంపుతాడు జైలునుంచి పారిపోతున్న ఖైదీని చంపాడనేతప్ప గార్డు చేసే అలాంటి నేరాలకి శిక్షవుండదని ఏంజిలాకి తెలుసు. తుపాకీ చప్పుడుతో ఆ పిల్ల మరణంతో హడావిడిగావున్న ఆ సమయం ఏంజిలాకి జైలునుంచిబయటపడే అవకాశాన్నిచ్చింది నెలలునిండిన ఏంజిలా తనబిడ్డని ఆజైలు నుంచి దూరంగా ప్రసవించి ఈ లోకంలోకి తీసుకురావాలన్న ఆకాంక్షతో పారిపోతుంది. జైలులో ప్రసవిస్తే ఆబిడ్డమీద హక్కు జైలువారికి వుంటుంది. తల్లిని బిడ్డని విడదీస్తారు. పుట్టబోయే బిడ్డమీద మమకారంతో వోపికనంతా కూడదీసుకుని ఆ జైలునుంచి బయటపడింది ఏంజిలా.

తప్పుడు నేరంమోపి తనని జైలు పాలుచేసిన మాజీప్రియుడు రికీ మీద ఏంజిలాకి అతన్ని హత్యచెయ్యాలనికత్తి సిద్ధంచేసుకుంటుంది. చీకట్లో అతనిఇంటి దగ్గర కాపేస్తుంది. తీరా రికీ కత్తివేటుకి అందేసమయానికి గర్భస్థ శిశువు కదలటంతో మమత నిండిన ఆ మాతృ హృదయం ఆ హత్య చెయ్యలేకపోతుంది.

ఎవరి ఆశ్రయంలోనైనా తన ప్రసవ కాలం గడపాలని ప్రయత్నిస్తూ అందరి దగ్గరికీ తిరుగుతున్న ఏంజిలా పోలీసుల కంటపడటంతో మరెంత ఇక్కట్లు పాలవుతుంది.

కలత చెందిన మనసు...నిస్త్రాణకి, నీరసానికి వీగిపోతున్న శరీరం,వేటాడు

పట్టు పోలీసులు....అంతదుర్భర పరిస్థితిలోనూ ఏంజిలాకి పుట్టబోయేబిడ్డమీద ప్రేమ...బిడ్డని కనాలి... పెంచాలి... ఆ చిన్నారితోటే బతకాలి.

పోలీసులనుంచి పారిపోతున్న ఏంజిలా మరోదారిలేక జనసమ్మర్ధంలో కలిసిపోయి ఆనగరం జూలో దాక్కుంటుంది. ఏంజిలా జూలో వుందని తెలిసిన పోలీసులు గేట్లదగ్గర కాపలా కాస్తారు. బయటికి వెళ్ళిన వారిలో ఏంజిలాలేదు. జూలో దాక్కున్న ఏంజిలాని ఆరాత్రి ఎలాగైనా పట్టుకోవాలన్నది పోలీసుల ప్రయత్నం.

అన్ని రకాలుగా నీరసించిన ఏంజిలాని ఆరాత్రే ఆరంభమైన ప్రసవవేదన మరింత బాధించటం మొదలెట్టింది. అడవిలాంటి ఆ జూలో చీకటిమాటున పొంచి అటునుంచి యిటు, యిటునుంచి అటు ఓపికలేని శరీరాన్ని యీడ్చుకుంటూ...రేసుకుక్కల్లా వెదుకుతున్న పోలీసుల్ని తప్పించుకుంటూ చివరికి ఓజంతుశాలలో... నిస్సహాయంగా అన్నాళ్ళు కలలుకన్న తనచిన్నారిని ప్రసవించింది ఏంజిలా. చీకటి తెర కప్పిన ఆ జననాన్ని పోలీసులు తమ బ్యాటరీలైట్ల వెలుగుతో నింపటంతో రక్తసిక్తమైన పసిగుడ్డు గుండెలకి హత్తుకుంటున్న ఏంజిలా అందరి కన్ను బడుతుంది. చూట్టానికి సిగ్గుపడాల్సిన ఆ దృశ్యాన్ని పట్టపగల్లా అందరూ చూస్తుంటారు.

నిస్సహాయి అయిన ఏంజిలాకి ఆ క్షణానసిగ్గు తెలియటంలేదు. తల్లిగా బిడ్డమీద మమతతప్ప ఆ మాతృమూర్తికి మరో ధ్యాసలేదు. వెంటనే హాస్పిటల్‌కి తీసికెళ్ళి తన బిడ్డకి ఊపిరి నిలపమని దీనాతిదీనంగా ఏంజిలా విలపించిన ఆ మౌనదృశ్యం ఎటువంటి మనసునయినా కలిచేస్తుంది.

హాస్పిటల్‌లో కోలుకున్న ఏంజిలాకి మరో సమస్య. ఆమె తిరిగి జైలుకి వెళ్ళాలి. మరి పసిబిడ్డ సంగతేమిటి? బిడ్డతల్లితో వుండటానికి వీల్లేదంటారు జైలువారు. జైల్లోకాక బైటజన్మించిన తన బిడ్డ విషయంలో నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానానికి తప్ప జైలుకి అధికారం లేదని ఏంజిలా పట్టు.

వ్యక్తిగతస్థాయిలో యింత వరకూ నడిచిన యీకథ యిక్కన్నుంచి సాంఘికస్థాయికి ఎదిగి మరింత [illegible] సంతరించుకుంది.

ఏంజిలా కేసుని కోర్టు పరిశీలించి ఆమెకి అనుకూలంగానే తీర్పు నిచ్చింది. బిడ్డమీద అధికారం కేవలం తల్లిదేనన్నది ఆతీర్పు మాతృమూర్తిగా ఏంజిలా జీవితానికి అది ఎంత విజయమో అంతకు మించిన తృప్తి.

మిగిలున్న శిక్షని పూర్తి చెయ్యటానికి ఏంజిలా జైలుకి వెడుతుంది. ఆసమయంలో ఏంజిలా బిడ్డని తన బిడ్డలా పెంచటానికి పెల్లుబికిన వెల్లువలా ఎందరో తల్లులు ముందుకు వచ్చారు... *

Edited & Published by V Leelavathy Raghaviah, at 1-8 519/11, Chikkdadpally, Hyd 20. & Printed by P Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1, Chikkdadpalli, Hyderabad-20


తెలుగులో మొదటి 70MM-స్టీరియోఫోనిక్ సౌండ్ చిత్రం!
పద్మాలయా స్టూడియోస్
(ప్రై) లిమిటెడ్
సింహాసనం
PADMALAYA PUBS
70MM స్టీరియోఫోనిక్ సౌండ్
కథ స్క్రీన్‌ప్లే ఎడిటింగ్
నిర్మాత దర్శకత్వం
కృష్ణ
నిర్వహణ
జి. హనుమంతరావు
జి. ఆదిశేషగిరిరావు
సంగీతం బప్పీలహిరి
ఫోటోగ్రఫీ వియస్ ఆర్ స్వామి
వెస్ట్ శ్రీ లక్ష్మి పిక్చర్స్, ఏలూరు. ఈస్ట్ శ్రీ జగన్నాథ్ ఫిలింస్, రాజమండ్రి
గుంటూరు యార్లగడ్డ రాములు, త్రూ శ్రీ పద్మ ఫిలింస్ గుంటూరు.

I MAY-86 Regd NO:H/sd=73.

